ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
8-8-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 189, పేజీలు : 10+6 వెల : 6.50

డేటా పరిరక్షణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం 5లో

తుఫాను ముప్పుతో మూడేళ్లలో 300 మంది మృతి



సోమవారం హైదరాబాద్‌లో గద్దర్ అంతిమయాత్ర దృశ్యం

## గద్దర్‌కు విప్లవ జోహార్లు

### మంత్రి బొత్స సహా ఘనంగా నివాళులర్పించిన పలువురు ప్రముఖులు

### అంత్యక్రియలనకు అశేష సంఖ్యలో హాజరైన అభిమానలు

**హైదరాబాద్ (అల్వాల్), ఆగస్టు 7 ప్రభాతవార్త:** ఎర్రసూరీడు యుద్ధనౌక ప్రజా గాయకుడు గద్దర్ అంత్యక్రియలు అశేష జనవాహిని నడుమ అధికార లాంఛనాలుతో పూర్తి అయ్యాయి. సిఎం కెసిఆర్‌తో పాటుగా వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అగ్రనేతలు కవులు, కళాకారులు ఉద్యమ నేతకు నివాళులర్పించారు. సాయంత్రం మూడు గంటలు సమయంలో ఎల్బీ స్టేడియం నుంచి పార్థీవ దేహాన్ని అల్వాల్‌లోని ఆయన నివాసానికి తీసుకుని వచ్చారు. వేలాదిగా తరలివచ్చిన ఆయన అభిమానులు రాజకీయ నాయకులు కళాకారులు ఆఖరి చూపు కోసం బారులు తీరారు. సిఎం కెసిఆర్, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌లు గద్దర్ నివాసానికి వచ్చి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన సాభూతిని వ్యక్తం చేశారు. ఇంటి నుంచి సాయంత్రం ఐదున్నర ప్రాంతంలో మహాబోధి పాఠశాలకు వచ్చిన మృత దేహంతో పాటు భార్య విమాలా గద్దర్ కుమారుడు సూరీడు కూతురు వెన్నెల ఉన్నారు. తండోప తండాలుగా వచ్చిన అభిమానులు స్థానిక ప్రజానికాన్ని అదుపు చేయడం పోలీసులకు ఒకానొక సందర్భంలో కష్టతరంగా మారింది. ముందు జాగ్రత్త చర్యగా కుటుంబ సభ్యులు, మీడియా, రాజకీయ ప్రముఖులను మాత్రమే ఖనన ప్రదేశంలోకి అనుమతించారు. గద్దర్ పార్థీవ దేహాన్ని చూసేందుకు చెట్లు చేమలు ఇళ్ళపై ఎక్కి తమ అభిమాన పోరాట యోధుడిని చూడడానికి అష్టకష్టాలు పడ్డారు. కొన్ని సందర్భాలులో ప్రహరీ గోడలు దూకి లోపలికి ప్రవేశించారు. హిందూ బుద్ధయిజం ఆచార సాంప్రదాయాలు ప్రకారం కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేశారు. గద్దర్ పార్థీవ దేహానికి పూజలు అనంతరం అంత్యక్రియలు స్థలం వద్దకు తీసుకుని రావడానికి కష్ట పడాల్సి వచ్చింది. వేలాదిగా ఉన్న అభిమానులు ఆఖరి చూపు కోసం మరింత సమయం పార్థీవ దేహాన్ని ఉంచాలని పట్టు పట్టారు. కార్యక్రమం నిర్వాహకులు ≫2



## సభలోకి మళ్లీ రాహుల్

### లోక్‌సభ సభ్యత్వాన్ని పునరుద్ధరిస్తూ ఆదేశాలు జారీ

### జైలు శిక్షపై సుప్రీం స్టే నేపథ్యంలో పార్లమెంటు సభ్యత్వం యథావిధిగా కొనసాగింపు

### సంబరాలు చేసుకొన్న కాంగ్రెస్ నేతలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మళ్లీ లోక్‌సభలో అడుగుపెట్టారు. ఆయనపై వేసిన అనర్హతను ఎత్తివేసినట్లు లోక్‌సభ సచివాలయం సోమవారం ప్రకటించింది. 'మోడీ ఇంటి పేరు'పైచేసిన వ్యాఖ్యల కేసులో ఆయనకు దిగువస్థాయి కోర్టు విధించిన రెండేళ్ల జైలు శిక్షపై సుప్రీంకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో రాహుల్ సభ్యత్వాన్ని పునరుద్ధరించారు. ఈ మేరకు లోక్‌సభ సచివాలయం సోమవారం నోటిఫికేషన్ జారీచేసింది. నోటిఫికేషన్ వెలువడిన వెంటనే రాహుల్ గాంధీ పార్లమెంటు భవన్‌కు చేరుకుని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద ≫6

# త్వరలోనే పోలవరం ప్యాకేజి



సోమవారం కూనవరం సభలో మాట్లాడుతున్న సిఎం జగన్

### కేంద్రం ఆమోదిస్తుందన్న సిఎం జగన్

### వరద బాధితులకు పూర్తి సాయం

### లీడార్ సర్వేతో మొదటి కాంటూరులో 48 గ్రామాలు

### కూనవరం వరదబాధితుల పరామర్శ సభలో ముఖ్యమంత్రి

**చింతూరు/కూనవరం ఆగస్టు 7 ప్రభాతవార్త:** పోలవరం పునరావాస ప్యాకేజికి త్వరలోనే కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలుపుతుందని ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం వరదబాధితులను పరమర్శించేటందుకు కూనవరం వచ్చిన ఆయన వరద బాధితులను ఉద్దేశించి మాట్లాడుతూ, గోదావరి వరద ఉధృతికి దాదాపు 16లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చిందని, దాంతో అనేక గ్రామాలు నీటమునిగి ప్రజలు ఇబ్బంది పడ్డారని అందుకే వరద బాధితులకు సహాయం మాటల్లో కాదని, అది చేతల్లో చేసి చూపించామని ఆయన అన్నారు. లీడార్‌సర్వేతో మొదటి కాంటూరులో 48 గ్రామాలు చేరినట్టు సిఎం ప్రకటించారు. మీలో ఎవరికైతే వరద సహాయం అందలేదో ధైర్యంగా ముందుకు వచ్చి చెప్పాలని ఇక్కడి అధికారులను అడుగుదామని, వరద బాధితులందరికి సహాయం అందేలా చర్యలు తీసుకున్నామని, అధికారులు వారం రోజుల పాటు గ్రామాల్లో పర్యటించి ప్రజలకు న్యాయం జరిగేలా చేశారని, వరదలు వచ్చినప్పుడు ఫోటోల కోసం తాను వెళ్లకుండా అధికారులకు అన్ని వనరులు సమకూర్చినట్టు ఆయన తెలిపారు. గ్రామ సచివాలయం, వాలంటీర్లు, రెవెన్యూ, పోలీసుతో పాటు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకున్నారని వారందరిని పేరు పేరునా అభినందిస్తున్నానని ఆయన సభా వేధికమీద ప్రకటించారు. కలెక్టర్‌ను ఎంపవర్ చేసి వారిని యాక్టివ్ చేసి ఏ ఒక్కరు కూడా సహాయం అందలేదు అనకుండా చూడాలని ఆదేశించానని ఆయన అన్నారు. చూట్టూ వరద వచ్చి ఇండ్లలోకి వరద రాకున్నా నిత్యవసరాలు అందివాలని, రేషన్ ఇవ్వాలని ఆదేశించామని, ఈ ప్రభుత్వం జవాబుదారి ప్రభుత్వం అని అన్నారు. ముంపు ప్రాంతాలను లీడార్ సర్వే చేయించామని 41.15 కాంటూరు పాయింటులో తమ గ్రామాలను చేర్చి ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారని, రహదారి సౌకర్యం కోల్పోతున్న గ్రామాలు సైతం ఆర్ అండ్ ఆర్ ఇస్తె ఇతర ప్రాంతాలకు తరలివెళ్లటానికి సిద్ధంగా ఉన్నట్టు చెపుతున్నారని, అందుకోసమే లీడార్ సర్వే చేపట్టి మొత్తం 48 గ్రామాలను ఫస్ట్ ఫేజ్‌లో 41.15కాంటూరు పాయింట్‌లో చేర్చామని, ఇప్పటికే నివేదికలు సిద్ధంచేసి పోలవరం ఆధారిటికి, కేంద్రానికి, కేంద్ర జలశక్తికి నివేదిక ≫2

## 73 ఇంజినీరింగ్ కళాశాలలకు అనుమతి 'నో'

**విజయవాడ.ఆగస్టు 7,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రభుత్వం 73 ఇంజినీరింగ్ కళాశాలలకు కౌన్సిలింగ్ జాబితా నుంచి తొలిగించింది. ఈ కళాశాలల్లో రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ అనుమతించింది. విశ్వవిద్యాల యాలకు అనుబంధ గుర్తింపు, ఇతరత్ర సేవల కింద చెల్లించాల్సిన ఫీజుల బకాయిలను ఆయా కళాశాలలు చెల్లించలేదనే కారణంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. రాష్ట్రంలో ఎఐసిటిఇ ( అఖిలభారత సాంకేతిక విద్యామండలి) 252 కళాశాలలకు అనుమతిచ్చింది. అయితే ఆయా విశ్వవిద్యాల యాల నుంచి లభించిన సమాచారం. అభ్యంతర కారణాలతో 179 ఇంజినీరింగ్ కళాశాలలకు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఇదే సందర్భంలో ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల్లో బిటెక్, బీఆర్క్, మెరైన్ ఇంజినీరింగ్ కోర్సుల ఫీజులు నిర్ణయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. 2023-24 సంవత్సరానికి కనీస ఫీజు ≫2

## అద్భుతాలు సృష్టిస్తున్న నేత కార్మికులు

### సేంద్రియ విధానంలో చేనేత వస్త్రాల ఉత్పత్తి

**విజయవాడ,ఆగస్టు 7,ప్రభాతవార్త ప్రతినిధి:** చేనేత ఉత్పత్తుల్లో ఆంధ్రప్రదేశ్‌లో నేత కార్మికులు అద్భుతాలను సృష్టిస్తున్నారని రాష్ట్ర పరిశ్రమల శాఖ (చేనేత, జౌళి) ముఖ్య కార్యదర్శి కె.సునీత వ్యాఖ్యానించారు మన రాష్ట్రంలో చేనేత ఉత్పత్తులకు విదేశాల్లో అనుహ్య ఆదరణ లబిస్తోందన్నారు. సేంద్రీయ విధానంలో మన రాష్ట్రంలో చేనేత వస్త్రాల ఉత్పత్తి జరుగుతుందన్నారు. ఇందుకు సీఎం జగన్ ఎంతో ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. విజయవాడ ఎన్టీఆర్ సర్కిల్ సమీపంలోని స్టెలా మేరిస్ ఇండోర్ స్టేడియంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆప్కాబ్ ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల ప్రదర్శనను సునీత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్గానిక్ హ్యాండ్‌లూమ్‌కు పెరుగుతున్న ప్రాచుర్యాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ ఏడాది 800 ఎకరాల్లో సేంద్రీయ పద్దతిలో పత్తిసాగు ≫2

# 'అసైన్డ్'పై యాజమాన్య హక్కులు



### ● సాగుదారుల కోసం ఆర్డినెన్స్ జారీ
### ● నిబంధనలు కచ్చితంగా అమలు ● అభ్యంతరాల కోసం 7 రోజుల వ్యవధి: సిఎం జగన్


**విజయవాడ,ఆగస్టు 7,ప్రభాతవార్త ప్రతినిధి:** అసైన్డ్ భూములపై 20 ఏళ్ల దాటి స్వాధీనంలో ఉన్న వారికి యాజమాన్య హక్కులను ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది. ఆర్డినెన్స్‌ను అనుసరించి సాగుదా రులకు హక్కులు కల్పిస్తూ సంబంధిత చట్టంలో ప్రభుత్వం మార్పులు చేసింది. ఇందుకు అనుగుణంగా ఆర్డినెన్స్‌ను ప్రభుత్వం జారీ చేసింది. ఈ ఆర్డినెన్స్ అమలుకు సంబంధించి గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పూర్తిస్థాయిలో తగిన పరిశీలన చేయాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. లబ్దిదారులు ఎవ్వరికి అన్యాయం జరగకూడదన్నారు. క్షుణంగా పరిశీలన చేసి, ఇందుకు సంబంధించి అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. అలా తీసుకున్న అంశాలను క్రాస్ చెకింగ్ చేయాలని అధికారులకు ఆయన నేరుగా ఆదేశాలు జారీ చేసారు. ఈ ప్రక్రియను అమలు చేయాలంటే ఆ తరువాతే యాజమాన్య హక్కులు కల్పించే భూముల జాబితాను గుర్తించాలన్నారు. వాటిని 22(ఎ) జాబితా తొలగించాలని జిల్లా రిజిస్ట్రార్లుకు కలెక్టర్లు ప్రతిపాదనలు పంపాలన్నారు. ఈ విషయంలో ఎటువంటి వివాదాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి భూపరిపాలన ప్రధాన కమీషనర్, రెవెన్యూశాఖల ద్వారా కలెక్టర్లు ఈ -ఫైల్ విధానంలో ఆదేశాలివ్వాలని సిఎం వైఎస్ జగన్ సూచించారు. రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ, రెవెన్యూ అధికార యంత్రాంగం తెలిపిన వివరాలను అనుసరించి సిఎం జగన్ అధికారులకు అసైన్డ్ భూములపై యాజమాన్య హక్కులు కల్పించే విషయంలో పూర్తి స్థాయిలో నిఘా, పారదర్శకత ఉండాలన్నారు. ప్రభుత్వం భూమి కేటాయించిన వ్యక్తి, అతను లేకపోతే అతని వారసుల ఆధీనంలో ఆభూమి ఉంటేనే యాజమాన్యహక్కులు కల్పించాలని సూచించారు. ఆ భూములను 1908 రిజిస్ట్రేషన్ల చట్టంలోని నిషేదిత జాబితా22(ఏ) నుంచి తొలిగించాలని ఆదేశించారు. లంక భూములు, నీటి వనరులకు పంబంధించిన భూములకు ఇందులో నుంచి మినహాయించాలని సూచించారు. వీఆర్ వోలు, తహసీల్దార్లు ఆర్డీవో/ సబ్‌కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, కలెక్టర్లు ఏం చేయాలనే అంశాలను నిర్దిష్టంగా మార్గదర్శకాల్లో వివరించారు. మనం రూపొందించిన ఆర్డినెన్స్‌ను అనుసరించి రికార్డులు సంప్కరించాలని సిఎం జగన్ ఆదేశించారు. ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ (పీవోఎల్‌ఆర్)లో కీలక మార్పులకు సంబంధించి తహశీల్దార్లు, వ్యవసాయం, ఇళ్లపట్టాల కోసం అసైన్ చేసిన భూములను గుర్తించాలి. వాటిని బట్టి వీర్వోలు ఆన్‌లైన్ అప్లికేషన్ కోసం వివరాలను సమకూర్చాలి. ఇప్పటికే గుర్తించిన సర్వే నంబర్లు ప్రకారం ఆ భూముల డీకేటి రిజిస్టర్లు, 1బీ, అడంగల్ 22(ఎ) జాబితా, ఇతర రెవెన్యూ రికార్డులను పరిశీలించి క్షేత్రస్థాయిలో వందశాతం తనిఖీలు నిర్వహించాలి. ప్రతి సర్వే నెంబ ≫2

## జాబిల్లికి చేరువలోకి..

### కక్ష్యలోకి వెళ్లగానే చిత్రాలు తీసిన చంద్రయాన్-3



చంద్ర కక్ష్యలో క్రమేణా వృత్తాకారంలోకి చంద్రయాన్-3



చంద్రయాన్ తీసిన జాబిలి చిత్రం

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 7 ప్రభాతవార్త:** చంద్రయాన్-3 జాబిలి కక్ష్యలోకి అడుగు పెట్టీపెట్టగానే చందమామ ఫొటోలు తీసేసింది. ఇస్రో సగర్వంగా ఈ ఫొటోలను వీడియో రూపంలో విడుదల చేసింది. ప్రస్తుతం చంద్రయాన్-3 చంద్రుని కక్ష్యలో ప్రయాణం చేస్తోంది. దీర్ఘ వృత్తాకారం నుంచి వృత్తాకార కక్ష్యలోకి చంద్రయాన్-3 మళ్లుతోంది. సోమవారం చంద్రునికి దగ్గరగా 4313 కిలోమీటర్లు, చంద్రునికి దూరంగా 18వేల 074 కిలోమీటర్ల దూరంలో చంద్రయాన్-3 పరిభ్రమిస్తోంది. ఆదివారం రాత్రి జరిగిన చంద్రయాన్-3కి సంబంధించిన మొదటి మూన్ బౌండ్ ఆర్బిట్ ఆపరేషన్ విజయవంతమైంది. ఈ నెల 9న మధ్యాహ్నం జరగనున్న మరో కీలక ఆపరేషన్ ద్వారా చంద్రునికి మరింత దగ్గరగా చంద్రయాన్‌ను మళ్లించబోతున్నారు. ఇదిలావుంటే చంద్రుని కక్ష్యలో ప్రవేశించిన అనంతరం చంద్రయాన్-3 అప్పుడే తన పనితనం మొదలుపెట్టింది. చంద్రుని ఫొటోలను తీసి పంపించడంలో చంద్రయాన్-3లోని కెమెరాలు విజయం సాధించాయి. వీటిని ఒక వీడియో రూపంలో ఇస్రో విడుదల చేసింది. 45 సెకన్ల ఈ వీడియోలో చంద్రునిపై ఉన్న బిలాలు కనిపిస్తున్నాయి. చంద్రయాన్-2లాగే చంద్రయాన్-3 కూడా చంద్రుని చుట్టూ తిరుగుతూనే విభిన్న ప్రదేశాల్లో ఫొటోలు తీసి భూకేంద్రాలకు పంపించడం మొదలైంది. ఈ సారి ఈ ఫొటోలు చాలా స్పష్టంగా ఉండటం విశేషం. శాస్త్రవేత్తలు జాబిలి రంగులను, అక్కడున్న ఎత్తుపల్లాలను కూడా స్పష్టంగా గుర్తించి ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో ఉంచుతున్నారు.



## ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లుకు 'పెద్దల' ఆమోదం


### రాజ్యసభలో 131-102 ఓట్ల తేడాతో మద్దతు

### ఎన్డీయేకు బాసటగా టిడిపి, బిజెడి, వైఎస్సార్సీలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** దేశరాజధాని ప్రాదేశిక ప్రాంతంలో అధికారుల బదలీలు, నియామకాలకు సంబంధించిన వివాదాస్పద బిల్లు రాజ్యసభలో కూడా ఆమోదం పొందింది. జాతీయ రాజధాని ప్రాదేశికప్రాంత ఢిల్లీలోని సవరణ బిల్లు 2023ను సోమవారం 131 ఓట్ల మెజార్టీతో ఆమోదం పొందింది. విపక్షాలతరపున 102 ఓట్లు మాత్రమే పోల్ అయ్యాయి. విపక్షాలపరంగా ఈ బిల్లుకు వ్యతిరేకంగా శక్తివంతంగా పోరా ≫2

## పోలవరం పూర్తికి చిత్తశుద్ధిలేని సర్కార్

### ప్రాజెక్టును సందర్శించిన చంద్రబాబు



**పోలవరం, ఆగస్టు 7 ప్రభాతవార్త :** రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసి లక్షలాది మంది ప్రజలకు ఉపయోగపడే పోలవరం ప్రాజెక్టు పట్ల జగన్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదని, ప్రాజెక్టు ఎప్పటికి పూర్తి అవుతుందో చెప్పలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని మాజీ సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. సోమవారం పోలవరం ప్రాజెక్టు ప్రాంతాన్ని చంద్రబాబు పరిశీలించారు. పోలవరం ప్రాజెక్టులో డయాఫ్రం వాల్ పోవడానికి దిగువ కాపర్ డ్యాం నుండి లోపలకి వరద నీరు రావడం వల్ల దెబ్బతిందన్నారు. 50 లక్షల క్యూసెక్కుల నీరు నిలువ ఉండటానికి ఎగువ కాపర్ డ్యాం కట్టడం జరిగిందన్నారు. 2020లో వరద నీరు 22 లక్షల క్యూసెక్కుల చేరుకుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో కొద్దిగా గ్యాప్‌లు ఉంచడం జరిగిందన్నారు. 2019 లో అధికారం పోయింది, గ్యాప్‌లు సరిచేసే సమయంలో కాంట్రాక్టర్లు మార్చారు ఇంజనీర్లులను మార్చారు. 18 నెలలు అయింది వర్షాలు మొదలయ్యాయి దాని వల్ల దిగువ కాపర్ డ్యాం ద్వారా నీరు వచ్చి డయాఫ్రమ్ వాల్ వద్ద దెబ్బతింది అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం తన కల అని తెలిపారు. ఆ కల సాకారం కావాలి. ఈ ≫2

08-08Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:12 AM Page 1






గద్దర్ భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న గరికపాటి, ఎన్వి రమణ

# గద్దర్‌కు విప్లవ జోహార్లు

≫పోలీసులు సర్ది చెప్పడంతో వారు శాంతించారు. అంత్యక్రియలు ఆసాంతం అధికార పార్టీ ఎంపీ బాల్క సుమన్, ఎమ్మెల్యేలు క్రాంతి, రసమయి బాలకిషన్, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత బట్టి విక్రమార్క, ఎమ్మెల్యే సీతక్క, టిపిసిసి ప్రతినిధులు మల్లు రవి, సంపత్ కుమార్, మదుయాష్కీ గౌడ్, అద్దంకి దయాకర్, మంద క్రిష్ణమాదిగలతో పాటుగా కవులు కళాకారులు నారాయణ మూర్తి, విమలక్క, మా భూమి నర్సింగ్‌రావు, గాదె ఇన్నయ్య,పాశం యాదిగిరి, జనశక్తి రాజన్నలు ఉన్నారు. డిసిసి అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ అంత్యక్రియలు ఏర్పాట్లును దగ్గర ఉండి చూసుకున్నారు. అంతకు ముందు స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాఠశాలలో జరిగిన ఏర్పాట్లును పర్యవేక్షించడం జరిగింది.

**జనసంద్రమైన అల్వాల్, స్వల్ప తోపులాట**

అంతిమ యాత్ర అల్వాల్‌కు చేరుకుంటుందనే వార్తతో వేలాదిగా అభిమానులు ప్రజలు రోడ్లు పైకి వచ్చారు. జన ప్రవాహాన్ని చూసిన పోలీసులు బారికేడ్లుతో ట్రాఫిక్‌ను నియంత్రించాల్సి వచ్చింది. అంచనాలకుమించి కవులు, కళాకారులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, ఉద్యమ నేతలు ప్రజలు అంత్యక్రియలు వేదికైన మహాబోధి పాఠశాల వైపు కదిలారు. మద్యాహ్నం నుంచే వివిధ జిల్లాలు నుంచి ప్రజలు అభిమాన నాయకుడి దర్శనం కోసం రావడం కనిపించింది. నృత్య కళాకారులు గద్దర్ చిత్రపటాలుతో ఆట పాటలుతో నివాళులర్పించారు. మహా బోధి పాఠశాలకు వెళ్ళే అన్ని మార్గాలను కిలోమీటరు ముందు నుంచే వాహన రాక పోకలను పోలీసులు నియంత్రించాలల్సి వచ్చింది. పార్థివ దేహం భూదేవినగర్‌కు రాగానే స్వల్ప తోపులాట చోటు చేసుకుంది. ప్రజలను అభిమానులు నియంత్రించడానికి అదనపు బలగాలను రప్పించారు. డిసిపి స్థాయి పోలీసు అధికారి అంత్యక్రియలను పర్యవేక్షించారు.

**అంతిమ యాత్రలో అపశృతి: సియాసత్ ఎడిటర్ జహీర్ అలీ ఖాన్ మృతి**

గద్దర్‌కు అత్యంత సన్నిహితుడు సియాసత్ ఎడిటర్ జహీర్ అలీ ఖాన్ అంతిమ యాత్రలో ఉపిరి ఆడక మృతి చెందడంతో కళాకారులు ప్రజలు షాక్‌కు గుర య్యారు. ఆదివారం మద్యాహ్నం నుంచి ఆయన గద్దర్ పార్థీవదేహం వద్దే ఉన్నారు. ఎల్బీస్టేడియంనుంచి అల్వాల్‌వరకు సాగిన అంతిమ యాత్ర వాహ నంలో ఆయన ఉన్నారు. గద్దర్ నివాసం భూదేవినగర్ వద్ద ఊపిరి తీసుకోవడం ఆయనకు కష్ట తరంగా మారింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వైద్య శిభిరం వద్ద ప్రాధమిక చికిత్సను అందించారు. వైద్య పరీక్షలు కోసం కొంపల్లిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించే లోపు ఆయన తుది శ్వాస విడిచారు.

**ప్రాణ స్నేహితుడి అంత్యక్రియలు రోజే అగిన సియాసత్ ఎడిటర్ ఊపిరి**

నాలుగు దశాబ్ధాలుగా వారు ప్రాణ స్నేహితులు, ఒకరి కష్టాలులో ఒకరు చేదోడు వాదోడుగా ఉన్నారు. గద్దర్ ఏ నిర్ణయం తీసుకోవాలన్నా ఆయన సూచనలు సలహాలు తీసుకునే వారు. అటువంటి అప్త మిత్రుడు గద్దర్ పరమదించాడనే వార్త తెలుసుకుని సియాసత్ ఎడిటర్ జహీర్ అలీ ఖాన్ ఆదివారం అపోలో ఆసుపత్రికి చేరుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదారుస్తూ వారిలో ధైర్యాన్ని నింపే ప్రయత్నం చేశారు. అంతిమ యాత్ర ఆఖరి దశ వరకు ఉన్న ఆయన అకస్మిక మరణం అందరిని కలిచి వేసింది. ప్రాణ స్నేహితుడితో పాటే అనంత లోకాలకు వెళ్లడం యాదృచ్ఛికమా దైవ నిర్ణయమా అని అంత్యక్రియలులో పాల్గొన్న తోటి సహచారులు అనుకోవడం కనిపించింది.

# పోలవరం పూర్తికి చిత్తశుద్ధిలేని సర్కార్

≫ ప్రభుత్వం ప్రాజెక్టుని గోదావరిలో కలిపేసిందని విమర్శించారు.2021 సంవత్సరంలో ప్రాజెక్టు పూర్తి చేస్తామని ప్రగల్భాలు పలికిన వారు ఇప్పుడు ఎప్పుడు ప్రాజెక్టు పూర్తవుతుందో చెప్పాలేని దుస్థితికి తీసుకొచ్చారన్నారు. పోలవరం పూర్తి చేయాలి రాష్ట్రంలో నదులు అనుసంధానం చేయాలి ఉమ్మడి గోదావరి జిల్లాలో ఒక్క ఎకరం కూడా నీరు లేకుండా ఉండకూడదని తన లక్ష్యం సాధిస్తాం అన్నారు.పోలవరం హాయంలో 4114 కోట్ల రూపాయలకు ఖర్చు చేశామన్నారు.కానీ వైఎస్ఆర్ ప్రభుత్వం కేవలం 1890 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. గైడ్ బండ్ విషయంలో నాసిరకం పనులు చేశారని దాని వల్ల కుంగిపోయిందన్నారు.ప్రాజెక్టులో కార్మికులకు పనులు లేకుండా పోయిందని అందరూ వారి రాష్ట్రాలకు వెళ్లిపోయారన్నారు.నిర్వాసితులను గోదావరిలో వదిలేసారన్నారు.ఈ ప్రభుత్వం వచ్చాక సాగునీటి ప్రాజెక్టులు పడకేసాయని అన్నారు. పీతల సుజాత బూరుగుపల్లి శేషారావు, చింతమనేని ప్రభాకర్,కెఎస్ జవహర్,దేవునేని ఉమామహేశ్వరరావు, నిమ్మల రామానాయుడు, పీతాని సత్యనారాయణ, జ్యోతుల నెహ్రూ, బొరగం శ్రీనివాస్ ఉన్నారు.

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:07/08/23

DAY - SINGAM SERIES Dr No:199
1st Prize Rs.100000/- 136285
2nd Prize Rs.7000/- 38493
3rd Prize Rs.3500/-
02157 07119 11373 31484 42733
65780 66482 70014 81113 89902
4th Prize Rs.200/-
2019 2761 3666 3931 6252 6354 8157
8492 9197 9354
5th Prize Rs.100/-
0701 3532 4670 4703 4917 7612 7720
8072 9822 9946
6th Prize Rs.50/-
0387 2045 4087 4936 6836 7713 9361
0464 2334 4178 5051 6912 7717 9501
0506 2409 4269 5188 7209 7756 9596
0508 2486 4309 5280 7218 7777 9696
0677 2600 4431 5458 7219 7880 9866
0819 2716 4484 5468 7250 7995 9881
0855 2738 4526 5500 7252 8213 9883
1092 2744 4565 5587 7392 8420 9890
1237 2883 4675 5762 7480 8547 9897
1331 2935 4848 5769 7498 8651 9980
1500 2972 4865 6250 7534 8789
1578 3283 4887 6548 7583 8938
1590 3502 4890 6600 7627 9050
1613 3821 4906 6752 7666 9277
1797 4023 4927 6775 7712 9348

DAY - KUIL SERIES Dr No:199
1st Prize Rs.100000/- 698354
2nd Prize Rs.7000/- 41477
3rd Prize Rs.3500/-
02178 10666 17149 38928 50730
58813 64876 68443 70413 80740
4th Prize Rs.200/-
0428 1741 3643 3844 4088 4254 5870
8764 9703 9729
5th Prize Rs.100/-
0306 0899 1840 2315 3545 4368 4500
5043 5768 7685
6th Prize Rs.50/-
0057 1459 3100 4990 6283 7620 9100
0065 1490 3128 5034 6350 7622 9346
0098 1630 3218 5157 6355 7765 9460
0186 1680 3554 5213 6693 7855 9557
0375 1757 3658 5226 6750 7883 9604
0409 1787 3706 5254 6788 8075 9678
0559 1894 3742 5285 6936 8270 9718
0573 2096 3856 5412 7140 8324 9801
0851 2324 4121 5447 7266 8338 9969
0858 2366 4216 5543 7285 8426 9973
0908 2391 4239 5630 7331 8442
1003 2474 4253 5786 7372 8485
1202 2596 4304 5794 7390 8758
1244 2889 4312 5950 7456 8773
1288 2962 4579 6164 7610 9076

**ROSA DEAR ROYAL MONDAY**
DrawDate on:07/08/23

DAY - ROSA SERIES Dr No:199
1st Prize Rs.100000/- 995842
2nd Prize Rs.7000/- 78500
3rd Prize Rs.3500/-
21299 21348 30554 38066 38855
47147 49183 60426 62435 71735
4th Prize Rs.200/-
1730 3245 6342 6497 7145 7329 7485
7536 9242 9430
5th Prize Rs.100/-
1162 2027 4115 4549 5119 5265 5941
5999 8022 8036
6th Prize Rs.50/-
0046 1412 2702 4467 5739 7659 9293
0210 1561 2880 4473 5787 7687 9617
0213 1606 2939 4556 5832 8224 9620
0221 1611 3077 4755 5867 8237 9641
0364 1635 3399 4815 6094 8521 9700
0373 1754 3462 4929 6278 8564 9790
0376 1796 3492 4930 6338 8597 9818
0553 1872 3548 4947 6913 8804 9823
0712 1908 3909 5002 6983 8811 9836
0734 1950 3958 5050 7247 8816 9864
0898 1980 4039 5382 7359 8907
1170 2324 4168 5383 7452 8993
1258 2573 4235 5537 7502 9151
1338 2594 4359 5604 7533 9207
1409 2628 4439 5646 7540 9267

DAY - DEAR SERIES Dr No:199
1st Prize Rs.100000/- 762676
2nd Prize Rs.7000/- 73080
3rd Prize Rs.3500/-
19554 31818 36022 45189 45265
55905 59062 60992 68404 79606
4th Prize Rs.200/-
0457 0581 2229 2462 4069 4162 6740
6876 7827 9655
5th Prize Rs.100/-
0254 0714 1119 3211 5201 5619 5665
7196 7228 7572
6th Prize Rs.50/-
0070 1851 3351 4182 6131 7509 9195
0151 1869 3408 4194 6247 7624 9230
0433 2047 3410 4359 6444 7678 9252
0506 2144 3411 4386 6447 7699 9273
0741 2164 3546 4504 6453 7810 9486
0847 2218 3575 4630 6478 7813 9550
0998 2272 3599 4701 6590 7892 9619
0999 2567 3610 4745 6760 7935 9761
1097 2669 3611 5156 6786 8566 9763
1192 2770 3630 5203 7046 8751 9938
1305 2846 3657 5331 7160 8755
1331 3082 3773 5540 7266 8971
1388 3132 3864 5630 7370 8999
1684 3206 4004 5830 7390 9098
1840 3332 4066 6015 7448 9105

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:07/08/23

DAY - THANGAM SERIES Dr No:199
1st Prize Rs.100000/- 525631
2nd Prize Rs.7000/- 27941
3rd Prize Rs.3500/-
07376 22664 34730 59037 68801
72824 75846 76355 82194 97763
4th Prize Rs.200/-
1455 2731 2977 6703 8554 8947 9004
9407 9682 9931
5th Prize Rs.100/-
0628 0861 0936 2037 3504 4657 5985
8552 9151 9322
6th Prize Rs.50/-
0134 1118 3260 4830 6493 7372 8827
0173 1282 3290 5026 6677 7454 8913
0201 1345 3636 5233 6699 7534 9038
0289 1531 3722 5357 6760 8032 9133
0297 1684 3725 5420 6782 8051 9177
0298 1854 3731 5553 6813 8064 9181
0299 1870 3765 5561 6840 8251 9206
0354 2202 3774 5579 6986 8283 9531
0583 2619 3986 5591 6997 8369 9737
0631 2674 4085 5752 7036 8471 9847
0678 2697 4091 5759 7091 8482
0733 3032 4475 5926 7098 8578
0779 3065 4678 5951 7177 8590
0790 3076 4707 6049 7218 8741
1031 3236 4713 6093 7250 8825

DAY - VAIRAM SERIES Dr No:58
1st Prize Rs.50000/- 351369
2nd Prize Rs.7000/- 58077
3rd Prize Rs.3500/-
09576 13252 22215 27303 39856
41918 70544 80433 84723 96349
4th Prize Rs.200/-
0151 0425 0777 5071 5208 5513 8559
8804 9020 9870
5th Prize Rs.100/-
0074 2571 3329 4286 4588 5877 6013
7008 8741 9667
6th Prize Rs.50/-
0204 2098 3311 4801 5925 7801 8977
0429 2139 3384 4962 5970 7990 9013
0731 2331 3472 5019 6088 8037 9437
1064 2427 3567 5116 6390 8047 9460
1249 2476 3721 5136 6456 8131 9505
1250 2508 3781 5142 6703 8360 9568
1270 2676 3815 5143 6906 8526 9630
1277 2679 4043 5250 7057 8686 9709
1338 2726 4133 5338 7324 8694 9914
1357 2753 4160 5378 7421 8739 9955
1811 2774 4166 5393 7509 8763
1837 2860 4272 5655 7545 8822
1956 3219 4449 5805 7636 8835
2000 3258 4626 5878 7647 8879
2036 3304 4648 5896 7741 8894

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:07/08/23

DAY - NALLANERAM SERIES Dr No:199
1st Prize Rs.50000/- 373525
2nd Prize Rs.7000/- 17313
3rd Prize Rs.3500/-
17531 22629 37237 53248 57562
59343 64389 64973 77580 79443
4th Prize Rs.200/-
1334 1892 3142 5068 6177 6435 6996
7825 8924 8985
5th Prize Rs.100/-
0101 1557 3590 4579 4587 8313 8520
8740 9072 9233
6th Prize Rs.50/-
0041 1520 2469 3120 4904 7643 8734
0105 1622 2485 3295 5508 7662 8891
0119 1825 2666 3395 5537 7848 8938
0285 1922 2707 3503 5574 7851 8976
0453 1949 2734 3585 6344 7892 9052
0658 1972 2775 3627 6371 7998 9210
0663 1991 2799 3818 6417 8062 9414
0733 2073 2847 3982 6484 8084 9552
0774 2160 2848 4036 6584 8105 9815
0817 2192 2850 4058 6689 8110 9972
0851 2215 2924 4228 6918 8124
0940 2235 2984 4229 7062 8401
1195 2325 2988 4657 7135 8434
1227 2347 3033 4659 7295 8492
1337 2396 3041 4844 7344 8654

DAY - MANI SERIES Dr No:58
1st Prize Rs.50000/- 173400
2nd Prize Rs.7000/- 55227
3rd Prize Rs.3500/-
18758 42966 53670 59735 60996
64981 84855 89361 95620 97229
4th Prize Rs.200/-
0147 0211 1365 4024 4596 6141 6460
6959 8226 9744
5th Prize Rs.100/-
0715 1031 1359 2255 3935 6241 6656
7301 7601 9277
6th Prize Rs.50/-
0023 1372 2871 4603 6353 7825 9124
0107 1433 3088 5017 6394 7917 9444
0162 1466 3329 5098 6617 7930 9453
0181 1474 3424 5105 6666 8080 9465
0199 1488 3456 5340 6734 8101 9786
0281 1619 3588 5372 6970 8247 9887
0406 1639 3590 5536 7024 8278 9900
0540 1879 3803 5672 7056 8510 9927
0565 2105 3901 5860 7214 8702 9968
0657 2388 3950 5873 7238 8790 9970
0712 2532 4073 5883 7388 8854
0992 2658 4077 5915 7487 8879
1082 2709 4370 6040 7504 8994
1185 2726 4572 6261 7673 9066
1207 2807 4599 6322 7783 9112

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:07/08/23

DAY - KUMARAN SERIES Dr No:199
1st Prize Rs.50000/- 232200
2nd Prize Rs.7000/- 24909
3rd Prize Rs.3500/-
01035 03179 19861 45757 47567
48133 62431 74779 83325 92436
4th Prize Rs.200/-
0482 1458 1597 3241 3643 4196 4492
4506 4640 9065
5th Prize Rs.100/-
0691 2404 2522 3992 4040 6526 7572
8385 8794 9943
6th Prize Rs.50/-
0072 2077 3359 4854 6091 7886 9170
0390 2082 3375 4888 6201 8121 9273
0470 2263 3396 4961 6211 8126 9314
0959 2381 3502 5137 6215 8178 9336
1012 2478 3559 5245 6392 8222 9446
1054 2490 3815 5270 6488 8383 9492
1236 2535 3832 5271 6563 8419 9494
1297 2541 3923 5314 6687 8484 9756
1452 2693 4047 5353 6728 8486 9812
1533 3035 4070 5437 7049 8497 9849
1609 3057 4293 5509 7085 8506
1631 3087 4395 5845 7146 8520
1797 3208 4450 5861 7289 8966
1893 3265 4466 5935 7683 9055
1910 3347 4688 5981 7697 9121

DAY - VISHNU SERIES Dr No:199
1st Prize Rs.50000/- 153818
2nd Prize Rs.7000/- 42605
3rd Prize Rs.3500/-
17271 18368 21555 23672 37173
41876 50115 62298 84017 95608
4th Prize Rs.200/-
0976 1467 3064 3960 4224 5679 6723
7580 8359 8634
5th Prize Rs.100/-
0135 1589 2079 3003 3599 5549 7729
8323 8518 9967
6th Prize Rs.50/-
0028 1664 3161 4402 5838 7347 9238
0054 1670 3251 5046 5932 7404 9336
0370 1708 3347 5070 5941 7447 9423
0522 1749 3405 5079 5986 7514 9452
0622 1771 3634 5092 6168 7542 9593
0695 1807 3638 5123 6396 7920 9750
0725 1856 3677 5244 6488 8054 9763
0840 2016 3773 5289 6571 8132 9766
1022 2179 3825 5300 6595 8154 9918
1090 2308 3842 5361 6665 8183 9937
1105 2309 3889 5591 6703 8217
1167 2691 3926 5597 6735 8251
1315 2806 3945 5686 6918 8406
1500 2990 3950 5718 7053 8800
1560 3042 4184 5725 7319 9052

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:07/08/23

DAY - SWARNALAXMI SERIES Dr No:199
1st Prize Rs.50000/- 952205
2nd Prize Rs.7000/- 63407
3rd Prize Rs.3500/-
17445 28521 39113 41631 52720
63802 74448 85319 85935 96321
4th Prize Rs.200/-
0122 0256 1531 2277 2682 3000 4798
6286 8388 9815
5th Prize Rs.100/-
0379 1171 1978 2345 2372 2443 2680
4930 6739 8202
6th Prize Rs.50/-
0132 1228 2636 3752 5081 7242 8934
0217 1305 2638 4005 5087 7600 8945
0254 1339 2673 4042 5149 7634 8997
0447 1436 2725 4065 5381 7710 9019
0458 1756 2837 4077 5448 7883 9393
0581 1793 2853 4109 5563 7946 9442
0638 1829 2866 4152 5703 7986 9598
0713 1838 3202 4277 5769 8039 9772
0830 1947 3271 4301 6061 8057 9874
0834 2084 3480 4662 6250 8078 9933
0867 2086 3509 4687 6638 8167
1002 2157 3566 4746 6712 8187
1019 2175 3589 4792 6782 8308
1034 2271 3621 4825 6944 8549
1065 2624 3703 4851 6975 8791

DAY - LION SERIES Dr No:58
1st Prize Rs.50000/- 527853
2nd Prize Rs.7000/- 73367
3rd Prize Rs.3500/-
16263 27306 38801 49514 51644
62606 73959 84353 95267 95741
4th Prize Rs.200/-
1003 2874 3757 4035 4287 6046 6318
6749 8404 9482
5th Prize Rs.100/-
1354 2060 2467 3185 4914 6213 6314
6380 8540 9205
6th Prize Rs.50/-
0086 1467 2763 4968 6667 8246 9373
0180 1574 2878 4979 6720 8253 9605
0189 1598 3048 5011 6775 8330 9632
0215 1650 3140 5012 6829 8372 9728
0386 1700 3172 5057 6982 8391 9729
0559 1766 3748 5124 7224 8481 9766
0721 1774 4018 5228 7263 8520 9791
0860 1800 4086 5656 7298 8671 9883
0908 1815 4102 5709 7478 8867 9914
0946 1914 4143 6013 7747 8877 9976
1180 1916 4234 6290 7883 8897
1211 2278 4253 6341 8032 9029
1220 2286 4673 6369 8114 9066
1251 2346 4743 6376 8144 9187
1367 2472 4903 6492 8169 9286

# నేత కార్మికులు

≫ చేసేందుకు రైతులను ప్రోత్సహించామని, చేనేత రంగంలో ఆర్గానిక్ వస్త్రాల తయారీ మరెంతో దూరంలో లేదని వివరించారు. జర్మనీ, పారిస్ జపాన్ తదితర దేశాల్లో భారతీయ చేనేతకు మంచి ఆదరణ లభిస్తోందన్నారు. వినియోగదా రుల్లో కాలానుగుణంగా మారుతున్న అభిరుచులకు అనుగుణంగా మార్పులతో తయారు చేసిన నాణ్యమైన చేనేతక ఎప్పుడు గిరాకి ఉంటుందని సునీత అన్నారు. చేనేత వస్త్రాలకు జీఎస్టీ మిన హాయింపు ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం చేస్తోందన్నారు.ఇందు కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సంప్రదింపులు చేస్తుందన్నారు. ఎంఎల్‌సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ చేనేత సాంప్రాయకళ అన్నారు .నేత వస్త్రాలు ధరించ డంలో ఎంతో హుందాతనం ఉందన్నారు. చేనేత జౌళిశాఖ కమీషనర్ ఎంఎం నాయక్ మాట్లాడుతూ చేనేతకు మద్దతును ఇచ్చే క్రమంలో ప్రతి జిల్లాలోని ముఖ్యమైన ఉత్పత్తిని గుర్తించి వన్ డిస్ట్రిక్ వన్ ప్రొడెక్ట్ అనే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామ న్నారు. ఆప్కాబ్ చైర్మన్ గంజి చిరంజీవి మాట్లా డుతూ చేనేత కార్మిక పక్షపాతి సీఎం జగన్ ప్రోత్సాహంతో ప్రపంచంలోనే విశిష్టమైన బ్రాండెడ్ ఐటమ్స్‌గా ఆప్కో వస్త్రాలకు గుర్తింపు వచ్చింద న్నారు. ఏపీ ఫైబర్ గ్రిడ్ చైర్మన్ గౌతంరెడ్డి మాట్లాడుతూ చేనేత రంగానికి ప్రభుత్వం అంది స్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుని ముందడుగు వేయాలన్నారు.ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు మాట్లాడుతూ చేనేత వస్త్రాల వినియోగం పెరగాలని ప్రతి ఒక్కరు వారానికి ఒక్కసారైనా చేనేత వస్త్రాలను ధరించాలన్నారు. ఆప్కో మాజీ చైర్మన్ చిల్లపల్లి మోహనరావు మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ నుంచి చేనేత ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు.

# ఇప్పట్లో వర్షాలు లేనట్టే

**హైదరాబాద్, ఆగస్టు7, ప్రభాతవార్త :** తెలంగాణలో ఇప్పట్లో వర్షాలు కురిసే అవకాశం లేదని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. మరో వారం రోజుల పాటు వర్షాలు ఉండబోవని స్పష్టం చేసింది. రుతుపవనాలు నెమ్మదించినా ఈ నెల 15వ తేదీ వరకూ రాష్ట్రంలో భారీవర్షాలు పడే అవకాశం లేనట్లు వెల్లడించింది. అయితే తెలంగాణలో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు కురిసే వీలుందని, కానీ ఇది సాధారణం కంటే తక్కువగానే కురిసే అవకాశాలు ఉన్నట్లు అంచనావేసింది. కాగా మరోపక్క రాష్ట్రంలో చల్లటి వాతావరణం నెలకొంది. ఇటీవల ఉరుములతో కూడిన వర్షం కారణంగా రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు తగ్గుముఖంపట్టాయి. చాలాచోట్ల సాధారణ ఉష్ణోగ్ర తల కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.



సోమవారం ఏలూరులో టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన పుంగనూరు నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి చల్లా బాబు సోదరి వీణ, కుమార్తె పూజ

# 'పెద్దల' ఆమోదం

≫ డింది. నవీన్ పట్నాయక్ బిజు జనతాదళ్, ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ కాంగ్రెస్, ప్రతిపక్ష టిడిపిలు కూడా గతవారంలోనే ప్రభుత్వానికి మద్దతు ప్రకటించాయి. ఆమ్ ఆద్మీపార్టీ రాఘవ్‌ఛద్దా బిల్లుకు వ్యతిరేకంగా మాట్లాడుతూ బిజెపి తన సొంత నాయకులను కూడా స్ఫూర్తిగా తీసుకోలేకపో యిందని, అటల్‌బిహారి బాజ్‌పేయి, ఎల్‌కె అద్వానిలు ఢిల్లీకి రాష్ట్రహోదా ఇవ్వాలని కోరారని గుర్తుచేసారు. కానీ ఇప్పటివరకూ ఇవ్వకపోవడం వల్లనే ఢిల్లీలో అనేక సార్లు ఓటమి పాలయిందని అన్నారు. కాంగ్రెస్‌పార్టీకి చెందినమాజీ మంత్రి చిదంబరం మాట్లాడుతూ బిజెపికి కనీసం రాజ్యాంగపరమైన నైతిక అధారిటీ కూడా ఈ బిల్లు ఆమోదించేందుకు లేవని అన్నారు. 25 ఏళ్లక్రితం మీరు ఎన్నికల్లో గెలిచారని, ఏనైతిక హక్కు మీకు ఉందని ఆయన ప్రశ్నించారు. ఈ బిల్లు ఢిల్లీకి మోడల్ వంటిదని చెపుతున్నారని, జమ్ముకాశ్మీర్ తరహా బిల్లును తెచ్చారని, అందువల్లనే ఇపుడు ఆబిల్లుకూడా కోర్టులో ఉందన్నారు. 370వ అధిక రణం రద్దుచేయడం, జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక హోదాను హరించడమేనని ఆయన అన్నారు. ఢిల్లీసేవల బిల్లు సుప్రీంకోర్టు తీర్పును ఎంతమాత్రం ఉల్లంఘించలేదని, ఢిల్లీలోఎన్నికైన ప్రభుత్వమే బాస్‌గా వ్యవహరిస్తుందన్నారు. ఈ బిల్లు అదే అధికారాలను ఢిల్లీ ప్రభుత్వానికి కూడా కల్పిస్తుం దని, కాంగ్రెస్ హయాంలో ఉన్న అధికారాలే ఈబిల్లులో ఉన్నాయన్నారు. ఇపుడు కాంగ్రెస్ ఈ బిల్లును వ్యతిరేకిస్తూ ఆమ్ ఆద్మీపార్టీని ప్రసన్నం చేసుకుంటున్నదన్నారు. ఇపుడు వారు ఆప్ తొడపై కూర్చుంటున్నారని ఎద్దేవాచేసారు. బిల్లు ఆమోదం పొందిన తర్వాత ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ మాట్లాడుతూ ఏడెనిమిదేళ్లుగా తాము చేసిన మంచిపనులవల్లనే ఇపుడు నిలదొక్కుకోగలిగా మన్నారు. గుజరాత్‌లో 30 ఏళ్లపాటున్నా వారేమీ చేయలేకపోయారని, మణిపూర్‌లో కూడా ఉన్నా రని, ఇపుడు మణిపూర్‌ను మండిస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుతంకేంద్రం జారీచేసిన ఆర్డి నెన్స్ స్థానంలోనే ఈ సర్వీసెస్ బిల్లు చట్టరూపం లోకి వస్తుంది. దీనితో ఢిల్లీ ప్రభుత్వంలోని అధికారులను నియంత్రించే అధికారాలు కేంద్రానికి వస్తాయి. లోక్‌సభలో మూజువాణి ఓటుతో ముందురోజే ఆమోదం పొందింది.రాజ్యసభలో మెజార్టీ మార్కులేకపోయినా బిల్లును ఆమోదింపచే సుకోగలిగింది.

# అనుమతి 'నో'

≫ రూ.43వేలు, గరిష్టం రూ.77 వేలుగా నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా 220 ఇంజినీరింగ్ కళాశాలలకు ఫీజులు నిర్ణయించగా 92 కళాశాలల్లో కనిష్ట ఫీజు రూ.43వేలుగా ఉంది. వైకాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చాక గత నాలుగేళ్లుగా కనీస ఫీజు రూ.35వేల ఉండేది. హైకోర్టు ఆదేశాలతో రూ.8 వేలు పెరిగింది. ఫీజుల పెంపు విషయంలో ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించినట్లు ఆరోపణలున్నాయి.చిత్తూరు జిల్లాకు చెందిన ఇంజినీరింగ్ కళాశాలకు గతేడాది రూ.60వేలుపైగా ఫీజుండగా, ఈ ఏడాది రూ.43వేలుకు కుదించింది. ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో 35శాతం ఉన్న కన్వీనర్ కోటా సీట్లుకు ఫీజులు నిర్ణయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.ఎస్ఆర్ఎం, విట్, మోహన్‌బాబు విశ్వవిద్యాలయాల్లో రూ.70వేలు, సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో రూ.50వేలు, భారతీయ ఇంజినీరింగ్ సైన్స్ టెక్నాలజీ ఇన్నోవేషనహ్ యూనివర్శిటీల్లో రూ.40వేలుగా నిర్ణయించింది. రెండేళ్ల ఎంబిఏకు రూ.70వేలు, మూడేళ్ల బిఎ,బీకాం,బీఎస్సీలకు కనిష్టంగా రూ.30వేలు, గరిష్టంగా రూ.70వేలుతో పాటు బీబీఏ ఫీజును రూ.25వేలుగా పేర్కొంది.

# త్వరలోనే పోలవరం ప్యాకేజి

≫ అందజేశామని ఆయన అన్నారు.లీడార్ సర్వే అనేది సైంటిఫిక్‌గా చేసిన సర్వే అని, పోలవరం ప్రాజెక్టులో నీళ్లు నింపాలంటె మూడు దశల్లో నింపాలని,లేదంటె లీకేజిల కారణంగా డ్యాంకు నష్టం జరుగుతుందని, మొదటి దశలో 41.15మీటర్ల వరకు నీళ్ల నింపటానికి కేంద్రం అనుమతి ఇచ్చిందని,మొదటి కాంటూరు లెవల్‌కు ప్రతి నిర్వాశితుడికి ఆర్ అండ్ ఆర్ అందిస్తామని ముఖ్యమంత్రి హామి ఇచ్చారు.కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న 6.8లక్షలకు తోడుగా రాష్ట్ర ప్రభుత్వం రూ॥3.2లక్షలు అదనంగా ఇస్తుందని,అది దఫ దఫలుగా ఇచ్చుకుంటూ పోతామని స్పష్టం చేశారు.ఎన్నికలకు వెళ్లేలోపు మంచి జరుగుతుందని,వచ్చే ఆరు ఏడు నెలల్లో అందరికి ప్యాకేజి అందేలా కృషి చేస్తానని ఆయన హామి ఇచ్చారు.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వ హాయంలో ఎకరాకు రూ॥1.5లక్షలు చెల్లించిన ప్రతి ఎకరానికి తాను అదనంగా మరో 3.5లక్షలు చెల్లిస్తానని ఆయన అన్నారు.ప్రతి ఏడాది వరదలు రావటం ,తాను రావటం దాదాపు రూ॥80కోట్లు ఖర్చు చేయాల్సి వస్తుందని,అదే ఆర్ అండ్ ఆర్ ఇస్తె ఈ ఖర్చు కూడా తగ్గుతుందని ఆయన అన్నారు.నా ఆశయం పోలవరం నిర్వాశితులందరికి ప్యాకేజి అందాలి.

అదే ప్రధాని బటన్ నోక్కి నేరుగా నిర్వశితుల బ్యాంకు ఖాతాల్లో వేసినా పర్వాలేదని,క్రెడిట్ తమకు అవసరం లేదని,ప్రజలకు న్యాయం జరిగితె చాలని ఆయన అన్నారు.పోలవరం ప్యాకేజి సైతం దశల వారిగా ఇచ్చి మొదటి,రెండవ,మూడవ దశలు పూర్తి చేస్తామని ఆయన అన్నారు.తన పర్యటనలో కూనవరం రాగానే తనకు వచ్చిన సమాచారం ప్రకారం జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్,కూనవరం యస్.ఐ.వెంకటేష్ ప్రజలకు సేవచేయటంలో ముందు వరసలో ఉన్నారని,వారందరిని వేదిక మీదనుండె అభినందిస్తున్నాని,వరదలో సేవలు అందించిన వారికి ఆగస్టు 15న రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చె అవార్డుల జాబితాలో యస్.ఐ.వెంకటేష్ పేరు ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్‌కు సిఎం చూచించారు.అనంతరం ముంపు బాధితులతో మాట్లాడిన సిఎం వారివారి సమస్యలను,వరదలో జరిగిన నష్టం అధికారుల పనితీరు, ప్రభుత్వం సహాయంపై ఆరాతీశారు. దాదాపు 15మంది వరద భాధితులతో ముఖ్యమంత్రి మాట్లాడించారు. అనేక మంది ముఖ్యమంత్రికి వినతులు ఇవ్వటానికి సిద్దంగాఉండగా వినతి పత్రాలు తీసుకొని వేధిక వద్దకు రావాలని సూచించారు. అనేక మంది భాధితుల వద్ద వినతి పత్రాలు స్వీకరించిన సిఎం వాటిని పరిష్కరిస్తామని ప్రజలకు హామి ఇచ్చారు.ఈ పర్యటనలో ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర హోమ్‌శాఖ మంత్రి తానేటి వనిత, రంపచోడవరం యంయల్ఎ ధనలక్ష్మి,పాడేరు యంయల్ఎ భాగ్యలక్ష్మి,యంయల్‌సి అనంతబాబు,జిల్లా కలెక్టర్ సమిత్‌కుమార్,ఐటిడిఎ పివో సూరజ్‌గనోరె తదితరులు ఉన్నారు.

# 'అసైన్డ్'పై యాజమాన్య హక్కులు

≫రుకు సంబంధించిన పట్టాను పరిశీలించి, ఆ పట్టాదారు ప్రభుత్వం కేటాయించిన వ్యకా_ ,అతని వారసుడా,ఒరిజినల్ అసైనీనా, లీగల్ హైరా సంబంధిత భూమి వారి ఆధీనంలోనే ఉందా? రెవెన్యూ రికార్డుల ప్రకారం అది లంక భూమా?, నీటి వనరులకు సంబంధించిన భూమా? అనే విషయం పరిశీలించి,నిర్ధారించాలి.ఆ భూమికి అతనికి ప్రభుత్వం ఎప్పుడు అసైన్ చేసింది? తదితర వివరాలను కచ్చితంగా తెలుసుకోవాలి.ఇందుకు అవసరమైన సమాచారం ఉండాలి. ఇందుకోసం అన్ని రికార్డులను పరిశీలించి క్షేత్రస్ధాయి విచారణ నిర్వహించాలి.వీర్వోలు ఇచ్చిన అసైన్డ్ భూముల సర్వే సంఖ్యలను తహాశీల్దార్లు లోతుగా పరిశీలించాలి,మండలంలోని అన్ని అసైన్డ్ భూముల వివరాలు ఆ జాబితాలో ఉన్నాయో లేదో చూడాలి.ఈ ప్రక్రియ చాలా పారదర్శకంగా జరగాలి.ఎక్కడ ఏ అసైన్డ్ భూమిని వదిలి వేయకూడదు.ఒక వేళ ఏదైనా భూమిని వదిలివేసినట్లు గుర్తిస్తే, వెంటనే ఆ వివరాలను సీసీఎల్‌ఏ కార్యాలయంలోని కంప్యూటరైజేషన్ ఆఫ్ మండల రెవెన్యూ ఆఫీసెస్ (సీఎంఆర్‌ఓ) సెక్షన్‌కు ఈ-ఫైల్ విధానంలో పంపించాలి.,నిశితంగా తనిఖీ చేసిన తరువాత తహసీల్దార్ అసైన్డ్ భూముల జాబితాను గ్రామ, వార్డు సచివాలయాల్లో పబ్లిక్‌నోటీసులో పెట్టాలి.సూచనలు,అభ్యంతరాల కోసం 7 రోజుల సమయం ఇవ్వాలి.ఏవైనా అభ్యంతరాలు వస్తే పరిశీలించి, నిబంధనల ప్రకారం వాటిని పరిష్కరించాలి. ఆ తరువాత మొత్తం రికార్డులో 5 శాతాన్ని ఆర్డీవోలతో తనిఖీ చేయించాలి.సబ్‌కలెక్టర్లు/ ఆర్డీవోలు తనిఖీ చేసిన 5శాతం రికార్డుల్లో 1 శాతం రికార్డులను జాయింట్ కలెక్టరు తనిఖీ చేస్తారు అన్ని సరిగ్గా ఉన్నాయో లేదో పరిశీలించాలి. వీఆర్వో నుంచి ఆర్డీవో స్ధాయి వరకు జరిగిన కసరత్తును పూర్తిగా పర్యవేక్షిస్తూ అన్ని దశల్లోను పారదర్శకంగా జరిగింది,లేనిది పరిశీలించాలి. వెరిఫికేషన్ పూర్తయిన తరువాత 22(ఎ)జాబితా నుంచి ఎంపిక చేసిన సర్వే నంబర్లును తొలిగించాలని కోరుతూ జిల్లా రిజిస్ట్రార్‌కు ముసాయిదా లేఖ సిద్ధం చేయాల్సి ఉంటుంది. కలెక్టర్ దాన్ని జిల్లా రిజిస్ట్రార్‌కు పంపాలి. ప్రతి సంవత్సరం ఆగస్టు5వ తేదిన ఇదే విధంగా నిబంధనల ప్రకారం 22(ఎ) నుంచి తొలిగించాల్సిన అసైన్డ్ భూముల వివరాలను జిల్లా రిజిస్టార్ పంపాలి. అసైన్డ్ భూములను 22(ఎ) జాబితా నుంచి తొలిగించే ప్రక్రియను జిల్లా కలెక్టర్లు జాగ్రత్తగా పరిశీలించాలి.ఇదంతా జరిగిన తరువాత అసైన్డ్ భూములను 22(ఏ) నుంచి తొలిగించాల్సిన సర్వే నంబర్లు జాబితాను పంపి,తరువాత దాన్ని జిల్లా గెజిట్‌లో ప్రచురించాలి. ప్రజా సంకల్పయాత్ర సందర్భంలోను,ఎన్నికల ప్రచారంలోను ఇచ్చిన వాగ్దానాన్ని అనుసరించి తమ ప్రభుత్వం లంకభూముల సాగుదారులకు,అసైన్డ్ భూములను 20 ఏళ్లుగా సేద్యం చేస్తున్న వారికి అన్ని విధాలుగా న్యాయం చేస్తామని ప్రకటించామని సీఎం జగన్ తెలిపారు.అందుకు అనుగుణంగా ఆర్డినెన్స్ విడుదల చేసామన్నారు.అందుకు నిర్దేశించిన నిబంధనలను ఎక్కడిక్కడ అమలు చేస్తూ భూమి హక్కు పత్రాలు అందిస్తామని సీఎం జగన్ స్పష్టం చేసారు.ఎక్కడా ఎవ్వరికి అన్యాయం జరుగకూడదనే వీఆర్వో,తహసీల్దార్,ఆర్డీవో/సబ్‌కలెక్టర్, జాయింట్ కలెక్టర్,జిల్లా కలెక్టర్ సా ్ధయిలో తనిఖీలు,పరిశీలన జరిపించి.శాశ్వత హక్కు పట్టాలు ఇస్తున్నామన్నారు.

## వారం - వర్జ్యం

**8-8-2023 మంగళవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి ఆశ్లేష
సప్తమి ఉ.09-21; అశ్వని ఉ.07-05
వర్జ్యం సా.04-31 ల 06-05
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది. శుభ వార్తలు వింటారు.

**వృషభం:** ప్రశాంతత కరువవుతుంది. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**మిథునం:** వృథా ఖర్చులుంటాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**కర్కాటకం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు శ్రమ అధికం.

**సింహం:** భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది. సమస్యలు తీరుతాయి.

**కన్య:** ఆరోగ్య సమస్యలుంటాయి. విద్యార్థులకు అధిక శ్రమ.

**తుల:** క్రయ-విక్రయాలు సామాన్యం. విద్యార్థులకు శుభ యోగం.

**వృశ్చికం:** స్త్రీల వల్ల సమస్యలుంటాయి. వృథా ఖర్చులు అధికంగా ఉంటాయి.

**ధనుస్సు:** ఆందోళన చెందుతారు. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**మకరం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమి స్తారు. క్రయ-విక్రయాలు యథాతథం.

**కుంభం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి అవుతాయి. శ్రమ అధికం.

**మీనం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆర్థికంగా ఆశించిన ఫలితాలుంటాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

08-08Pg3exHMNWJQE:Layout 1 1/1/02 6:10 AM Page 1



# చేనేత కార్మికులకు సీఎం జగన్ శుభాకాంక్షలు

**విజయవాడ,ఆగస్టు7,ప్రభాతవార్తప్రతినిధి:**నేత కారి ్మకుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని వేళల్లోను అందుబాటులో ఉంటుందని ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా సీఎం జగన్మోహనరెడ్డి నేతన్నలకు శుభాకాంక్షలు తెలిపారు.ట్వీటరు వేదికగాను,సీఎంవో విడుదల చేసిన ప్రకటనల్లోను ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నేత కార్మికుల వృతినిపుణుతను ప్రశంసించారు.అత్యంత నైపుణ్యంతో భారతీయ సంప్రదాయక నేత పనితనానికి విశ్వవ్యాప్త ఖ్యాతిని తెచ్చిన చేనేతన్నల ఆర్థిక పరిస్థితులు అత్యంత దుర్భరంగా ఉన్నాయన్నారు,వారి జీవితాల్లో వెలుగులు నింపే దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టి ్టందన్నారు.చేనేతన్నల కష్టాలను తాను ప్రజా సంకల్పయాత్ర సందర్భంలో తాను స్వయంగా గమనించానన్నారు.వారి బాధలు విన్నానన్నారు. వారికి సందర్భంలో ఇచ్చిన వాగ్దా నాన్ని మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేసా మన్నారు. వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం ద్వారా అర్హులైన వారందరికి రూ.24వేలు ఇస్తూ వారికి అండగా ఉంటు న్నామన్నారు. నేతన్నలందరికి జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు అని సీఎం జగన్ వాఖ్యానించారు. చేనేత కార్మి కులకు ఆర్థిక భరోసా కల్పించే 'నేతన్న నేస్తం' అందిస్తు న్నామని సీఎం అందిస్తున్నామన్నారు. ఈ పథకంలో మగ్గం ఉన్న కార్మికులకు ఏటా రూ.24వేలు ఇస్తున్నామన్నారు.



# సామాన్యభక్తులకు తొలి దర్శనం సంతృప్తి

## విఐపి బ్రేక్ దర్శనాల సమయం మార్పు అందరికీ ఆమోదం

## నాలుగేళ్ల ఛైర్మన్ పాలనపై సుబ్బారెడ్డి పరవశం


**తిరుమల,ఆగస్టు 7ప్రభాతవార్తప్రతినిధి:** అఃలాండకోట 'బ్రహ్మాండనాయకుడు...కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి తొలిదర్శనం సామాన్యభక్తులకు కల్పించేలా తీసుకున్న నిర్ణయం తనకెంతో ఆత్మసంతృప్తినిచ్చిందని టిటిడి బోర్డు ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఉద్ఘాటించారు. విఐపి బ్రేక్ దర్శనాల్లో అమలుచేసిన ఎల్ 1,ఎల్2,ఎల్3 టిక్కెట్లు రద్దుచేయడం, ఉదయం వేళ విఐపి బ్రేక్ దర్శన సమయం మార్పుచేస్తూ తీసుకున్న నిర్ణయం అందరినీ సంతృప్తి పరచగలి గామన్నారు. తిరుమల దర్శనానికి వచ్చే సామాన్యభక్తులకు వసతి, ఇతర సదుపాయాలు మెరుగుపరచడం కోసం అనేక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. అయితే సామాన్యభక్తులకు ఆమోదయోగ్యమైన రెండు నిర్ణయాలు మాత్రం ఎప్పటికీ మరువలేమన్నారు. 2019-2023 వరకు నాలుగుసంవత్సరాల పాటు అత్యంత ప్రతిష్టాత్మకమైన టిటిడి ఛైర్మన్గా పనిచేసే అదృష్టం ప్రసాదించిన వేంకటేశ్వరస్వామికి ,తనకు అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డికి ,బోర్డు సభ్యులు, టిటిడి అధికారులు ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి చివరి సమావేశం సోమవారం తిరుమల అన్నమయ్యభవన్లో టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగింది. టిటిడి నూతన ఛైర్మన్ భూమన కరుణాకర్రెడ్డి, బోర్డు సభ్యులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్రెడ్డి, పోకల అశోక్కుమార్, బుర్రామధుసూదన్యాదవ్, కాటసాని రాంభూపాల్రెడ్డి, మూరంశెట్టి రాములు, ప్రసాద్, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తదితరులతో చివరి బోర్డు సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలను మీడియాప్రతినిధులకు వెల్లడించారు.

తిరుమలతిరుపతిదేవస్థానం ధర్మకర్తలమండలి ఛైర్మన్గా వైవి సుబ్బారెడ్డి చివరిసమావేశంలో చర్చించి నిర్ణయించిన అంశాలు ఇలా ఉన్నాయి.తిరుపతి అలిపిరి నుండి తిరుమలకు చేరుకునే కాలిబాటమార్గంలో మొదటిఘాట్రోడ్డులో మోకాలిమెట్లు నుండి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు మిగిలి ఉన్న ప్రదేశంలో పుట్పాత్ షెల్టర్ల నిర్మాణానికి 4కోట్ల రూపాయలు అంచనాతో ఆమోదించారు.తిరుమల-తిరుపతి మధ్య నడుస్తున్న ఆర్టీసి 70వరకు విద్యుత్ బస్సులకోసం తిరుమలలోని ఔటర్రింగు రోడ్డులో 2.20కోట్ల రూపాయలతో ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు, 24కోట్ల రూపాయలతో రెండు ఘాట్రోడ్లలో రక్షణగోడల నిర్మాణం, తెలుగురాష్ట్రాల్లో శ్రీవాణి నిధులతో 26 ఆలయాల అభివృద్ధికి ఆమోదంతెలిపారు. అలాగే టిటిడి ఆస్థాన విద్వాంసదుగూ గరిమెళ్ళ బాలకృష్ణప్రసాద్ను మరో మూడేళ్ళ పాటు నియామకం కొనసాగిస్తూ ఆమోదించారు. దేశవ్యాప్తంగా టిటిడికి ఉన్న 69 భూముల పరిరక్షణకు కంచె ఏర్పాటుకు 1.25కోట్ల రూపాయలు వ్యయం చేయడానికి నిర్ణయించారు. 11కోట్ల రూపాయల అంచనాతో తిరుపతిలోని ఎస్వీసంగీత నృత్యకళాశాల,ఎస్వీ నాదస్వర పాఠశాలలో చదువుతున్న బాలురకు హాస్టల్ భవనం నిర్మాణం, తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయంలో కైంకర్యాలకు వినియోగించేందుకు ఎస్వీ గోసంరక్షణశాలలో 4.25కోట్ల రూపాయలతో సంప్రదాయ పద్ధతిలో నెయ్యితయారీప్లాంట్ ఏర్పాటుకు నిర్ణయించారు. తిరుపతిలో యాత్రికులకోసం నిర్మాణమవుతున్న శ్రీనివాససేతు వారధికి చివరివిడతగా టిటిడి వాటా 118.83కోట్ల రూపాయలు పనులు పూర్తికాగానే చెల్లించడానికి బోర్డు ఆమోదించింది. తిరుపతిలో త్వరలో అందుబాటులోకి రానున్న పద్మావతి చిన్నపిల్లల సూపర్స్పెషాలిటీ ఆస్పత్రికి అవసరమైన స్పెషలిస్టు డాక్టర్లు, డ్యూటీ డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, ఇతర పారామెడికల్ సిబ్బంది నియామకానికి అనుమతినిచ్చారు. అదేవిధంగా 75.86కోట్ల రూపాయలతో అత్యాధునిక వైద్యపరికరాల కొనుగోలుకు ఆమోదం తెలిపారు. అంతకుముందు అన్నమయ్యభవన్లో గత నాలుగేళ్ళ సుబ్బారెడ్డి అధ్యక్షతన పాలకమండలి తీసుకున్న ముఖ్యమైన నిర్ణయాలకు సంబంధించి పవర్పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.

# చెన్నైలో వేంకటేశ్వరస్వామి ఆలయం

## అభివృద్ధికి దాతలు భారీ విరాళం -రూ.5.11కోట్లు అందజేత

**తిరుమల,ఆగస్టు 7ప్రభాతవార్తప్రతినిధి:** తమిళనాడురాష్ట్రం చెన్నైనగరంలో టి.నగర్లోని వెంకటనారాయణరోడ్డులో ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయం విస్తరణ, అభివృద్ధికోసం స్థలం కొనుగోలుకు పలువురు దాతలు 5.11కోట్ల రూపాయలు డిడిలను



అందజేశారు. చెన్నైస్థానిక సలహామండలి అధ్యక్షుడు శేఖర్రెడ్డి నేతృత్వంలో తొమ్మిదిమంది దాతలు కలసి టిటిడికి 5.11కోట్ల రూపాయలు విరాళాలను సోమవారం అన్నమయ్యభవన్లో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డిలను కలసి అందజేశారు. చెన్నైలో ప్రస్తుతం ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయం విస్తరణకోసం స్థలం కొనుగోగులకు ఈ మొత్తాన్ని అందించారు. ఆలయానికి ఆనుకుని 35కోట్ల రూపాయలు విలువైన 5.5గ్రౌండ్ల స్థలాన్ని చెన్నై స్థానిక సలహామండలి గుర్తించింది. ఈ స్థలం కొనుగోలుకు ఇప్పటికే కొందరు దాతలు 8.15కోట్ల రూపాయలు విరాళంగా అందించారు. తాజాగా సోమవారం 5.11కోట్ల రూపాయలు విరాళాలను ర్యాపిడ్కేర్గ్రూప్ 1.50కోట్ల రూపాయలు, కోయంబత్తూరుకు చెందిన వెంకటసుబ్రమణ్యం, నాగరాజన్, సిఆర్ కన్స్ట్రక్షన్స్ సంస్థ ఒక్కొక్కరు కోటి రూపాయలు, శ్రీచరణ్, శెంబగమూర్తి ఒక్కొక్కరు 20లక్షలు, నరేష్సుబ్రమణ్యం, బలహాకెమికల్స్ప్రైవేట్ లిమిటెడ్ ఒక్కొక్కరు 10లక్షలు,నీలాద్రి ప్యాకింగ్స్ 1లక్ష రూపాయలు విరాళాలను అందించారు.

# మంత్రి అప్పలరాజు వ్యాఖ్యలపై ఇసికి అచ్చెన్నాయుడు ఫిర్యాదు

**అమరావతి, ఆగస్టు 7, ప్రభాతవార్త ప్రతినిధి:** అర్హత ఉన్నప్పటికీ ప్రతిపక్ష పార్టీల ఓట్లను, సానుభూతిపరుల ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించాలంటూ మంత్రి సిదిరి అప్పలరాజు చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి దృష్టికి తీసుకెళ్లినట్లు ఎపి తెదేపా అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఫామ్-7 ద్వారా పెద్దఎత్తున ఓటర్లను తొలగించేందుకు కుట్ర చేస్తున్నారని అన్నారు.

ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 20.50 లక్షల ఓటర్లను జాబితా నుంచి తొలగించారని, ఏ కారణంతో ఆయా ఓటర్ల జాబితా లో తొలగించారో వివరిస్తూ జాబితా ఇవ్వాలని అన్నారు.

# టిటిడి ఛైర్మన్గా సుబ్బారెడ్డి మార్గదర్శకులు

## ఆయన సేవలు అనుసరణీయం - టిటిడి నూతన ఛైర్మన్ భూమన



**తిరుమల,ఆగస్టు 7ప్రభాతవార్తప్రతినిధి:**ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానం ధర్మకర్తలమండలి ఛైర్మన్గా వైవి సుబ్బారెడ్డి అందరికీ మార్గదర్శకులని, నాలుగేళ్ళపాటు ఆయన అందించిన సేవలు అనుసరణీయమని టిటిడి నూతన ఛైర్మన్గా నియమితులైన తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్రెడ్డి కొనియాడారు. సుబ్బారెడ్డి ఛైర్మన్గా తన పదవీకాలంలో సామాన్యభక్తులకు మెరుగైన వసతులు కల్పించడానికి, దేవస్థానం అభివృద్ధికి ఎంతో కృషి చేశారని ప్రశంసించారు. వివాదరహితుడు, సౌమ్యుడుగా అందరి మన్ననలు అందుకున్న వైవి సుబ్బారెడ్డి నుంచి తాము చాలా నేర్చుకున్నామని చెప్పారు. బోర్డు సభ్యులందరూ ఆయన సేవలను కొనియాడారు. సోమవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవన్లో చివరి ధర్మకర్తలమండలి సమావేశం జరిగింది, ఈ సమావేశం సందర్భంగా సుబ్బారెడ్డిని నూతన ఛైర్మన్ కరుణాకర్రెడ్డి దుశ్శాలువతో,శ్రీవారి చిత్రపటంతో సత్కరించారు.

# చేనేతలను నిర్వీర్యం చేస్తున్న జగన్ సర్కార్

## - సబ్సిడీలు, ప్రోత్సాహకాలు రద్దు చేసిన ప్రభుత్వం

## - టిడిపి కేంద్ర కార్యాలయంలో జాతీయ చేనేత దినోత్సవంలో నేతలు

**అమరావతి, ఆగస్టు 7, ప్రభాతవార్త ప్రతినిధి:** పోగుల్ని జగకలిపి బట్ట నేసి మనిషి మానాన్ని కాపాడు మహోన్నత వర్గం చేనేత వర్గమని, అలాంటి చారిత్రక నేపథ్యం కలిగిన చేనేతలు గత నాలుగేళ్లుగా అత్యంత దుర్భరమైన పరిస్థితులుఎదుర్కొంటున్నారని తెదేపా సీనియర్ నేత, మాజీ ఎంపి నిమ్మల క్రిష్ణప్ప ఆవేదన వ్యక్తంచేశారు..చేనేతలు దాడులకు గురవుతున్నారని, హత్యలు, అత్యాచారాలతో అస్థిత్వాన్ని కోల్పోతున్నారని వాపోయారు.. ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోవాలంటే , అన్ని రంగల్లో చేనేతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సోమవారం తెదేపా కేంద్ర కార్యాలయంలో జరిగిన జాతీయ చేనేత దినోత్సవంలో ఆయన ప్రసంగించారు. తెదేపా బిసి ఫెడరేషన్ ప్రధాన కార్యదరనఇశ వీరంకి వెంకట గురుమూర్తి అధ్యక్షత వహించారు.. నిమ్మల మాట్లాడుతూ, పిరికివాడిగా వందేళ్లు బతికే కంటే... తెగించి పోరాడి పదేళ్లేబతికినా చాలన్నారు.. ప్రశ్నించే వారే ఉండకూడదు.. అనేలా జగన్రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు.. ఇలాంటి వారిని మనం ఎదురించాలని పిలుపునిచ్చారు.. హక్కుల కోసం పోరాడాలని, 14శాతం జనాభా ఉన్నప్పటికీ రాజకీయంగా ఎన్ని అవకాశాలు అందుకున్నామో గణాంకాలు తీస్తే ఆశ్చర్యం కలుగుతుందన్నారు. కాలంతోపాటు పరిగెత్తాల్సిందే అన్నారు. అపుడు అన్నిరకాలుగా ముందుకు వెళ్తామన్నారు. జగన్ రెడ్డి నాయకత్వం తయారుచేయకపోగా, చేనేతల నుంచి వచ్చే నాయకుల్ని అణచివేసేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇటీవల ధర్మవారానికి చెందిన వ్యాపారులపై విజయవాడలో చేసిన దాడి ప్రత్యక్ష నిదర్శనమని పేర్కొన్నారు..

**మంగళగిరిలో చేనేత భవనాన్ని కూల్చివేసిన ప్రభుత్వం: ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ**

ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ, చేనేతలకు గొడవపడే మనస్తత్వం లేదన్నారు. గాంధీజీ చేనేతల్ని ప్రోత్సహించారని అన్నారు.. తర్వాత చంద్రబాబు చేనేతకు తోడుగా నిలిచారని తెలిపారు. కానీ జగన్రెడ్డి చేనేత రంగాన్ని భ్రష్టుపట్టించారని పేర్కొన్నారు. మంగళగిరి పార్టీ



సోమవారం టిడిపి జాతీయ కార్యాలయంలో చేనేత దినోత్సవ సభలో మాట్లాడుతున్న నిమ్మల క్రిష్ణప్ప, వేదికపై ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ తదితరులు

అందుకే జగన్రెడ్డి మనపై దాడులకు ఉసిగొల్పుతున్నారని అన్నారు.. మంగళగిరిలో చేనేత భవనం కూల్చారని, తెదేపా హయాంలో చేనేతల సబ్సిడీలు, ప్రోత్సామకాలు , పరికరాలు అందించే పథకాలంటే, నేడు అన్నీ రద్దుచేసి అణచివేస్తూ, అవమానాలకు గురిచేస్తున్నారని అన్నారు. చేనేత సమస్యలపై గళం విప్పి గర్జించినపుడే మనం ముందుకు వెళ్లగలమని పేర్కొన్నారు. బిసి కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ బొద్దు వేణుగోపాల్రావు మాట్లాడుతూ, చేనేతలు అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వ ప్రోత్సాహకాలు అవసరం అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలకు వ్యవసాయం తర్వాత చేనేత రంగం అతిపెద్ద మార్గమని అననఆనరు. నేతన్న నేస్తం అని ప్రకటించిన అన్నీ రద్దుచేయటం దుర్మార్గమైన చర్య అని అన్నారు. తెదేపా బిసి సెల్ ఉపాధ్యక్షుడు కాంద్రు శ్రీనివాసరావు మాట్లాడుతూ, నాడు సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ, చేనేతలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.. చేనేతలకు చేతినిండా పనిదొరకాలనే లక్ష్యంతో నాడు ఎన్టీఆర్ జనతా వస్త్రాలు పథకానికి శ్రీకారంచుట్టారని అన్నారు. తర్వాత చంద్రబాబు చేనేతల జీవన ప్రమాణాలు పెంచేందుకు సబ్సిడీలు ఇచ్చి, పరికరాలు అందించి ప్రోత్సహించారన్నారు. ఉపాధి అవకాశాలను పెంచారని అన్నారు. మగ్గం గుంత నుంచి బయటకు వచ్చి మార్కెట్లో ఉన్న అవకాశాల మేరకు పనితీరును మార్చుకోవాలని అపుడే ఆర్థికంగా మెరుగవుతామని అన్నారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి తమిశెట్టి జానకీదేవి, బిసి ఫెడరేషన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గంజాం రాఘవేంద్ర సహా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈసందర్భంగా చేనేత వృత్తిపై ఆధారపడిన 20మంది చేనేత కళాకారులను సత్కరించారు.

# ప్రతి భక్తునికి సుదర్శనం: సత్వర దర్శన భాగ్యం కలగాలి

## ఆడికృత్తిక ఉత్సవాల ఏర్పాట్లును సమీక్షించిన ఛైర్మన్

**శ్రీకాళహస్తి,ఆగస్టు 7 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలోనూ, అనుబంధ ఆలయమైన విజ్ఞాన గిరిపై వెలసిన కుమారస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఉత్సవాలు నేటి నుంచి (మంగళవారం) ప్రారంభం కానున్నాయి.ఈ సందర్భంగా సోమవారం ఆలయ ఇఒ వికె సాగర్బాబు ,ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, డి వై యస్ పి బీమారావు,సిఐలు విక్రమ్, అజయ్ తన సహచర ఉద్యోగులు,సిబ్బందితో కలసి ఏర్పాట్లును సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయానికి వస్తున్న భక్తులతో చర్చించారు. నారదపుష్కరిణిలో కొత్తగా వదలిన నీటిలో ఆలంను కలపాలని సూచించారు. మెట్లపై భక్తులు కర్పూరం వెలగించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెండు రోజులుగా ఇంజనీరింగ్ పోలీసు అధికారులతో కలసి ఏర్పాట్లును సమీక్షించారు. వేలాది మంది తరలివచ్చే ఈ ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకొనుటకు ఇఒ ఎప్పటికప్పుడు ఏర్పాట్లను సమీక్షిస్తున్నారు. శ్రీకాళహస్తి డివైయస్పి బీమారావు, అర్బన్ సిఐ ,ఎస్ఐలు కలసి భరణి, ఆడికృత్తికకు హాజరయ్యే భక్తులకు సుదర్శనం ఇతర సదుపాయాల కల్పనలో ఆలయాధికారులు తీసుకున్న ఏర్పాట్లకు సంబంధించి సమీక్షించారు.ఆలయం కొండపై ఉండటంతో ఓ వైపు నుంచి దర్శనానికి అనుమతించటం మరో వైపు బయటకు పంపుటకు క్యూలైన్లు ఏర్పాటు చేశారు. క్యూలైన్లలో భక్తులు ఎక్కువ సేపు నిరీక్షిస్తారు కాబట్టి వారికి మంచినీటి సదుపాయం కల్పించాలని నిర్ణయించుకున్నారు. అలాగే క్యూలైన్లలో భక్తులకు ఎదైనా అవసరమైతే వెంటనే సెక్యూరిటి స్పందించే విధంగా ఆదేశించారు. ఇక ఆడికృత్తిక సందర్భంగా వివిధ స ్వచ్ఛంద సేవా సంస్థలు నిర్వహించే సేవా కార్యక్రమాలకు ఎక్కడ స్థలం కేటాయించాలనే అంశాన్ని కూడా అధికారులు చర్చించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వితరణలకు అవకాశం కల్పించాలని చరి ్చంచారు.దర్శనం వేళలుకూడా పారదర్శకత పాటించాలని ఆలయ అర్చకునికి సూచించారు. సాధ్యమైనంత వరకు అంతరాలయ దర్శనాలకు స్వస్తి చెప్పాలని ఆదేశించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా వెలసి కుమారస్వామి ఆలయంలో ప్రదాన ఉత్సవాలు భరణితో ప్రారంభమౌతుంది.ఈ నేపథ్యంలో ఆలయాధికారులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా దర్శనాలకు కోనేరులో స్నానాలకు ప్రాముఖ్యత ఇస్తున్నారు.



కొండపై ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఛైర్మెన్, ఇఓ,డివైయస్పి

కోనేరులో నీరు లేకున్నా పంపింగ్ చేశారు. ఇది తెప్పోత్సవాలకు మాత్రమే ఉపయోగపడుతుంది. దాంతో భక్తులకు ప్రత్యేక స్నానఘట్టాల్ని ఏర్పాటు చేశారు. ట్యాంకర్లు పెట్టి డ్రమ్ములతో నీటిని నిల్వ చేశారు. భరణి సందర్భంగా మంగళవారం మధ్యాహ్నం నుంచే భక్తులు తరలి వస్తారని అంచనా వేసి ఏర్పాట్లు చేపట్టారు. బుధవారం ఆడికృత్తిక సందర్భంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేపట్టారు.సోమవారం పరిశీలనజరిపిన వారిలో డిఇఇ శ్రీనివాసులురెడ్డి,స్థపతి కుమార్, ఎఇఒ లోకేష్రెడ్డి,ఎఇఇ వేణుగోపాల్, వర్క్ ఇన్స్పెక్టర్ బాలాజి తదితరులు పాల్గొని కోనేరు వద్ద పరిశీలించారు.

# టిటిడి బోర్డుకు ప్రత్యేక ఆహ్వానితుల నియామకం కేసు 11కు వాయిదా వేసిన హైకోర్టు

విజయవాడ,ఆగస్టు7,ప్రభాతవార్తప్రతినిధి: తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) బోర్డుకు ప్రతే ్యక ఆహ్వానితుల నియామకాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషనల్పై హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) బోర్డుకు ప్రత్యేక ఆహ్వానితులను నియమిస్తూ ఏపీ దేవాదాయ చట్టానికి సవరణ తీసుకుని వచ్చింది.ఈ చట్టాని ్న సవాల్ చేస్తూ కొందరు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.ఇందుకు సంబంధించి గతంలో ఏపీ హైకోర్టు ప్రతే ్యక ఆహ్వానితుల నియామకంపై స్టే విధించింది.ఈ కేసు తదుపరి క్రమంలో నేడు హైకోర్టు విచారించింది.బోర్డులో భారీగా ప్రత్యేక ఆహ్వానితులను నియమించడం నిబంధనలకు విరుద్ధమని పిటిషనర్ తరపు న్యాయవాది వై.బాలాజీ వాదనలు వినిపించారు.గతంలో ఈ అంశంపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన క్రమంలో పాలక మండలి నియామకాలకు సంబంధించి చట్టబద్ధత కల్పించేందుకే దేవదాయచట్టాన్ని సవరించారన్నారు. వాదనలు విన్న హైకోర్టు తదుపరి విచారణను ఈ .నెల 11వ తేదికి వాయిదా వేసింది. ఇదే సందర్భంలో నేడు జరిగిన టీటీడీ పాలక మండలి సమావేశానికి వెళ్ళడానికి తమకు అనుమతిని ఇవ్వాలని పలువురు ప్రత్యేక ఆహ్వానితులు వేసిన పిటిషన్ను న్యాయస్థానం

# లెక్కనేనంత మంది పిఆర్ఓలు: వ్యవస్థ అధ్వాన్నం

**శ్రీకాళహస్తి, ఆగస్టు 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో వెలసిన స్వయంభువు వాయులింగేశ్వరుని దర్శనార్థం భక్తి శ్రద్దలతో వస్తున్న భక్తులు ఇక్కడకు వచ్చిన తరువాత నిలువు దోపిడికి గురౌతున్నారు.

దాంతో తమ బాధలను ఎవరికి చెప్పుకోవాలో తెలియని భక్తులు తమ రోదనను మౌనంగా వాయు లింగేశ్వరునికి నివేదించి వెళుతున్నారు.

**చైర్మన్ వద్దకు పంచాయితి!**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో గత మూడేళ్లుగా లెక్కలేనంత మంది ఎపిఆర్ఓలుగా మారింది. సోమవారం ఉదయం నుంచి ఆలయంలో విఐపిల తాకిడి పెరగగా సామాన్యభక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది.

**దళారుల అడ్డాగా మారిన ఆలయం:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి నాలుగు దారులున్నాయి. ఒక దారిలో అధికారులు కట్టడి చేయాలనుకుంటే దళారులు మూడు దారులను వెతుక్కుంటున్నారు. తమ పబ్బం గడుపుకుంటున్నారు. దళారుల వ్యవస్థతో భక్తులు నిలువు దోపిడికి గురౌతున్నారు.ఈ పంచాయతీ సోమవారం ఛైర్మెన్ చాంబర్కు చేరింది.ఇక్కడ ఓ ప్రజాప్రతినిధి ఓ వాడకు చెందినయువకునికి ఇక్కడ ఎపిఆర్ఓ కార్యాలయంలో అవకాశం కల్పించినట్లు చెబుతున్నారు. ఆతను ఓ పార్టీ ఎనిమిది మందిని ప్యాకేజ్ మాట్లాడుకున్నారు.ఒక్కొక్కరి వద్ద రూ.500లచొప్పున వసూలు చేసుకున్నారు. ఎనిమిది మంది వద్ద రూ.4వేలు వసూలు చేసుకున్నారు.ఈ అంశం ఆలయంలో పర్యవేక్షి స్తున్న డెప్యూటి ఇఒ వెంకటసుబ్బయ్య పట్టుకున్నారు. పార్టీకి డబ్బులుతిరిగి ఇప్పించారు. దళారి రూపంలో ఉన్న ఎపిఆర్ఓ ను రావద్దని ఆదేశించారు. దాంతో పంచాయితి ఛైర్మెన్ ఛాంబర్కు చేరింది. ఆదళారికి సంబంధించిన ఓ నాయకుడు ఛైర్మెన్ వద్ద ఆతను అప్పుల పాలయ్యాడంటూ మొదటి తప్పుగా క్షమించమని కోరారు.ఒక దశలో ఆగ్రహించిన ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అప్పుల పాలైతే హుం డీలు ఎత్తుకు వెళ్ళండని కోసంగా వ్యాఖ్యానించారు.కాగా మరో విజయవాడకు చెందిన ఓ జర్నల్కు సంబంధించిన యజమాని బంధువులు ఆరుగురు రాగా వారిని సెక్యూరిటి మధ్యపెట్టి ఒక్కొక్కరి వద్ద రూ.500ల చొప్పున వసూలు చేసుకున్నారు.

**కార్పార్కింగ్ వద్దనే ప్యాకేజీలు:**

భక్తులు ఆలయంలోనికి ప్రవేశించకముందే కార్పార్కింగ్ల వద్ద ప్రవేశ గోపురాల వద్ద దళారులు తిష్టవేస్తున్నారు. అక్కడే దళారులు ప్యాకేజిలు మాట్లాడుకుంటున్నారు.అక్కడి నుంచే అక్రమ వసూళ్ళు ప్రారంభమౌతున్నాయి.ఇక్కడ ఒకరని కాదు. ఓ వైపు రాజకీయ నాయకుల సిపార్సులతో చేరిన వారు. మరో వైపు వారి ముసుగులో కొందరు సెక్యూరిటి సిబ్బంది, మరో వైపు హోంగార్డులు కూడా రహస్యంగా పార్టీలతో ప్యాకేజిలుమాట్లాడుకుని దర్శనాలంటూ జేబులు నింపుకుంటున్నారనే విమర్శలు చోటు చేసుకున్నాయి. శ్రీకాళహస్తిలోని నిరుద్యోగులకు దేవస్థానం ఉపాధి కేంద్రంగా మారింది.ఎవరైనా నాయకుని వద్దకు ఉపాధి కోసం ఆలయంలో ఎపిఆర్ఓగా ఉండమంటూ పంపుతున్నట్లు విమర్శలు చోటు చేసుకున్నాయి.



# తెలంగాణా అభివృద్ధి బిఆర్ఎస్తోనే

## -తిరుమలలో మంత్రి హారీష్రావు

**తిరుమల,ఆగస్టు 7ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణారాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి కెసిఆర్ పథకాలు అమలుచేశారని, నీటిప్రాజెక్టులు నిర్మాణంతో సస్యశ్యామలంగా నదులు,చెరువులు అభివృద్ధి జరిగిందని తెలంగాణామంత్రి హరీష్రావు తెలిపారు. తెలుగురాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, అందరూ ఆనందంగా జీవించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని సోమవారం వేకువజామున మంత్రి హరీష్రావు, తెలంగాణా పర్యాటకశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి కెఎస్ శ్రీనివాసరాజుతో కలసి తిరుమల ఆలయం వద్దకు చేరుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. వేకువజామున ఆలయంలోనికి చేరుకుని శ్రీవారి సుప్రభాతసేవలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# బంగారు హంసపై షణ్ముఖుని దివ్యదర్శనం



**శ్రీకాళహస్తి,ఆగస్టు 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలోనూ, అనుబంధంగా నిర్వహిస్తున్న కుమారస్వామి ఆలయంలో జరుగుతున్న ఆడికృత్తిక మహోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం వల్లిదేవ సేన సమేతుడైన సుబ్రమణ్యం స్వామి షణ్ముఖుడుగా భక్తులకు తన దివ్యతేజస్సుతో దర్శనమిచ్చారు. ఆలయంలోని అలంకార మండపంలో రాజేష్ గురుకుల్ స్వామి అమ్మవార్లను ఆకట్టుకునే విధంగా ముస్తాబు చేశారు.ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఒ కె వి సాగర్బాబు వారి సహచర సభ్యులు హారతులందుకున్నారు. అక్కడ నుంచి ఆలయంలో ప్రదర్శనలు జరిపి బోయిలు మోసుకుంటూ శివయ్య గోపురం, రాజగోపురం గుండా వాహనాల మండపం వద్దకు తీసుకొచ్చారు. ఇక్కడ బంగారు హంసవాహనంపై ప్రతిష్టించి పురవీధుల్లో ఊరేగింపు జరిపారు. స్వామివారి గ్రామోత్సవం తేరువీధి, నెహ్రూవీధి, సినిమావీధి, బాబూ అగ్రహారం, నగరి వీధి, బజారువీధుల మీదుగా సాగింది. పలువురు భక్తులు దర్శించుకున్నారు.నాలుగుమాడా వీధుల్లోని ప్రజలు మొక్కులు తీర్చుకున్నారు.బంగారు హంస వాహనంపై స్వామి అమ్మవార్ల శోభకు అలంకారం ఎంతో తోడైంది.ఉత్సవంతో పాటు ఆలయ ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్ దఫేదార్లు పర్యవేక్షించారు.ఉత్సవానికి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ను ఎఎస్ఐ రియాజ్ వారి సిబ్బంది పర్యవేక్షించారు.



కుప్పంలో మీడియా సమావేశంలో ప్రసంగిస్తున్న రాష్ట్ర ఇడబ్ల్యుఐడిసిసి ఛైర్మన్ నాగార్జున యాదవ్

# కుప్పంలో వీడ్కోలు పార్టీకి చంద్రబాబు సిద్ధంగా ఉండాలి

## రాష్ట్ర ఇడబ్ల్యుఐడిసిసి ఛైర్మన్ నాగార్జున యాదవ్

**కుప్పం, ఆగస్టు 7 ప్రభాతవార్త** కుప్పం నియోజకవర్గంలో 2024 ఎన్నికల్లో తెదేపా అధినేత చంద్రబాబునాయుడు ఓడిపోవడం ఖాయమని వీడ్కోలు పార్టీకి చంద్రబాబు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర విద్య, సంక్షేమమౌలిక వసతుల అభివృద్ధి కార్పోరేషన్ ఛైర్మన్ నాగార్జున యాదవ్ పేర్కొన్నారు. సోమవారం కుప్పం నియోజకవర్గంలో ఆయన పర్యటించారు. కుప్పం,శాంతిపురం మండలాల్లోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో నాడు-నేడు పనులను పరిశీలించారు. అనంతరం కుప్పం ఆర్అండ్బి అతిథిగృహంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి పాలనలో విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. గత చంద్రబాబు పాలనలో ప్రభుత్వ పాఠశాలల్లో కనీసం మరుగుదొడ్లు కూడా ఉండేవి కావన్నారు. ప్రభుత ్వ బడుల పరిస్థితి గతంలో దీనాతిదీనంగా ఉండేవన్నారు. ప్రతి విషయాన్ని ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు తానే కనిపెట్టానని అనుకుంటారని విమర్శలు చేశారు.

8-8Pg4F :Layout 1 1/1/02 6:08 AM Page 1



వార్త

ఏమి తెలియని అమాయకులకు మౌనమే సగం బలం. అయితే ఈ సూక్ష్మం తెలుసుకున్న వారిని అమాయకులని అనుకోలేము.

- సాధి

# ఆగిన 'ఉద్యమ గళం'

కదిలేదీ.. కదిలించేదీ, పెనునిద్దుర వదిలించేదిగా నాలుగు దశాబ్దాలపాటు తెలుగునాట నినదించిన 'ఉద్యమ గళం' నిలిచిపోయింది. గద్దర్ ఒకమాట కాదు.. కేవలం పాట కాదు.. విప్లవోద్యమబాట. ఆయన గజ్జెకట్టి గళమెత్తితే, గొంగడి కప్పుకొని పదం కదిపితే..అది జనాన్ని రెండు మూడు తరాలపాటు ఉర్రూతలూగించింది, కర్తవ్యోన్ముఖులను చేసింది. పెత్తందారీ వ్యవస్థలోని బూజును దులిపి, తాను చేతపట్టిన ఎర్రకర్రతో సమాజానికి పట్టిన చీడపీడలను వదిలించి ఒక కొత్త వ్యవస్థ నిర్మాణానికి ముందుకు కదిలినవాడాయన. మన చుట్టూ కనిపించే ఎన్నోరకాల సమస్యలను పాటల్లోకి ఎక్కించి, ప్రజల వేదనలను పల్లవులుగా మార్చి, జనం మధ్య నిలబడి ఆ జనం చేత జేజేలందుకున్న ప్రజాగాయకుడు. 1949లో అంటే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రెండేళ్లకు మెదక్ జిల్లా తూప్రాన్‌లో శేషయ్య, లక్ష్మమ్మ దంపతులకు జన్మించిన గుమ్మడి విఠల్‌రావు బ్యాంక్‌లో క్లర్క్‌గా ఉద్యోగ జీవితం ప్రారంభించినా అక్కడితో ఆగిపోలేదు. ఈ సమాజానికి,ఎన్నో బాధలుపడుతున్న తన చుట్టూ ఉన్న ప్రజా సమూహానికి ఎంతో కొంత సేవ చేయాలని భావించి ఉద్యోగాన్ని వదిలి ఉద్యమబాట పట్టారు. 1982లోఅంటే ఏడేళ్లపాటు బ్యాంక్ ఉద్యోగం సాగించిన అనంతరం రాజీనామా చేసి అప్పటికే ప్రజా చైతన్యానికి కృషి చేస్తున్న జననాట్యమండలిలో చేరి ఆ కళాకారులతో గొంతు కలిపారు. అది మొదలు ఎన్నో దశలు,ఎంతో ప్రస్థానం, ఇక వెనుదిరిగి చూడలేదు. జనచైతన్యమే తన జీవిత లక్ష్యంగా సాగారు. చెమట చుక్కలనే అమృత బిందువులుగా భావించి దుక్కిదున్నే రైతన్నలకు తోడుగా నిలబడ్డారు. వారికి జరుగుతున్న అన్యాయాలపై గళమెత్తారు. 1973 నుంచే పాటలు రాయడం ప్రారంభించినా, అనతి కాలంలోనే ఆయన విప్లవ గీతాలకు ఎనలేని ప్రచారం లభించడంతో అటు శ్రీకాకుళం నుంచి ఇటు చిత్తూరు దాకా, జగిత్యాల, వరంగల్, కరీంనగర్ మీదుగా ఆయన 'పదయాత్ర' నిరాఘాటంగా సాగిపోయింది. విప్లవోద్యమంలో వెన్నుచూపకపోవడమంటే కత్తిమీద సాము చేయడమే. అయినా వెరవకుండా, సామాజికంగా దోపిడీకి గురవుతున్న వర్గాలకు వెన్నుదన్నుగా నిలిచారు. 'పోదమురో జనసేనతో కలిసి, పోదమురో ఎర్రసేనతో కలిసి' అంటూ గద్దర్ రాసి, పాడిన పాట 1970 దశకంలో యువతను ప్రజా ఉద్యమాలవైపు పరుగులు పెట్టించింది. అసంతృప్తితో విసిగివేసారిన యువతలో కొత్తరక్తం ఎక్కించి వారిని ఆశాజీవులుగా మార్చిన డాక్టర్‌గా అప్పట్లో ఎంతో పేరు సాధించిన గద్దర్ తరువాత తన'పదయాత్ర' వేగం పెంచారు. ఆయన విప్లవగీతాల పట్ల ఆకర్షితులైన కొందరు ఉన్నతాదర్శాలుగల నిర్మాతలు, దర్శకులు తమ సినిమాలలో కూడా ప్రవేశపెట్టి వాటికి మరింత ప్రచారం కల్పించారు. 1979 నాటి మా భూమి సినిమాలో గద్దర్ పాట 'బండెనక బండి కట్టి' మొత్తం ప్రజలందరిని కదిలించింది. అందరు ఆయన వెనుకే నడిచేట్లు చేసింది. ఆ పాటలోని 'బండెనుక బండికట్టి పదహారు బండ్లు కట్టి.. ఏ బండ్లపోతవు కొడుకో నైజాము సర్కారోడ..' చరణాలు అందరినోళ్లలో నర్తించాయి. ప్రజలను చైతన్యవంతులను చేయడానికి చాలా కాలం ఆయన ఒగ్గు,బుర్ర కథ ప్రదర్శనలు కూడా ఇచ్చారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పంజాబ్‌లో జరిగిన 'గదర్ పోరు'ను స్ఫూర్తిగా తీసుకొని తాను కూడా 'గద్దర్'గా వ్యవహారంలోకి వచ్చినప్పటి నుంచి ఆంధ్ర, తెలంగాణ, రాయలసీమల్లో ఆయన పేరు మార్మోగిపోయింది. ఉత్తరాంధ్రలో అప్పటికే విప్లవగీతాలతో ప్రజాచైతన్యానికి కృషి చేస్తున్న వంగపండు ప్రసాదరావుతో కలిసి ఎన్నో ప్రదర్శనలు ఇచ్చిన గద్దర్ తరువాత మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా, బీహార్‌లో కూడా గణనీయమైన ప్రాచుర్యం పొందారు. 1969 తెలంగాణ ఉద్యమంలోనే చురుకుగా పాల్గొన్న గద్దర్ తర్వాతి కాలంలో ఎన్నో ఉద్యమగీతాలతో ఆడి,పాడి మలిదశ ఉద్యమంలో కూడా ఎనలేని కృషి చేశారు. పీపుల్స్‌వార్, తర్వాత మావోయిస్టు పార్టీతో కలిసి అడుగులు వేసిన గద్దర్ 1997 ఏప్రిల్ 6న కాల్పులకు కూడా గురయ్యారు. ఆ తూటాలలో ఒకటి ఆయనను కడదాకా వెన్నాడింది. అయినా ఎప్పుడూ, దేనికీ జంకని ధీరత్వంతో తన లక్ష్యంవైపు ఆయన సాగిపోయారు. మావోయిస్టు సిద్ధాంతాలను కూడా పక్కనబెట్టి కొన్ని సందర్భాలలో ఆయన తనదైన మార్గంలో నడిచారు. ఎన్నికల్లో ఓటు వేయడం, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి మద్దతివ్వడం వంటి సొంత కార్యాచరణతో మావోయిస్టు మార్గానికి భిన్నంగానే ఆయన సాగినా, ప్రజలకు మాత్రం ఆయన మరింత చేరువవుతూ వచ్చారు. 'ప్రజాయుద్ధ నౌక'గా నిలిచారు. తన పాటలతో ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా మిగిలారు. ప్రజల సమస్యలపై కలంపట్టినా, ఉద్యమం కోసం గళం కదిపినా ప్రతిపదంలోను తన ముద్ర కనిపించేలా గద్దర్ చాలా శ్రద్ధ తీసుకునేవారు. ఈ బాంచన్ బతుకులు వద్దురా, నీ పాదం మీద పుట్టుమచ్చనై చెల్లెమ్మా, అమ్మా తెలంగాణమా, ఆకలికేకల గానమా, సిరిమల్లె చెట్టు కింద లచ్చుమమ్మో, పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా.. పోరు తెలంగాణమా వంటి ఎన్నెన్నో వందల గీతాలు గద్దర్‌ను తలచుకొంటే చాలు ప్రతి గుండెలోను ఎంతకాలమైనా ప్రతిధ్వనిస్తూనే ఉంటాయి. అటు నక్సల్బరీ ఉద్యమం నుంచి ఇటు తెలంగాణ పోరుయాత్ర దాకా గద్దర్ జీవితం ఒక సుదీర్ఘ ప్రస్థానం. ఎన్నో ఒడిదుడుకులు, మరెన్నో ఆటుపోట్లు అయినా ఆగిపోని 'పదయాత్ర' గద్దర్ విప్లవ జీవితానికి అద్దంపడుతుంది. రాజకీయాలవైపు కూడా ఆయన ఆసక్తి చూపినా, ఎన్నికలలో పోటీ చేయాలని కూడా ఒక దశలో భావించినా, ఆధ్యాత్మిక మార్గం కూడా ఆకర్షించినా, గద్దర్ అంటే ఎప్పటికీ ఒక విప్లవ గీతమే, సామాజిక విప్లవమే.

సాధారణంగా ప్రతివారు 'నాకు' ముక్తి కావాలనుకుంటారు. ఇది సరికాదు. 'నాకు' అనే పదం నుండి ముక్తి కావాలి.



రమణ మహర్షి

మనిషి బుద్ధిని కోల్పోయి, ఉద్రేకానికి లొంగిపోయినప్పుడు తన మానవత్వాన్ని కోల్పోతాడు.



ఇలియట్

# ఉనికిని కోల్పోతున్న వామపక్షాలు!

**ఎన్నికల రాజకీయాలలో రోజురోజుకు ఈ పార్టీలు ఉమ్మడిగా కలిసి పోరాడి వామపక్ష భావజాలం అస్తిత్వం నిలుపుకోవడానికి ప్రయత్నించకుండా ఇంకెంత కాలం బూర్జువా పార్టీలకు మొదలైన వారికి ఎన్నికల సమయంలో అనుబంధ పార్టీలుగా పనిచేస్తారు? వారు వామపక్షాలను 'తోక' పార్టీలు' అంటూ విమర్శించినా ఈ సడించినా సరే ఎన్నికల సమయంలో పొత్తులకై వారిని ఆశ్రయిం చడం దేనికి? వామపక్షాలు మన ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఒక రకంగా, దేశవ్యాప్తంగా రోజురోజుకు బలపడుతున్నాయా? బల హీనపడుతున్నాయా? సమీక్ష అవసరం లేదా? వామపక్షాలు ఉమ్మడిగా కలిసిపోయి ప్రజాసమస్యల కోసం ఐక్యంగా పోరాటం చేయకుండా వేరుకుంపట్లతో ఇంకెంతకాలం (తోకపార్టీలుగా) కొన సాగుతారు? వారికి అవసరం అయినప్పుడు ఎన్నికల సమయంలో పై వ్యక్తులు, పార్టీలు వామపక్షాల నాయకులను పిలిచి సహకారం కోరుతారు. అవసరం లేకపోతే వారు ఒంటరిగానే పోటీ చేస్తారు.**

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

ఈ రోజుల్లో వామపక్షాలు కూడా (సిపిఐ, సిపిఐయం, యం.ఎల్) గ్రూపులు కూడా ఐక్యత కోసం కృషి చేయకుండా దశాబ్దాలుగా విడిగానే ఉంటున్నారు. ప్రజా సమస్యలు ఒక్కటిగానే ఉన్నప్పుడు (లక్ష్యం) పరిష్కరించవలసిన మార్గం (ప్రజా ఉద్యమాలు) ఒక్కటిగానే ఉన్నప్పుడు వారు విడి విడిగా ఉండి పోరాటం చేయడం ఎందుకు? చేసి సాధించింది ఏమిటి? వామపక్ష భావజాలం ఉన్న వీరు శ్రేయోభిలాషులు ఎన్నిసార్లు వారు కలిసిపోవాలి, చిన్న చిన్న 'ఇగో' సమస్యలు పరిష్కరించుకోవాలని ఎన్ని విజ్ఞప్తులు చేసినా వారు ఎందుకు పట్టించుకోవడం లేదు? ఇంకా ఎంతకాలం విడివిడిగా పోరాటాలు చేస్తారు? ఎన్నికల రాజకీయాలలో రోజురోజుకు ఈ పార్టీలు ఉమ్మడిగా కలిసి పోరాడి వామపక్ష భావజాలం అస్తిత్వం నిలుపుకోవడానికి ప్రయత్నించకుండా ఇంకెంత కాలం బూర్జువా పార్టీలకు మొదలైన వారికి ఎన్నికల సమయంలో అనుబంధ పార్టీలుగా పనిచేస్తారు? వారు వామపక్షాలను 'తోక' పార్టీలు' అంటూ విమర్శించినా ఈ సడించినా సరే ఎన్నికల సమయంలో పొత్తులకై వారిని ఆశ్రయించడం దేనికి? వామపక్షాలు మన ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఒక రకంగా, దేశవ్యాప్తంగా రోజురోజుకు బలపడుతున్నాయా? బల హీనపడుతున్నాయా? సమీక్ష అవసరం లేదా? వామపక్షాలు ఉమ్మడిగా కలిసిపోయి ప్రజాసమస్యల కోసం ఐక్యంగా పోరాటం చేయకుండా వేరుకుంపట్లతో ఇంకెంతకాలం (తోకపార్టీలుగా) కొన సాగుతారు? వారికి అవసరం అయినప్పుడు ఎన్నికల సమయంలో పై వ్యక్తులు, పార్టీలు వామపక్షాల నాయకులను పిలిచి సహకారం కోరుతారు. అవసరం లేకపోతే వారు ఒంటరిగానే పోటీ చేస్తారు. వారు వామపక్షాల ఓట్లతో, సహకారంతో గెలిచి అధికారంలోకి వచ్చి వారి పార్టీ సొంత విధానాలనే అనుసరిస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వామపక్షాల సహకారం పొందిన టిఆర్‌యస్ గెలిచాక ఈ తొమ్మిదేళ్లలో వామపక్షాల చిరకాల డిమాండ్‌లను ఏమైనా నెరవేర్చిందా? టిఆర్‌యస్ పేదలకు మూడు ఎకరాల భూమి పంచుతామన్న వాగ్దానం నెరవేర్చిందా? పేదలకు ఇడ్లు (కట్టినవే తక్కువ, కట్టినవి కూడా నాసిరకంగానే కట్టారు) పంపకాలలో వామపక్షాలను సంప్రదించిందా? రైతులకు సంకెళ్ల వేయడంలో కానీ, నక్సలైట్ల ఏరివేతలో కానీ, ప్రజా ఉద్యమాలు లేకుండా కేసులు పెట్టడంలో కానీ, పోలీసులను ఉపయోగించుకుని నిజమైన తెలంగాణ ఉద్యమకారులను నిర్బంధించడం, కనీసం సభలు పెట్టుకొనే స్థలాన్ని కూడా ఇవ్వకపోవడం, సభలు, సమావేశాలకు పర్మిషన్లు, ఇవ్వకుండా పోలీసులచే ఉద్యమాలను అణచివేయడంలో ఈ ప్రభుత్వం ఎన్నడూ వెనకకు తగ్గలేదు. నిజమైన తెలంగాణ ఉద్యమ నేతలను, ఉద్యమకారులను కెసిఆర్ కావాల్సి నంత దూరం పెట్టాడు. పౌరహక్కులను కాలరాసారు. వారిపై అనేక అక్రమ కేసులు పెట్టి, నిర్బంధించాడు. అయినా బిజెపి బూచిని చూపించి ఈ వామపక్షాలు కెసిఆర్ పంచనే ఎందుకు చేరుతాయి? నిజానికి కెసిఆర్ అనేక విషయాల్లో బిజెపి ప్రజా వ్యతిరేక పథకాలకు, విధానాలకు వంతపాడినవారే. అనేక సందర్భాల్లో బిజెపిని పార్లమెంట్‌లో, రాష్ట్ర శాసనసభలో సమర్థించిన



వారే. ఇటీవల ఏదో కొంత బిజెపితో (కవిత విషయంలో వ్యక్తిగత వ్యవహారంలో) కొంత చెడింది. బిజెపి ఉద్దేశ్యపూర్వకంగా తెలంగాణ ప్రగతిని అడ్డుకుంటుంది. రాష్ట్ర విభజన హామీలు నెరవేర్చలేదు. నిధులు సరిగా ఇవ్వడం లేదు. గవర్నర్ ద్వారా రాష్ట్ర బిల్లులు పెండింగులో పడ్డాయి. అయినా బిజెపి, బిఆర్‌యస్ తగాదా కొనసాగుతుందా? అది భవిష్యత్తులో కూడా మరింత విషమిస్తుందా! చెప్పలేం. కెసిఆర్ వ్యూహాలు, ఎత్తుగడలు, మాటలు, చేతలు ఎప్పుడూ ఎలా మారుతాయో ఊహించలేం. అయినా వామపక్షాలు కెసిఆర్‌తో రాబోయే ఎన్నికల్లో పొత్తులకై ప్రయత్నించడం సరైనదేనా? వామపక్షాలు మరోసారి సమీక్షించుకోవాలి. ఇక ఈ మధ్యకాలంలో సిపిఐ, సిపిఐయం పార్టీలో కొత్తగా యువకుల నుండి చేరికలు లేవు. కేడర్ బలపడటంలేదు. విద్యార్థి ఉద్యమాలు బలహీనపడ్డాయి. ఈ వామపక్ష పార్టీలలో ఉన్నత పదవులలో అగ్రవర్ణాల /కుల నాయకత్వమే దశాబ్దాలుగా కొనసాగుతుంది. బిసి, యస్సీ,ఎస్టీలకు ప్రాధాన్యత లేదు. మహిళా రిజర్వేషన్లు పార్టీ పదవుల్లో ఇవ్వరు. వామపక్షనేత సీతక్క తెలుగు దేశంలో, ఇప్పుడు కాంగ్రెస్‌నేతగా కొనసాగుతుంది. మొత్తం మీద వామపక్షాలు, వామపక్షాల భావజాలం ఆచరణలో అనేక విధాలుగా వెనుక పడుతుంది. వామపక్ష నేతల తీరులో మార్పులు రావటం లేదు. కెసిఆర్ బిజెపి 'బి' టీంగా కొందరు చెబుతున్నారు. తెలంగాణలో వామపక్షాలు మాత్రం కెసిఆర్‌తో అంటకాగుతున్నాయి. కెసిఆర్‌ను బలపరుస్తాం అంటున్నాయి. బిఆర్‌యస్ నుండి ఇప్పటివరకు వామపక్షాలతో పొత్తులు ఉంటాయని ప్రకటించలేదు. నిజానికి నరేంద్రమోడీకి, కెసిఆర్‌కు పెద్ద తేడా ఏమీ సామాన్యులకు కనపడటం లేదు. ఇద్దరూ మతంలో గాఢంగా నమ్మకం ఉన్నవారే. స్వామిజీ భక్తులే. ఇద్దరూ మాటలు నేర్చినవారే. తమ ఉపన్యాసాలతో ప్రజలను బురిడీ కొట్టించడంలో సిద్ధహస్తులే. మాటలు ఘనం, చేతలు శూన్యం. ఇద్దరూ నియంతృత్వ పోకడలు ఉన్న వారే ఈ నేపథ్యంలో చూసినప్పుడు వామపక్షాలు కెసిఆర్‌ను ప్రత్యేకంగా బలపరచడానికి సహేతుక కారణం ఏమి కనపడటం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో వామపక్షాల పాత్ర నామమాత్రం. తెలంగాణలో ఉన్న బలంతో పోలిస్తే బిజెపికి అక్కడ ఏమాత్రం ఉనికి కూడా లేదు. అయినా అక్కడ బిజెపి విధానాలను ఎదిరించే నాయకుడే లేదు. నిజానికి దేశంలో బిజెపికి తిరుగులేని మద్దతు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నంతగా మరో రాష్ట్రంలోలేదు. బిజెపి ఆంధ్రప్రదేశ్‌కు అనేక వాగ్దానాలు చేసింది. విభజన హామీలు ఏమీ నెరవేర్చలేదు. రైల్వేజోన్ హామీ ఆచరణలో కనిపించడం లేదు. రాజధాని ఉనికిలేదు. పోలవరానికి సరిపడా నిధులు ఇవ్వలేదు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కారుచౌకగా అమ్మకానికి సిద్ధంగా ఉంది. పోర్టులు అదానీ హస్తగతం అయింది. రుణభారంతో రాష్ట్రం అల్లాడుతుంది. కేంద్రం సహకరించదు. అయినా రాష్ట్రంలో బలమైన మూడు పార్టీల ముగ్గురు నేతలు జగన్, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కేంద్రంలో బిజెపిని అన్ని విషయాల్లో బలపరిచేవాళ్లే. మణిపూర్ దురాగతాలపై బిజెపిని ఈ ముగ్గురునేతలు కనీసం విమర్శించరు. అయినా ఆంధ్రప్రదేశ్‌లో వామపక్షాలు పుంజుకోలేదు. ఉద్యమాలు ఊపందుకోలేదు.మొత్తానికి దేశంలో మన తెలుగురాష్ట్రాల్లో వామపక్షాలు చాలా బలహీనంగా దిగదుడుపుగానే ఉన్నాయి అనేది మాత్రం కొట్టవచ్చినట్లు కనిపించే వాస్తవం. ఇకనైనా వామపక్షాలు ఐక్యతకై ప్రయత్నించాలి.ప్రజాసంక్షేమమే ఎజెండా కృషి చేయాలి. లోపాలు సవరించుకుంటే కనీసం గత వైభవాన్ని సాధించగలుగుతారు. మరోసారి చారిత్రక తప్పిదాలు చేయవని ఆశిద్దాం. ●

# పాలకుల్లారా! పాలన చేయండి!



రావులపాటి సీతారాంరావు

మన దేశంలోని ప్రభుత్వాలు పాలించటం మానేసాయా? ప్రభుత్వంలోని వారు, అధికారపక్షంలోని రాజకీయ నాయకులూ, విపక్షాలూ, అందరూ ప్రజలేగా! ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ప్రజలను శాశ్వతంగా విభజించడానికి లేక సమష్టి అభివృద్ధిని సాధించడానికా? అధికార యంత్రాంగం, అధికారపక్షం కొమ్ముకాయడానికా? శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల బాగోగులు చూడటానికా? ఏమీ అర్థం కాని పరిస్థితి. విషయాలు అవగాహన చేసుకున్నవారు మాట్లాడరు! కేవలం పార్టీల కోసం పనిచేయడం కోసమే అన్నట్లు అన్ని పార్టీల కార్యకర్తలు వీరంగం ప్రతి చిన్న విషయానికి వేయడానికా? నిన్నగాక మొన్న ఒక హైకోర్టు కీలకమైన వ్యాఖ్యచేసింది. ప్రభుత్వాలు ప్రజల కోసం ఎందుకు దృష్టి పెట్టడం లేదని! భూసేకరణ కేసులో ప్రభుత్వ చర్యను తప్పుపడుతూ అన్న మాటలు! మణిపూర్ విషయంలో గానీ, రాహుల్ గాంధీ కేసులోగానీ సుప్రీంకోర్టు చట్టాన్ని దృష్టిలో పెట్టుకొని వ్యవహరిస్తుండటం హర్షణీయమేకానీ ప్రభుత్వాలు ఎందుకు చట్టాలను చుట్టాలుగా మార్చుకొనే ప్రయత్నాలు చేస్తూ ప్రజల బాగోగులను ఎందుకు విస్మరిస్తున్నాయి.ఎన్నో ఎవరికీ అంతుచిక్కని ప్రశ్నలు! మణిపూర్‌లో అల్లర్లు సద్దుమణగకమునుపే హర్యానాలో మతకల్లోలాలు, గొడవలు ఢిల్లీకి దగ్గరగా ఉన్నాయి. రాష్ట్రంలో జరిగిన గొడవల్లో నలుగురు పౌరులు, ఇద్దరు హోంగార్డులు మృతి చెందడటంతో పాటు డెబ్బైమంది గాయాలపాలయ్యారు. గురుగావ్, సోహనా, నుహూ ప్రాంతాల్లో కోట్ల కొలది ఆస్తులు ధ్వంసమయ్యాయి. వందల కొద్ది జనం పనిచేస్తున్న ప్రాంతాల నుంచి పరుగులు తీశారు. దీనికి కారణం జులై 31నాడు కొందరు నుహూ ప్రాంతంలోని ముస్లింలు,హిందువులు తీసిన ఊరేగింపు మీద రాళ్లు వేయడం. ఈ ఊరేగింపు కార్యక్రమాలు ముస్లింలు ఎక్కువగా ఉన్నరెండు దేవాయాల మధ్య ఎన్నాళ్ల నుంచో జరుగుతున్నవే. అప్పుడేమీ గొడవల్లేవు. ఈ మధ్యనే రాజకీయ కార్యక్రమంగా ఈ ఊరేగింపును రూపుదిద్దటం వల్ల ఈ సంఘటనలకు మూల కారణంగా చెప్పకతప్పదు. విశ్వహిందూ పరిషత్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ నుంచి ఊరేగింపు కోసం జనసమీకరణ కావాలని చేయడంతో ఇది సంభవించిందని కొందరి ఆరోపణ. ఈ సంవత్సరం ఈ ఊరేగింపులో కొందరు నినాదాలు ఇవ్వడం, ఆయుధాలు కర్రలు ధరించడం ఉద్రేకాలకు దారితీసిందని మరొక ఆరోపణ. గొడవలు జరుగుతాయేమోనని కొందరు ఊరేగింపు మధ్యలో నుంచే మరో గుడికి చేరుకోకమునుపే వచ్చి పోలీసు బలగాలు పక్క జిల్లాల నుంచి వచ్చేదాకా రక్షణ ఉంటుందని ఆగటం విశేషం. మరెందుకనో ప్రభుత్వం ముందుగానే సరైన చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావిచ్చింది. ఒక భజరంగ్ దళ్ మెంబర్, గోసంరక్షణ కోసం తనంతటతానే పాటుపడ్తున్నట్లు విడియోలను వైరల్ చేయడమే కాకుండా ఈ ఊరేగింపులో తనూ, సహచరులు పాల్గొంటున్నామన్న వార్త అంతటా ప్రాకటంతో భయాందోళనలు ఎక్కువయ్యాయని సంఘటనల తర్వాత తెలిశాయి. ఒక కిడ్నాప్ కేసులోనూ, ఇద్దరు ముస్లిం సోదరుల హత్యలోనూ ముద్దాయి అయిన రాజస్థాన్‌లోని భరత్‌పూర్‌వాసి ఈ ఊరేగింపునకు వస్తున్నాడన్నవార్త ముస్లిం మతస్తులకు ఆగ్రహాన్ని తెప్పిస్తున్నదన్న విషయం అధికార యంత్రాంగానికి కొందరు తెలిపినా పట్టించుకున్న దాఖలాలు లేవు. మరొక విడియో మేం వస్తున్నాం జాగ్రత్తఅన్న ధోరణిలో వైరల్‌కావడంతో పతాకస్థాయికి ఆందోళన చేరింది. మరొక భజరంగ్‌దళ్ కార్యకర్త అన్నమాటలు హింసాకార్యక్రమం ఇవ్వన్నీ హింసకుకారణం! గురుగావ్ లాంటి ప్రదేశాలకు హింసా కార్యక్రమం పాకినమాట, పరిపాలనా యంత్రాంగంలోని డొల్లతనం వేలెత్తి చూపుతున్నది. ఢిల్లీ దగ్గర్లోని ప్రదేశాల్లో అదుపుతప్పిన హింసాకాండతో ఈ సమస్యల వెనుక ఎన్నికలు సమీపిస్తున్నవేళ ఏమైనా కుట్రకోణం దాగివుందా అన్నఆలోచన కూడా కొందరు దూరదృష్టి ఉన్నవారు చేస్తున్నారు.చినికిచినికి గాలివాన గామారే సమస్యలనుపట్టించుకోని ప్రభుత్వాలు కేవలం ఎన్నికల నిర్వహణ కోసం,ఓట్లుదండుకోవడం కోసంమళ్లీ ఎన్నికల కోసం అయిదేళ్ల నిరీక్షణకోసమేనా? అన్న సందేహాలతో సామాన్యుడు జుట్టు పీక్కుంటున్నాడు. పైవర్గం ప్రజలకు ఈ సమస్యలు పట్టవు. మధ్యతరగతి వారికి లౌక్యమేశరణ్యం! పేదతరగతి వారికి ఉన్న ఒకేసమస్య కడుపు నింపుకోవడం. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వాలు ఎవరినైనా ఎందుకు పట్టించుకోవాలి అని సరిపెట్టుకోవడం మంచిది. ●

# ప్రజావాక్కు

## అతి స్పీడు, స్పీచు అనర్థం

రాహుల్ గాంధీకి పరువు నష్టం కేసులో ఊరట లభించింది. మళ్లీ ఆయనపార్లమెంట్‌లోకి అడుగుపెట్టే అవకాశం దొరికింది. భవిష్యత్‌లో పోటీ చేయడానికి కూడా అవరోధం లేదు. ఇవన్నీ కొత్తగా వింటే, ఆయన ఏదో చాలాపెద్ద నేరం చేసి ఉండొచ్చని అనుకుంటారు.కాదు ఈకేసు విషయంలో అంతా'అతి' జరిగింది. దాన్ని అత్యున్నత న్యాయస్థానం నేడు తాత్కాలికంగా సరిద్దింది.రాహుల్ గాంధీని పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగడానికి అనర్హుడిగా నిర్ణయించిన కేసులో ఎన్నో అతి సంఘటనలున్నాయి. మొదటిది ఆయన అతి ప్రసంగం, మోడీ ఇంటి పేరున్న వాళ్లతోనే తప్పులు జరుగుతున్నట్లు ప్రధాని దృష్టిలో పెట్టుకుని చురకవేశాడు. అయితే అది బెడిసికొట్టిన హాస్యం. అలా అనడంలో ఆ ఇంటి పేరున్న వాళ్లు రియాక్ట్ అయ్యారు. కోర్టుకి వెళ్లారు. ఇక కేసు చూసిన సూరత్ కోర్టు రాహుల్‌కి ఏకంగా అత్యధిక శిక్ష విధించింది. ఆ కామెంట్స్ తప్పే అయినా రెండేళ్ల పాటు జైలుశిక్ష విధించింది.తద్వారా ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్నలోక్‌సభకు అనర్హుడు అవుతాడని ,నియోజకవర్గంలోని ప్రజలకు అన్యాయం జరుగుతుందని ఆలోచించలేదు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## భారీ వర్షాలకు అతలాకుతలమైన రాష్ట్రాలు

ఇటీవల కురిసిన భారీ వర్షాలు రెండు తెలుగు రాష్ట్రాలను అతలాకుతలం చేశాయి. వర్షాలకారణంగా జనజీవనం బాగా ఇబ్బందులకు గురికావడం జరిగింది. ఇటు తెలంగాణ, అటు ఆంధ్రప్రదేశ్‌లో చాలాపంటలు నష్టాల పాలుకావడం జరిగింది. చాలా ఇళ్లలోకి వరద నీరు రావడంతో బురదమయంగా మారాయి. భారీ వర్షాలకు రహదారులు బాగా దెబ్బతిన్నాయి. భారీ వర్షాలకు జరిగిననష్టాన్ని గుర్తించి ప్రభుత్వ యంత్రాంగం పూర్తి స్థాయిలో ఆదుకోవాలి. ప్రజలను అన్నివిధాలుగా ప్రభుత్వం యంత్రాంగం ఆదుకోవాల్సిన అవసరం ఉంది.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## ప్రచార ఆర్భాటాలు

ఎన్నికల్లో గెలిచినా, గెలవకపోయినా అధికారంలోకి వచ్చినా రాకపోయినా వివిధ పార్టీలకు చెందిన నాయకులు రాష్ట్రాల్లో పర్యటిస్తూ ప్రచారం చేసుకుంటారు. అయితే రాష్ట్ర నాయకులు కొందరు వీరి పర్యటనలను విమర్శి స్తున్నారు. జాతీయ నేతలు రాష్ట్రంలో అడుగు పెట్టకూడదన్న ట్టుగా మట్లాడుతున్నారు. కెసిఆర్ మహారాష్ట్రకు వెళుతూ బిఆర్ ఎస్‌కు ప్రచారం చేసుకుంటున్నట్టుగానే వివిధ పార్టీలకు చెంది న ఇక్కడ ప్రచారం చేసుకుంటున్నారు. ఇది తప్పు కాదుకదా!

-పి.రాములు, హైదరాబాద్

## నిరాశపరిచిన జనవిశ్వాస్ బిల్లు

ఎంతోకాలంగా ఔషధపరిశ్రమవారుప్రజారోగ్యరంగ కార్యకర్తలు, దేశ ప్రజలు ఎంతో ఆశగా ఎదురు చూసిన జనవిశ్వాస్ బిల్లు పార్లమెంటులో ఎటువంటి చర్చ లేకుండానే ఆమోదం పొందింది. కాగా ఈబిల్లు మొత్తం మీద నిరాశనే మిగిల్చిందని చెప్పాలి. గత కొన్నేళ్లుగా 1094 నాటి డ్రగ్స్ అండ్ ఫార్మసీ చట్టంలోని అనేక లొసుగుల కారణంగా దేశంలో కల్తీ మందులు, నాసిరకం ఔషధాల తయారీకి దారి తీస్తోంది. మన మందులు విదేశాలలో వికటించి అనేక మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలు అనేకం జరిగాయి. ఈ నేపథ్యంలో అటువంటి ప్రవృత్తికి అడ్డుకట్ట వేస్తుందనుకున్న సదరు బిల్లుమొత్తంమీద నిరుత్సాహపరచింది. ఔషధ తయారీ సంస్థలకు ఈ బిల్లు కల్పవృక్షంకాగా రోగుల కోణం నుండి చూస్తేఇది నిస్సందేహంగా నిరుత్సాహపరచింది. గత చట్టంలో ఉన్న అనేక నేరాలకు జైలు శిక్ష ఈసారి జరిమానాలతో సరిపెట్టేస్తారు. కల్తీ మందుల వలన రోగులు చనిపోతే గరిష్ట జరిమానాను నాలుగు లక్షల నుండి ఐదు లక్షలకు పెంచారు.అనుమతులు లేని ఫార్మసీసంస్థలపై కఠినశిక్షల ఊసే లేదు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ఎమర్జెన్సీ ముగిసిపోయిన అధ్యాయం

ఇందిరాగాంధీ అమలు చేసిన ఎమర్జెన్సీని ప్రజలు మరిచిపోయినా ప్రధాని మోడీ ఇంకా మరిచిపోయినట్టు లేరు. ఎమర్జెన్సీ రోజులని ఇప్పటికీ గుర్తు చేసుకుంటూనే ఉన్నారు. ప్రతి యేడాది ప్రజలకు గుర్తు చేస్తూనే ఉన్నారు. ఎన్నికల సమయంలో కూడా తప్పనిసరిగా ఎమర్జెన్సీ ప్రస్తావన తెస్తుంటారు. ఎప్పుడో 50 ఏళ్ల క్రితం నాటి ఎమర్జెన్సీ రోజులని ఇందిరా గాంధీ పథకాలను విమర్శిస్తుంటారు. కుటుంబ పాలన, కాంగ్రెస్ అవినీతిఅంటూ ప్రసంగాలు చేస్తుంటారు.అయితే ఇలాంటి ప్రసంగాలతో ప్రజలను ఇక మభ్యపెట్టలేరు. వినివిని వారు విసిగిపోయారు. దేశంలో ఉన్న ప్రధాన సమస్యల నుంచి తమ దృష్టి మరల్చడానికేనని కూడా వారు గ్రహించారు.

-మిథునం, హైదరాబాద్

## అప్పుల వివాదాలు తీరేదెలా?

ప్రతి గ్రామంలో అప్పుల వివాదాలు పోలీసుస్టేషన్ చుట్టూ తిరుగుతూ ఉన్నాయి. ఆపద సమయంలో తీసుకొని బాండ్‌పేపర్ రాసుకొనిడబ్బులు అడిగితే వివాదాలు జరుగుతున్నాయి. తగిన సమయంలో వడ్డీ అసలు ఇచ్చే విధంగా పోలీసు స్టేషన్లలోనే వివాదాలను ఎస్ఐ సమక్షంలో పరిష్కరించాలి. కోర్టుల చుట్టూ తిరగడం వలన సమయం వృథా అవుతుంది.

-ఆర్.రవీందర్, జనగాం

# రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ మనుగడ సాధ్యమేనా?

ఘనపురం అంజయ్య

ఆ నాడు దేశ స్వాతంత్ర్యం కోసం పరాయిపాలన నుండి భరతమాత దాస్యశృంఖలాలను తుంచడానికి జాతీయోద్యమంలో పాల్గొని త్యాగాలు చేసి దేశవిముక్తి గావించడంలోనూ శక్తివంచన లేకుండా కృషి చేసినది భారతీయ జాతీయకాంగ్రెస్. వలస పాలకుల పాలన తర్వాత భారతదేశం అనేక విభిన్న రాజ్యాలుగా వడిపోయి భిన్నభాషలు, భిన్న వేషధారణ, భిన్న వాతావరణం, భిన్న ఆచార వ్యవహారాలతో ఉన్నది. అందువల్ల భిన్నత్వంలో ఏకత్వం అనుసూత్రంపై ఏకతాటిపైకి తెచ్చి ప్రజల సంక్షేమం కోసం కనీస వసతులైన కూడు, గూడు గుడ్డ అందించడానికి సోషలిజం తేవాలని భారత మొదటి ప్రధాని జవహర్ లాల్‌నెహ్రూ కలలు కని ఆ దిశగా పలు పథకాలు ప్రవేశపెట్టారు. భారతదేశం వంటి వ్యవసాయక సమాజంలో వ్యవసాయ అభివృద్ధి జరగనిది ఏ అభివృద్ధి జరగదని మొదటి పంచవర్షప్రణాళికలో వ్యవసాయరంగానికి ప్రాధాన్యతని ఇచ్చారు. 1960 దశకంలో తీవ్ర కరవు కాటకాలు సంభవించినప్పుడు నాటి ప్రధాని భారత దేశంలో హరిత విప్లవానికి పునాదులు వేసి ప్రధాన పంటల ఉత్పత్తిలో పరుగులు తీయించారు. రెండవ పంచవర్ష ప్రణాళికలో భారీ పరిశ్రమలైన బుర్కెలా దుర్గాపూర్ భిలాయి ఉక్కు కర్మాగారాలను జర్మనీ, బ్రిటన్ రష్యా దేశాల సహాయంతో ఏర్పాటు చేశారు. 1948, 1956 పారిశ్రామిక విధానాలను తీసుకువచ్చి దేశ అభివృద్ధి నిచ్చెనలు వేశారు. రెండవ పారిశ్రామిక తీర్మానాన్ని భారత ఆర్థిక రాజ్యాంగం అన్ని అంటారు. 1960లో ప్రజాపంపిణీ వ్యవస్థ, 1969లో 14 బ్యాంకుల జాతీయం 1971లో గ్రామీణ ఉపాధి పథకం, 1974లో గరీబి హఠావో, 1975లో 20 సూత్రాల పథకం అంత్యోదయ పథకం, 1983లో భూమిలేని వారికి గ్రామీణ ఉపాధి హామీ పథకం, 1985లో ఇందిరా ఆవాస్ యోజన, 1989లో జవహర్ రోజ్‌గార్ యోజన, 2004లో జాతీయ పనికి ఆహార కార్యక్రమం, 2005లో రాజీవ్ గాంధీ గ్రామీణ విద్యుదీకరణ యోజన, 2006లో మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీపథకం, రాజీవ్ గృహకల్ప, రాజీవ్‌స్వగృహలను తీసుకువచ్చి సామాన్యుల సంక్షేమం గురించి ఆలోచించిన ఏకైక పార్టీ. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పేదరిక నిర్మూలన చర్యలు, రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణ వంటి విప్లవాత్మక చర్యలు చేపట్టింది. విజ్ఞాన సాంకేతిక అభివృద్ధికి కృషి చేయడం జరిగింది. చివరి రక్తపు బొట్టు చిందించే వరకు సేవలో నిమగ్నమై పేదల అభివృద్ధికి తమ ప్రాణాలను సైతం అర్పించిన త్యాగశీలురు. దేశంలో ఆర్థిక మాంద్యం వచ్చి కొట్టుమిట్టాడుతున్న విపత్కర కాలంలో బంగారు నిల్వలు కరిగిపోతుంటే అపరచాణిక్యుడు పివి నరసింహారావు సంస్కరణలు అమలు చేసి అభివృద్ధికి బంగారు బాటలు వేశారు. తర్వాత యూపిఏ1, యూపిఏ2 కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వాలు సైతందేశంలోని యువతకు ఉద్యోగాల కల్పన గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కల్పించడం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ప్రారంభించి ప్రజలకు పని కల్పించడం జరిగింది. దేశ రాజకీయ వ్యవస్థలో




కాస్తోకూస్తో ప్రజాస్వామ్య సూత్రాలు అమలు చేసి సామాజిక ఆర్థిక సమానత్వం సాధించడానికి ప్రాంతీయ అసమానతలు తగ్గించడానికి కృషి సలిపిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ. ప్రస్తుత పాలక పార్టీ పరిపాలనా కాలంలో పేద ప్రజల అభివృద్ధికి ఈసమంతా అయినా చర్యలు చేపట్టలేదు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, కరోనా కాలంలో మూడు రైతు వ్యతిరేక చట్టాలు తీసుకురావడంతో రైతుల ఒరాహోరీగా పోరాడి 750 మంది రైతుల మరణంతో పోరాటం తీవ్రరూపం దాల్చడంతో తట్టుకోలేని పరిస్థితుల్లో గత్యంతరం లేక వెనక్కి తీసుకోవడం జరిగింది. నల్లధనాన్ని వెలికి తీస్తామని, పేద ప్రజల ఖాతాలో లక్షలాది రూపాయలు వేస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పి రాత్రికిరాత్రే ఎటువంటి అవగాహన కల్పించకుండా పెద్దనోట్లు రద్దు, కరోనా సమయంలో సరైన భద్రతా చర్యలు తీసుకోలేదు. లాక్‌డౌన్ విధించడంతో ప్రజలు అనేకరకాలుగా ముఖ్యంగా సామాన్యులు ఉపాధి కోల్పోయి తిండి లేక, పని లేక ఆకలితో అలమటిస్తూ తీవ్ర ఇబ్బందులకు లోనయ్యారు. ముఖ్యంగా వలస కార్మికులు తమ సొంత గ్రామాలకు వెళ్లడానికి వందలాది కిలోమీటర్లు నడుస్తూ జాతీయరహదారులపై రక్తం చిందించారు. ఆకలి కేకలతో ఆర్తనాదాలు, అమానవీయమరణాలు వైరస్ సోకిన వారికి చికిత్సలు అందించడంలో పూర్తిగా విఫలమై ప్రజారోగ్యాన్ని పాతర వేసి కార్పొరేట్ హాస్పిటల్‌లను, ఫార్మసీ రంగాన్ని బలోపేతం చేసే దిశగా చర్యలు ఉండటం చవిచూసిందే. నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టే ప్రయత్నాలు చేస్తుండడం అణగారిన వర్గాల వారికి విద్యను దూరం చేసే కుట్రలో భాగమే. ఉపాధి కల్పించకపోవడం, ఉద్యోగ నియామకాలు చేపట్టకపోవడం, రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇవ్వకపోవడంతో నిరుద్యోగం వెల్లివిరుస్తుంది. యువత పెడదారి పట్టి మాదకద్రవ్యాల మద్యపానీయాల మత్తులో జోగుతున్నారు. దేశఅభివృద్ధికి యువత కీలకమని యువతే మా సంపాదనని విదేశాలలో చాటి చెబుతున్న పాలకులు యువత సంక్షేమం గురించి వారి అభివృద్ధి గురించి పట్టించుకోకపోవడం దేశ ప్రగతికి ప్రమాదకరం. పాలకవర్గ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు సైతం మహిళలపై వికృత దాడులకు పాల్పడటం అమానవీయం. అటువంటి వారిని కేసుల నుండి విడిపించడం జైలుశిక్ష తగ్గించి స్వాగతించడం విచారకరం. మతాల మధ్యజాతుల మధ్య ఆచార వ్యవహారాలలోనూ ఆహారపు అలవాట్ల విషయంలోనూ అల్లర్లను రేకెత్తించి ప్రజలలో ద్వేషభావాన్ని రచించి మెజార్టీ వర్గాన్ని ప్రోత్సహించి మైనార్టీలపై దాడులు చేస్తున్న విషయం మణిపూర్ హర్యానాలలో ఆరని మంటలకు సంకేతం. ఎన్నికలవేళ ఏదో ఒక భావోద్వేగాన్ని ప్రచారం చేసి దేశభక్తి పేరుతో లబ్ధిపొందడం 2019 ఎన్నికల ద్వారా తెలిసిందే. వచ్చే సార్వత్రిక ఎన్నికలలోకూడా ఏదో ఒక విధంగా అధికారం అందుకునేలా ప్రయత్నాలు కొనసాగించడం మొదలైంది. సంపన్నుల కోసం పనిచేస్తూ సామాన్యులపై భారం మోపుతూ సామాన్యుల జీవనానికి అభివృద్ధికి ఒక్కటంటే ఒక్క పని చేయకుండా కార్పొరేట్ కాసాత్, కార్పొరేట్‌కా వికాస్ అంటూ ముందుకు వెళుతున్న విషయం తెలిసిందే.కనుక విజ్ఞులైన ప్రజలు గత ప్రభుత్వం పాలక ప్రభుత్వాల పనితీరును ఆలకించి వచ్చే ఎన్నికలలో ప్రజాస్వామ్య ఆయుధాన్ని సక్రమంగా ఉపయోగించుకొని సామాన్యుల సంక్షేమం, అభివృద్ధిని కాంక్షించే జాతీయ పార్టీకి అవకాశం కల్పిస్తేనే ప్రపంచ దేశాలలో అతిపెద్ద ప్రజాస్వామిక దేశంగా పరిఢవిల్లుతుంది. లేకపోతే సామాన్యుల జీవితాలు ఆదివాసి తెగల బతుకులు పూర్తిగా అధ్వాన్నంగా తయారై దేశంలో అశాంతి అలజడులకు మతకల్లోలాలకు నిలయంగా మారనున్నది. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

## నలభై యేళ్లుగా కాంగ్రెస్‌కు అర్థంకాని పంచాయతీరాజ్ వ్యవస్థ: ప్రధాని మోదీ




**ఫరీదాబాద్, ఆగస్టు 7:** గ్రామాల్లో పంచాయతీరాజ్ వ్యవస్థ అమలు చేయడం ఎంత ముఖ్యమో కాంగ్రెస్ పార్టీ తెలుసుకోలేకపోయిందని ప్రధాని మోదీ విమర్శించారు. రెండు రోజుల పాటు జరగనున్న బిజెపి వీడియో కాన్ఫరెన్స్‌ను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మోదీ ప్రసంగిస్తూ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. గ్రామాల్లో పంచాయతీరాజ్ వ్యవస్థను అమలు చేయడం ఎంతో ముఖ్యమని మోదీ అన్నారు. స్వాతంత్య్రం వచ్చిన నాలుగు దశాబ్దాల్లో కాంగ్రెస్‌కు ఈ విషయం అర్థం కాలేదని ఎద్దేవా చేశారు. ఆ పార్టీ హయాంలో పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఎలాంటి ప్రయత్నాలు జరగలేదని ఆరోపించారు. జిల్లా పంచాయతీ వ్యవస్థను కూడా కాంగ్రెస్ పట్టించుకోలేదని గాలికొదిలేసిందని దుయ్యబట్టారు. ప్రస్తుతం భారత్ లక్ష్యాలను, అమృత్ కాల్ తీర్మానాలను నెరవేర్చడానికి దేశం ఐక్యంగా ముందుకు సాగుతోందని అన్నారు. ఈ అమృతకాలంలో 25 యేళ్ల ప్రయాణంలో గత దశాబ్ద అనుభవాలను గుర్తుచేసుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దేశాభివృద్ధి పథంలో టియర్-2, టియర్-3 నగరాలతో పాటు గ్రామాలు కూడా ఉన్నాయన్నారు. ఫరీదాబాద్‌లోని సూరజ్‌కుండ్‌లో జరిగిన ఈ కార్యక్రమం లో హర్యానా ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, బిజెపి జాతీయ ధ్యక్షుడు జెపి నడ్డా, రాష్ట్ర అధ్యక్షుడు ఓపి ధన్‌ఖడ్ తదితరులు పాల్గొన్నారు.

## సరిహద్దుల్లో కొన్ని చోట్ల ఇప్పటికీ ఉద్రిక్తతే: జైశంకర్



**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** చైనాతో గత మూడేళ్లుగా నిరంతరం చర్చలు జరిపి వాస్తవాధీన రేఖ వెంబడి చాలా చోట్ల పరిస్థితులను సాధారణ స్థితికి తీసుకురావడంతో పురోగతి సాధించామని భారత విదేశాంగశాఖ మంత్రి ఎస్.జైశంకర్ తెలిపారు. కానీ ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో మాత్రం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని, వీటి పరిష్కారానికి కూడా ముమ్మరంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించారు. తూర్పు లద్దాఖ్ లో 2020లో 'గల్వాన్ ఘర్షణ' కారణంగా ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. చైనాతో సరిహద్దు వివాదం విష యంలో ప్రభుత్వం వైఖరిపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను కేంద్రమంత్రి జైశంకర్ ఖండించారు. ఈ వివాదంలో సంక్లిష్ట తలు ఉన్నాయని, వాటికి పరిష్కార మార్గాలను కనుగొనేందుకు ఇరుపక్షాలు పనిచేస్తున్నాయని మీడియాతో చెప్పారు. 'చైనాతో సరిహద్దు వివాదం విషయంలో భారత్ ఏమీ చేయలేదని, చర్చలు విజయవంతం కావన్న విమర్శలు వినిపించాయి. కానీ మూడేళ్లలో కొన్ని చోట్ల వివాద పరిష్కారాలు జరిగాయి. అయితే ఇప్పటికీ అయిదారు ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అక్కడ కూడా పురోగతి సాధిస్తున్నాం' అని జైశంకర్ తెలిపారు. సరిహద్దు ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధిని ప్రస్తావిస్తూ, బలగాలను త్వరితగతిన మోహరించేందుకు, చైనా కదలికలను సమర్థంగా ఎదుర్కొనేందుకు సైన్యానికి ఇప్పుడు అవకాశాలు మెరుగుపడ్డాయని చెప్పారు. సరిహద్దు ప్రాంతాల్లో అభివృద్ధిని వేగవంతం చేయడంతో అక్కడ సాయుధ బలగాలతోపాటు ప్రజారవాణ కూడా గణనీయమైన పురోగతి సాధించిందన్నారు. మరోవైపు బంగ్లాదేశ్,నేపాల్, భూటాన్‌లతో అనుసంధానతను పెంచుతున్నట్లు తెలిపారు. భూటాన్-అస్సోంల మధ్య రైలు సేవల కోసం చర్చలు జరుపుతున్నట్లు జైశంకర్ చెప్పారు.

## 50యేళ్లలో చంద్రుడిపైకి తొలి ల్యాండర్.. ఖాళీ కానున్న రష్యా గ్రామం!



**మాస్కో, జులై 7:** దాదాపు 50 యేళ్ల తర్వాత చంద్రుడిపైకి మళ్లీ ల్యాండర్‌ను పంపించేందుకు రష్యా సిద్ధమైంది. ఆగస్టు 11న ఆ దేశ అంతరిక్ష పరిశోధనా సంస్థ రోస్‌కాస్మోస్ ఈ ప్రయోగం చేపట్టనుంది. అయితే ఇందుకోసం రష్యా ఓ గ్రామాన్ని ఖాళీ చేయించనున్నట్లు తెలుస్తోంది. మాస్కోకు తూర్పున 3,450 మైళ్ల దూరంలోని వోస్టోక్నీ కాస్మోడ్రోమ్ ప్రాంతంలో ఈప్రయోగం జరగనుంది. సోయుజ్-2 ఫ్రిగేట్ బూస్టర్‌ను మోసుకుని లూనా-25 నింగిలోకి దూసుకెళ్లనుంది. అయితే ఈప్రయోగంలో రాకెట్ బూస్టర్లు, ల్యాండర్ నుంచి విడిపోయిన తర్వాత అవి భూమిపైకి పడనున్నాయి. ఇవి ఉమల్ట్, ఉస్ట్-మజా, లేపికన్, ఐస్సాక్, స్గార్ నదులు, బుకేయా నదిలోని ఫెర్రీ క్రాసింగ్ ప్రాంతాల్లో పడే అవకాశం ఉన్నట్లు అంచనా వేశారు. దీంతో ముందు జాగ్రత్త చర్యగా ప్రయోగ వేదికకు ఆగ్నేయం వైపునున్న షక్టిన్స్కీ గ్రామంలో ప్రజలను ఖాళీ చేయిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఆగస్టు 11వ తేదీ తెల్లవారుజామునే ఆ ప్రాంత ప్రజలను ఖాళీ చేయించనున్నట్లు తెలుస్తోంది. 1976 తర్వాత రష్యా చేపడుతున్న తొలి లూనార్ ప్రయోగం ఇది. తొలిసారి జాబిల్లిపై దక్షిణ ధ్రువంలో దీన్ని ల్యాండ్ చేసేలా రూపొందించారు. చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ టెక్నాలజీ అభివృద్ధి, జాబిల్లి ఉపరితలంపై పరిశోధనలు, అక్కడి వనరుల జాడను గుర్తించేందుకు ఈ ప్రయోగం చేపడుతున్నట్లు రోస్‌కాస్మోస్ వెల్లడించింది. లూనా-25 కేవలం ల్యాండర్ మిషన్ మాత్రమే. కేవలం 30 కేజీల పేలోడ్‌ను మోసుకెళ్లింది. ఇందులో చంద్రుడిపై మట్టి ఆనవాళ్లను సేకరించేందుకు అవసరమయ్యే రోబోటిక్ చేతులు, డ్రిల్లింగ్ హార్డ్‌వేర్‌తో పాటు ఇతర శాస్త్రీయ పరికరాలను దీంతోపాటు పంపించనున్నారు. ఇది సురక్షితంగా చంద్రుడి ఉపరితలంపై ల్యాండ్ అయితే యేడాది పాటు అక్కడ విధులు నిర్వర్తించనుంది.

## నూహ్ అల్లర్ల కేసు.. రోహింగ్యాల అరెస్టు..కర్ఫ్యూ సడలింపు



**గురుగావ్, ఆగస్టు 7:** హర్యానాలోని నూహ్‌లో కొద్ది రోజుల క్రితం చోటు చేసుకున్న అల్లర్లకు సంబంధించి పోలీసులు పలువురు రోహింగ్యా వలసదారులను అరెస్టు చేశారు. జులై 31న నూహ్‌లో ఓ మతపరమైన ఊరేగింపుపై రాళ్లదాడి ఘటనలో రోహింగ్యాలు పాల్గొన్నట్లు పోలీసులు గుర్తించారు.' మేం సేకరించిన ఆధారాల ద్వారా రాళ్లదాడి ఘటనలో పాల్గొన్నవారిని గుర్తించాం. వాటి ఆధారంగా నిందితులను అరెస్టు చేస్తున్నాం' అని నూహ్ జిల్లా పోలీసు అధికారి నరేంద్ర బిజార్నియా తెలిపారు. మరోవైపు నూహ్‌లో కూల్చివేతలు కొనసాగుతున్నాయి. హర్యానా పట్టణాభివృద్ధి శాఖ భూములను కొందరు శరణా ర్థులు ఆక్రమించి కట్టడాలు నిర్మించినట్లు అధికారులు తెలిపారు. వీరంతా ఇటీవల రాళ్లదాడుల్లో పాల్గొన్నట్లు ఆధారాలు లభించడంతో ఇక్కడి అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. వీటిలో రోహింగ్యా శరణార్థులకు చెందిన 50కిపైగా నిర్మాణాలను నేలమట్టం చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం పరిస్థితులు అదుపులో ఉండడంతో సోమవారం కూడా నాలుగు గంటల పాటు కర్ఫ్యూ సడలించినట్లు నూహ్ డిప్యూటీ కమిషనర్ ధీరేంద్ర ఖడ్గతా తెలిపారు. బ్యాంకులు, ఏటిఎం కేంద్రాలను కొంత సమయంపాటు తెరిచే ఉంచుతామని అధికారులు తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నాం రెండు గంటల వరకు బ్యాంకులు, ఎటిఎం సెంటర్లు మధ్యాహ్నాం మూడు గంటల వరకు తెరిచి ఉంటాయని తెలిపారు. ఇప్పటి వరకూ ఈ అల్లర్లకు సంబంధించి 56 ఎఫ్ఐఆర్‌లు నమోదు కాగా, 147 మందిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## ఎయిమ్స్‌లో అగ్నిప్రమాదం..



**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెక్స్ (ఎయిమ్స్)లోని ఎమర్జెన్సీ వార్డులో సోమవారం మధ్యాహ్నాం అగ్నిప్రమాదం జరిగింది. 12 గంటల సమయంలో ఎయిమ్స్ నాలుగో అంతస్తుల నుంచి మంటలు చెలరేగాయి. ఈ అంతస్తులోని ఎండోస్కోపిక్ ఎమర్జెన్సీ వార్డులో మొదటగా మంటలు వచ్చాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలికి చేరుకున్నాయి. ఘటన జరిగిన గంట తర్వాత మంటలు అదుపులోకి వచ్చినట్లు అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. ప్రధాన భవనంలోని రెండో అంతస్తులో ఈ ఘటన జరిగినట్లు పేర్కొంది. ఇది ఎండోస్కోపీ గదిలో జరిగింది. రోగులందరినీ ఖాళీ చేయించారని నివేదికలు చెబుతున్నాయి. ఎయిమ్స్ ఎమర్జెన్సీ వార్డు నుంచి ఉదయం 115.54 గంటలకు అగ్నిమాపక కాల్ వచ్చిందని, మంటలను ఆర్పేందుకు మొత్తం 8 ఫైర్ టెండర్లు నిమగ్నమై ఉన్నాయని ఢిల్లీ ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ అతుల్ గార్గ్ తెలిపారు. ఆరు ఫైరింజర్లతో మంటలు అదుపులోకి తెచ్చినట్లు చెప్పారు. ప్రస్తుతం మంటలు అదుపులో ఉన్నాయని, సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని డిఎఫ్ఎస్ తెలిపింది. అగ్నిప్రమాదం జరిగిన సమయంలో రోగులు పరుగులు తీశారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని ఎయిమ్స్ అధికారులు తెలిపారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లే మంటలు వచ్చాయని ప్రాథమికంగా అంచనా వేశారు.

## ఇమ్రాన్‌ను వేరే జైలుకు మార్చండి, హైకోర్టులో పిటిఐ పిటిషన్



**ఇస్లామాబాద్, ఆగస్టు7:** తోషఖానా కేసులో జైలు పాలైన పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను వేరే కారాగారానికి తరలించాలని పాకిస్థాన్ తెహ్రీక్ ఎ ఇన్సాఫ్ డిమాండ్ చేసింది. ఆయన్ను పంజాబ్ ప్రావిన్స్‌లోని అట్టోక్ జైలు నుంచి రావల్పిండిలోని అడియాలా జైలుకు తరలించాలని కోరుతూ ఇస్లామాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఆయన గత నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అత్యున్నత సదుపాయాలు కలిగిన ఆడియాలా కారాగారానికి మార్చాలని విజ్ఞప్తి చేసింది. అంతేకాకుండా కుటుంబ సభ్యులు, న్యాయవాదులు, వ్యక్తిగత వైద్యుడు డా.ఫైజల్ సుల్తాన్ తరచూ ఇమ్రాన్‌ను కలిసేందుకు అనుమతించాలని కోరింది. పార్టీ అధ్యక్షుడిగా న్యాయవాదులు, కుటుంబసభ్యులతో సంప్రదింపులు జరిపే హక్కు ఆయనకు ఉంటుందని పేర్కొంది. ఇమ్రాన్‌ఖాన్ సంపన్న కుటుంబంలో పుట్టినవారని, విదేశాల్లో ఉన్నత చదువులు చదివారని, అంతే కాకుండా పాకిస్థాన్ క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా బాధ్యతలు వహించి దేశానికి పేరు తీసుకొచ్చారని పిటిఐ తన పిటిషన్‌లో గుర్తు చేసింది. ఆయన సామాజిక, రాజకీయ స్థాయిని దృష్టిలో పెట్టుకుని జైల్లో సదుపాయాలు కల్పించాలని కోరింది. తోషఖానా కేసులో ఇస్లామాబాద్ హైకోర్టును ఆశ్రయించింది. పాక్ ప్రముఖులు ఎవరైనా ఉన్నత పదవుల్లో ఉండి విదేశాల నుంచి బహుమతులు అందుకుంటే పదవి నుంచి వైదొలగిన తర్వాత వాటిని తోషఖానాలో జమచేయాల్సి ఉంటుంది. లేదంటే నిబంధనల ప్రకారం నిర్దేశించి ధర చెల్లించి వాటిని సొంతం చేసుకోవచ్చు. కానీ ఇమ్రాన్‌ఖాన్ మాత్రం చాలా తక్కువ ధర చెల్లించి వాటిని తన వద్దే ఉంచుకున్నారని, మరికొన్నింటిని తోషఖానాకు తెలియకుండా విదేశాల్లోనే అమ్మేశారని ఆరోపణలు ఉన్నాయి. మొత్తంగా దాదాపు 11.9 కోట్ల పాకిస్తాన్ రూపాయల విలువైన బహుమతులను చాలా తక్కువ మొత్తంలో చెల్లించి తీసుకున్నారన్నది ఆరోపణ. దీని పైనే కోర్టు తీర్పు వెలువరించింది.

## కార్చిచ్చును ఆర్పేందుకు వెళ్లి.. ఢీకొన్న హెలికాప్టర్లు



**కాలిఫోర్నియా, జులై 7:** కాలిఫోర్నియాలో హెలికాప్టర్ ప్రమాదం చోటు చేసుకుంది. అడవిలో కార్చిచ్చును ఆర్పేందుకు వెళ్లిన రెండు హెలికాప్టర్లు పరస్పరం ఢీకొన్నాయి. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందినట్లు తెలిసింది. కాలిఫోర్నియాలోని కాబాజోన్ ప్రాంతంలో ఆదివారం కార్చిచ్చు వ్యాపిం చింది. దాన్ని ఆర్పేందుకు కాలిఫోర్నియా అటవీ, అగ్నిమాపక సంరక్షణ విభాగం రెండు హెలికాప్టర్లను రంగంలోకి దింపింది. మంటలను అదుపు చేసే క్రమంలో దట్టమైన పొగ కారణంగా హెలికాప్టర్లు ఎదురెదురుగా వచ్చి ఢీకొన్నట్లు కాలిఫోర్నియా అటవీ, అగ్నిమాపక సంరక్షణ విభాగం ప్రతినిధి రిచర్డ్ కోర్డోవా తెలిపారు.' మంటలను ఆర్పే క్రమంలో రెండు హెలికాప్టర్లు పరస్పరం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించాం. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే ఎయిర్ ఎమర్జెన్సీ సహాయక బృందాలు ఆ ప్రాంతానికి చేరుకున్నాయి. ఈ ఘటనలో ఎంతమంది మృతి చెందారనే దానిపై స్పష్టమైన సమాచారం లేదు. ప్రమాద సమయంలో హెలికాప్టర్లలో ఉన్న సిబ్బంది వివరాలు సేకరిస్తున్నాం' అని రిచర్డ్ వెల్లడించారు.

## అదో 'బోగస్' పిటిషన్: సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** ప్రభుత్వ పథకాలలో వేల కోట్ల అవినీతి జరిగిందని తమిళనాడు మంత్రి పళనివేల్ త్యాగరాజన్ గొంతు మాదిరిగా ఉన్న ఓ ఆడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారిన విషయం విదితమే. ఇప్పటికే దీనిపై విపక్ష పార్టీలు మండిపడుతుండగా, ఇదే ఇప్పుడు సుప్రీంకోర్టుకు చేరింది. అయితే ఈ ఆడియో క్లిప్పుల వ్యవహారంపై న్యాయ విచారణ జరపాలని దాఖలైన పిటిషన్‌ను భారత సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఆ పిటిషన్‌ను' బోగస్'గా పేర్కొన్న సుప్రీం ధర్మాసనం, న్యాయస్థానాన్ని రాజకీయ వేదికగా మార్చలేమని స్పష్టంచేసింది. తమిళనాడు మంత్రి పళనివేల్ త్యాగరాజన్‌కు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం పరిశీలించింది.' ఇది కచ్చితంగా బోగస్ పిటిషన్. ముఖ్యమంత్రి కుటుంబాన్ని ఉద్దేశిస్తూ తమిళనాడు ఆర్థికశాఖ మాజీ మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తున్నారు. ఇందుకు ఆధారాలేవీ లేవు. ఇది కేవలం వినికిడి సాక్ష్యం మాత్రమే' అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ పేర్కొన్నారు. ఆడియో క్లిప్‌ల కారణంగానే మంత్రి త్యాగరాజన్ శాఖను మార్చారని పిటిషనర్ ప్రనేష్ రాజమాణిక్కం సుప్రీం ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఒకవేళ అది ఆయన గొంతు కాకుంటే ఎందుకు ఆయన మంత్రిత్వశాఖను మార్చారు? అనే ప్రశ్నను లేవనెత్తారు. తాను తమిళనాడు ఓటరునని, ఆ నిర్ణయాలకు గత కారణాలను తెలుసుకోవడంతోపాటు న్యాయ విచారణను కోరే స్వేచ్ఛ ఉందన్నారు. దీనిపై స్పందించిన సుప్రీం ధర్మాసనం, మంత్రిత్వశాఖల మార్పు అంశాల జోలికి న్యాయస్థానం వెళ్లదని స్పష్టం చేసింది.' మీ దగ్గర ఏం ఆధారాలున్నాయి? కేవలం కొన్ని ఆడియో క్లిప్పుల ఆధారంగా న్యాయవిచారణ జరగాలని అడుగుతున్నారు? దీన్ని రాజకీయ వేదికగా ఉపయోగించుకోలేం. పిటిషన్‌ను డిస్మిస్ చేస్తున్నాం' అని సిజెఐ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. అనంతరం ఆ ఆడియో క్లిప్పులను సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌కు పంపించేలా ఆదేశించాలని కోరినప్పటికీ అందుకు కూడా సుప్రీంకోర్టు నిరాకరించింది.

# తుపాను ముప్పుతో మూడేళ్లలో 300 మంది మృతి
## అగ్రస్థానంలో బెంగాల్, తర్వాతి స్థానాల్లో గుజరాత్, మహారాష్ట్ర



**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** భారత్‌లో గడచిన మూడేళ్లుగా వచ్చిన తుపానుల వల్ల సుమారుగా 300 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. తూర్పువైపు నున్న పశ్చిమబెంగాల్ ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉంటే ఆ తర్వాతస్థానాలు గుజరాత్; మహారాష్ట్రలు నమోదయ్యాయి. వివిధ అధ్యయనాలను చూస్తే భారత్ తరచూ వస్తున్న ప్రకృతి వైపరీత్యాలకు నిలయంగా మారుతోంది. 2020 జనవరి నుంచి 2023 జూన్ వరకూ మొత్తం 13 తుపానులు భారత కోస్తాతీరాన్ని చుట్టుముట్టాయి. వీటిలో తొమ్మిది తుపానులు బంగాళాఖాతంలోని తూర్పుప్రాంతంనుంచే వచ్చాయి. మిగిలినవి అరేబియా సముద్రంలోని పశ్చిమబేసిన్ నుంచి వచ్చాయి. 1819నుంచి2019 వరకూ చరిత్రాత్మక వైపరీత్యాల అధ్యయనాలనుంచి చూస్తే ఉత్తర హిందూ మహాసముద్రంలో కూడా తుపానులు ఎక్కువ సంభవించాయి. ప్రత్యేకించి భారత్‌లోని దక్షిణాదిలో ఉన్న ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, తూర్పువైపున ఉన్న పశ్చిమబెంగాల్, ఉత్తరకోస్తాలోని ఒడిశారాష్ట్రాలతోపాటు కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి కూడా ఎక్కువ తుపానులకు లోనవుతున్నాయి. ఇతర కోస్తా రాష్ట్రాలకంటే ఈ రాష్ట్రాలకే ప్రకృతి వైపరీత్యాల ముప్పు ఎక్కువయిందని అధ్యయనాల్లో తేలింది. 2020లో సూపర్‌తుపాను అంఫన్ తూర్పుకోస్తాను కుదిపేసింది. మరో మూడు అతితీవ్ర తుపానులు కూడా సంభవించాయి. ఎన్‌డిఎంప్లాన్‌ప్రకారం 7516 కిలోమీటర్ల నిడివి ఉన్న కోస్తా భారత్‌లో తరచూ ఈ ఉపద్రవాలు సంభవిస్తున్నాయి. వాతావరణశాఖ ఇందుకు సంబంధించి అధ్యయనాలు నిర్వహించింది. మొత్తం 96 జిల్లాలకు తుపాను ముప్పు ఎక్కువ ఉంటుందని తేల్చింది. 72 జిల్లాలో కోస్తా తీరం వెంబడి జిల్లాలుంటే మరో 24 జిల్లాలు కోస్తాకిందకు రాకపోయినా తరచూ ముప్పునకు గురవుతున్నాయి. కోస్తాకు వందకిలోమీటర్ల నిడివి ఉన్న ప్రాంతాలన్నింటినీ తుపాను పీడిత ప్రాంతాలుగా అభివర్ణించారు. 2020 నుంచి 2022 వరకూ 299 మంది మరణించారు. 2020లో 119మంది, 2021లో 174, 2022లో ఆరుగురు మరణించినట్లు తేలింది. మరణాల్లో బెంగాల్‌లో కుమ్మవమందిచనిపోయారు. గుజరాత్‌లో 79, మహారాష్ట్రలో 56 మందిచనిపోయారు. ఇక తుపాన్లకారణంగా తమిళనాడులో 18, ఆంధ్రప్రదేశ్‌లో 16, కేరళలో తొమ్మిది, కర్ణాటకలో ఎనిమిది, తెలంగాణ, జార్ఖండ్‌లలో ముగ్గురుచొప్పున బీహార్, పుదుచ్చేరిలలో ఒక్కొక్కరుచొప్పున చనిపోయారు. తుపాను ముప్పుతో చనిపోతున్న వారి సంఖ్య గణనీయంగా తగ్గుతున్నదని కేంద్ర మంత్రి కిరెన్‌రిజిజు ఇటీవలే పార్లమెంటులో చెప్పారు. అంతేకాకుండా తుపాను ముప్పును ముందుగానే పసిగట్టి హెచ్చరించేందుకువీలుగా కేంద్రం జాతీయ తుపాను సమస్యల అతిక్రమణ ప్రాజెక్టు (ఎన్‌సిఆర్‌ఎంపి)ని ప్రారంభించినట్లు కూడా ఆయన తెలిపారు.

## ఆస్కార్ విజేతకు బొమ్మన్ దంపతుల లీగల్ నోటీస్



**చెన్నై, ఆగస్టు 7:** ఆస్కార్ విజేత ది ఎలిఫెంట్ విష్పరర్స్ దర్శకురాలు కార్తికి గోంజాల్వెస్‌కు బొమ్మన్ బెల్లి దంపతులు రూ.2కోట్లలీగల్‌నోటీస్ పంపించారు. ప్రాజెక్టు చిత్రీకరించే సమయంలో అన్ని విధాలుగా సాయం చేస్తానంటూ కార్తీకి మాటి చిందని, అయితే ఇప్పటికీ వాటిని నెరవేర్చలేదని నోటీస్‌లో వారు వివరించారు. ఇల్లు, వాహనం, బెల్లి మనవరాలు చదువుకు కావాల్సిన సాయంతోపాటు సినిమాలో నటించినందుకుగాను వసూళ్ల నుంచి కొత్తమొత్తాన్ని ఇస్తానని కార్తికి తమకు చెప్పారని అయితే ఆమె ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదన్నారు. ఆస్కార్ వచ్చిన తర్వాత దేశప్రధాని, తమిళనాడు ముఖ్యమంత్రినుంచి ఆమె పురస్కారాలు అందుకున్నారని తమకు మాత్రం మొండిచేయి చూపించారంటూ లీగల్‌నోటీసులో పేర్కొన్నట్లు వార్తలు వస్తున్నాయి. కాగా ఈ విషయమై స్పందించమంటూ ఓ మీడియా సంస్థ బొమ్మన్‌ను సంప్రదించగా కోర్టులో కేసు ఉన్నందువల్ల తాను మాట్లాడకూడదని, అవసరం అయితే తమ న్యాయవాదిని సంప్రదించమని తెలిపారు. తమిళనాడులోని మధుమలై రిజర్వు ఫారెస్ట్‌లో మావటిగా పనిచేస్తున్న బెల్లీ, బొమ్మన్ దంపతుల వాస్తవ జీవనం ఆధారంగా ది ఎలిఫెంట్ విష్పరర్స్ అనే లఘుచిత్రం రూపొందించారు. రఘు, అమ్ము అనే రెండు అనాథ ఏనుగుపిల్లలు వాటిని ఆదరించిన ఈ దంపతులే పాత్రధారులుగా ఈకథ రూపుదిద్దుకుంది. దర్శకురాలి కార్తికి గోంజాల్వెస్ ఈకథను తెరకెక్కించారు. గునీత్ మోగ్నాని నిర్మాతగా ఉనానరు. 42 నిమిషాల నిడివి ఉన్న ఈ చిత్రం ఆస్కార్ 2023లో ఉత్తమ లఘుచిత్రంగా అవార్డుసాధించింది. అవార్డు అనంతరం కార్తికి తమను పట్టించుకోవడంలేదని బొమ్మన్, బెలీల్లలు తీవ్ర ఆరోపణలు చేసారు. తమవల్లనే ఆస్కార్ వచ్చినప్పటికీ సన్మానసభల్లో ఆ అవార్డును పట్టుకోనివ్వలేదన్నారు. ఈ డాక్యుమెంటరీ తర్వాత ప్రశాంతత కోల్పోయా మంటూ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో కూడా వారు ఆవేదన వ్యక్తంచేసారు. వీరి ఆరోపణలపై నిర్మాణసంస్థ స్పందించింది. ఈ దంపతుల మాటల్లో ఎలాంటి నిజంలేదని వివరించింది. ఈనేపథ్యంలోనే వీళ్లు చిత్రదర్శకురాలికి లీగల్ నోటీసులు పంపించినట్లు తెలుస్తోంది.

# తొమ్మిదేళ్లలో 14.56 లక్షలకోట్ల రానిబాకీల రద్దు
## పార్లమెంటులో సభ్యుల ప్రశ్నలకు ఆర్థిక మంత్రి లిఖితపూర్వక జవాబు

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** బ్యాంకులు 2014-15 ఆర్థిక సంవత్సరంనుంచి సుమారు 14.56 లక్షల కోట్ల మొండి బకాయిలు అలాగే రానిబాకీలను రద్దుచేసినట్లు పార్లమెంటుకు ఆర్థికశాఖ నివేదిక ఇచ్చింది. మొత్తం 14,56,226 కోట్లలో ఎక్కువశాతం భారీ పరిశ్రమలు, సేవలరంగాలకే ఉన్నాయి. ఈ మొత్తం 7,40,968 కోట్లవరకూ ఉన్నాయి. వాణిజ్య బ్యాంకులు గరిష్టంగా 2,04,668 కోట్లు ఈ రద్దు చేసిన రుణాలనుంచి రికవరీ చేసాయి. వాటిలో కార్పొరేట్‌రుణాలుకూడా ఉన్నాయని కేంద్రం ప్రకటించింది. కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి భగవత్‌కరద్‌మాట్లాడుతూ 2014 ఏప్రిల్‌నుంచి 2023 మార్చివరకూ ఈరుణాల రద్దుకొనసాగిందన్నారు. ప్రైవేటురంగ బ్యాంకుల్లో రుణాలు, అడ్వాన్సులు 1.25శాతంగా రద్దయ్యాయని, 2018లో నుంచి 2022-23కు సంబం ధించి 1.57శాతంగా ఉందని అన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల పరంగా చూస్తే రెండుశాతం, 1.12శాతంగా ఉందని ఆర్థిక మంత్రి వివరించారు. నిరర్థక ఆస్తులను గణనీయంగా తగ్గించేందుకు రికవరీలను ఆర్బీఐ కట్టుదిట్టం చేసిందని చెప్పారు. ప్రభుత్వరంగ బ్యాంకుల్లో స్థూల నిరర్థక ఆస్తులు 2018 మార్చి నాటికి 8.96 లక్షలకోట్లవరకూ ఉన్న ఎన్పీయేలు 2023 మార్చినాటికి 4.28 లక్షలకోట్లకు తగ్గినట్లు తెలి పారు. అలాగే డెట్ రికవరీ ట్రిబ్యునళ్ల పరిధిని కూడా పదిలక్షల నుంచి 20 లక్షలకు పెంచామని, డిఆర్‌టిలు అత్యధిక విలువలున్న కేసులపై ఎక్కువ ఫోకస్ పెంచాలని సూచించామని, బ్యాంకులు, ఆర్థికసంస్థల పరంగా రికవరీలకు ఎక్కువ ఉండాలని ఆదేశాలిచ్చినట్లు తెలిపారు.

జాతీయ స్థిరాస్తి పునర్వ్యవస్థీకరణ కంపెనీ లిమిటెడ్‌ను ఇందుకోసం ఏర్పాటు చేసామని, సమస్యాత్మక ఆస్తులు 500 కోట్లకు పైగా ఉన్న వాటిని ఈ సంస్థ పరిష్కరిస్తుందని ఆర్థిక మంత్రి వివరించారు. అలాగే ఈసంస్థ జారీచేసిన బ్యాంకు సెక్యూరిటీ పత్రాలకు కేంద్రం 30,600 కోట్ల గ్యారంటీ ఇచ్చేవిధంగా ఆమోదం తెలిపిందన్నారు. భారతీయ స్టేట్‌బ్యాంకు బేసెల్3 ఆధారిత మొదటి అదను శ్రేణి బాండ్లను 20 వేల కోట్లమేరకు జారీచేస్తోందని, రెండోశ్రేణిరకం బాండ్లను 10వేల కోట్లు, మౌలికవనరుల బాండ్లు మరో 20 కట్లోరూపాయలవరకూ బ్యాంకు ఈ ఆర్థికసంవత్సరంలోనే జారీచేస్తున్నట్లు వెల్లడిం చారు. అలాగే బ్యాంకులు నగదురిజర్వు రేషియో, చట్టబద్ధతకలిగిన ద్రవ్యనిష్పతినుంచి మినహాయింపు పొందాయని, మౌలికవనరుల రంగాలకు సంబంధించి జారీచేసే దీర్ఘకాలిక బాండ్లపరంగా కూడా మినహాయింపులిచ్చినట్లు తెలిపారు. ప్రధానమంత్రిమ ఉద్రాయోజనను 2015 ఏప్రిల్ ఎనిమిదవ తేదీ ప్రారంభించామని, దేశవ్యాప్తంగా అమలుచేసినట్లు తెలిపారు.

2023 జూన్ చివరినాటికి 42.20 కోట్లరుణాలు ఇచ్చామని, వీటి విలువ 24.34 లక్షలకోట్లను మంజూరు చేయగలిగినట్లు ఆర్థికశాఖ సహాయ మంత్రి వివరించారు.

## ట్రాఫిక్‌సమస్యలతో ఏటా రూ.19,725 కోట్లనష్టం: బెంగళూరు నగరంపై నిపుణుల కమిటీ సర్వే

**బెంగళూరు, ఆగస్టు 7:** దేశ ఐటి రాజధానిగా ఉన్న బెంగళూరులోట్రాఫిక్‌ను దాటుకుని గమ్యస్థానాలు చేరాలంటే కొన్ని గంటలు పడుతోంది. ఈపరిస్థితిపై నెటిజన్లే తాము ఎదుర్కొన్న అనుభవాలు సోషల్ మీడియాలో పంచుకుంటుండటంచూస్తున్నాం. ట్రాఫిక్ అంతరాయాలు, సిగ్నళ్లవద్ద వేచి ఉండటం వంటి వాటివల్ల సమయం, ఇంధనం వృధాకావడంతో బెంగళూరునగరానికి ఏటా 19,725 కోట్లునష్టం వస్తోంది. ట్రాఫిక్ నిపుణుడు ఎంఎన్‌శ్రీహరి ఆయన బృందం నిర్వహించిన సర్వేలో ఈ విషయం వెల్లడి అయింది. రోడ్లప్రణాళిక, ఫ్లై ఓవర్‌ట్రాఫిక్‌మేనేజ్‌మెంట్; మౌలిక సదుపాయాల లోటు వంటి అంశాలను పరిశీలించిన మీదట ఈ విషయం వెల్లడించింది. దాదాపు పూర్తిస్థాయిలోపనిచేసే 60 పై ఓవర్లు ఉన్నప్పటికీ బెంగళూరు నగరం ఏటా దాదాపు రూ.20వేల కోట్ల రూపాయలు భారీనష్టం చవిచూస్తోందని ఆ బృందం వెల్లడించింది.కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ ఇటీవల కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసారు. బెంగళూరు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ ఇక్కట్ల గురించి వివరించారు.

## డేటా పరిరక్షణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** దేశ పౌరుల హక్కులను బలోపేతంచేయడంతోపాటు వ్యక్తిగత సమాచార దుర్వినియోగానికి పాల్పడే కంపెనీలపై కొరడా ఝుళిపించేందుకు వీలుగా తీసుకువచ్చిన డిజిటల్‌పర్సనల్ డేటా పరిరక్షణ బిల్లు 2023కి లోక్‌సభ ఆమోదం తెలిపింది. గతవారం ఈ బిల్లును కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టగా సోమవారం చర్చనుచేపట్టారు. బిల్లుకు వ్యతిరేకంగా విపక్షాలు ఆందోళనచేసాయి. వారి నిరసనల మధ్యనే మూజువాణి పద్ధతిలో ఓటింగ్‌చేపట్టి బిల్లును ఆమోదించారు. భద్రతా కారణాలరీత్యా పౌరుల డేటాను వినియోగించుకునే అధికారం కేంద్రసంస్థలకు ఉంటుంది. వ్యక్తిగత సమాచార గోప్యతను ప్రాథమిక హక్కుగా గుర్తించాలని ఆన్‌లైన్ వేదికలు పౌరుల డేటాను అనుమతిలేకుండా వినియోగించుకోడాన్ని నిషేధించేలా చట్టంచేయాలని 2017లో సుప్రీంకోర్టు ఆదేశించింది. అది ఇప్పటికీ కార్యరూపంలోకి వచ్చింది. ఈ బిల్లుప్రకారం డిజిటల్‌యూజర్ల డేటా గోప్యతను కాపాడలేకపోయినా సమాచారదుర్వినియోగానికి పాల్పడినా సదరు కంపెనీలపై కనిష్టంగా రూ.50 కోట్లనుంచి గరిష్టంగా రూ.250 కోట్లవరకూ జరిమానా విధించే నిబంధనను పొందుపరిచారు.

## రాహుల్‌కు అదే ఇంటిని కేటాయించాలని కాంగ్రెస్ లేఖ



**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై అనర్హత వేటు తొలగిపోవడంతో ఆయన లోక్‌సభకు తిరిగివచ్చారు. ఎంపిగా ఆయన సభ్యత్వం పునరుద్ధరించిన నేపథ్యంలో గతంలో ఆయన ఖాళీచేసిన ఇంటిని తిరిగి ఆయనకు ఇస్తారా లేదా అనేదినిపై సందిగ్ధత నెలకొంది. రాహుల్‌పై అనర్హత వేటును ఎత్తివేస్తూ లోక్‌సభ సచివాలయం నోటిఫికేషన్ జారీచేసిన నేపథ్యంలో తుగ్లక్ రోడ్డులో గతంలో ఉన్ననివసించిన ఇంటిని తిరిగి కేటాయించాల్సిందిగా రాహుల్ తరపున పార్టీ సీనియర్‌నాయకుడు ఆధిర్‌రంజన్‌చౌదరి పార్లమెంట్‌హౌసింగ్ కమిటీకి లేఖరాసారు. కానీ నిబంధనల ప్రకారం రాహుల్ స్వయంగా లేఖరాస్తే ఇంటిని కేటాయించే అంశాన్ని పరిశీలిస్తామని కమిటీ పేర్కొంది. ఎంపిగా అనర్హత వేటు పొందిన తర్వాత ఆయన అధికారిక నివాసం ఖాళీచేసి 10 జన్‌పథ్‌రోడ్డులోని సోనియా గాంధీ ఇంట్లో ఉంటున్నారు. మరోవైపు రాహుల్ ఆ ఇంటిని ఖాళీచేసిన తర్వాత ఆ ఇంటిని ఎవరికీ కేటాయించలేదు. తిరిగి రాహుల్‌కే ఆ ఇంటిని ఇస్తారని పార్టీ నేతలు చెపుతున్నారు. కానీ ఈ విషయంలో ప్రభుత్వ వర్గాలనుంచి ఎలాంటి స్పష్టతలేదు.

8-08Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:06 AM Page 1





# వెంకన్న ఆశీస్సులతో ప్రజలకు మంచిజరగాలి

## -హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్

**తిరుమల,ఆగస్టు 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ెలుగుప్రజలు ఆనందంగా ఉండాలని, అందరికీ మంచిజరగాలని స్వామి వారిని ప్రార్ధించినట్లు హైదరా బాద్ నగరపాలక మాజీ మేయర్ బొంతురామ్మోహన్ తెలిపారు. సోమవారం ఉదయం కుటుంబ సభ్యులతో కలసి ఆయన శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అసభ్యంగా ప్రవర్తించిన టీచర్‌పై కేసు నమోదు

**విజయనగరం,ఆగస్టు 7 ప్రభాతవార్త :** విజయనగరం జిల్లాలోని మండల కేంద్రం వంగరలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తు లైంగిక వేధింపులకు పాల్పడుతున్న ఓ ఉపాధ్యాయుడికి విద్యార్థినుల తల్లిదండ్రులు సోమవారం దేహశుద్ధిచేశారు. సదరు ఉపాధ్యాయుడు బి.రాముడు గత కొద్ది కాలంగా విద్యార్థినుల పట్ల అసభ్య కరంగా వ్యవహారిస్తుండడంతో విద్యార్థినులు తల్లిదండ్రుల దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేసి వంగర పోలీసులకు అప్పగించారు. ఈ సంఘటన పట్ల ఎంపీపీ సురేష్ ముఖర్జీ మాట్లాడుతూ ఇలాంటి ఉపాధ్యాయులను ఉపేక్షించరాదని, వెంటనే ఆయనపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సూచించారు. పోలీసులు ఉపాధ్యాయుడు రాముడును అదుపులోనికి తీసుకుని కేసు నమోదు చేశారు.

# చిత్తూరుజిల్లా ఏమైనా పెద్దిరెడ్డి రాజ్యమా?

## మీరే దాడులు, అల్లర్లు చేసి మీరే బంద్ చేస్తారా?

### టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్యేల ధ్వజం

**మదనపల్లె, ఆగస్టు 7 ప్రభాతవార్త :** చిత్తూరు జిల్లా ఏమైనా రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి రాజ్యమా అంటూ టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కాలువ శ్రీనివాసులు, ఆర్.శ్రీనివాసరెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాయలసీమ ఇరి గేషన్ ప్రాజెక్టుల పరిశీలన పర్యటనలో భాగంగా ఐదురోజుల క్రితం అంగళ్ళు, పుంగనూరులో పర్యటించినపుడు వైకాపా నాయకులు, కార్య కర్తలు చేసిన దాడులకు గాయాలకు గురై ప్రభు త్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్సలు పొందు తున్న టిడిపి కార్యకర్తలను వీరు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ జడ్‌ప్లెస్ క్యాటిగిరి ఉన్న తమ నాయకుడు ఇరిగేషన్ ప్రాజెక్టుల పరిశీలనలో భాగంగా అంగళ్ళు, పుంగనూరుకు వస్తే వైసిపి నాయకులు పక్కా ప్లాన్ ప్రకారం రాళ్ళదాడి చేసి టిడిపి కార్యకర్తలను తీవ్రంగా గాయపరచడం జరిగిం దన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అరాచకాలకు రోజులు దగ్గరపడుతున్నా యన్నారు. ప్రతిపక్ష నేత రాష్ట్రంలో ఎక్కడైనా తిరగవచ్చునని ఇక్కడ మాత్రం అడ్డుకోవడం ఏమాత్రం సమంజసంగా లేదన్నారు. బాబు పర్యటనలో వైసిపి కార్యకర్తలు జెండాలు పట్టు కొని దాడులకు పాల్పడడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో పలువురు తీవ్రంగా గాయపడడం కూడా జరిగిందన్నారు. పుంగనూరులో దాడులు చేసి వారే బంద్ చేయించడం ఎంతవరకు సమంజసం అన్నారు. దాడులు వారే చేసి 70మంది టిడిపి నాయకులు, కార్యకర్తలపై



విలేకర్లతో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

కేసులు నమోదు చేయడం ఎస్‌పి రిశాంత్‌రెడ్డికే దక్కిందన్నారు. ఎస్‌పి కూడా వైకాపా నాయకులకు తొత్తుగా వ్యవహరిస్తున్నారని ఏద్దేవా చేశారు. 2014కు ముందు పిఎల్‌ఆర్ కంపెనీ పూర్తిగా దివాలా తీసే స్తితలో ఉండగా అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడే ఆ కంపెనీకి ఉన్న పెండింగ్ బిల్లులు చేయించి ఆదుకొన్నారన్నారు. పెద్దిరెడ్డి దుర్మార్గ చర్యలకు త్వరలోనే ప్రజలు బుద్ధి చెబుతా రన్నారు. గవర్నర్ పెద్దిరెడ్డి మంత్రి పదవిని భర్తరప్ చేయాలని డిమాండ్ చేశారు. తంబ ళ్ళపల్లె నియోజకవర్గంలో ఎమ్మెల్యే ద్వారక నాథ్‌రెడ్డి భూకబ్జాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నా రన్నారు. ఎటు చూసినా నియోజకవర్గంలో ఇసుక మాఫియా, భూకబ్జాలు తండోప తండాలుగా జరుగుతున్నా యన్నారు. చంద్రబాబునాయుడు బైపాస్ మార్గంలో కాన్వాయ్ వెలుతుంటే వైకాపా నాయకులే రెచ్చగొట్టి ఘర్షణలకు దారి తీశారన్నారు. పులివెందలలో చంద్రబాబు సభ సక్సస్ కావడంతో ముఖ్యమంత్రికి కూడా వణుకు పట్టుకొందన్నారు.

అరాచకాలను ప్రోత్సహించిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే ద్వారక ాథ్‌రెడ్డి, డిఐజి అమ్మిరెడ్డి, ఎస్‌పి రిశాం త్‌రెడ్డిలపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు టిడిపి ఇన్‌చార్జ్ పులివర్తినాని, అనంతపురం టిడిపి ఇన్‌చార్జ్ వైకుంతం ప్రభాకర్‌చౌదరి, మాజీ ఎమ్మెల్యేలు షాజహాన్‌బాషా, సుగుణమ్మ, పూతల పట్టు టిడిపి అభ్యర్థి మురళీమోహన్, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

# బెజవాడ నగరంలో ట్రాఫిక్ మళ్లింపు

**విజయవాడ,ఆగస్టు 7,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగరంలో ఈ నెల 8న మంగళవారం ట్రాఫిక్ మళ్ళింపులు ఉంటాయని పోలీసు కమీషనరేట్ కార్యాలయం ప్రకటించింది. సామాన్య ప్రజలకు ఎటువంటి అంతరాయం కలుగకుండా ముందస్తు చర్యలలో భాగంగా ఆంక్షలు అమలులో ఉంటాయని వెల్లడించింది. ఉదయం 5గంటల నుంచి సాయంత్రం ఆరుగంటలు ఈ క్రింది ట్రాఫిక్ రూట్‌లలో మళ్ళింపులు,ఆంకక్షలు అమలు కానున్నాయి.చుట్టుగుంట నుండి రామవరప్పాడు వైపుకు పడవలరేవు మీదుగా ఎటువంటి వాహానాలుల అనుమంతిచరు.మధురా నగర్ జంక్షన్ నుంచి రామవరప్పాడు వైపుకు పడవల రేవు మీదుగా ఎటువంటి వాహానాలు అనుమంతించబడును.రామవరప్పాడు నుంచి పడవలరేవు(ఏలూరు రోడ్డు) వైపు ఎలాంటి వాహానాలు అనుమతించరు.రామవరప్పాడు నుండి పడవలరేవు(ఏలూరురోడ్) వైపు ఎలాంటి వాహానాలు అనుమతించబడవు.గుణదల పోస్టు ఆఫీస్ జంక్షన్ నుండి ఈఎస్ఐ కటింగ్ ఏలూరు రోడ్ వైపు ఎలాంటి వాహానాలు అనుమతించ బడవు. చుట్టగుంట నుంచి రామవరప్పాడు వెళ్ళవలసిన వాహానదారులు చుట్టూగుంట జంక్షన్ నుండి నైస్ బార్ జంక్షన్- మధు చౌక్- జమ్మి చెట్టుసెంటర్- సిద్దార్ధ జంక్షన్- అమ్మ కల్యాణ మండపం జంక్షన్ వద్ద కుడి వైపుకు - రమేష్ హాస్పిటల్ జంక్షన్ మీదుగా వెళ్ళవలెను. రామవరప్పాడు నుంచి ఏలూరు రోడ్ ,బీఆర్‌టీసీ రోడ్‌కు వెళ్ళవలసిన వాహానదారులు, రామవరప్పాడు నుండి మహానాడు జంక్షన్- రమేష్ హాస్పిటల్ జంక్షన్ వద్ద కుడివైపుకు- అమ్మ కల్యాణ మండపం వద్ద ఎడమ వైపుకు।- సిద్దార్ద కాలేజీ పంక్షన్- జమ్మిచెట్టు సెంటర్- మధు చౌక్- నైస్ బార్ జంక్షన్- పుష్ప హోటల్ జంక్షన్ - దీప్తి జంక్షన్ మీదుగా వెళ్ళవలెను.ఈఎస్ఐ ఏలూరు రోడ్డు నుండి రామవర్పపాడుకు విద్యుత్తు సౌదమీదుగా ఎలాంటి వాహానాలకు.పాదచారులకు అనుమతి లేదు,ఈ విషయంలో వాహానదారులు ప్రజలు సహకరించాలని, ట్రాఫిక్ ఆంక్షలు,మళ్ళింపులను అనుసరించి తమ,తమ గమ్య స్దానాలకు చేరుకునేందుకు యత్నించాలని సీపీ తెలపారు.

# జగ్గయ్యపేట మెప్మా కార్యాలయం ఎదుట పొదుపు సంఘాల సభ్యుల ఆందోళన

**జగ్గయ్యపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఐకెపి మెప్మా కార్యాలయం వద్ద సోమవారం పలువురు పొదుపు సంఘాల సభ్యులు తమకు అన్యాయం జరుగుతుందంటూ ఆందోళనకు దిగారు. కార్యాలయ ప్రవేశ ద్వారాన్ని అడ్డగించి నిరసన నినాదాలుచేశారు. సేకరించిన సమాచారం ప్రకారం ఇరు పొదుపు సంఘాలకు చెందిన సభ్యులు తాము గతంలో తీసుకున్న బ్యాంక్ రుణాలను మూడు నెలల క్రితం చెల్లించివున్నప్పటికీ



ఈఏడాది రుణం పొందేందుకు ఎన్నిసార్లు విన్నవించినా మెప్మా అధికారులు సహకరించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ఈమేరకు స్ధానిక ఎంఎల్‌ఏ, మున్సిపల్ ఛైర్మన్,వైస్-ఛైర్మన్‌లకు కూడా తాము సమాచారం ఇచ్చామన్నారు. తాము యూనియన్ బ్యాంక్‌లో రుణం పొందుతామంటే వీలులేదంటూ సప్తగిరి బ్యాంకులోనే రుణం తీసుకోవాలని మెప్మా స్ధానిక అధికారిణి నిర్మల సహకరించకుండా తమను తిప్పుకుంటున్నారని ఆరోపించారు. అయితే ఒక గ్రూపులో ఒక సభ్యురాలిని తొలగించారని ఈవిషయంలో ఉన్నతాధికారులకు సమాచారం అందించామని వారి నుండి తిరిగి తనకు ఏవిధమైన ఉత్తర్వులు రానందున ఎదురు చూస్తున్నామని విలేకరులకు వెల్లడించారు.

# సభలోకి మళ్లీ రాహుల్

నివాళులర్పించారు. అనంతరం లోక్‌సభలో కొద్దిసేపు కూర్చున్నారు. ఆయనపై అనర్హతవేటు ఎత్తివేయడంతో ఢిల్లీలోని 10 జన్‌పథ్ వద్ద కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకొన్నాయి. సభ్యత్వాన్ని పునరుద్ధరించడంతో రాహుల్ సోమవారం పార్లమెంట్‌కు రావడంతో కాంగ్రెస్ ఎంపిలు ఆయనకు ఎదురేగి స్వాగతం పలికారు. ప్రధానిమోడీ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై మంగళవారం నుంచి లోక్‌సభలో చర్చ జరగనుంది. ఈ చర్చలోనూ రాహుల్ పాల్గొననున్నారు. 2019లో సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మోడీ ఇంటిపేరును ఉద్దేశిస్తూ రాహుల్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన విషయం విదితమే. దీనిపై గుజరాత్‌లో కేసు నమోదు కాగా, ఈ యేడాది మార్చి 23న సూరత్‌లోని సెషన్స్ కోర్టు ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. ఈ తీర్పు వెలువడిన 24 గంటల్లోపే లోక్‌సభ సచివాలయం ఆయన సభ్యత్వంపై అనర్హత వేటు వేసింది. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం, రెండేళ్ల అంతకంటే ఎక్కువ కాలం జైలు శిక్ష పడితే ఆ తీర్పు వచ్చిన రోజు నుంచే అనర్హత అమల్లోకి వస్తుంది. దీంతో వారి సభ్యత్వం రద్దవుతుంది. అంతేకాకుండా, జైలు నుంచి విడుదలైన తర్వాత మరో ఆరేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయడానికీ వీలుండదు. ఈ తీర్పుపై అహ్మదాబాద్ హైకోర్టులో ఊరట లభించకపోవడంతో రాహుల్ ఇటీవల సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై ఆగస్టు 4 తేదీన విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం, జైలు శిక్షపై విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. దీంతో అనర్హత ముప్పు నుంచి రాహుల్ బయటపడ్డారు. వచ్చే యేడాది జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లోనూ రాహుల్ పోటీ చేసేందుకు మార్గం సుగమమైంది.

**అవిశ్వాసంపై చర్చ రాహుల్‌తోనే మొదలు**

మణిపూర్‌పై పార్లమెంటులో చర్చ జరపాలని పట్టుబడుతున్న విపక్ష పార్టీలు చివరకు ప్రభహుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాయి. మంగళవారం నుంచి చర్చ జరగనుంది. ఒక్కరోజుముందే రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వం పునరుద్ధరించడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం పెరిగింది. ఈ క్రమంలో అవిశ్వాస చర్చను కాంగ్రెస్‌నుంచి తొలుత రాహుల్ గాంధీయే ప్రారంభిచే అవకాశం ఉంది. మరోవైపు ఇతర విపక్ష పార్టీలు కూడా కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు సిద్ధం అవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వంపై అస్సాంకు చెందిన కాంగ్రెస్ ఎంపి గౌరవ్‌గగోయ్ అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చారు. పరనిశీలించిన స్పీకర్ ఈనెల 8నుంచి మూడురోజులపాటు చర్చ చేపట్టేందుకు సమయం కేటాయించారు. ఈ క్రమంలోనే చర్చను కాంగ్రెస్ తరపునరాహుల్ గాంధీ మెదలుపెడతారని కాంగ్రెస్ శ్రేణులే చెపుతున్నారు. అటు అధికారపక్షం కూడా ధీటుగా ఎదుర్కొనేందుకు సిద్ధం అయింది. పదవ తేదీ ప్రధానిమోడీ ఇందుకు సంబంధించి సమాధానం ఇస్తారు. మోడీ ఇంటిపేరుపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన క్రిమినల్ పరువు నష్టంకేసులో రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలుశిక్ష పడటం ఆయన సూరత్‌జిల్లా, హైకోర్టుల్లోకోర్టు, అప్పీలుచేసినా తిరస్కరణకు గురికావడంచివరకు సుప్రీంకోర్టులో ఆయనకు ఊరటలభించడం తెలిసిందే. ఆయనకు కాంగ్రెస్‌తోపాటు ఇతర పార్టీల ఎంపిలు స్వాగతం పలికారు. అవిశ్వాస తీర్మానానికి ఒకరోజుముందే రాహుల్ లోక్‌సభలోకి రావడం పట్ల కాంగ్రెస్‌కశ్రేణులు హర్షాతిరేకంతో ఆయనకు ఎదురు వెళ్లి స్వాగతం పలికారు. లోక్‌సభ కాంగ్రెస్‌నేత ఆధిర్‌రంజన్‌చౌదరి, కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంపి మల్లిఖార్జున్‌ఖర్గేతోపాటు ఇతర ఎంపిలందరికీ మిఠాయిలు పంచారు.

## అంతిమయాత్రలో పాల్గొన్న వివిధ పార్టీల నేతలు

ఎల్బీ స్టేడియం నుంచి అల్వాల్‌కు వరకు సాగిన గద్దర్ అంతిమయాత్రలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి, ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్, ఎమ్మార్పీఎస్ నేత మందకృష్ణ మాదిగ, కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క, బిఆర్ఎస్ ఎమ్మెల్యే బాల్క సుమన్, బిసి కమిషన్ చైర్మన్ వకుళాభరణం, కల్లు గీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్, బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవీప్రసాద్‌రావులతోపాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## చింతలపూడిని సందర్శించిన చంద్రబాబు

### - భారీగా హాజరైన టిడిపి వర్గాలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ,ఆగస్టు 7, ప్రభాతవార్త:** తూర్పుగోదావరి జిల్లా తాళ్ళపూడి మండల పరిధిలో టిడిపి హాయాంలో కోట్ల రూపాయల వ్యయ అంచనాలతో చేపట్టి , అసంపూర్తిగా మిగిలిపోయిన చింతలపూడి ఎత్తిపోతల పథకం పంప్ హౌస్‌ను టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం సందర్శించారు. సాగునీటి ప్రాజెక్టులపై సమర శంఖారావం కార్యక్రమంలో భాగంగా ఆయన పోలవరం వెళ్తూ మార్గ మధ్యలో గల అసంపూర్తిగా ఉన్న చింతలపూడి పంప్ హౌస్‌ను పార్టీ ప్రముఖులు, నాయకులు , కార్యకర్తలు సందర్శించారు. గుత్తేదారులు, ఇంజనీరింగ్ అధికారులును ఎత్తిపోతల పథకం గురించి సమాచారం అడిగి తెల్సుకున్నారు. చింతలపూడి పంప్ హౌస్ వద్దకు వచ్చిన చంద్రబాబు నాయుడికి గంటా మురళి గజమాల వేశారు. మహిళలు హారతులిచ్చారు. నారా రాకకు ముందు నుంచే మాజీ మంత్రి దేవినేని ఉమా, మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, గంటా మురళి, మోడియం శ్రీను, తదితరులు బాబు కోసం ఎదురు చూశారు. పలు ప్రాంతాల నుండి వచ్చిన టిడిపి అభిమానులు నాయకులతో కలిసి సెల్ఫీలు దిగారు. బాబు రావాలి.. చింతలపూడి చింతలు తీరాలి అంటూ నినాదాలు చేశారు. కొవ్వూరు మండలానికి చెందిన జె.వి.ఎస్ చౌదరి, తాళ్ళపూడి మండల టిడిపి నాయకుడు నామన పరమేశ్వరరావు, మండల టిడిపి యువ నాయకుడు నామా సురే ంద్ర, రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# 11లక్షల విలువైన నల్లబెల్లం పట్టివేత

## నిందితుడు అరెస్టు,పరారులో ఇద్దరు

### అక్రమవ్యారాలపై ఉక్కుపాదం మోపుతాం అడిషల్ ఎస్పీ చెన్నయ్య

**నెల్లికుదురు, ఆగస్టు 7, ప్రభాతవార్త** చట్ట వ్యతిరేఖమైన నల్లబెల్లం రవాణా చేస్తున్న క్రమంలో 11లక్షల విలువైన నల్లబెల్లం పట్టుకుని,నిందితున్ని అరెస్టు చేయగా, మరో ఇద్దరు నిందితులు పరారిలో ఉన్నట్లు,వచ్చే ఎలక్షన్ల లోపు అక్రమ వ్యాపారాలైన నల్లబెల్లం,పటిక, పిడిఎస్ బియ్యం వంటి అక్రమ వ్యాపారులపై ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతూ నియంత్రించేందుకు ఉక్కుపాదం మోపుతామని జిల్లా అడిషనల్ ఎస్పీ చెన్నయ్య హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో తొర్రూరు డిఎస్పీ వెంకటేశ్వరబాబు,సిఐ సత్యం ారాయణతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అడిషల్ ఎస్పీ మాట్లాడుతూ ....చట్ట వ్యతిరేఖమైన అక్రమ వ్యాపారాలను అరికట్టేందుకు ప్రజలు కూడ ముందుకు రావాలని,ఒక్క విదంగా



ప్రజలు కూడ కాకి డ్రెస్సులేని పోలీసులే అన్నారు. చట్టవ్యతిరేఖమైన అక్రమ వ్యాపారాలు ప్రజల దృష్టికి వస్తే తమకు సమాచారం ఇవ్వాలని,సమాచారం ఇచ్చిన వ్యక్తులను గోప్యంగా ఉంచుతామన్నారు.నెల్లికుదురు పోలీస్‌స్టేషన్ పరిధిలో రూ.9లక్షల విలువైన 120 భస్తాలు(60క్వింటాలు) నల్లబెల్లం,50 కేజిల పటికను సమాచారం మేరకు స్ధానిక ఎస్సై క్రాంతి కిరణ్ పోలీసు బృందంతో ఆదివారం ఉదయం మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి ఆకేరువాగు బ్రిడ్జివద్ద మహేంద్ర వాహనం ఏపి 31టిసి8449లో చింతల్ వరంగల్,సంగెం మండలానికి చెందిన డ్రైవర్ బాదావత్ బాస్కర్,గూడురు మండలానికి చెందిన తేజావత్ యాకుబ్‌లు గుడంబా తయారికి ఉపయోగించే నల్లబెల్లం పటికను బీదర్ నుండి మరిపెడకు తరలిస్తున్న క్రమంలో పట్టుకుని వాహానాన్ని స్వాధీనం చేసుకోగా యాకబ్ పరారీలు ఉన్నట్లు తెలిపారు.అదే విదంగా తొర్రూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో తొర్రూరు ఎస్సై జగదీష్ మడిపెల్లి క్రాస్‌రోడ్డు వద్ద ఆదివారం ఉదయం వాహన తనిఖీ చేస్తున్న క్రమంలో అనుమానస్పదంగా టాట ఇండిక కారు ఏపి11ఎస్0160లో బీదర్‌నుండి తరలిస్తున్న రూ.2లక్షల 25వేల విలువైన 15 భస్తాలు (7.50క్వింటాలు)25 కేజిల పట్టికను పట్టుకుని వాహానాన్ని స్వాధీనం చేసుకోగా నిందితుడు చింతలపల్లి,తొర్రూరుకు చెందిన గుగులోతు అనీల్ పరారిలో ఉన్నట్లు తెలిపారు.కాగ చాకచక్యంగా నల్లబెల్లం,పటికను పట్టుకున్న ఎస్సైలు క్రాంతికిరణ్,జగదీష్‌లతోపాటు పోలీసులు యాకస్వామి,హోం గార్డు రఘులకు రివార్డులకు అందచేసినట్లు అడిషినల్ ఎస్పి తెలిపారు.

## మణిపూర్‌పై మాజీ మహిళా జడ్జితో కమిటీ

### సుప్రీంకోర్టు నిర్ణయం

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** మణిపూర్‌లో హింసాత్మక ఘటనలకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. బాధితులకు సహాయ, పునరావాస పర్యవేక్షణకు ముగ్గురు హూకోర్టు మహిళా మాజీ న్యాయమూర్తులతో కూడిన కమిటీని నియమించింది. జమ్మూ కాశ్మీర్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గీతా మిత్తల్ నేతృత్వంలోని ఈ కమిటీలో జస్టిస్ షాలీని పి జోషి, జస్టిస్ ఆశా మేనన్‌లు ఉంటారని పేర్కొంది. రాష్ట్రంలోని చట్టబద్ధపాలనపై విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు ఈ



చర్యలు చేపట్టినట్లు సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం వెల్లడించింది. మణిపూర్ హింసకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై భారత సర్వోన్నత న్యాయస్థానం సోమవారం మరోసారి విచారణ చేపట్టింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరఫున అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి, సొలిసిటర్ జనరల్ తుషార మెహతా హాజరై గతవారం సుప్రీం ధర్మాసనం కోరిన నివేదికలను అందించారు. ఈ క్రమంలో సుప్రీం ఆదేశాల మేరకు ఆ రాష్ట్ర డిజిపి రాజీవ్‌సింగ్ కూడా ధర్మాసనం ముందు హాజరయ్యారు. రాష్ట్రంలో హింస, వాటి నివారణకు ఇప్పటివరకు అధికార యంత్రాంగం తీసుకున్న చర్యలను సుప్రీంకు వివరించనున్నారు. హింసాత్మక ఘటన దర్యాప్తుకు జిల్లా ఎస్పీల నేతృత్వంలో ఎస్ఐటిలను ఏర్పాటు చేసేందుకు సిద్ధమని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అలాగే సిబిఐ దర్యాప్తు బృందంలో ఐదు రాష్ట్రాలనుంచి డిఎస్‌పి ర్యాంక్ అధికారులు ఐదుగురు ఉంటారని, సిబిఐ దర్యాప్తును మాజీ ఐపిఎస్ అధికారి దత్తాత్రేయయ పద్సల్గికర్ పర్యవేక్షిస్తారని సుప్రీం వెల్లడించింది. సిబిఐకి బదలీకాని కేసులన్నింటినీ 42 సిట్‌లు విచారణచేస్తాయి. ఈ సిట్‌లను మణిపూర్‌రాష్ట్రంనుంచి కాకుండా ఇతర రాష్ట్రాలనుంచి డిఐసి ర్యాంక్ అధికారులు నాయకత్వం వహిస్తారు. దర్యాప్తు సక్రమంగా సాగుతున్నదో లేదో ఒక్కో అధికారి ఆరు సిట్‌లను చూసుకుంటారని తెలిపింది. మణిపూర్ డిజిపి రాజీవ్‌సింగ్ వ్యక్తిగతంగా చీఫ్‌జస్టిస్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు హాజరయ్యారు. ఎఫ్ఐఆర్‌ల వ్యవహారం తప్పుల తడకగా ఉందని ఆగ్రహం వ్యక్తంచేసిన ధర్మాసనం ఆయన్ను వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశించింది. ఇక మణిపూర్ హింసపై దర్యాప్తునకు ఆరుజిల్లాలవారీగా ప్రత్యేక దర్యాప్తు బమృందాలను ఏర్పాటుచేసినట్లు కేంద్రం సుప్రీంకోర్టుకు నివేదించింది. బయటినుంచి కాకుండా సిట్‌లను జిల్లాస్థాయిల్లో ఏర్పాటుచేయించి దర్యాప్తునకు అనుమతించాలని అటార్నీజనరల్ ఆర్ వెంకటరమణి, సొలిసిటర్‌జనరల్ తుషార్ మెహతా బెంచ్‌కు తెలిపారు. అయితే సుప్రీం మాత్రం తమ ప్రతిపాదనలకే ప్రాధాన్యతనిచ్చింది.

# ఎల్‌బి స్టేడియంలో గద్దర్‌కు వేలాదిమంది నివాళులు

### ● కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, సుప్రీంకోర్టు మాజీ సిజె ఎన్వీ రమణసహా తెలుగురాష్ట్రాల మంత్రులు, అఖిలపక్ష నేతల శ్రద్ధాంజలి

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 7, ప్రభాతవార్త:** ప్రజాయుద్ధనౌక గద్దర్ అమర్‌హై, జోహార్లు గద్దర్ వంటి నినాదాలు, విప్లవ గీతాల అలాపన, డప్పుల మోత, లంబాడీ గిరిజనులు నృత్యాలు, కోలాటం, కన్నీట సంద్రంగా విషాద నినాదాలతో బషీర్‌బాగ్‌లోని ఎల్‌బి స్టేడియం దద్దరిల్లింది. వందలాది వాహానాల్లో వేలాది మంది వచ్చారు. ప్రజానాయకుడు గద్దర్ భౌతికకాయాన్ని కడసారి చూపు కోసం అభిమానులు, శ్రేయోభిలాషులు, బంధువులు, ఉద్యమ కారులు సోమవారం ఎల్‌బి స్టేడియంలోకి వచ్చారు. వేలాదిమంది సందర్శించి భౌతికకాయంపై పుష్పగుచ్చాలు ఉంచి అంజలి ఘటించారు. గద్దర్ భౌతిక కాయంపై కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ, శాసనసభ స్పీకర్ పోచారం శ్రీని వాస్‌రెడ్డి, ఎఐసిసి నేత, తెలంగాణ పిసిసి ఇన్‌చార్జీ మానిక్‌రావుఠాకరే, పిసిసి అధ్యక్షుడు, ఎంపి రేవంత్‌రెడ్డి, సిఎల్‌పి నేత మల్లు భట్టివిక్రమార్క, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డి.శ్రీధర్‌బాబు, సీతక్క, పార్లమెంట్ సభ్యుడు కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, కాంగ్రెస్ నేతలు మధు యాష్కి గౌడ్, వి.హనుమంతరావు, మల్లు రవి,మండడి అంజన్‌కుమార్ యాదవ్, అద్దంకి దయాకర్, బెల్లయ్య నాయక్, మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఇంద్రకరణ్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే కాంత్రి కిరణ్, మైనంపల్లి హనుమంత రావు, దానం నాగేంద్ర, రసమయి బాలకిషన్, మాజీ ముఖ్యమంత్రి నాదేండ్ల భాస్కర్‌రావు, ఎపి రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారా యణ, ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, టిడిపి నేతలు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు, పరిటాల శ్రీరామ్, జిహెచ్‌ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, అస్కార్ అవార్డు గ్రహీత ఎం.ఎం.కిరవాణి, సినీ నటులు మోహన్‌బాబు, కొణిదల నాగబాబు, మనోజ్, నిహారిక, ఆర్.నారాయణమూర్తి, ఆలీ, ఆర్టీసీ ఎండి సజ్జనార్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, లోక్‌సత్తా పార్టీ వ్యవ స్థాపక అధ్యక్షుడు డా.జయప్రకాష్ నారాయణ, తెలంగాణ జన సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.కోదండరామ్, ప్రొఫెసర్ కంచె ఐలయ్య, బిఎస్‌పి అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్, ఎంఆర్‌పిఎస్ అధ్య క్షుడు మంద కృష్ణమాదిగ తదితరులు వేలాదిమంది పాల్గొని గద్దర్ పార్దివదేహంపై పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన భౌతిక కాయాన్ని ప్రభుత్వం లాంఛనాలతో ఊరేగింపుగా అల్వాల్‌కు తీసుకువెళ్లారు.

**పేదల కోసం జీవితం త్యాగం: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లా డుతూ పేద ప్రజల కోసం గద్దర్ తన జీవితాన్ని త్యాగం చేశారని, తన సాహిత్యం, ఆట, పాటల ద్వారా కేవలం తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశ వ్యాప్తంగా పర్యటించి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని, ప్రజల హక్కులు, చట్టాలు, ప్రశ్నించే తత్వం నేర్పించారని ఆయన కొనియాడారు. గద్దర్ మరణం ముఖ్యంగా తెలంగాణలోని పేద ప్రజలకు, కళాకారులకు తీరని లోటని, ఆ లోటుని భర్తీ చేయడం కష్టమన్నారు.

**గద్దర్ మనసు సున్నితం: ఎం.ఎం.కిరవాణి**

సంగీత దర్శకుడు ఎం.ఎం.కిరవాణి మాట్లాడుతూ గద్దర్‌ను చూడటానికి దూకుడుగా కనిపించినప్పటికి ఆయన మనసు సున్నితమైనదన్నారు. తన తల్లిదండ్రుల సమాధి వద్దే తన సమాధి



గద్దర్ పార్థివదేహం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

పెట్టాలని చివరిగా గద్ధర్ తనతో మాట్లాడిన వ్యాఖ్యలను ఆయన గుర్తు చేశారు. గద్ధర్ లేని లోటు ఎన్నటికి తీరలేనిదని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలను భగవంతుని ప్రార్థిస్తున్నానని కిరవాణి తెలిపారు.

**చిరకాల మిత్రుడు: సుప్రీంకోర్టు మాజీ సిజె ఎన్వీ రమణ**

సుప్రీంకోర్టు మాజీ సిజె జస్టిస్ ఎన్.వి.రమణ మాట్లాడుతూ తనకు గద్దర్ చిరకాల మిత్రుడని చెప్పారు. ప్రజల అభ్యున్నతి కోసం గద్దర్ నిరంతరం కృషి చేశారని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేపట్టారని, తన ఆట పాటల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని, తన జీవితాన్ని త్యాగంచేశారని, ఆయన మరణం తీవ్రద్రిగ్భాంతిని కలిగించి దన్నారు.

**ప్రజల మనసులో సుస్థిర స్థానం : స్పీకర్ పోచారం**

గద్దర్ తన ఆటపాటలతో ప్రజల మనసులో సుస్థిరస్థానం సంపాదిం చుకున్నారని రాష్ట్ర శాసన సభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. ఆయన పాటలు, సాహిత్యం శాశ్వతమన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం పాటుపడి పోరాటాలు చేసిన గొప్ప మానవతావాది గద్దర్ అని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ కొనియా డారు.

## మావోయిస్టు పార్టీ సంతాపం

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** ప్రజాగాయకుడు గద్దర్ మృతిపై మావో యిస్టు పార్టీ తీవ్రసంతాపం వ్యక్తం చేసింది. ఈ మేరకు సోమవారం ఆ పార్టీ రాష్ట్ర కమిటీ లేఖ విడుదల చేసింది. నక్సల్బరీ, శ్రీకాకుళం పోరాట ప్రేరణతో తెలంగాణలో భూస్వామ్య వ్యతిరేక పోరాటం చేయడంలో గద్దర్‌ది ప్రత్యేక శైలిగా మావోయి స్టు పార్టీ పేర్కొంది. పాటలు, నాటికలు, బుర్ర కథలు, ఒగ్గు కథల ద్వారా పీడిత ప్రజలను గద్దర్ చైతన్య పరిచారని, జన నాట్య మండలి ఏర్పాటులో గద్దర్ కృషి వుందని ఆ పార్టీ తెలిపింది. మలిదశ తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్ర మరువలేనిదని, ప్రజాఫ్రంట్ అధ్యక్షుడిగా పనిచేశారని, దోపిడి పాలకులు ఎన్‌కౌంటర్‌లలో బూట కపు ఎన్‌కౌంటర్లలో మరణించిన విప్లవకారుల శవాలను తమ కుటుంబాలకు చేరకుండా చేసిన సందర్భాలలో శవాల స్వాధీనానికి గద్దర్ అనేకసార్లు నాయకత్వం వహిం చారని మావోయిస్టు పార్టీ వెల్లడించింది. నాలుగేళ్ల గద్దర్ అజ్ఞాతంలో వున్నారని, సాంస్కృతిక రంగం అవసరాన్ని పార్టీ గుర్తించి గద్దర్‌ను బయటకు పంపిందని, ఈ క్ర మంలోనే జన నాట్య మండలిని అభివృద్ధి చేసిందని మావోయిస్టు పార్టీ పేర్కొంది. 1997లో గద్దర్‌పై నల్లదండు ముఠా, పోలీసులు కలిపి కాల్పులు జరపగా తీవ్రంగా గాయపడ్డ గద్దర్ ప్రజల ఆశల కారణంగా ప్రాణాలతో బయట పడ్డారని ఆ పార్టీ తెలిపింది. చివరి కాలంలో గద్దర్ పార్టీ నిబంధనలకు విరుద్ధంగా పాలక పార్టీలతో కల వడంతో మావోయిస్టు పార్టీ షోకాజ్ నోటీసు ఇచ్చిందని, దీంతో గద్దర్ 2012లో రాజీనామా చేశారని, దీనిని ఆమోదించామని పార్టీ తెలిపింది.





## కాలుష్య రహిత నగరంగా విశాఖ

**నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి**

విశాఖపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త

కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ నగర ప్రజలకు పిలుపు నిచ్చారు. సోమవారం వారిరువురూ నగర కాలుష్య నిర్మూలనతో భాగంగా మేయర్ తమ క్యాంపు కార్యాలయం నుంచి ఆటోలో ప్రయాణించగా కమిషనర్ సైకిల్ పై జీవీఎంసీ ప్రధాన కార్యాలయానికి చేరుకొని జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ మిగతా 11లో

## రాష్ట్ర ప్రజలను నిట్టనిలువునా ముంచేసింది

**టీడీపీ ఇన్‌చార్జి బుద్ధ వెంకన్న**



విశాఖపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలను నిట్ట నిలువునా ముంచేసింది అని ఉత్తరాంధ్ర తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి బుద్ధ వెంకన్న అన్నారు. సోమవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న వెంకన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను ఒక్కసారి అవకాశం ఇవ్వండి అని అడిగితే ఎంతో నమ్మకంతో జగన్ మోహన్‌రెడ్డిని గెలిపిస్తే ఆయన ఈ రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచేశాడని అనేక ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడ్డాడని అన్నారు. వైసీపీ ప్రభుత్వం వైఫల్యాలను చేస్తున్న మిగతా 11లో

# పోలవరం పునరావాస ప్యాకేజికి త్వరలోనే కేంద్రం ఆమోదం

**- వరద బాధితులకు సహాయం మాటల్లో కాదు చేతల్లో.. - లీడార్ సర్వేతో మొదటి కాంటూరులో 48 గ్రామాలు**

**- కూనవరం వరద బాధితుల పరామర్శ సభలో సీఎం జగన్**





11లో

## ఏయూలో పీజీ.... మహా క్రేజీ...

**- అవసరాలకు అనుగుణంగా నూతన కోర్సులు - డిమాండ్ కలిగిన విభాగాల్లో సీట్ల పెంపు - ఆర్ట్స్ విద్యార్థులకు సైతం లక్షల రూపాయల వేతనాలు - ఏయూలో ఉన్నత విద్యకు విదేశీయులు సైతం ఆసక్తి -ప్లేస్మెంట్స్ భారీగా పెరగడంతో ఏయూలో ప్రవేశాలకు భారీ డిమాండ్**



11లో

## ఏది ట్రెండింగ్‌లో ఉంటే దాన్ని ఫాలో కావడం చంద్రబాబు గారి బలహీనత



**ఎంపీ విజయసాయిరెడ్డి**

విశాఖపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త

ఏది ట్రెండింగ్‌లో ఉంటే దాన్ని ఫాలో కావడం చంద్రబాబు గారి బలహీనత అని ఎంపీ విజయసాయిరెడ్డి ట్విట్టర్ పేర్కొన్నారు. కోవిడ్ తర్వాత 'వర్క్ ఫ్రమ్ హోమ్' అమలులోకి వచ్చింది. పోలీసులకు 'వర్క్ ఫ్రమ్ హోమ్' ఎలా సాధ్యం? మొన్న 50 మంది పోలీసులను రక్తాలు కారేలా కొట్టించాడు. అసాధ్యమని తెలిసి కూడా వారిని బుజ్జగించేందుకు ఇప్పుడీ అనాలోచిత హామీ గుప్పించారని ఎంపీ విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

## ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న గంటా

విశాఖపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారిని మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనయుడు గంట రవితేజ శ్రీ అమ్మవారిని దర్శించుకుని విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూకాంబిక దేవస్థానం మాజీ చైర్మన్ మల్ల సురేంద్ర అమన్‌పాండే, మల్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## జగనన్నకు చెబుదాంకు 84 వినతులు

**నగర మేయర్, జీవీఎంసీ కమిషనర్**



విశాఖపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త

కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని జగనన్నకు చెబుదాం కు 84 అర్జీలు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరివెంకకుమారి సోమవారం ఆమె జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశం మందిరంలో జగనన్నకు బెబుదాం (స్పందన) కార్యక్రమంలో కమిషనర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాంలో మొత్తం 84 ఫిర్యాదులు వచ్చాయని వాటిలో రెండువ జోన్‌కు 12, మూడవ జోన్‌కు 22, నాల్గవ జోన్‌కు 8, ఐదవ జోన్‌కు 8, ఆరువ జోన్‌కు 9, ఎనిమిదివ జోన్‌కు 9, జివిఎంసీ ప్రధాన కార్యాలయానికి 16 ఫిర్యాదులు మొత్తం 84 ఫిర్యాదులు వచ్చాయన్నారు. వీటిలో పరిపాలన అకౌంట్స్‌కు 6, రెవెన్యూకు 7, పబ్లిక్ హెల్త్‌కు 3, మిగతా 11లో

## గాజువాక నియోజకవర్గం అభివృద్ధే నా ధ్యేయం

**గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి**





11లో



11లో

## ఇండియా కూటమి ప్రజలను తప్పదోవ పట్టించే ప్రయత్నం చేస్తోంది

**ఎంపీ విజయసాయిరెడ్డి**

## విశాఖలో హనీట్రాప్ కలకలం

**- పాక్ మహిళతో టచ్‌లో సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్**

**- ముందే పసిగట్టిన భారత నిఘా వర్గాలు**



11లో

## చోడవరం నియోజకవర్గం పరిశీలకులుగా బాధ్యతలు స్వీకరించిన చొక్కాకుల





11లో

## రోడ్డుపైకి వచ్చి కొట్టుకున్న విద్యార్థులు

**కృష్ణా కాలేజీ విద్యార్థుల మధ్య బాహాబాహీ**

**పోలీసుల రంగప్రవేశం... కౌన్సెలింగ్**





11లో

## గంజాయి ముఠా గుట్టురట్టు

**- 25 లక్షల విలువ చేసే 255 కిలోల గంజాయి పట్టివేత - పది మంది అరెస్ట్**

**- లక్ష నాలుగు వేల నగదు, ఐదు సెల్‌ఫోన్లు, రెండు ఆటోలు రెండు బైక్‌ల స్వాధీనం**



11లో

## చంద్రబాబు విధ్వంసకాండ వైఖరికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం

**రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు**








విశాఖపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త

రాయలసీమ ప్రాజెక్టుల సందర్శన పేరుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించడంతో పాటు ఇటీవలే పుంగనూరులో జరిగిన విధ్వంసకాండకు కారకుడైన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల వైఖరిని వ్యతిరేకిస్తూ సోమవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఆధ్వర్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధి తాటిచెట్లపాలెం జాతీయ రహదారి జంక్షన్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు స్టాండింగ్ కమిటీ మెంబర్లు చల్లా రజిని ఈశ్వరరావు కంటిపాము కామేశ్వరి, కార్పొరేటర్లు, కె అనిల్‌కుమార్ రాజు, సాడి పద్మారెడ్డి ఆళ్ల లీలావతి శ్రీనివాసరావు వి ప్రసాద్ కె వి యన్ శశికళ కో ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు వార్డు అధ్యక్షులు పైడి రమణ, పి సునీత, కె పి రత్నాకర్, దుప్పలపూడి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్లు జివి రమణి, డైరెక్టర్లు పైడి శ్రీను, రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు



11లో

## చోడవరానికి చేరుకున్న నాన్ షెడ్యూల్డ్ ఆదివాసీల మహాపాదయాత్ర



**చోడవరం, ఆగస్టు 7, ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లా నాన్ షెడ్యూల్డ్ ఆదివాసీల మహాపాదయాత్ర చోడవరానికి చేరుకుంది. నర్సీపట్నం సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రారంభమైన నాన్ షెడ్యూల్డ్ మహాపాదయాత్ర వడ్డాది చేరుకుని అక్కడ నుంచి చోడవరానికి చేరుకుంది. వడ్డాది సెంటర్‌లో ఆదివాసీ పాదయాత్రకులు మానవహారంగా నిలబడి తమ సమస్యలను పరిష్కరించాలని పలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నల్లి కల్యాణం, రాష్ట్ర కార్యదర్శి ఏపీ ఆదివాసీల హక్కుల సంఘం మాట్లాడుతూ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థను ఐటీడీఏ అల్లూరి జిల్లాలో కలిపి వేయడంతో అనకాపల్లి జిల్లాలోని నాన్ షెడ్యూల్డ్ ఆదివాసీలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఆదివాసీల భూములను కాజేయడానికి అవినీతిపరులైన కొందరు రెవెన్యూ అధికారుల సహకారంతో కొందరు పోలీస్ అధికారుల మద్దతుతో పెద్ద ఎత్తున జిల్లాలో ప్రయత్నం జరుగుతుందన్నారు. గత ఏడాది మే నెలలో ప్రత్యేక జిల్లా ఏర్పాడిన వెంటనే జూన్ నుంచి భూముల పరాధీనం పెద్ద ఎత్తున జిల్లాలో ప్రారంభమైందని ఆదివాసీలను రక్షించే వారే లేకుండా పోయారని కల్యాణం విచారం వ్యక్తం చేశారు. చీడికాడ మండలం కోనాం శివారం గ్రామమైన గుంటికొండ దొర ఆదివాసీలు తరతరాలుగా సాగు చేస్తున్న ప్రభుత్వ బంజరు భూముల్లోకి వెళ్లవద్దని ఆ భూములకు పట్టాలు గిరిజన ఇతరులకు వున్నాయని ఆ మండల తహసీల్దారు అక్కడి పోలీస్ అధికారులు గిరిజనులను హెచ్చరించారని జిల్లాలో జరుగుతున్న భూ పరాయికరణకు ఇది ఒక ఉదాహరణ మాత్రమేనని అన్నారు. ఎంపి రాందేవ్, జాతీయ కార్యవర్గ సభ్యులు అఖిలభారతి వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం ఐటీడీఏ పాలనా కేంద్రం జిల్లా మారిన పాత జిల్లాలోని ఆదివాసీలకు ఐటీడీఏ పని చేస్తుందని ఐటీడీఏ ఏర్పడినప్పుడు బైలాలో రాసిన భౌగోళిక ప్రాంతం మారలేదని గుర్తు చేశారు. రాష్ట్రంలోని శ్రీకాకుళం, విజయనగరం, కాకినాడ, తూరుగోదావరి జిల్లాల ఆదివాసీలు ఇదే సమస్యను ఎదుర్కొంటున్నారని కనుక ఐటీడీఏల పాలన కేంద్రాలు జిల్లా సరిహద్దులు మారిన వాటి పరిపాలన పరిధి మారలేదని ఐటీడీఏ సేవలు యధావిధిగా కొనసాగుతాయని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ జాతీయ కార్యదర్శి పీఎస్ అజయ్‌కుమార్ అఖిలభారతి వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం మాట్లాడుతూ నాన్ షెడ్యూల్ ఆదివాసీ రైతులు చీడికాడ, వీ.మాడుగుల, రోలుగుంట, రావికమతం, గొలుగొండ లలో ఎదుర్కొంటున్న భూమి సమస్యలపై బాధిత ఆదివాసీలు స్థానిక అధికారులతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి సమీక్ష సమావేశాలు జరపాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బుగాత బంగారావు జాతీయ ఉపాధ్యక్షులు అఖిలభారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం మాట్లాడుతూ రాష్ట్రంలోని నాన్ షెడ్యూల్ ప్రాంతాలను షెడ్యూల్ ప్రాంతాలలో కలిపి ప్రతిపాదనలను మంత్రి వర్గం ఆమోదించి కేంద్రానికి వెంటనే పంపాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల పరిష్కారం కోసం ఆగస్టు 14వ తేదీన నాడు విజయవాడ ధర్నా చౌక్ వద ధర్నా శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీలంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాతవరం మండలం నుంచి వాకపల్లి రాజుబాబు, రోలుగుంట మండలం నుంచి గొరా దేవి, రావికమతం మండలం నుంచి మోసురి రాజు, మాడుగుల మండలం నుంచి చిన్నారావు, చీడికాడ మండల నుంచి కోట కొండలరావు, గొలుగొండ మండలం నుంచి కోరా సూరిబాబు పాదయాత్రకు నాయకత్వం వహించారు. ఏడు మండలాలకు చెందిన వందమంది ఆదివాసీ యువతి, యువకులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు.

## బదిలీలపై వచ్చిన ఉపాధ్యాయులకు రెండు నెలలుగా జీతాల్లేవ్



**చోడవరం, ఆగస్టు 7, ప్రభాతవార్త**

బదిలీ అయి బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు రెండు నెలలైనా జీతాలు రాలేదని ప్రభుత్వం ఈ బదిలీలలో చాలా అసంబద్ధ నిర్ణయాలు తీసుకుందని రేషనలైజేషన్ పేరిట ఉన్నత పాఠశాల హెచ్‌ఎం పోస్టులను రద్దు చేసిందని ఏపీటీఎఫ్ ఆరోపించింది. ఆయా పాఠశాలలో వున్న ఉపాధ్యాయుల జీతాలు ఎవరు చేయాలనే సందిగ్ధతకు పూర్తి క్లారిటీ ఇవ్వలేదన్నారు. అలాగే కొత్తగా అప్‌గ్రేడ్ అయిన ఉన్నత పాఠశాలలకు హెచ్‌ఎంలకు నేటికీ డీడీవో నెంబర్లు క్రియేట్ చేయలేదు. ఎంఈవో-2 అనే కొత్త పోస్టు సృష్టించి వారి స్థాయిని తగ్గించి వారికి పనిభారం పెంచి వారి జీతాలు ఎవరు చేయాలనే క్లారిటీ లేదు. ఇలా బదిలీపై వచ్చిన వెళ్లిన అందరూ ఉపాధ్యాయులకు ఇబ్బంది కలుగజేస్తూ కక్ష పూరితంగా వున్న ఈ ప్రభుత్వంపై ఏపీటీఎఫ్ రాష్ట్ర శాఖ దశలవారీగా ఉద్యమానికి పిలుపునిచ్చింది. ఈ పోరాటంలో భాగంగా చోడవరంలో స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన మరియు మెమోరాండం సమర్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టీ.త్రినాధ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎం.మహలక్ష్మీనాయుడు, మండల అధ్యక్షులు ఆర్.చిరంజీవి, ప్రధాన కార్యదర్శి బీవీకే కిషోర్, ఉపాధ్యాయ కోఆపరేటివ్ ప్రెసిడెంట్ జి.శ్రీనివాసరావు, జిల్లా కౌన్సెలర్లు కే.వాసు, ఎల్.శ్రీను, డీవీవీ రమణి, కే.అప్పన్న, విశ్వనాధ్, 50మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## దూసరపాములో తాగునీటి సమస్య నివారణ చర్యలు



**రాజవొమ్మంగి, అగస్టు 7, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం దూసరపాము పంచాయతీలో త్రాగునీటి సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు సర్పంచ్ చీడి శివ అన్నారు. సోమవారం దూసరపాము గ్రామ ఎస్టీకాలనీలో చేతిపంపును సర్పంచ్ దగ్గర ఉండి మరమ్మత్తులు చేయించారు. పంచాయతీలో 26 చేతిపంపులు ఉండగా మరమ్మత్తులకు గురైన 12 చేతిపంపులను బాగు చేయించి వినియోగంలోకి తేవడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస సుబ్రమణ్యం వెల్లడించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చీడి శివ, ఉపసర్పంచ్ ఆధికారి సత్యనారాయణ, వార్డు మెంబరు చీడి గంగ, మంతెన మునెయ్య, కనిగిరి రాజబాబు, కలవపల్లి రాంబాబు, స్థానికులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాల మధ్యలో శిథిలావస్థ భవనాలు

**రాజవొమ్మంగి, అగస్టు 7, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం పంచాయతీ బోర్నగూడెం గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాల భవనాలు మధ్యలో రెండు శిథిలావస్థతో భవనాలు ఉన్నాయి. కిటికీలు ఊడిపోయి, స్లాబ్ పైభాగం ఊడి పడిపోతుంది. ఈగిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలలో ఆరో తరగతి నుండి పదోతరగతి వరకు 307 మంది గిరిజన విద్యార్థులు సంక్షేమ గృహాల్లో ఉంటూ చదువుకుంటున్నారు. శిథిలావస్థ భవనాలు ప్రమాదకర విధంగా ఉన్నాయి. అధికారులు చొరవచూపి వీటిని తొలగించాలని గిరిజన విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈవిషయంపై సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొంకు ఎజ్రాబాబును ప్రభాతవార్త ఫోన్లో వివరణ కోరగా ఈభవనాలు పరిస్థితిపై ఉన్నతస్థాయి అధికారులకు తెలియపరిచామన్నారు.

## శ్రీ మరిడిమాంబ అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ

**కశింకోట ఆగస్టు 7,ప్రభాతవార్త**



సోమవారం కశింకోట మండలం,ఏ.ఎస్.పేట లో శ్రీ మరిడిమాంబ అమ్మవారి ఆలయ రెండోవ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారిని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీ.డీ.పీ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయుకులు కాయల మురళి, షేక్ బాబర్, ఆనాల తాతిల నాయుడు, కామకుల వెంకటేష్, పైలా నాగేష్, సిరసపల్లి నాగేష్, గనిసెట్టి అనంతరావు, వాసు, మందపల్లి శివ, తంటపురెడ్డి జిరంజీవి, కోసూరి ఈశ్వరరావు, బొల్లి వెంకటరమణ, తలారి కాశి నాయుడు, మేశా నూకరాజు, శంకరరావు, కాపుసెట్టి శివ, బొల్లి వెంకటరమణ, కరణం పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 9న పాడేరులో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

### ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్



**పాడేరు, ఆగస్టు 7, ప్రభాతవార్త**

ఈనెల 9వ తేదీన పాడేరు ఐటిడిఎ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు అల్లూరి జిల్లా ఎస్పీ కార్యాలయం ఎదురుగా ఉన్న విఆర్ కళ్యాణమండపంలో ఘనంగా నిర్వహించనున్నామని పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ముందుగా ఆదివాసీల అభివృద్ధి, సుఖసంతోషాలు కోరుతూ గిరిజనుల ఆరాధ్య దైవం పాడేరు శ్రీ మోదకొండమ్మ తల్లి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పణతో ఆదివాసీ దినోత్సవ వేడుకలు ప్రారంభం కానున్నాయని పిఒ అభిషేక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివాసీలకు సంబందించి వివిద సాంస్కృతిక కార్యక్రమాలు, అతిధుల సందేశం, గిరిజన పెద్దలకు సత్కారాలు, గిరిజన లబ్దిదారులకు యాంత్రీకరణ పరికరాలు పంపిణీ తదితర కార్యక్రమాలు ఏర్పాట్లు చేస్తున్నామని ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ తెలిపారు.ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల ప్రజా సంఘాలు, ప్రజా ప్రతినిధులు, ఆదివాసీ సంఘాలు ప్రతినిధులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, గిరిజన ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, జిల్లా అధికారులు, డివిజన్ అధికారులు తదితరులు హాజరై ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ కోరారు.

## ఎఆర్ఎస్ఐగా దూసరపాము యువకుడు ఎంపిక

**రాజవొమ్మంగి, అగస్టు 7, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం దూసరపాము గ్రామానికి చెందిన పోతంశెట్టి వీరచక్రదొర తెలంగాణాలో జరిగిన పోలీసు రిక్రూర్మెంట్‌లో ఎ.ఆర్.ఎస్ఐగా ఎంపికయ్యారని సమాచారం. 2019సం.నుండి కాకినాడ శ్యామ్ ఇనిస్టిట్యూట్‌లో శిక్షణ పొందుతూ ఫలితాల్లో వీరచక్రదొర ప్రతిభ చాటారు. తన తండ్రి పోతంశెట్టి త్రిమూర్తులు, తల్లి ఎంతో కష్టపడి చదివించారని, వారికష్టఫలితంగా తన ఎంపిక ఫలమని వీరచక్రదొర అన్నారు.

## దమ్ముంటే డబుల్‌రోడ్ వేయండి.. లేదా వదిలేయండి మేం వేసుకుంటాం.. అంతేగాని పాయకరావుపేట ప్రజల

### చిరకాల కోరిక ఎట్టిపరిస్థితులలో నిర్వీర్యం చేయొద్దు

### డబల్ రోడ్డుకే నా మద్దతు : రాష్ట్ర టిడిపి మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత



**పాయకరావుపేట, ఆగష్టు 7 ప్రభాతవార్త**

పాయకరావుపేట ప్రజల అభివృద్ధి వారికోరిక మేరకు మెయిన్‌రోడ్ విషయంలో డబుల్‌రోడ్డు వేయాలని వారి ఆశలపై నీళ్ల చల్లేవిధంగా సింగిల్‌రోడ్ వేసి చేతులు దులిపేసుకుంటామనడంపట్ల ప్రజలు మనోభావాలను దెబ్బతీయడమేనని టిడిపి రాష్ట్రతెలుగుమహిళా అధ్యక్షురాలు వంగలపూడిఅనిత అన్నారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఈ సందర్భంగా అనిత స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ మెయిన్‌రోడ్ విషయంలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజల కోరికపైబూడిదచల్లేవిధంగా డబుల్‌రోడ్ వేయలేక సి ంగిల్‌రోడ్‌వేస్థామంటున్న వైనం చాలాదారుణంగా చెప్పారు. ప్రభుత్వ నిభందనల ప్రకారం ఒకసారి రోడ్డుపడిన తరువాత 5ఏళ్ళవరకూ ఆరోడ్డును ఏమీ కదపలేమన్నారు. సెంట్రల్‌ఫోల్ లైటింగ్‌కూడా వేసేందుకు నిభందనలు ఒప్పుకోవన్నారు. పేట ఎమ్మెల్యే గొల్లబాబూరావు డబుల్‌రోడ్ వేయలేరని మీరు చేయరని వచ్చే తమప్రభుత్వంకూడా చేయనివ్వకుండా మైండ్‌గేమ్ ఆడుతున్నారని అన్నారు. అమ్మాపెట్టానివ్వదు,.అడక్కుని తిననివ్వద్దన్న సామెత ఈవిషయంలో తేటతెల్లమవుతుందన్నారు. ఇది ముఖ్యంగా ప్రజలు గమనించాలన్నారు. ఉడావద్దకు వెళ్ళి పర్మినెంటుగా పేచ్చివర్కులు చేయించాలని రూ50లక్షలుకూడా ఈతరహాపనులకు ఎక్కువేనని ఆనిదులతో ముందు రిపేరుపనులు చేయించి అదే ఉడాకు డబుల్‌రోడ్‌సెంట్రల్ ఫోల్‌లైటింగ్‌కు ప్రపోజల్ పెట్టాలన్నారు. ఎస్టిమేషన్‌తో శాంక్షన్ చేయించాలనిప్రోసీజర్‌గా అంటే ఇదేఅన్నారు. ఇప్పటికే 7మీటర్ల రోడ్డు ఉండగా మళ్లీ 7మీటర్లు రోడ్డు వేసేస్థానిఅనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తమప్రభుత్వహయాంలో 100అడుగులు33మీటర్ల రోడ్డు ఎస్టిమేషన్ ప్రక్రియ జరిగిందన్నారు. మెయిన్‌రోడ్ విషయంలో రాజకీయంచేసే దురుద్దేశం ఏకోశానా లేదని అటువంటి అవసరంకూడా లేదన్నారు. ప్రజలకోరికమేరకే డబుల్‌మెయిన్‌రోడ్ విషయంలో వారికి తనమద్దత్తు తెలియచేస్తున్నట్లు తెలిపారు. అధికారంలోనికి వచ్చాక మేము వేసుకుంటామని ప్రస్తుతం పేచ్చివర్కులుచేసి వదిలేయండని అన్నారు. నాలుగుచోట్ల మెయిన్‌రోడ్ డ్యామేజ్ అయ్యిందని ఆనాలుగుచోట్లమేమందరం కలిసి జోలిదండి పేచ్చివర్కులు చేయించుకుంటామన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగాగెలిచినందుకు పాయకరావుపేట ప్రజలకు మంచిచేసే సదుద్దేశమే మీకుంటే డబుల్‌రోడ్‌శాంక్షణ్‌చేయించాలని అనిత అన్నారు. పేటప్రజలు 1కోటి80లక్షలతో వేయనున్న సింగిల్‌రోడ్‌కు ఒప్పుకుంటే మళ్ళీ5ఏళ్లవరకూ డబుల్‌రోడ్డువిషయం మరిచిపోవాల్సిందేనన్న ప్రజలు ఈవిషయం గమనించుకోవాలన్నారు.దమ్ముంటే డబుల్‌రోడ్ వేయండని లేదా వదిలేయాలని మేం వేసుకుంటాం అంతేగాని పాయకరావుపేట ప్రజలచిరకాలస్వప్నం ఎట్టిపరిస్థితులలో నిర్వీర్యం చేయొద్దని అనిత ఈసంధర్భంగా అన్నారు.అలాగే నియోజకవర్గం బంగారమ్మపాలెంలో కొండప్రక్కన ఇళ్ళస్థలాలు ఇచ్చారని వర్షంపడి కొండచరియలువిరిగిపడితే పరిస్థితి ఏంటన్నారు. ఈవిషయంపై కలెక్టర్‌కు పరిస్థితివిన్నవిస్థామన్నారు.ఈకార్యక్రమంలో మండలపార్టీ, పట్టణపార్టీల అధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు, పెదిరెడ్డిశ్రీను, పల్లావిలియంకేరి, కంకిపాటివెంకటేశ్వరరావు, సిహెచ్‌పేర్రాజు, దేవవరపురాజబాబు, గొడపర్తిసూర్యభాస్కరచౌదరి, రమాకుమారి, కాశీవిశ్వనాధం, పెదిరెడ్డిపండు, చిక్కాలశ్రీను, బత్తినఅచ్చిరాజు, జూరెడ్డిప్రసాద్, లెక్కలగోవిందు, వేములపూడిఅప్పారావు, గుల్లానాగరాజు, కశింకోటసత్తిబాబు, బోడపాటిశ్రీను, గంపలచినరాజు, ఉలబాలసతీష్‌బాబు, దువ్విశ్రీను, ముంజులూరిదుర్గాప్రసాద్, నక్కపల్లిటిడిపి నాయకులు కొప్పిశెట్టివెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుంటపల్లిలో టిహెచ్ఆర్ పోషకాహారం కిట్లు పంపిణీ

**పాయకరావుపేట, ఆగష్టు 7 ప్రభాతవార్త**



పాయకరావుపేట మండలం గుంటపల్లి గ్రామంలో అంగన్‌వాడీ-1సెంటర్‌లో గర్భిణీ మహిళలకు ప్రభుత్వం ఇచ్చిన టిహెచ్ఆర్ పోషకాహారం కిట్లు పంపిణీచేసారు. ఈకార్యక్రమంలో గెడ్డంకన్నబాబు, ఎంపిటిసి పల్యాలలచ్చబాబు, మాజీఎంపీటీసి పల్లిదుర్గారావు, వార్డుసభ్యులు, అంగన్‌వాడీ-1కార్యకర్తలు అన్నపూర్ణ, రత్నం పాల్గొన్నారు.

## నక్కపల్లిలో నేషనల్ హ్యాండ్‌లూమ్ డే కార్యక్రమం



**నక్కపల్లి, ఆగష్టు 7 ప్రభాతవార్త**

నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో రవీంద్రనాద్‌టాగూర్ఇంగ్లీషుక్లబ్ వ్యవస్థాపకులు ఆంగ్లఉపాధ్యాయులు యేడిద వెంకటరమణ ఆధ్వర్యంలోపాఠశాల హెచ్‌ఎం కవిత అధ్యక్షతన నేషనల్ హ్యాండ్‌లూమ్ డే కార్యక్రమం ఘనంగాజరిగింది. ఈ కార్యక్రమంలో హస్థకళల ప్రాముఖ్యతను విద్యార్థులకు హెచ్‌ఎం కవితవివరించారు. ఈ సంధర్భంగా గ్రామంలో గల చేనేత కార్మికులు యేడిద వెంకటరమణమాష్టారును రవీంద్రనాద్ టాగూర్ ఇంగ్లీషుక్లబ్ తరుపున సన్మానించారు. విద్యార్థులకువ్యాసరచన వకృత్వ పోటీలు నిర్వహించి బహుమతులను అందచేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆర్ట్స్‌క్రాఫ్ట ఉపాధ్యాయులు ఏర్పాటుచేసిన హ్యాండ్లూమ్ ఎక్సిబిషన్‌లో విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు అందరినీ అలరించాయి. ఈ సంధర్భంగారవీంద్రనాద్‌టాగూర్ ఇంగ్లీషుక్లబ్ తరుపున ఆంగ్లఉపాధ్యాయులు యేడిదవెంకటరమణమాష్టారు చేస్తున్న విద్యా సంబందిత అలాగే సామాజిక సేవాకార్యక్రమాలనుపాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, పేరెంట్సు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, విజయ, సాంభశివ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన కంచర్ల

**ఆరిలోవ, ఆగస్టు 7, ప్రభాతవార్త**



ఉపకార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉపకార్ కప్ క్రికెట్ పోటీలను ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుతరావు, సినీ హీరో కంచర్ల ఉపేంద్ర చేతుల మీదుగా సోమవారం ఆరిలోవ పినాకిల్ గ్రౌండ్‌లో టోర్నిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారుల ప్రోత్సాహం కోసమే క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించినట్లు తెలిపారు. కరాటే, బాక్సి ంగ్, వాలీబాల్ వంటి టోర్నమెంట్స్ కూడా సహకారం అందిస్తామన్నారు. కంచర్ల ఉపేంద్రమాట్లాడుతూ ఐదు రోజులు జరిగే లీగ్ మ్యాచ్‌ల్లో మొత్తం 16 టీంలు పాల్గొంటున్నాయని, పోటీలో మొదటి విజేతకు రూ. లక్ష నగదు, రెండోవ విజేతకు రూ. 25వేల నగదుతో పాటు ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచే క్రీడాకారునికి రూ. 10 వేలు, ఉత్తమ బ్యాట్స్‌మెన్, ఉత్తమ బౌలర్‌కి రూ. 5వేల నగదు, జ్ఞాపికలు బహుకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపకార్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదంలో అరకు ఎంపి సోదరుడికి తీవ్రగాయాలు

### అపస్మారకస్థితిలో అత్యవసర చికిత్సకై విశాఖ తరలింపు

### కొండవంచుల-కొత్తపాలెం ఘాట్ ఏనుగురాయి వద్ద ఘటన



**కొయ్యూరు, ఆగస్టు 7, ప్రభాతవార్త**

అరకుఎంపి గొడ్డేటిమాధవి సోదరుడు, మాజీఎమ్మెల్యే దివంగత గొడ్డేటిదేముడు తనయుడైన ప్రస్తుత వైసిపిజిల్లా గ్రీవెన్‌సెల్ అధ్యక్షుడు గొడ్డేటిమహేష్ సోమవారం మండలంలోని శరభన్నపాలెం పంచాయితీ కొత్తపాలెం-ఎర్రబొమ్మలపంచాయితీ కొండవంచుల గ్రామాలమధ్య ఘాట్‌రోడ్డులో జరిగినఘోరరోడ్డుప్రమాదంలో తీవ్రంగాగాయపడి అపస్మారకస్థితిలోనికి వెళ్లిపోయారు. ఇతనికి అత్యవసరవైద్యచికిత్స అందించే నిమిత్తం వెంటనే విశాఖపట్నం అపోలో ఆసుపత్రికి తరలించారు. తీవ్రగాయాలు కావడంతో చెవులు,ముక్కు నుండి తీవ్రరక్తస్రావమవడంతో ప్రస్తుతం ఇతని పరిస్తితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. కొండవంచుల గ్రామంవెళ్లి తిరిగివస్తుండగా ఘాట్‌రోడ్డులో ద్విచక్రవాహనం బ్రేక్ ఫెయిల్ కావడంతో సుమారు 15అడుగుల లోయలోనికి ఎగిరిపడటంతోనే మహేష్ తీవ్రగాయాలపాలైనట్టు ప్రాధమికసమాచారం. కాగా ఈ విషయం తెలుసుకున్న మహేష్ సోదరి, ప్రస్తుత అరకు ఎంపి గొడ్డేటిమాధవి, ఆమె భర్త శివప్రసాద్, ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, పలువురు వైసిపిప్రజాప్రతినిధులు, నేతలు దిగ్భ్రాంతి వ్యక్తంచేస్తున్నారు.

## వార్డు మెంబర్లు ఎన్నికకు నామినేషన్లు స్వీకరణ

**గొలుగొండ అగస్టు 7, ప్రభాతవార్త**

మండలంలో ఇటీవలే ఖాళీఅయిన వార్డు మెంబర్లు ఎన్నికకు నామినేషన్లు స్వీకరణకు నోటిఫికేషన్ విడుదల అయిదని స్టేజ్‌వన్ ఎన్నికల అధికారి మాకవరపాలెం ఇఓపిఅర్‌డి సీతామహాలక్ష్మీ తెలిపారు. ఈనెల 8వతేది నుండి 10వతేది వరకు నామినేసన్లు స్వీకరిస్తామని అన్నారు. గాదంపాలెంలో రెండవార్డు,సిహెచ్ నాగాపురంలో 7వార్డు నెంబర్ అకస్మీక ఖాళీలకు ఏన్నికల నోటిఫికేషన్ విడుదల అయిందన్నారు. అగస్టు 19న ఏన్నకలు నిర్వహించేందుకు నామినేషన్లు అయా పంచాయితీల నుండి అవ్వానిస్తున్నామని తెలియజేసారు. మండల పరిషత్ కార్యాలయంలో నామినేషన్లు స్వీకరింస్తామన్నారు

## ఏల్లవరం ఈనాం భూముల సర్వేపై ఆర్‌డిఓతో చర్చించిన ఎమ్మెల్యే గణేష్

**గొలుగొండ అగస్టు 7, ప్రభాతవార్త**



మండలంలో కొత్తఏల్లవరం పంచాయితీలో ఉన్న ఈనాం భూముల్లో సర్వే నిర్వహించేందకు నర్సీపట్నం అర్‌డిఓ జయరాంతో చర్చించిన నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్గణేష్. ఇటివలే అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవిపటాన్‌శెట్టితో మాట్లాడినట్లు తెలిపారు. కలెక్టర్ అదేశాలతో అర్డఇఓతో సోమవారం సమావేవమైయ్యారు. కొత్తఏల్లవరంతో ఈనాం భూముల సర్వే నిర్వహించి సాగుదారులకు అప్పగించే పనులు ప్రారంభించాలని కోరారు. ఈనెల 9న కొత్తఏల్లవరంలో గ్రామసభ నిర్వహింస్తామని తెలిపారు. ఈ విషయంపై చర్చించినట్లు ఎమ్మెల్యే గణేష్ తెలిపారు. ఏళ్ళ తరబడి ఈనాం భూములు సమస్య నడుస్తుందని వీటి పరిష్కారంకోసం కృషిచేస్తున్నామన్నారు.

## జాతీయ చేనేత దినోత్సవంలో భాగంగా కార్మికులకు సత్కారం



**మాకవరపాలెం అగష్టు 7 ప్రభాతవార్త**

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నేత కార్మికులను గౌరవిస్తూ వారి శుభాకాంక్షలు తెలియజేయడం ఎంతో అనందంగా ఉందని సర్పంచ్ లాలం కాశీవిశ్వనాధం(బాబ్జి) అన్నారు. ఈమేరకు సోమవారం మండలంలోని బయ్యవరంలో మండల విద్యాశాఖ అధికారి పి.ఎస్.ఎన్ మూర్తి అధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. బయ్యవరం ప్రాదమిక పాఠశాల విద్యార్థులకు చేనేత కార్మికులు నేత ఏవిధంగా చేస్తున్నారో ఈసందర్భంగా నేరూగా చూపించారు.నేత పనివారు బట్టను ఏవిదంగా తయారు చేస్తారో నేరుగా విద్యార్థులు సమక్షంలో అడిగి తెలుసుకోవడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా చేనేత కార్మికులను గ్రామ సర్పంచ్ లాలంకాశీవిశ్వనాదం(బాబ్జి) చేతుల మీదగా వారిని సత్కరించారు. .ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వృత్తిలో అంకిత భావంతో పనిచేస్తూ తన పూర్వికుల కుల వృత్తిని గౌరవంగా స్వీకరించి చేనేతలోనే జీవనం సాగిస్తున్న వృత్తి కార్మికులను సత్కరించిడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు బాబ్జి తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి మూర్తి స్థానిక సర్పంచ్ కలిసి చేనేత కార్మికులమైన తమను సత్కరించడం పట్ల వారు నేత కార్మికులు ఎంతో అనందం వ్యక్తపరిచారు. వృత్తిపనిలో జీవనం సాగిస్తున్న తమను నేరుగా ఇంటికి వచ్చి సత్కరించిన గౌరవ సర్పంచ్ విద్యాశాఖ అధికారికి వారు ప్రత్యే ధన్యవాధాలు తెలిపారు.కార్యక్రమంలో బయ్యవరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిఅర్పీ వెల్ఫేర్ అసిస్టెంట్ భవాని తదితరులు పాల్గోన్నారు.

## గామ వాలంటీర్లను సేవామిత్ర అవార్డులతో సత్కారం

**మాకవరపాలెం అగష్టు 7 ప్రభాతవార్త**



గ్రామాభివృద్ధిలో వాలంటీర్లు అందిస్తున్న సేవలకు వెల కట్టలేమని మండల వైసిపి సీనియర్ నాయకులు గొంతిన హరిబాబు అన్నారు. ఈమేరకు సోమవారం మండలంలోని తామరం గ్రామసచివాలయంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా తామరం సచివాలయ పరదిలో పనిచేస్తున్న 14మంది వాలంటీర్లను సేవామిత్ర అవార్డులతో సత్కరించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలు ఎటువంటి అసౌకర్యం కలుగకుంగా నేరుగా వారి ఇంటికే ప్రభుత్వ సేవలు అందాలన్నదే ఉద్దేశమన్నారు. దీనిలో భాగంగా ప్రజలకు అత్యంత సన్నిహితంగా అ ందుబాటులో సేవలు అందించే క్రమంలో వాలంటరీ వ్యవస్థ ఏర్పాటుచేయడం జరిగిందన్నారు.కార్యక్రమంలో వైస్.ఎంపిపి రుత్తల లక్ష్మి వాలంటీర్లు చేస్తున ్న సేవలను కొనియాడారు.కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బాలదొర మాట్లాడుతూ గ్రామసచివాలయ పాలనలో వాలంటీర్లు ఎంతో సహకారం అందిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ గొంతిన చెల్లారత్నం ఉపసర్పంచ్ ప్రసాద్ గ్రామ రెవిన్యూ అధికారి నూకరాజు వెల్ఫేర్ అసిస్టెంట్ గోవిందు తదితరులు పాల్గోన్నారు.

## గ్రామీణ విత్తనోత్పత్తిపై శిక్షణ



**చోడవరం, ఆగస్టు 7, ప్రభాతవార్త**

చోడవరం మండలం ఖండేపల్లి గ్రామంలో జిల్లా వనరుల కేంద్రం అనకాపల్లి వారి ఆధ్వర్యంలో గ్రామీణ విత్తనోత్పత్తిపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా శిక్షణ వ్యవసాయాధికారి పీ.తులసిమణి మాట్లాడుతూ ప్రతిరైతు నాణ్యమైన విత్తనాన్ని తయారు చేసుకుని నిల్వ వుంచుకోవాలని ప్రభుత్వం అందించిన ఫౌండేషన్ విత్తనాన్ని సరైన యాజమాన్యం పద్ధతులలు ఉపయోగించి సాగు చేయడం ద్వారా మంచి సర్టిఫైడ్ విత్తనాన్ని ఉత్పత్తి చేయవచ్చునని తద్వారా తోటి రైతులకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేవచ్చునని తెలిపారు. అంతేగాకుండా మండల కేంద్రానికి లేదా ప్రైవేటు డీలర్ల వద్దకు వెళ్లే అవసరం లేకుండా నేరుగా గ్రామంలోనే విత్తనాలు లభ్యం అవుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఖండేపల్లి సర్పంచ్ శానాపతి రాజశేఖర్, మండల వ్యవసాయ అధికారిణి ఇ.పావని, జిల్లా వనరుల కేంద్రం ఏఈవో ఎన్.సాయివాణి, గ్రామ వ్యవసాయ సహాయకారులు డీ.సీతాకావేరి, ఎఈవో బి.కిరణ్: మరియు గ్రామీణ విత్తనోత్పత్తి పథంక లబ్ధిదారులైన ఖండేపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పాయకరావుపేట మెయిన్‌రోడ్డుపై ప్రజాగ్రహం

### కమీషన్లకోసం పాయకరావుపేటలో డబుల్‌రోడ్డు ఆ పొద్దు -కమీషన్లు ఆశించేవారికి కమీషన్లు కూడా ఇస్తాం - సోషల్ మీడియా వేదికగా కొంతమంది అభిప్రాయం - డబుల్‌రోడ్డు ఆపితే చరిత్రహీనులుగా మిగిలిపోతారు - డబుల్‌రోడ్డు ఆశిస్తున్న ప్రజలకు మద్దతుగా నిలుస్తున్న అనిత - అధికార పార్టీ ఎమ్మెల్యే కూడా అండగా నిలవాలంటున్న ప్రజలు

**పాయకరావుపేట, ఆగష్టు 7 ప్రభాతవార్త**



పాయకరావుపేట మెయిన్‌రోడ్డు అటు అధికారపక్షానికి ఇటుపాలకపక్షానికి చాలెంజ్‌గా నిలుస్థుంది. ఇటీవల పాయకరావుపేటలో కొంతమంది ప్రజలు సోషల్‌మీడియావేదికగా విసృతస్థాయిలో ప్రచారంచేసి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారు. ఈనేపద్యంలో మాజీఎమ్మెల్యే వంగలపూడిఅనిత సైతం సింగిల్‌రోడ్డు కోసం మరమ్మత్తులుచేయండి డబుల్ రోడ్డుమాత్రమే వేయాలని డిమాండ్‌చేస్తున్న విషయం తెలిసిందే. కొంతమంది వ్యక్తులు ఎమ్మెల్యే గొల్లబాబూరావుతో కూడా డైరెక్టుగా మాట్లాడారు.మీపార్టీ ప్రజల్లో గుర్తింపుపొందాలంటే డబుల్‌రోడ్డు వేయాల్సిందేనని లేకపోతేమీపార్టీ ఇమేజ్ జనాల్లో పూర్తిగా డ్యామేజ్ అవుతుందని చెప్పారు. అంతేకాక డబుల్‌రోడ్డుకు ఎంతఖర్చయినా ప్రజలద్వారా విరాళాలు సేకరించి మీకు ఇస్థామని ఒకనాయకుడిగా ప్రజలకు అండగా ఉండి డబుల్‌రోడ్డు వేసేందుకు కృషిచేయాలనికమీషన్లకోసం మెయిన్‌రోడ్డు ఆపే ప్రయత్నం ఎవరైనాచేస్తే వారికి కూడా డబ్బులుఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యేతో మాట్లాడినట్లు కొన్ని ఆడియోల ద్వారా తెలిసింది. ఎమ్మెల్యేసైతం అంత డబ్బు ఇవ్వడానికి ప్రజలు సిద్ధంగాఉన్నారని చెప్పడంతో నిజంగా ఇస్థారా అని అన్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఉన్నమెయిన్‌రోడ్డు సింగిల్‌రోడ్డుగా వేస్తే మరో 5సంవత్సరాలవరకూ నిభందనలప్రకారం కొత్తరోడ్డు వేయడానికి వీలు ఉండదని కొంతమంది అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. అదే జరిగితే పాయకరావుపేట భవిష్యత్ అంధకారంలోనికి వెళ్ళిపోతుందని ప్రజలుఆందోళన చెందుతున్నారు. దీంతో ఎలాగైనా సరే ఈసారి పట్టుబట్టి డబుల్‌రోడ్డు చేయించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. రాజకీయనాయకులకు కూడా డబుల్‌రోడ్డువేయకపోతే భవిష్యత్‌లో వచ్చే ఎన్నికల్లో తామేంటో చూపిస్థామని హెచ్చరించే ప్రయత్నానికి సిద్ధపడుతున్నట్లు తెలిసింది. అధికారపార్టీకి ఈమెయిన్‌రోడ్డుసమస్య పెద్దసవాల్‌గా మారనుంది. ప్రతిపక్షపార్టీ మెయిన్‌రోడ్డు సమస్యనురోడ్డుమీదకు లాగి ప్రజల మెప్పుపొందే ప్రయత్నం చేస్థోంది. ఈనేపద్యంలో అధికారపార్టీ సింగిల్‌రోడ్డు వేసేందుకు సిద్ధపడుతుందా లేక డబుల్‌రోడ్డుకోసంప్రయత్నిస్తుందా ఏవిధంగా స్పందిస్తుందో వేచిచూద్దాం. ఇది ఇలా ఉండగా మెయిన్‌రోడ్డుకు ఇరుప్రక్కలా చిల్లరవర్తకులకు హైకోర్టు తీర్పు ప్రకారం ప్రత్యామ్నాయం కల్పించాలి. అధికారపార్టీకి ఇది ఒకసవాల్‌గా మారింది. ఈసమస్య పరిష్కారం కాకుండా డబుల్‌రోడ్డువేయడం ఎంతవరకూ సాధ్యంఅనే ఆలోచనలో అధికారపార్టీనాయకులుఆలోచిస్తున్నారు.

## తోట నగేష్ ఇంటి వద్ద మెగా వైద్యశిబిరం నేడు

**పాయకరావుపేట, ఆగష్టు 7 ప్రభాతవార్త**

బిజెపినాయకులు తోటనగేష్ జన్మదినవేడుకలను పురస్కరించుకుని మంగళవారం మెగా వైద్యశిబిరం నిర్వహించనున్నారు. ఈశిబిరంలో ఈఎంటి న్యూరోకంటివైద్యం తదితరవైద్యులతో రోగులకు ప్రత్యేక వైద్యసేవలు అందించనున్నారు. వైద్యంతోపాటు రోగులకుఉచితంగా మందులు పంపిణీచేయనున్నారు. అనంతరం పాయకరావుపేటలో పలువురు ప్రముఖులకు నగేష్ చేతులమీదుగా సన్మానం చేయనున్నారు.

## లోదొడ్డి పంచాయతీ ఆరో వార్డు ఎన్నికకు నోటిపికేషన్ జారీ : ఎంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు

**రాజవొమ్మంగి, అగష్టు 7, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం లోదొడ్డి పంచాయతీకి 6 వార్డు మెంబరుబుటారి రమణ రెండేళ్ళ క్రితం మరణించారు. ఈవార్డులో ఎన్నికలకు నోటిపికేషన్ విడుదల అయ్యిందని యంపిడిఓ యల్ .యాదగిరేశ్వరరావు తెలిపారు. 8 తేదీన 10.30ని. నుండి 5గంటలు వరకూ నామినేషన్లు ప్రక్రియ మొదలై, 10 తేదీ సాయంత్రం ఐదు గంటలతో ముగుస్తుందన్నారు. 11 స్క్రూటినీ, 12 అభ్యంతరాలు స్వీకరణ, 14 తేదీన 3గంటల వరకూ నామినేషన్లు ఉపసంహరణ, 19నపోలింగ్, కౌంటింగ్, 20 తేదీన ఎంపికైన అభ్యర్థి ప్రకటన జరుగుతుందన్నారు. నామినేషన్లు పీజు, ఓటర్లు, ఇతర వివరాలను 8 తేదీ మంగళవారం వెల్లడిస్తామని యంపిడిఓ అన్నారు.

## తల్లిపాల ప్రాధాన్యతపై గీతం నర్సింగ్ విద్యార్థుల ర్యాలీ

విశాఖపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త



తల్లిపాల ప్రాధాన్యతపై గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థుల ఆధ్వర్యంలో స్థానిక రుషికొండ గ్రామంలో అవగాహన ర్యాలీ ని సోమ వారం నిర్వహించారు. ర్యాలీని ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.లక్ష్మమ్మ జండా ఊపి ప్రారంభిస్తూ తల్లిపాలలో గల పోషక విలువల కారణంగా బిడ్డకు జీవితకాలం ఆరోగ్య రక్షణ అన్నారు. పనిస్థలాలలో తల్లిపాలకు ఇబ్బందిలేకుండా సంస్థలు తగు సౌకర్యాలు కల్పించాలన్నారు. దాదాపు 150 మంది నర్సింగ్ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఈ ర్యాలీలో పాల్గొని తల్లిపాల ప్రాధాన్యతపై అవగాహన కలిగించే బ్యానర్లు ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ శ్రీనివాస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు టి మాలతి, సిహెచ్ లావణ్య డి శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.

**వైద్య విద్యార్థుల ఆధ్వర్యంలో తల్లిపాలపై అవగాహన**

గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్సర్) వైద్య కళాశాల వైద్య విద్యార్థుల ఆధ్వర్యంలో సోమవారం తల్లిపాలపై పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఆసుపత్రిలోని ఓపీ విభాగంలో పోస్టర్ ప్రదర్శనతో పాటు లఘు నాటికలు ప్రదర్శించారు. తల్లిపాల ను ఏ విధంగా ఎంతకాలం పట్టాలి, బిడ్డకు తల్లిపాలు పట్టేవిధానం ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో జిమ్సర్ ప్రొ వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి గీతాంజలి, డీన్ డాక్టర్ ఎస్ పి రావు, జిమ్సర్ ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతిపద్మజ కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ వి భోగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి నియోజకవర్గం సమన్వయకమిటీ సమావేశం

విశాఖపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త



అనకాపల్లి పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ అనకాపల్లి నియోజకవర్గం సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా భవిష్యత్తుకు గ్యారెంటీ మహాశక్తి సమగ్ర ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు ఈ కార్యక్రమంలో బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనరు మల్ల సురేంద్ర, రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాదం శెట్టి నీలబాబు తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు గొంతెన శ్రీనివాసరావు ఎస్ఎస్ఎల్ రాష్ట్ర కార్యదర్శి సబ్బవరపు గణేష్, కశింకోట మండల పార్టీ అధ్యక్షులు కాయల మురళీధర్ ఉగ్గిన రమణమూర్తి అనకాపల్లి మండల పార్టీ నాయకులు కొణతాల శ్రీనివాసరావు పచ్చి కోర రాము, కర్రి బాబి, పల్లెల నాగేశ్వరరావు కాశీ రావు, అనకాపల్లి డివిజన్ నాయకులు, బొడ్డేడ జోగినాయుడు, పోలవరపు శ్రీనాథ్ బుద్ధపు ప్రసాద్ ధనాల విస్సుబాబు సురేష్, పిళ్ల రాజు, కశింకోట మండల పార్టీ నాయకులు పెంటకోట రాము సిద్ది రెడ్డి శ్రీనివాసరావు వేగి గోపి సేనాపతి సర్పరాజు భానుచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మేయర్‌ను కలిసిన పెదగదిలి నూతన కార్యవర్గం

ఆరిలోవ, ఆగస్టు 7, ప్రభాతవార్త



స్థానిక 10వ వార్డు పరిధిలోగల పెదగదిలి శ్రీ కృష్ణయువజన సేవా సంఘంనూతన కార్యవర్గం గ్రామ పెద్దల సమక్షంలో ఎంపికైంది. నూతన అధ్యక్షులుగా కోల బంగారయ్య. ఉపాధ్యక్షులుగా ఒమ్మి వెంకటి, సిమ్మి సంతోష్, కార్యదర్శులుగా పల్లా రాజు, బి. జగదీష్, పిట్ట సంతోష్, కోశాధికారులుగా పాల్గొన హేమసుందర్‌రావు, మగద తాతాజీ, సహాయదారులుగా ధూళి రఘు, పెసల శ్రీను, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పీతలకిరణ్ కిషోర్, హెడ్ కమిటీగా బుద్ధల శ్రీనుతో పాటు కమిటీ సభ్యులను సంఘం సమక్షంలో ఎన్నుకున్నారు. అనంతరం సభ్యులందరు కలిసి మేయర్ క్యాంప్‌లో నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన తన దృష్టికి తీసుకువచ్చినట్లయితే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, సభ్యులంతా ఐక్యంగా ఉండి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

## మూలపేట పోర్టు పనులను పరిశీలించిన కాయల





విశాఖపట్నం , ఆగస్టు 7, ప్రభాతవార్త

మూలపేట పోర్టు జరుగు పనులు సిబ్బందితో టెక్కలి నియోజకవర్గం పరిశీలకులు, ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి సోమవారం పాల్గొని పనులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో టెక్కలి సబ్ కలెక్టర్ తాటిమాకుల రాహుల్‌కుమార్ రెడ్డి, ఎండి మూలపేట పోర్టు మేనేజర్ చవల బాబురావు, విశ్వసముద్ర శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమ మొదటి మైలురాయిని అధిగమించిన మీషో

ఆరిలోవ, ఆగస్టు 7, ప్రభాతవార్త

పరిశ్రమ మొదటి మైలురాయిని అధిగమించి లాభాలు బాటపట్టిన భారతీయ ఇ-కామర్స్ సంస్థగా మీషో రూపొందినదని గత 12 నెలల్లో 1 బిలియన్ కంటేఎక్కువ ఆర్డర్లు ఆర్డర్ వాల్యూమ్‌లలో శాతం ఆదాయం 54 శాతం పెరుగదలఈ - కామర్స్ మార్కెట్ ప్లేస్ మీషో, లాభదాయకంగా మారిన భారతదేశంలో మొట్టమొదటి క్షితిజ సమాంతర ఈ - కామర్స్ కంపెనీగా అవతరించిన చారిత్రాత్మక విజయాన్ని ప్రకటించిందని మీడియా ప్రతినిధి తెలిపారు. ఈ మైలురాయి క్షణం భారతీయఇ-కామర్స్ ల్యాండ్ స్కేప్‌లో ట్రయల్ బ్లేజర్‌గా దాని స్థానాన్ని పటిష్టం చేయడమే కాకుండామీషో యొక్క వినూత్న వ్యాపార నమూనాకు బలమైన ధృవీకరణగా కూడా పనిచేస్తుందనికంపెనీ తన అన్ని విభాగాలు వర్గాలలో అన్ని ఖర్చులను కలుపుతూ ఏకీకృత పియేటి స్థాయిలోలాభదాయకతను సాధించిందని అన్నారు.

## టెన్త్, ఇంటర్మీడియట్ కోర్సుల ప్రవేశ గోడ పత్రిక ఆవిష్కరణ



ఆరిలోవ, ఆగస్టు 7, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం 2023-24 విద్యాసంవత్సరమునుకు టెన్త్ ,ఇంటర్మీడియట్ కోర్సులలో ప్రవేశములకు సంబంధించి సోమవారం జిల్లా కలెక్టర్ ఎ. మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ కె.ఎస్, విశ్వనాథన్, జిల్లా విద్యాశాఖాధికారిణిఎల్. చంద్రకళ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూసార్వత్రిక విధానంలో పదో తరగతి, ఇంటర్మీయట్ పూర్తి చేసిన వారు ఉన్నత చదువుల కోసం కళాశాలలు, యూనివర్శిటీలలో ప్రవేశాలు పొందవచ్చునన్నారు. అంగన్వాడి, ఆశ కార్యకర్తలు, చిరు ఉద్యోగులు తదుపరి ఉద్యోగోన్నతి కోసం ఎక్కువగా సార్వత్రిక విద్యలోచేరుచున్నారని, ఇంటర్ తరువాత ఓపెన్ విధానంలో డిగ్రీ , పి.జి కోర్సులు సైతం చదువుకునే అవకాశం ఉందన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ కోర్సులో ధరఖాస్తు చేసుకొనుటకు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఆగస్టు 31 వరకు అవకాశం ఉందన్నారు. అర్హత గల అభ్యర్థులు వెంటనే దగ్గరలో ఉన్న ఓపెన్ స్కూల్ సెంటర్లుకు వెళ్ళి ఒరిజినల్ సర్టిఫికేట్‌లు సమర్పించి తరువాత ఫీజు చెల్లించి ప్రవేశము పొందవచ్చునన్నారు. పై కోర్సులలో ఎక్కువ మంది విద్యార్థులు చేరే విధంగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా విద్యాశాఖాధికారిణి ఎల్. చంద్రకళ మాట్లాడుతూ.. పదోవ తరగతి ప్రవేశం పొందవల్సిన విద్యార్థులకు ఈ నెల 31 నాటికి 14 సం.లు వయస్సు కలిగి ఉండాలని, ఎటువంటి విద్యార్హత లేకున్నా జనన ధ్రువీకరణ పత్రంలో పాటు స్వీయ ధృవీకరణతో నేరుగా పదో తరగతిలో అడ్మిషన్ పొందవచ్చునన్నారు. అదే విధంగా ఇంటర్మీడియట్ ప్రవేశం పొందవల్సిన విద్యార్థులు ఈ నెల 31 నాటికి 15 సం.లు వయస్సు కలిగి ఉండాలని, పదో తరగతి ఉత్తీర్ణ సాధించి ఉండాన్నారు. అడ్మిషన్లకు పదవ తరగతి పాస్ సర్టిఫికేట తో పాటు అభ్యర్థి ఆధార్‌కార్డు, తల్లి, తండ్రి ఆధార్ కార్డు , ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీలు కులధ్రువీకరణ పత్రాలు పొందుపరిచాలని, దివ్యాంగ విద్యార్థులు వారి యొక్క వైద్య ధృవీకరణ పత్రం ఇవ్వాలని చంద్రకళ తెలిపారు.

## అనకాపల్లిలో వందే భారత్ రైలు నిలపాలి

### ఎంపీ సత్యవతి



అనకాపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త

వందే భారత రైలును అనకాపల్లిలో నిలిపేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అనకాపల్లి ఎంపీ డాక్టర సత్యవతమ్మ కోరారు. సోమవారం పార్లమెంట్ లో రూల్ నెంబర్ 377 లో భాగంగా మాట్లాడుతూ విన్నవించారు. తన నియోజకవర్గంలో అనకాపల్లికి ఎంతో ప్రధాన్యత ఉందన్నారు. పర్యాటకంగా కూడా అభివృద్ధి చెందుతున్న జిల్లాగా చెప్పారు నర్సీపట్నం, తుని, ఎలమంచిలి తదితర ప్రాంతాల నుంచి నిత్యం అనేకమంది ఉద్యోగులు విద్యార్థులు ప్రాంతాలకు ప్రయాణం చేస్తుంటారు అన్నారు. ఈ క్రమంలో ఇక్కడి నుంచి హైదరాబాద్ విశాఖపట్నం మధ్య రాకపోకల సాగించేవారు కూడా ఎక్కువే అన్నారు. అనకాపల్లి లో వందే భారత్ రైలుకు స్టాప్ లేకపోవడంతో ప్రయాణికులు ఆర్థికంగాసమయం కేటాయింపులకు కూడా ఇబ్బంది పడుతున్నారన్నారు. తన నియోజకవర్గం ప్రజలు అనేకమంది ఈ సమస్యను తన దృష్టికి తీసుకురావడంతో ప్రభుత్వానికి వివరిస్తున్నట్లు వెల్లడించారు. వందే భారత్ రైలును అనకాపల్లి లో ఒకటి రెండు నిమిషాల పాటు నిలిపితే వేలాది మందికి ఉపయోగకరంగా ఉంటుందని అభ్యర్థించారు.

## చేనేత వస్త్రాలు ఆరోగ్యకరం



### జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి

అనకాపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త

చేనేత వస్త్రాలు ధరించినట్లయితే సమశీతష్ణస్థితి కలిగించి దేహానికి ఆరోగ్యాన్ని సమకూర్చుతాయని జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల ప్రదర్శనను నర్సీపట్నం ఎమ్మెల్యే పి ఉమాశంకర్‌గణేష్ తో కలిసి ఆయన ప్రారంబించారు కలెక్టర్ మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో భాగంగా 1905సంవత్సరంలో విదేశీ వస్త్రాలను ప్రోత్సహించే ఉద్దేశంతో స్వదేశీ ఉద్యమం నిర్వహించబడిందని ఆ సందర్భాన్ని పుస్కరించు 2015వ సంవత్సరం నుంచి ప్రధాన మంత్రి ప్రతి సంవత్సరం ఆగస్టు 7వ తేదీన జాతీయ చేనేత దినోత్సవంగా ప్రకటించినట్లు చెప్పారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం నేతన్న నేస్తం లాంటి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆప్కో సహాయ సంచాలకులు మురళీకృష్ణ మాట్లాడుతూ మన దేశంలో ప్రాచీన కాలం నుంచి చేనేత వస్త్రాలు తయారవుతున్నాయన్నారు. చేనేత కళాకారులు వస్త్రాల నేతల్లో అనేక రికార్డులను కూడా నెలకొల్పడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో చేనేత సంఘం అధ్యక్షులు ఎస్ సూరిబాబు, సిహెచ్ సత్యనారాయణ, అనకాపల్లి అధ్యక్షులు పంపాన సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి డి ఈశ్వరరావు, ప్రభావతి, వాణిజ్య విభాగం అద్యక్షులు వానపల్లి ఈశ్వరరావు డివో సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### జిల్లా ఎస్పీ కె వి మురళీకృష్ణ

అనకాపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త



సమస యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించవలసిందిగా సంబంధిత పోలీసు అదికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. స్పందన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు సూచించారు. నేటి పోలీస్ స్పందన కార్యక్రమానికి 37ఫిర్యాదు లలో ఆస్తి తగాదాలు తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కర వేదిక స్పందన కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులదారుల నుంచి ఆర్జీలను స్వీకరించి ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని వార సమస్యలను క్షుణంగా పరిశీలించారు

**ఫిర్యాదు దారులు**

సమస్యలను ఎస్పీ ముందు స్వేచ్ఛగా విన్నవించుకోగా ఎస్పీ సానుకూలంగా స్పందించి సంబందిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. క్షతగాత్రుని ఫిర్యాదు స్వయంగా రిసెప్షన్ వద్దకు వచ్చి స్వీకరించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అదికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ బి విజయభాస్కర్, ఎస్ బి ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ ఎస్సై చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ చేనేత దినోత్సవం



విశాఖపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త

డాక్టర వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జాతీయ చేనేత దినోత్సవాన్ని జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఐ విజయబాబు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా చేనేత కార్మికుల సాంస్కృతిక వారసత్వం హస్తకళను జరుపుకోవడానికి భారతదేశంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటారని చేనేత రంగం భారతదేశం సామాజిక ఆర్థిక ప్రగతికి అది అందించిన సహకారంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారని అన్నారు. ఈ ప్రత్యేక సందర్భం మన చరిత్రకు చేనేత పరిశ్రమ ప్రాముఖ్యతనను చెబుతుందని దానిలోపనిచేసే వారికి మరింత ఆనందాన్ని ఇస్తుందని ఈ రంగంలో మహిళలు ఎక్కువ మంది ఉన్నారు. కాబట్టి వారికి మద్దతు కృతజ ్ఞతలు తెలియజేయదానికి ఒక ముఖ ్యమైన అవకావమని వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి జయ అన్నారు. ఈకార్యక్రమంలో జాతీయ సేవా పదకం అధికారులు డాక్టర పి ఉమామహేశ్వరరావు, డాక్టర శామ్యూల్ డేవిడ్ రాజ మాట్లాడుతూ ఈకార ్యక్రమంలో వివిధ విభాగాల అదిపతులు డాక్టర ఆర్ కుసుమకుమారి, డా.రూపవాణి అధ్యపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిగ్రీ ప్రథమ సంవత్సరం ప్రవేశానికి ఒకరోజు పొడిగింపు

విశాఖపట్నం ఆగస్టు 7, ప్రభాతవార్త



డిగ్రీ ప్రథమ సంవత్సర ప్రవేశానికి ఒకరోజు పోడిగింపు డాక్టర్ వి ఎస్ కృష్ణప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సర ప్రవేశానికి రేపటి వరకు గడువు ఇస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ విజయబాబు ఒక ప్రకటనలో తెలిపారు. కావున విద్యార్థులు ఓఏఎండిసి నుంచి ఎలాట్ మెంట్ ఆర్డర సర్టిఫికేట్స్ తీసుకొని కళాశాలలో బుధవారం కూడా హాజరుకావచ్చునని తెలిపారు

## గద్దర్‌కు ఘన నివాళులు అర్పించిన లా ఛాంబర్స్

విశాఖపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త



ప్రజాకవి గాయకులు గద్దర్ మృతితో ప్రజా గళం మూగ బోయిందని లా ఛాంబర్స్ సభ్యులు మరియు బార్ ప్రెసిడెంట్ సిహెచ్ రామంబాబు, సెక్రటరీ పైలా, గంటా మోహన్‌రావు, ఐఎం అహ్మద్, చిన్నారావు, కదిరి రాము, శశికళా రమణమ్మ, టి పాపారావు, ఇతర అడ్వకేట్స్ సోమవారం సంతాపం వ్యక్తం చేశారు. జననాట్యమండలి వ్యవస్థాపకులలో ఒకరైన ప్రజాయుద్ధనౌక గద్దర్ మృతి తీరని లోటని ఘన నివాళులు అర్పించారు.

## డా.డబ్బీరు శ్రీకాంత్‌కు అరుదైన గౌరవం

గాజువాక, ఆగస్టు7, ప్రభాతవార్త



హైదరాబాద్ నగరంలో హరిహర కళా భవన్‌లో లలిత కళా సమాఖ్య(సేవా సామాజిక సాంస్కృతిక సంస్థ) స్వతంత్ర్య దినోత్సవ సువర్ణకంకణ అవార్డుల ప్రధానోత్సవం సంబరాల్లో దక్షిణ భారతదేశంలో 9రాష్ట్రాల నుండి కొంత మంది ప్రముఖులను అవార్డులతో సత్కరించారు. అలాంటి గౌర పురస్కారాన్ని అందుకున్న వారిలో శిష్టకరణ ప్రముఖులు, సహజకవి, సాహితీకారులు, రచనావైభవ సామ్రాట్ బిరుదాంకికారులు, ముఖ్యమంగా కలం స్నేహితుల కళా వేదిక ద్వారా కవితాలోకానికి పరిచమయై అంచెలంచెలుగా ఎదిగినట్టి విశాక వాస్తవ్యులు డా.డబ్బీరు శ్రీకాంత్ ఉండడం వారిని శాలువాతో సత్కరించి, సువర్ణకంకణం తొడిగి, జ్ఞాపికతో పాటూ ప్రశంశపత్రం అందజేశారన్నారు. కవిసార్వభౌమ బిరుదుతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు కలం స్నేహితుల బృందం అభినందించారు. కార్యక్రమంలో బలివాడ సత్యారావు, కరకవలస గౌరీప్రసాద్, డబ్బీరు గోవిందరావు, బాసంగి తిరుపతిరావు తదితరులు ఉన్నారు.

## తమ కుటుంభానికి బీమా సొమ్ము వచ్చేలా చూడాలంటూ జెడ్సీకి వినతి



గాజువాక, ఆగస్టు7, ప్రభాతవార్త

కూర్మన్నపాలెం ప్రాంతానికి చెందిన ఎస్.అప్పలరాజు ఇటీవల కశింకోట వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి గాయపడగా చికిత్స నిమిత్తం కేజీహెచ్‌లో చేర్చగా చికిత్స పొందుతూ మరణించారు. అయితే మృతుడు భార్య శైలజా సచివాలయంకు సమాచారం ఇవ్వగా వారికి భీమా ఎన్‌రోల్ చేయలేదని ఏవేవో సాకులు చెబుతూ కాలం గడిపేస్తున్నారని ఇప్పటికీ తమకు భీమా అందలేదని గాజువాక జెడ్సీసింహాచలం కి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జెడ్సీ మాట్లాడుతూ వాలంటీర్ మీద చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో దేవులపల్లి సీతారాం పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల పట్ల ఇందిరాకాలనీ వాసుల హర్షం

గాజువాక, ఆగస్టు7, ప్రభాతవార్త.



జీవీఎంసీ 60వ వార్డు పరిధిలోని తమ ప్రాంతంలో వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్ చేపడుతున్న అభివృద్ధి పనుల పట్ల తామంతా హర్షం వ్యక్తం చేస్తున్నట్లు స్థానిక ఇందిరాకాలనీ-2లోని శ్రీశ్రీశ్రీ వరసిద్ధి బాల గణపతి ఆలయకమిటీ అధ్యక్షులు అంగవర్మ ఓ ప్రకటనలో తెలిపారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కమ్యూనిటీ హాల్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కార్పొరేటర్ పీవీ సురేష్ పాల్గొని కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు నిర్మాణానికి జీవీఎంసీ నుంచి అనుమతులు మంజూరు అయ్యాయని పేర్కొనడం తమకు ఆనందాన్ని ఇచ్చిందని అదే విధంగా కొండవాలు ప్రాంతాలలో రిటైనింగ్ వాల్, కాలువలు, మెట్లు సహా ఇతర అభివృద్ధి పనులు మంజూరు చేయించి వార్డు అభివృద్ధికి అనుక్షణం నిస్వార్ధంగా సేవలందిస్తున్న కార్పొరేటర్ పీవీ సురేష్‌కు తామంతా ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని పేర్కొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

గాజువాక, ఆగస్టు7, ప్రభాతవార్త



గాజువాక జిల్లా పరిషత్ పాఠశాలలో 1988-89 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులంతా స్నేహితుల దినోత్సవం సందర్బంగా ఒక చోట కలిశారు. సుమారు 100మంది విద్యార్థులు వచ్చి కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సాయింత్రం వరుకు సరదాగా ఆటపాటలతో గడిపారు. కార్యక్రమంలో పాములరామశాస్త్రీ, పూడి శ్రీను, బోగేశ్, ఆదిలక్ష్మి, సత్యనారాయణ, గెట్టం శ్రీను, పెద్దాడ రమణ, గణేష్, విజయ్‌రెడ్డి, పద్మ, చిన్నామనాయుడు, బోడవోల రవి, సాయిబాబారెడ్డి, నిర్మల, కేడీఎం రావ్, నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వారాహి యాత్రను విజయవంతం చేయాలి



గాజువాక, ఆగస్టు7, ప్రభాతవార్త

జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ చేపట్టిన మూడవ విడత వారాహి యాత్ర ఈనెల 10వ తేదీ నుండి విశాఖలో ప్రారంభమవుతుందని పెద్ద సంఖ్యలో జనసైనికులు, వీరమహిళలు వచ్చి విజయవంతం చేయాలని జీవీఎంసీ 66వ వార్డు జనసేన కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు గాజువాక పార్టీ కార్యాలయంలో సోమవారం వారాహియాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా పార్టీనేతలు లంకా లత, పాలరౌతు వెంకటరమణ, ఎస్.ఎఫ్.రెహమాన్‌లు మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ చేపట్టిన ఈ యాత్రకు అనూహ్య స్పందన లభిస్తుందని రాష్ట్రంలో వైసీపీ నిరుకుశ పాలనతో జనం విసుగెత్తిపోయారని అన్నారు. రాబోవు ఎన్నికల్లో పవన్‌కు పట్టకట్టనున్నారన్నారు. ఇప్పుడే మార్పు మొదలైందని చెప్పారు. 10వ తేదీ ఉదయం 10గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు వచ్చే జనసేనానికి అఖండ స్వాగతం పలికేందుకు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బత్తుల శ్రీనివాస్, అల్లాడ రవీంద్రబాబు, మల్లిక, జిలాని, అన్సర్, ఆలీ, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## 68వ వార్డుకు మహర్దశ

### 4కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

### వార్డు సంక్షేమమే తన ధ్యేయం : కార్పొరేటర్ గుడివాడ అనూష



గాజువాక, ఆగస్టు7, ప్రభాతవార్త



జీవీఎంసీ 68వ వార్డుకు మహర్దశ పట్టింది. వార్డు పరిధిలో కార్పొరేటర్ గుడివాడ అనూష చొరవతో సుమారు 4కోట్ల రుపాయల అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపనలు జరిగాయి. ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో మింది శ్మశానవాటికలో 49.5లక్షల వ్యయంతో బర్నింగ్ షెడ్డు, 48లక్షలతో గుడివాడ అప్పన్నకాలనీ, కాళికానగర్, రాజీవ్‌నగర్ నుండి మింది వెళ్లే రహదారిని అభివృద్ధి చేయనున్నారు. 36లక్షల వ్యయంతో మింది బస్టాప్ లైను, రామాలయం, ఐడిల్ స్కైల్ లైన్లలో రోడ్డులు వేయడానికి అలాగే 39.70లక్షల వ్యయంతో అక్కిరెడ్డిపాలెం, రాంనగర్, అప్పన్నకాలనీలలో ధోభీఖానాలు, ప్రహారీలుగోడ మరమ్మత్తులు చేపట్టనున్నారు. 42లక్షల వ్యయంతో మింది చెరువు అభివృద్ధి, అలాగే 1కోటి 42లక్షల వ్యయంతో అక్కిరెడ్డిపాలెం చెరువును కూడా అభివృద్ధి చేయనున్నారు. ప్రత్యేకంగా 5లక్షల వ్యయంతో అక్కిరెడ్డిపాలెంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు, మింది చిల్డ్రన్ పార్కు కోసం మరో 13లక్షలు కేటాయించామని కార్పొరేటర్ అనూష తెలిపారు. ఈ సందర్బంగా రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా తన వార్డు అభివృద్ధికి ఎంతో కృషి చేస్తూ తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న మంత్రి అమర్‌నాధ్‌కి, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు వైసీపీ ఇంచార్జి గుడివాడ లతీష్, బూత్ కన్వీనర్లు, డైరక్టర్లు, జిల్లా, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆటోయూనియన్ సభ్యులకు అవగాహన

### ఎస్సై జోగారావు



పాయకరావుపేటరూరల్, ఆగష్టు 7ప్రభాతవార్త

పాయకరావుపేట ఆర్‌టిసి బస్టాండ్ ప్రాంతంలో సిఐ అప్పలరాజు ఆదేశాలమేరకు ఎస్సై జోగారావు ఆధ్వర్యంలో సోమవారం 8ఆటోయూనియన్‌సభ్యులతో అవగాహనా సదస్సుకార్యక్రమం నిర్వహించారు. మండలంలోగ్రామాల నుండి మండలకేంద్రాలకు వచ్చే వాహనదారులు ఖచ్చితంగాసంభందిత ధృవపత్రాలు ఉండి తీరాలన్నారు. లేకపోతే ఈచలానా విధి ంచడం ఉంటుందన్నారు.ఆటోలకు ముందు సీట్లో పిల్లలను ప్యాసింజర్లను కూర్చోపెట్టరాదన్నారు. స్కూలు బ్యాగులనుఆటోలకు ఇరువైపులా తగిలించరాదని అతివేగంగా నడపరాదని వర్షాకాలంలో వాహనాలు అదుపుతప్పే ప్రమాదం ఉందని దీంతో జాగ్రత్తగా వెళ్ళాలని అలాగే వాహనాల పిట్‌నెస్ కండీషన్ ఎప్పటికప్పుడు చూసుకోవాలని హితవుచెప్పారు. పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలలో ఎక్కించుకోరాదని మద్యం సేవించి వాహనాలు నడపరాదనిమహిళలు పిల్లలపట్ల మర్యాదభావంతో మెలగాలన్నారు. ఆటోడ్రైవర్లు తమపూర్తి డిటైయిల్సు ప్యాసింజర్లుకు కనిపించేలా ఉంచాలని డ్రైవర్లకు ఎస్సై జోగారావు ఆటోడ్రైవర్ల విధివిధానాలపట్ల ఈసంధర్భంగా తెలియచేసారు. ఈకార్యక్రమంలో ఏఎస్ఐ గోవిందరావు తదితరులు ఉన్నారు.

## మహిళలకు పెద్దపీట.. గిరిజనాభివృద్ధికి ప్రాధాన్యత

### టిడిపి అధినేత చంద్రబాబు ధోరణి-మహాశక్తిలో మాజీఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి

కొయ్యూరు, ఆగస్టు7, ప్రభాతవార్త

మహిళలకు పెద్దపీటవేసింది గత టిడిపిప్రభుత్వమేనని, అలాగే గిరిజనుల అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చి ప్రత్యేకపధకాలు అమలుచేసిన ఘనత టిడిపిఅధినేత చంద్రబాబుదేనని మాజీఎమ్మెల్యే, పాడేరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి గిడ్డిఈశ్వరి అభివర్ణించారు. సోమవారం మండలంలోని ఎం.మాకవరంలో నిర్వహించిన మహాశక్తి కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈరోజు డ్వాక్రాగ్రూపులవలన మహిళలు సాధికారత సాధిస్తున్నారంటే, దానికి కారణం ఆనాడు చంద్రబాబు డ్వాక్రాగ్రూపులను అమల్లోనికి తీసుకురావడమేనన్నారు. గిరిజన ప్రాంత అభివృద్ధి ఎన్టీఆర్ హయాంనుండి ప్రత్యేకప్రాధాన్యతనిస్తున్నారన్నారు. ఐటిడిఎల ఏర్పాటు, జీడిమామిడి మొక్కల పెంపకం. అన్‌ట్రైన్డ్ ఉపాధ్యాయులు ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు టిడిపిసొంతమన్నారు. ప్రస్తుత ప్రభుత్వం సంక్షేమపధకాల పేరుతో రూ.వేలల్లో కొంతమంది ప్రజలకు అందించి, రూ.కోట్లలో అందరినుండి ఛార్జీలు, ధరలు రూపంలో లాగేసుకుంటున్నారని దుయ్యబట్టారు. టిడిపి అధికారంలోనికి వస్తే అమ్మకువందనం పథకం అమల్లోనికి వస్తుందని, ఎంతమంది పిల్లలుంటే అంతమందికి రూ.15వేలు చొప్పున విద్యాభ్యాసానికి. అలాగే దీపంపేరుతో ఏడాదికి ఉచితంగా మూడుగ్యాస్ సిలిండర్లు , 18ఏళ్లు నిండిన ప్రతిస్త్రీకి నెలకు రూ.1500లు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శి కోడావెంకటసురేష్‌కుమార్, మండలటిడిపి ప్రధానకార్యదర్శి తోటదొరబాబు, నేతలు కొర్రరామమూర్తి, బోనంగిసత్యవతి, ఏలూరురత్నం, ఎస్.మీనా, స్వామినాయుడు, వై.వరహాలబాబు, ఉల్లివెంకటేశ్వర్లు, పి.సన్యాసిరావు, లోతాసింహాచలం, కాకూరుబాలయ్య, సాలెబుసన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

SARB, ఎ.ఒ.క్యాంపస్, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**ఇ-వేలం ద్వారా వాహనము అమ్మకం**

ఋణగ్రహీత పేరు : అస్త్ర ఇంటరాక్టివ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్

| రిజిస్ట్రేషన్ నెం. | కంపెనీ / ఫ్యూయల్ | మోడల్/కలర్ | కిలోమీటర్లు | కనీసపు ధర | ధరావత్తు |
|---|---|---|---|---|---|
| AP 39 HE 8149 | HYUNDAI VERNA 1.5 MPI IVT SX / PETROL | 2020 / FIERY RED | NA | రూ. 5,70,000/- | రూ. 57,000/- |

ఇ-వేలం తేది మరియు సమయం : 17-08-2023 మ॥ 1.00 గం॥ నుండి మ॥02.00 గం॥ల వరకు

బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం : 16-08-2023 సా॥ 04.00 గం॥లకు

బిడ్ పెంపుదల : బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ.5,000/-లతో గుణింపులో హెచ్చించవలెను.

నియమ నిబంధనలు : 1) కారును "ఎక్కడ ఎలా వున్నది అక్కడ " మరియు " అక్కడ ఏమున్నదో అదే " అను పద్ధతిలో వేలం వేయబడును. 2) రిజర్వు ధరకన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడదు. 3) విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకపు ధరలో కనీసం (10+15) 25% తక్షణమే చెల్లించవలెను. మిగిలిన సొమ్మును 15 రోజులలోపు చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా అప్పటి వరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. 4) ఎటువంటి కారణం చూపకుండానే వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. 5) తేది.08-08-2023 నుండి 16-08-2023 వరకు బ్యాంక్ పనివేళలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జోనల్ ఆఫీస్, సిరిపురం,విశాఖపట్నం వద్ద తనిఖీ చేసుకోగలరు. వాహనము తనిఖీ కొరకు సంప్రదించవలసిన నెంబరు: 9866027578, 9908611188. 6) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ మెస్సర్స్ ఎమ్ఎస్‌టిసి లిమిటెడ్ యొక్క వెబ్‌పోర్టల్:https://www.mstcecommerce.com/auctionhome/ibapi, టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 033-22901004ను సంప్రదించండి.

తేది : 07-08-2023, ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి, SBI, SARB, విశాఖపట్నం

## వరద సహాయక చర్యల ఫోటో ఎగ్జిబిషన్ను తిలకించిన ముఖ్యమంత్రి



కూనవరం, ఆగస్టు 7, ప్రభాతవార్త

వరద బాధితులను పరామర్శించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సోమవారం ఉదయం 11:15ని. లకు కూనవరం మండలం కోతుల గుట్ట వద్ద హెలికాప్టర్లో దిగడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ రంపచోడవరం ఎమ్మెల్యే ధనలక్ష్మి, పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే, పోలీసు ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. కోతులగుట్ట వద్ద ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించి నేరుగా సభాస్థలికి చేరుకోవడం జరిగింది. ముందుగా వరద బాధితులకు ప్రభుత్వం నుండి అందించినసహాయం గూర్చి వివరించారు. అందరికీ వరద సహాయం అందినట్లు, అధికారులు వరద సహాయ చర్యలలో శక్తి వంచన లేకుండా కృషి చేశారని, బాధితులు అధికారులకు సభాముఖంగా కృతజ్ఞతలు తెలిపారు. అధికారులు వరద సహాయం లో చేసిన సేవలను ముఖ్యమంత్రి ప్రసంసించడం కోసమెరుపు.

## వరద బాధితులను ఆదుకోవడానికి ప్రత్యామ్నాయ రహదారులు



కూనవరం, ఆగస్టు7, ప్రభాతవార్త

వరద బాధితులను ఆదుకోవడానికి విలీన మండలాల్లో 11 ప్రత్యామ్నాయ రోడ్లను గుర్తించడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వెల్లడించారు. సోమవారం కూనవరంలో ముఖ్యమంత్రి సభలో వరద బాధితులను ఆదుకోవడంలో నీటి ప్రయాణం ద్వారా నిత్యావసర వస్తువులు, బాధితులకు అందజేయడం కష్టంగా ఉన్నందున 11 ప్రత్యామ్నాయ రహదారులను గుర్తించినట్లు, వాటిని నిర్మించడం జరుగుతుందన్నారు. ఇందులో బోదునూరు నుండి ఏడు రాళ్లపల్లి, విఆర్ పురం మండలంలో పెద్ద మట్టపల్లి నుండి లక్కవరం రహదారితో పాటు తొమ్మిది రహదారులను గుర్తించడం జరిగిందని వెల్లడించారు.

## కేజే పురం-1 రైతు భరోసా కేంద్రం ఆకస్మిక తనిఖీ



మాడుగుల, ఆగస్టు 7, ప్రభాతవార్త

మాడుగుల మండలంలోని కె.జె.పురం-1 రైతు భరోసా కేంద్రాన్ని మాడుగుల ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా.వి. చిట్టి నాయుడు సోమవారం ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఇందులో భాగంగా రైతు భరోసా కేంద్రం పరిధిలో గల పశువులకు లంపి స్కిన్ వ్యాధి / ముద్ద చర్మ వ్యాధి రాకుండా టీకాలు వేయాలని సూచించారు. ఈ నెల 31 వరకు ఈ టీకాల కార్యక్రమం జరుగుతుందని పాడి రైతులందరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు. ఇప్పటివరకు ఎన్ని పశువులకు టీకాలు వేసినది పశు వైద్య సహాయకుడు రమేష్‌ను అడిగి తెలుసుకున్నారు. పాడి రైతులందరికి పశు మత్స్యదర్శిని మ్యాగజైన్, సంపూర్ణ మిశ్రమ దాణా లభ్యత గురించి వివరించాలని సూచించారు. గత 3సం.ల నుండి ఉన్న చేయూత లబ్ధిదారుల నుండి పశు కిసాన్ క్రెడిట్ కార్డు దరఖాస్తులు తీసుకుని బ్యాంక్‌లకు పంపించాలని సూచించారు. పశు వైద్యసహాయకుడు రమేష్ పాల్గొన్నారు.

## నేడు రాజకీయ పార్టీలతో సమావేశం



నక్కపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త

ప్రధాన ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి మంగళవారం గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారని ఆ మేరకు మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని తహశీల్దారు అంబేద్కర్ సోమవారం తెలిపారు. పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గం ఓటర్ల నమోదు అధికారి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అధ్యక్షతన రాజకీయ పక్షాల సమావేశం ఉంటుందని గుర్తింపు పొందిన రాజకీయ పక్షాలు ఈ సమావేశంలో పాల్గొనాలని కోరారు. మంగళవారం మధ్యాహ్నం 3గం.కు నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయం లోనే సమావేశము ఏర్పాటు అయిందన్నారు. కావున అందరూ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులు, సహాయక ఓటర్ల నమోదు అధికారులు, తహశీల్దారులు హాజరు కావాల్సినదిగా కోరారు.

## వేంపాడులో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



నక్కపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు శివారు కొత్తూరు అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు భాగంగా సోమవారం అంగన్వాడీ కార్యకర్త నాగ జయ ఆధ్వర్యంలో ఘనంగా ర్యాలీ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. తల్లిపాల విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమానికి వేంపాడు సొసైటీ అధ్యక్షులు అయినంపూడి బంగారు రాజు (మణి రాజు), సర్పంచ్ వీడిద సూరకత్తం ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజులు మాట్లాడుతూ వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి గర్భిణీకి అందజేస్తున్నారని, ఈ పోషణ వల్ల ఎంత ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం వారి చేతుల మీదుగా వైఎస్సార్ పోషణ అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు తుమ్మ అప్పారావు, గొల్లపల్లి నర్సింగరావు, ఎఎన్ఎం వెంకటలక్ష్మి, ఎడ్యుకేషన్ ఆర్పి నాగజయ, హెల్పర్ జి.లావణ్యలు పాల్గొన్నారు.

## ఎంజేపీ గురుకులం విద్యార్థి ప్రతిభ

### నేషనల్ యోగా పోటీల్లో రుత్విక్‌కు మూడో స్థానం



నక్కపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త

ఈ నెల 4,5,6 తేదీల్లో బీకేఎస్ అయ్యంగార్ మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ లెవెల్ ఓపెన్ యోగా ఛాంపియన్‌షిప్ పోటీల్లో నక్కపల్లి మండలం ఉపమాక గ్రామానికి చెందిన దవలసింగి ఆదిత్య రుత్విక్ మూడో స్థానం సాధించాడు. 12 నుంచి 15 ఏళ్ల బాలుర విభాగంలో రుత్విక్ ఈ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయిలో తృతీయ స్థానం సాధించినట్టు సోమవారం ఏపీ స్టేట్ యోగా అసోసియేషన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు పుల్లేటి సతీశ్ చెప్పారు. రుత్విక్ నర్సీపట్నం ఎంజేపీ బీసీ డబ్ల్యు రెసిడెన్షియల్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్నాడు. తమ గురుకులం ప్రిన్సిపాల్ వెంకట రెడ్డి, ఉపాధ్యాయుల సూచనలతో యోగ సాధన చేస్తున్నానని, రానున్న రోజుల్లో జాతీయ స్థాయి పోటీల్లో మొదటి స్థానం సాధించేందుకు మరింత కృషి చేస్తానని ఆదిత్య రుత్విక్ చెప్పాడు.

## బుచ్చిరాజుపేటలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



నక్కపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త

మండలంలోని బుచ్చిరాజుపేట అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు భాగంగా సోమవారం అంగన్వాడీ కార్యకర్త రమణమ్మ ఆధ్వర్యంలో ఘనంగా ర్యాలీ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. తల్లిపాల విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ కాళ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి గర్భిణీకి అందజేస్తున్నారని, ఈ పోషణ వల్ల ఎంత ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం వారి చేతుల మీదుగా వైఎస్సార్ పోషణ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.


## అట్టహాసంగా వైఎస్సార్ పోషణ పంపిణీ



నక్కపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త

ప్రతిష్ఠాత్మంగా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమాన్ని నక్కపల్లిలో సోమవారం అట్టహాసంగా ప్రారంభించారు. ప్రాజెక్టు పిఒ శ్రీవిద్య సారథ్యంలో సూపర్‌వైజర్ కె.లలిత ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు దుర్గారాణి, నాగమణి, జయలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, సర్పంచ్ నేతల జయ రత్నకుమారిల చేతుల మీదుగా గర్భిణీలకు సత్కరించి ఆశీస్సులు అందజేశారు. పుట్టిన బిడ్డకు తల్లిపాలు అందించడం వల్ల ఏదైనా కొద్ది మంచి ఆరోగ్యం సంపాదిస్తారని ఇది గుర్తించుకోవాలని రామకృష్ణ అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గర్భిణుల పౌష్టికరమైన ఆహారం తీసుకోవాలని ఉద్దేశంతో ఈ సంపూర్ణ పోషణ ప్రతి ఒక్కరికి అందజేస్తున్నారని అన్నారు. వీరితోపాటు బాలింతలకు సంపూర్ణ పోషణ బ్యాగులను అందజేశారు. గర్భిణులు పౌష్టికాహారం ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వీసం (అల్లిరాజు) వార్డు సభ్యులు అల్లాడ కొండబాబు, కే.నాగమణి మహిళా పోలీసులు వడ్డి తదితరులు ఉన్నారు.

## నర్సీపట్నం రోడ్డు రైల్వేస్టేషన్‌లో జన్మభూమికి హాల్ట్ ఇవ్వాలని వినతి



ఎస్.రాయవరం, ఆగస్టు 7, ప్రభాతవార్త

అనునిత్యం ప్రయాణీకుల రాకపోకలతో కళకళలాడు తుండే నర్సీపట్నం రోడ్డు రైల్వే స్టేషన్లో జన్మభూమి, ప్రశాంతి సూపర్ ఫాస్ట్ రైళ్లకు హాల్ట్ కల్పించాలని రైల్వే అధికారులకు వినతిపత్రం అందించారు. సోమవారం ఉదయం నర్సీపట్నం రైల్వే స్టేషన్‌కు వచ్చిన జోనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ మెంబర్ పూడి శ్రీనివాసాచార్యులు, డివిజనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ మెంబర్ జివి శర్మలకు ఈ మేరకు ప్రయాణీకులు వినతిపత్రం అందించారు. ఉదయం విజయవాడ వెళ్ళేందుకు అనువైన ట్రైయిన్ సదుపాయం లేదని, ఎంతో మంది విద్యార్థులు ఉద్యోగులు ఇతర ప్రయాణీకులు ఎన్నో వ్యయప్రయాసలకు గురై తుని వెళ్ళాల్సిన పరిస్థితి ఉందన్నారు. రైల్వే స్టేషన్లో తాగునీరు, మరుగుదొడ్లు, ప్రయాణీకులకు షెడ్డు వంటి మౌళిక వసతులు కల్పన చేపట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గా ఆటోయూనియన్ సభ్యులు గ్రామస్తులు, ప్రయాణీకులు పాల్గొన్నారు.

## గర్భిణులు, బాలింతలకు సంపూర్ణ పోషకాహారం పంపిణీ



ఎస్.రాయవరం, ఆగస్టు 7, ప్రభాతవార్త

మండలకేంద్రమైన రాయవరంలో వైఎస్సార్ సంపూర్ణ పోషకార పంపిణీ టేక్ హెూం రేషన్ కార్యక్రమాన్ని స్థానిక నాయకులు చేపట్టారు. సోమవారం ఉదయం గ్రామ సచివాలయం ఆవరణలో గర్భిణులు, బాలింతలకు రేషన్‌ను స్థానిక జెడ్పీటిసి కాకర దేవి, ఎంపిపి కోన లోవలక్ష్మిలు అందించారు. ప్రభుత్వం గర్భిణులు బాలింతలకు మరింత మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో ఇంటివద్దకే రేషన్ పథకం చేపట్టిందని రాయవరం ఎంపిటిసి బొలిశెట్టి గోవిందరావు అన్నారు. సంపూర్ణ పోషకాహారంను ప్రభుత్వం అందిస్తున్నందున దానిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూపతి అప్పారావు, మాజీ సర్పంచ్ ఆదిమూర్తి, వైఎస్సార్ నాయకులు కొణతాల శ్రీను కాశీ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని ఆటోలపై కఠిన చర్యలు



ఎస్.రాయవరం, ఆగస్టు 7, ప్రభాతవార్త

ట్రాఫిక్ నిబంధనలు పాటించని ఆటోలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ పి.ప్రసాదరావు హెచ్చరించారు. సోమవారం మధ్యాహ్నం అడ్డు రోడ్డు జంక్షన్ ఫ్లై ఓవర్ వద్ద ఆటో డ్రయివర్ ఓనర్లకు యూనియన్ సభ్యులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తుని, యలమంచిలి నర్సీపట్నం రేవుపోలవరం పెదతీనార్ల ఆటోస్టాండ్ యూనియన్ సభ్యులకు పలు సూచనలు చేశారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించుట, డ్రయివర్ ప్రక్కన ప్రయాణీకులను ఎక్కించుకొనుట, ర్యాష్‌గా లేదా నిర్లక్ష్యంగా డ్రయివింగ్ చేసినా మద్యం సేవించి డ్రయివింగ్ చేస్తూ పట్టుబడినా డ్రయివర్‌పై కేసు నమోదుతో పాటు ఆటో సీజ్ చేస్తామని హెచ్చరించారు.

## చేనేత కార్మికులకు అండగా ఉంటాం : కొప్పిశెట్టి



నక్కపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త

చేనేత కార్మికుల సంక్షేమానికి టిడిపి ఎప్పుడు కట్టుబడి ఉందని మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. జాతీయ చేనేత కార్మికుల దినోత్సవం సందర్భంగా మండలంలోని నెల్లిపూడి గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో చేనేత కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేనేత కార్మికులకు గుర్తింపు తీసుకొచ్చిందని అనేకమైన సబ్సిడీ కార్యక్రమాలు ప్రవేశపెట్టి ఆదుకున్నదని భవిష్యత్తులో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని చేనేత కార్మికులకు పెద్దపీట వేస్తామని అన్నారు. జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు ఆధ్వర్యంలో వృద్ధ చేనేత కార్మికులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కొండ్ర కనకారావు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వైబోయిన రమణ, మాజీ సర్పంచ్ మీసాల ఉమామహేశ్వరరావు (బాబులు), మండల పార్టీ ఉపాధ్యక్షులు అయినంపూడి అప్పలరాజు, కొల్లు సత్యనారాయణ, సిరిశెట్టి సన్యాసిరావు, గూడుపు సింహాద్రి, పొన్నగంటి బియ్యన్న, కొల్లు శ్రీనివాసరావు, అర్జున్ రావు, నీలి వెంకట్రావు, కొల్లి రామారావు, గరికిన సింహాద్రి, పళ్ళ నాగరాజు ఉన్నారు.

## మణిపూర్‌లో ఆదివాసీలపై జరీనా ఘటనపై చర్యలు తీసుకోవాలి

### జేపసి పాడేరు మండల కమిటీ డిమాండ్



పాడేరు, ఆగస్టు 7, ప్రభాతవార్త

మణిపూర్‌లో ఆదివాసి మహిళలపై లైంగిక హింస దేశానికి సిగ్గుచేటని పాడేరు మండల కమిటీ మణిపూర్‌లో ఆదివాసి మహిళలను వివస్త్రలను చేసి నడిరోడ్డు మీద ఊరేగించిన ఘటన దేశానికే తలవంత తెచ్చిందని ఆదివాసి జేఏసీ పాడేరు మండల కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వనుగు దేముడు, పాంగి విజయలక్ష్మిలు విమర్శించారు. మణిపూర్లో హింసకాండ మొదలై మూడు నెలలు గడుస్తున్న శాంతిని నెలకొల్ప డాన్ని అక్కడ రాష్ట్ర ప్రభుత్వం గానీ కేంద్ర ప్రభుత్వం గానీ చర్యలు తీసుకోలేదని అన్నారు. అలాగే ఈ నెల 9న ప్రపంచ ఆదివాసి దినంనాడు పాడేరులో జరుగునున్న శాంతియుత నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదివాసులను కోరారు. అలాగే నూతన అటవీ సంరక్షణ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, ఉమ్మడి పౌరస్మృతి చట్టపరిధి నుండి ఆదివాసులను మినహాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ఆదివాసి జేఏసీ పాడేరు మండల సంయుక్త కార్యదర్శి పాంగి మాణిక్యం మండల నాయకులు తామర సురేష్, కుంబిడి చిన్నబాబులు పాల్గొన్నారు.

## ఆశ సిహెచ్ డబ్ల్యూల జీతాలు పెంచాలి : ఐటిడిఏ వద్ద ధర్నా



పాడేరు, ఆగస్టు 7, ప్రభాతవార్త

ధరలు ఆకాశాన్ని అంటుతున్న ఆశ సిహెచ్‌డబ్ల్యూల జీతాలు పెంపుదల చేయరా అని సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. పాడేరు డిఎంహెచ్‌ఓ ఆఫీస్ ముందు ఆశ సిహెచ్‌డబ్ల్యులు ఆందోళన చేపట్టారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని పని ప్రాంతంలో అధికారుల వేధింపులు అరికట్టాలని. సిహెచ్‌డబ్ల్యులను ఆశా కార్యకర్తలుగా మార్చాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇవ్వాలని తదితర డిమాండ్లు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయాలని పోరారు. ఈ కార్యక్రమంలో అల్లు అర్జున్ జిల్లా ఆశా వర్కర్ల సంఘం నాయకులు వై.మంగమ్మ దాసమ్మ పార్వతి కొండమ్మతోపాటు మద్దతుగా గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగిన ధర్మానపడాల్ వీఆర్ఏల సంఘం జిల్లా కార్యదర్శి శేఖర్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అప్పలకొండ పడాలి హుకుంపేట వైస్ ఎంపీపీ కొండలరావు, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి హైమావతి తదితరులు పాల్గొన్నారు.


## డిగ్రీ కళాశాలలో జాతీయ చేనేత దినోత్సవం



పాడేరు, ఆగస్టు 7, ప్రభాతవార్త

ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ పాడేరు ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టి అబ్బాయి ఆదేశాల మేరకు సోమవారం కళాశాలలో వాణిజ్య విభాగము, ఎన్ఎస్ఎస్ జాతీయ సేవా పథకం మహిళ సాధికారిక సంస్థ వారి ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడమైనది. దీనిలో భాగంగా మహిళా సాధికారిక సమన్వయకర్త అశ్వినీరెడ్డి మాట్లాడుతూ ఈ రోజున స్వదేశీ ఉద్యమం ప్రారంభమైన రోజు కావున చేనేత పరిశ్రమలు సంస్కృతి సాంప్రదాయాలకు చిహ్నాలని, చేనేత కార్మికులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకొని ఉపాధి కల్పిస్తున్నాయని విద్యార్థులు చేనేత ఆప్కో వస్త్రాలపై అవగాహన కల్పించాలని తెలియజేశారు. కామర్స్ అధ్యాపకులు వి.శంకర్రావు మాట్లాడుతూ రాష్ట్రంలో తయారైన చేనేత వస్త్రాలను దేశంలో వస్త్ర రంగాల్లో తయారైన ఖద్దరు చేనేత జనతా వస్త్రాలను ధరించి దేశ ఆచార సంప్రదాయాలను సంస్కృతులను ఇతర దేశాలకు చాటి చెప్పాలని తెలియజేశారు. అలాగే విద్యార్థిని విద్యార్థులను అపకో వస్త్రాలయానికి తీసుకుని వెళ్లారు. వైస్ ప్రిన్సిపాల్ రసూల్, ఐక్యసి కో-ఆర్డినేటర్ పి.కోటేశ్వరరావు, కామర్స్ అధ్యాపకులు సిహెచ్ అచ్యుత్, లావణ్య, జీవనజ్యోతి హిమ బిందు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ జి.గౌరీ శంకర్రావు, పి.రమేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## యలమంచిలి రైల్వే స్టేషన్‌లో మౌళిక వసతులు కల్పించాలని వినతి



యలమంచిలి, ఆగస్టు 7, ప్రభాతవార్త

యలమంచిలి రైల్వే స్టేషన్‌లో మౌళిక వసతులు కల్పించాలంటూ రైల్వే స్టేషన్ మాస్టారుకు వినతి పత్రం పట్టణానికి చెందిన మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త వైసిపి నాయకులు పిల్ల త్రినాథ్ విశ్రాంతి ఉద్యోగులు సమర్పించారు. సోమవారం పట్టణంలో గల రైల్వే స్టేషన్‌లో కనీస సదుపాయాలు లేవని ప్రయాణికులకు విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలని రైల్వే రిజర్వేషన్ కౌంటర్ ఒకటే ఉండటంతో రద్దీ అధికంగా ఉండడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుకున్నారని రత్నాచల్ ప్రశాంతి సూపర్ఫాస్ట్ రైళ్లను యలమంచిలి హాల్టి కల్పించాలంటూ వినతిపత్రం సమర్పించారు. ప్రధానంగా ఎలమంచిలి రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫామ్ మీద డిజిటల్ బోర్డులను ఏర్పాటు చేయాలని రైలు వచ్చినప్పుడు ఏ భోగి ఎక్కడ వస్తుందో తెలియకుండా పోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దీని దృశ్య తక్షణం డిజిటల్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. కనీసం మంచినీటిలో సదుపాయం వెంటనే పునర్దించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయులు ఆడారి పూరి జగన్నాథం లైబ్రేరియన్ ఆనంద్, సుందరపు బాబ్జి, ధీరజ్, ప్రసాద్ పాల్గొన్నారు.

## జీరో జి.ఎస్.టి.అమలు చేయాలి



భీమునిపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త

నేడు చేనేత దినోత్సవం రోజున ఢిల్లీలో అఖిల భారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జీరో జి.ఎస్.టి.అమలు చేయాలని కోరుతూ రాజ్ ఘాట్ వద్ద అన్ని రాష్ట్రాలలో ఉన్న చేనేతలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి అఖిల భారత చేనేత అధ్యక్షులు ఎర్రమాద ఎంకన్న, అఖిల భారత పద్మశాలి అధ్యక్షులు కందగట్ల స్వామి ఆధ్వర్యంలో చేనేతలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి విశాఖపట్నం జిల్లా అఖిల భారత పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి బీసీ సాధికారత రాష్ట్ర పద్మశాలి కమిటీ సభ్యులు వానపల్లి సత్య, అఖిల భారత యువజన కార్యదర్శి ఇమంది సోమేశ్,అఖిల భారత మహిళా సభ్యులు మోటూరి కనకరత్నం హాజరయ్యారు.

## 12వ వార్డు స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

ముంచంగిపుట్టు, ఆగస్టు 7, ప్రభాతవార్త

మండలంలో 12 వార్డుల్లో స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయ్యిందని ఎంపిడివో ఆర్‌విఎస్ రమేష్ తెలిపారు. సోమవారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మండలంలో లక్ష్మీపురం పంచాయితీలో 2వ వార్డుకు, కుమడ పంచాయితీలో 1,4,8వ వార్డులకు, భూసిపుట్టు పంచాయితీలో 1,2,3,5,6,7,9,10వ వార్డులకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయ్యిందని, ఆయా పంచాయితీలో పోటీ చేయు అభ్యర్థుల నుంచి ఈ నెల 8న ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5గం. వరకు ఆర్వోలు నామినేషన్ పత్రాలు స్వీకరిస్తామని, 11న నామినేషన్లు పరిశీలన 12న తిరస్కరణ, 14న ఉపసంహరణ పోటీ చేయు అభ్యర్థుల జాబితా ప్రదర్శన 19న పోలింగ్ నిర్వహణ అదే రోజు మధ్యాహ్నం నుంచి ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఎంపీడీవో రమేష్ తెలిపారు.

## ఘనంగా రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి



భీమునిపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త

స్థానిక ఒకటవ వార్డు, జి.వి.ఎం.సి ప్రాథమిక పాఠశాల, బంగ్లామెట్ట నందు ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు జాతీయ గీతం రచయిత రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. భారత దేశానికి జాతీయ గీతాన్ని అందించిన కవి రవీంద్రనాథ్ ఠాగూర్ అని ఈయన తన గీతాంజలి కావ్యానికి సాహిత్యంలో నోబెల్ బహుమతిని అందుకున్నారని నోబెల్ బహుమతిని అందుకున్న మొట్టమొదటి ఆసియావాసి రవీంద్రుడే కావడం మన అదృష్టమని విద్యార్థులకు తెలియజేశారు. రవీంద్రనాథ ఠాగోర్ 1896లో జరిగిన కలకత్తా కాంగ్రెస్ సదస్సులో మొట్టమొదటిగా బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరాన్ని ఆలపించారని రవీంద్రుడు వ్రాసిన జనగణమణను జాతీయ గీతంగా ప్రకటించేముందు వందేమాతరం, జనగణమనలపై దేనిని జాతీయ గీతంగా ప్రకటించాలని సుదీర్ఘ చర్చ, తర్జన భర్జనలు జరిగాయని అంతిమంగా రవీంద్రుడి జనగణమనదే పైచేయి అయిందని దీంతో రాజ్యాంగ సభ కమిటీ అధ్యక్షుడు బాబూ రాజేంద్ర ప్రసాద్ 1950 జనవరి 24న జనగణమనను జాతీయ గీతంగా వందేమాతరంను జాతీయ గేయంగా ప్రకటించారని అదే సమయంలో రెండూ సమాన ప్రతిపత్తి కలిగి ఉంటాయని స్పష్టం చేసారాన్నరు. రవీంద్రుని రచనలలో గీతాంజలి చాల గొప్పదని రవీంద్రుడు తాను బెంగాలీ భాషలో రచించిన భక్తిగీతాలను కొన్నింటిని ఆంగ్లంలోనికి అనువదించి గీతాంజలి అని పేరు పెట్టారని అది అనేక ప్రపంచ భాషలలోనికి అనువదించబడిందని ప్రపంచ సాహిత్యంలో ఇది గొప్ప రచన అని మానవుని కృంగదీసే నిరాశా నిస్పృహలను, సకల సృష్టిని ప్రేమభావంతో చూచి శ్రమ యొక్క గొప్పతనాన్ని సూచించే మహత్తర సందేశం గీతాంజలిలోని ముఖ్యాంశమని 1913వ సంవత్సరంలో సాహిత్యానికి సంబంధించి రవీంద్రుని గీతాంజలికే నోబెల్ బహుమతి లభించిందని విశ్వకవి అనే బిరుదును సాధించి పెట్టిందని ఆసియా ఖండంలో మొదటిసారి నోబెల్ బహుమతి పొందిన వ్యక్తిగా ప్రసిద్ధి చెందారని వివరించారు. గీతాంజలి వెలువడిన తరువాత అన్ని దేశాలవారు రవీంద్రుని గ్రంథాలను చదవడం ఆరంభించారని అది అతని గొప్పతనాన్ని తెలియజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కుటిల నీచ రాజకీయాలకు నిరసనగా మానవహారం



భీమునిపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త

చిత్తూరు జిల్లా పొంగనూరు మండలంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపడుతున్న యాత్రకు రూట్ మ్యాప్ పర్మిషన్ లేకుండా యాత్ర చేస్తుంటే మీ యాత్రకు రూట్ మ్యాప్ లేదన్న పోలీసులపై తన అనుచరులతో దారుణంగా దాడి చేయించి ప్రభుత్వ పోలీస్ వాహనాలను ధ్వంసం చేయించింది ఇది అధికార పార్టీ పనే అని కుటిల నీచ రాజకీయాలకు నిరసనగా భీమిలి నియోజకవర్గం వైసిపి శ్రేణులు తగరపువలస అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించి చంద్రబాబు డౌన్ డౌన్ అంటూ నినాదాలు ఇస్తూ రెచ్చగొట్టిలా అండ్ ఆర్డర్‌కి విఘాతం కలిగించే నీచ కుటిల రాజకీయాలకు ఇకనైనా తెరదించాలని లేనియెడల మీరు చేస్తున్న అరాచకాలు ప్రజలు గమనిస్తున్నారు.. రాబోయే ఎన్నికల్లో మీకు సరైన రీతిలో బుద్ధి చెబుతారని ఆనందపురం మండలం పార్టీ అధ్యక్షులు బంక సత్యం, జీవిఎంసి 1వ వార్డు ప్రెసిడెంట్ జగ్గుపల్లి ప్రసాద్‌తో పాటు భీమిలి నియోజకవర్గం వైసిపి శ్రేణులు హెచ్చరించారు. జడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, ఏ.ఎం.సి. చైర్మన్ యల్లమంచి సూర్యనారాయణ, గాడు వెంకటరమణ, ఎంపీపీ దంతులూరి వాసురాజు, శిల్లా వంశీ, చిప్పాడ వెంకటేష్, సి.హెచ్. భాస్కరరెడ్డి, గాడు శ్రీను, డింగి హరి కిరణ్ రెడ్డి, వైస్ ఎంపీపీ బోని బంగారు నాయుడు, మజ్జి వెంకట రావు, నమ్మి లక్ష్మణ, వి.వెంకట రమణా రెడ్డి, జీరు వెంకట రెడ్డి, అక్రమాని రాము నాయుడు, చిన్నబాబు, పందిరి విజయ్, పొట్నూరు చంద్రశేఖర్, సిరిగిడి ఈశ్వరరావు పాల్గొన్నారు.

## చేనేత కళలను ప్రోత్సహించవలసిన బాధ్యత అందరిపై ఉంది

### జిల్లా విద్యా శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ ఎల్ సుధాకర్



భీమునిపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త

నేటి తరం చేనేత వస్త్రాలను ధరిస్తూ చేనేత కళలను కార్మికులను ప్రోత్సహించవలసిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా విద్యా శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ ఎల్.సుధాకర్ అన్నారు. డైట్లో సోమవారం జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ ఉద్యమానికి చేనేతకు అవినాభావ సంబంధం ఉందని 1995లో ప్రారంభమైన విదేశీ వస్తు బహిష్కరణ కార్యక్రమంలో భారతీయులందరూ ఇంగ్లాండ్ తదితర ఇతర దేశాలలో తయారైన వస్తువులతో పాటు దుస్తులను అధికంగా వీధుల్లో వేసి తగలబెట్టారని, భారతదేశంలోని ముడి పదార్థాలను ఆంగ్లేయులు విదేశాలకు తీసుకువెళ్లి అక్కడ యంత్రాలతో తయారైన వస్త్రాలను భారతదేశంలో అమ్మి చేనేత కార్మికుల పొట్ట కొట్టారని అన్నారు. మాత్మ గాంధీ ప్రారంభించిన ఈ ఉద్యమ ఫలితంగా చేనేత పరిశ్రమ భారతదేశంలో అభివృద్ధి చెందిందని, మహాత్మ గాంధీ కూడా స్వయంగా వడికిన చేనేత వస్త్రాల నే తయారు చేసుకునే వారిని అన్నారు. ఛాత్రోపాధ్యాయులు రాహేలు, సాయి జ్యోతిలు మాట్లాడుతూ ప్రతి నుండి దారం దారంతో అడుగు అనే నిలువ వరుస, పేకా అనే అడ్డు వరుసలతో నేతనేస్తారని అందుకే చేనేత అంటారని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ గొట్టేటి రవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రోత్సహిస్తూ పండగలు ఉత్సవాలలో సంవత్సరానికి ఒకసారి అయినా చేనేత వస్త్రాన్ని కొనుగోలు చేసి మన సంస్కృతిని ప్రోత్సహించాలని అన్నారు. ఛాత్రోపాధ్యాయులు చేనేత వస్త్రాలు ధరించి ఐ లవ్ హ్యాండ్ లూమ్ ప్రదర్శన నిర్వహించారు.

## గ్రామపంచాయితీ కాజువల్ ఎన్నికల షెడ్యూల్



భీమునిపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త

భీమిలి మండలం లక్ష్మిపురం సర్పంచ్, టి.నగరపాలెం 10వ వార్డు గ్రామపంచాయతీ కాజువల్ ఎన్నికల షెడ్యూల్ ఎంపీడీవో వెంకటరమణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నామినేషన్లు స్వీకరణ ఈ నెల 8,9,10 తేదీలలో ఉద యం 10:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు స్వీకరించబడును. తేదీ 11న నామినేషన్లు స్కూటీని ఉదయం 8గం.ల నుండి జరుగుతుందని, 12న తిరస్కరించిన నామి నేషన్లుపై ఆర్.డి.ఓ.కి అప్పీలుకి పంపడం జరుగుతుందన్నారు. 13న అప్పీల్ అథారిటీ ద్వారా అప్పీల్ పరిష్కారం 14న మధ్యాహ్నం మూడు గంటల వరకు నామినేషన్లు ఉపసవరణ 14న మధ్యాహ్నం మూడు గంటల తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రచురించబడును. అవసరం ఉన్నచోట 19న ఉదయం 7గం.ల నుండి మధ్యాహ్నం 1గం.వరకు పోలింగ్ నిర్వహించబడునని అనంతరం రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు నిర్వహించి, తదనంతరం ఫలితాలు ప్రకటించబడునని ఎంపీడీఓ వెంకటరమణ తెలిపారు. ఎన్నికలలో ఎటువంటి అవంతరాలు జరిగినచో 20వన రీ పోలింగ్ నిర్వహించబడునని ఆయన తెలిపారు.

## ప్రజా గాయకుడు కీ.శ్రే.గద్దర్ మృతికి సీజెఎం కాంగ్రెస్ కార్మిక సంఘం నాయకుల సంతాపం

భీమునిపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త

విప్లవ అభ్యుదయ సినీ జానపద గీతాలతో ప్రజలను చైతన్య పరిచి అనేక పోరాటాలకు ఊపిరి పోసిన ప్రజా గాయకుడు గద్దర్ మృతి తీరని లోటు ఆ ప్రజా గాయకుడు గద్దర్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆయన పవిత్ర ఆత్మకు శాంతిని కలుగజేయాలని ఆ భగవంతుని కోరుకుంటు కాంగ్రెస్ కార్మిక సంఘం అధ్యక్షులు జెవి కైలాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దల్లి అప్పల రెడ్డి, జనరల్ సెక్రెటరీ ఎం.ఆదినారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు గుండెల అప్పారావు, సి.హెచ్.ఆదిరెడ్డి, బోర రామారావు, జి.రమణ, టీ.కూర్మారావు తదితర నాయకులు నివాళులర్పించారు.

## భీమిలి, తగరపువలస రోడ్డు విస్తరించాలి

### రోడ్డు ఆక్రమణలతో అవస్థలు



భీమునిపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త

భీమిలి-తగరపువలస రోడ్డు విస్తరించాలని స్థానికులు కోరుచున్నారు. మాస్టర్ ప్లాన్‌లో 150 అడుగులు విస్తరణంగా అధికారులు చూపించారు. రోడ్డును 150 అడుగులు విస్త రిస్తే చాలామంది నష్టపోతారని 80 అడుగులు మాస్టర్ ప్లాన్‌లో మార్పు చేశారు. రోడ్డు విస్త రణ జరగకపోగా ఉన్న 40 అడుగుల రోడ్డు 30 అడుగులకు ఆక్రమణలతో కుదించి పోయింది. భీమిలి పోలీస్ స్టేషన్ నుండి తగరపువలస అంబేద్కర్ జంక్షన్ వరకు ఐదు కిలోమీటర్ల రోడ్డు విస్తరణ మాస్టర్ ప్లాన్ ప్రకారం 80 అడుగులు చేయాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి. ప్రస్తుతం ఉన్న 40 అడుగులు రోడ్డును 136 మంది ఆక్రమణలకు పాల్పడ్డారని జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు గుర్తించారు. 80 అడుగుల రోడ్డు విస్తారణ చేయకపోయినా ప్రస్తుతం 40 అడుగులు రోడ్డు ఆక్రమణలను తొలగించి ప్రజలకు సౌకర్యాన్ని కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. తగరపువలస అంబేద్కర్ జంక్షన్ నుండి పాత ఆంధ్రా బ్యాంక్ వరకు వాహనాలు నిత్యం రద్దీతో ట్రాఫిక్ స్తంభిస్తుంది. టౌన్ ప్లానింగ్ అధికారులు ఆక్రమణలు తొలగించి రోడ్డును క్రమబద్ధీకరించాలని ప్రజా సంఘాల డిమాండ్ చేస్తున్నాయి. నిత్యం ట్రాఫిక్ పోలీసులు భీమిలి రోడ్ల ట్రాఫిక్‌తో అవస్థలు పడుతున్నారు.

# కాలుష్య రహిత నగరంగా విశాఖ

7వ పేజీ తరువాయి

సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దేందుకు అందరూ సహకరిచాలని నగరంలో శబ్ద కాలుష్యం వాయు కాలుష్యం విపరీతంగా పెరుగుతున్న దృశ్య నగర ప్రజలు సాధ్యమైనంత వరకు ప్రజా రవాణాన్ని ఉపయోగించాలని కాలుష్య రహిత వాహనాలను వినియోగించాలని ప్రతిఒక్కరూ మొక్కలను పెంచాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కాలుష్య నియంత్రణకు జీవీఎంసీ ఇప్పటికే ఎన్నో చర్యలు చేపట్టిందని అందులో భాగంగా ప్రతి సోమవారం ఉద్యోగులతో పాటు అధికారులు ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే కాలుష్య నియంత్రణకు స్వచ్ఛంద సంస్థలు పరిశ్రమలు వ్యాపార సంస్థలు విద్యాసంస్థలు సహకరించాలని కోరారు.

# పోలవరం పునరావాస ప్యాకేజికి త్వరలోనే కేంద్రం ఆమోదం

చింతూరు/కూనవరం ఆగస్టు 7 ప్రభాతవార్త

పోలవరం పునరావాస ప్యాకేజికి త్వరలోనే కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలుపుతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం వరద బాధితులను పరమర్శించేందుకు కూనవరం వచ్చిన ఆయన వరద బాధితులను ఉద్దేశించి మాట్లాడుతూ గోదావరి వరద ఉధృతికి దాదాపు 16 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చిందని, దాంతో అనేక గ్రామాలు నీటమునిగి ప్రజలు ఇబ్బంది పడ్డారని అందుకే వరద బాధితులకు సహాయం మాటల్లో కాదని, అది చేతల్లో చేసి చూపించామని ఆయన అన్నారు. లీడార్ సర్వేతో మొదటి కాంటూరులో 48 గ్రామాలు చేరినట్టు సిఎం ప్రకటించారు. మీలో ఎవరికైతె వరద సహాయం అందలేదో ధైర్యంగా ముందుకు వచ్చి చెప్పాలని ఇక్కడి అధికారులను అడుగుదామని, వరద బాధితులందరికి సహాయం అందేలా చర్యలు తీసుకున్నామని, అధికారులు వారం రోజుల పాటు గ్రామాల్లో పర్యటించి ప్రజలకు న్యాయం జరిగేలా చేశారని, వరదలు వచ్చినప్పుడు ఫోటోల కోసం తాను వెళ్ళకుండా అధికారులకు అన్ని వనరులు సమకూర్చినట్టు ఆయన తెలిపారు. గ్రామ సచివాలయం, వాలంటీర్లు, రెవెన్యూ, పోలీసుతో పాటు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకున్నారని వారందరిని పేరు పేరునా అభినందిస్తున్నానని ఆయన సభా వేదికమీద ప్రకటించారు. కలెక్టర్‌ను ఎంపవర్ చేసి వారిని యాక్టివ్ చేసి ఏ ఒక్కరు కూడా సహాయం అందలేదు అనకుండా చూడాలని ఆదేశించానని ఆయన అన్నారు. చుట్టూ వరద వచ్చి ఇండ్లలోకి వరద రాకున్నా నిత్యవసరాలు అందించాలని, రేషన్ ఇవ్వాలని ఆదేశించామని, ఈ ప్రభుత్వం జవాబుదారి ప్రభుత్వం అని అన్నారు. ముంపు ప్రాంతాలను లీడార్ సర్వే చేయించామని 41.15 కాంటూరు పాయింట్‌లో తమ గ్రామాలను చేర్చి ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారని, రహదారి సౌకర్యం కోల్పోతున్న గ్రామాలు సైతం ఆర్ అండ్ ఆర్ ఇస్తె ఇతర ప్రాంతాలకు తరలివెళ్ళటానికి సిద్ధంగా ఉన్నట్టు చెపుతున్నారని, అందుకోసమే లీడార్ సర్వే చేపట్టి మొత్తం 48 గ్రామాలను ఫస్ట్ ఫేజ్‌లో 41.15 కాంటూరు పాయింట్‌లో చేర్చామని, ఇప్పటికే నివేదికలు సిద్ధం చేసి పోలవరం ఆథారిటికి, కేంద్రానికి,కేంద్ర జలశక్తికి నివేదిక అందజేశామని ఆయన అన్నారు. లీడార్ సర్వే అనేది సైంటిఫిక్‌గా చేసిన సర్వే అని, పోలవరం ప్రాజెక్టులో నీళ్ళు నింపాలంటె మూడ దశల్లో నింపాలని, లేదంటె లీకేజిల కారణంగా డ్యాంమ్‌కు నష్టం జరుగుతుందని, మొదటి దశలో 41.15 మీటర్ల వరకు నీళ్ళు నింపటానికి కేంద్రం అనుమతి ఇచ్చిందని, మొదటి కాంటూరు లెవల్‌కు ప్రతి నిర్వాశితుడికి ఆర్ అండ్ ఆర్ అందిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న 6.8 లక్షలకు తోడుగా రాష్ట్ర ప్రభుత్వం రూ॥3.2 లక్షలు అదనంగా ఇస్తుందని,అది దఫ దఫలుగా ఇచ్చుకుంటూ పోతామని స్పష్టం చేశారు. ఎన్నికలకు వెళ్ళేలోపు మంచి జరుగుతుందని, వచ్చే ఆరు ఏడు నెలల్లో అందరికి ప్యాకేజి అందేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వ హాయంలో ఎకరాకు రూ॥1.5 లక్షలు చెల్లించిన ప్రతి ఎకరానికి తాను అదనంగా మరో 3.5 లక్షలు చెల్లిస్తానని ఆయన అన్నారు.ప్రతి ఏడాది వరదలు రావటం, తాను రావటం దాదాపు రూ॥80 కోట్లు ఖర్చు చేయాల్సి వస్తుందని, అదే ఆర్ అండ్ ఆర్ ఇస్తె ఈ ఖర్చు కూడా తగ్గుతుందని ఆయన అన్నారు.నా ఆశయం పోలవరం నిర్వాసితులందరికి ప్యాకేజి అందాలి. అదే ప్రధాని బటన్ నొక్కి నేరుగా నిర్వశితుల బ్యాంకు ఖాతాల్లో వేసినా పర్వాలేదని,క్రెడిట్ తమకు అవసరం లేదని, ప్రజలకు న్యాయం జరిగితె చాలని ఆయన అన్నారు. పోలవరం ప్యాకేజి సైతం దశల వారిగా ఇచ్చి మొదటి, రెండవ, మూడవ దశలు పూర్తి చేస్తామని ఆయన అన్నారు. తన పర్యటనలో కూనవరం రాగానే తనకు వచ్చిన సమాచారం ప్రకారం జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, కూనవరం ఎస్.ఐ.వెంకటేష్ ప్రజలకు సేవచేయటంలో ముందు వరసలో ఉన్నారని, వారందరిని వేదిక మీదనుండె అభినందిస్తున్నాని, వరదలో సేవలు అందించిన వారికి ఆగష్టు 15న రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే అవార్డుల జాబితాలో ఎస్.ఐ.వెంకటేష్ పేరు ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్‌కు సిఎం సూచించారు. అనంతరం ముంపు బాధితులతో మాట్లాడిన సిఎం వారి వారి సమస్యలను, వరదలో జరిగిన నష్టం అధికారుల పనితీరు, ప్రభుత్వం సహాయంపై ఆరా తీశారు. దాదాపు 15 మంది వరద బాధితులతో ముఖ్యమంత్రి మాట్లాడించారు. అనేకమంది ముఖ్యమంత్రికి వినతులు ఇవ్వటానికి సిద్దంగా ఉండగా వినతిపత్రాలు తీసుకొని వేదిక వద్దకు రావాలని సూచించారు. అనేకమంది బాధితుల వద్ద వినతి పత్రాలు స్వీకరించిన సిఎం వాటిని పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనిత, రంపచోడవరం ఎమ్మెల్యే ధనలక్ష్మి, పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, యంయలిసి అనంతబాబు, జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, ఐటిడిఎ పివో సూరజ్‌గనోరె తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర ప్రజలను నిట్టనిలువునా ముంచేసింది

7వ పేజీ తరువాయి

అరాచకాలు విధ్వంసాలను నిరసనల ద్వారా ప్రజలకు తెలిసేవిధంగా కార్యక్రమాలు చేయాలని అన్నారు. మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని అదే సందర్భంలో టీడీపీ శ్రేణులు సైనికులు లాగ పని చేసి తద్వారా తెలుగుదేశం పార్టీ ఘన విజయానికి దోహదపడాలని అన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ మంగళవారం వైసీపీ ప్రభుత్వం విశాఖలో పాల్పడిన విధ్వంసాలు దబ్బులకు కుక్కుర్తి పడి ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టడం వంటి అనేక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా చార్జిషీటు కార్యక్రమాన్ని జీవీఎంసీ గాంధీ విగ్రహం దగ్గర జరుగుతుందని ఆ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు విజయవంతం చేయడానికి కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు [illegible] తదితరులు పాల్గొన్నారు.

# గాజువాక నియోజకవర్గం అభివృద్ధే నా ధ్యేయం

విశాఖపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త

[illegible]

# జగనన్నకు చెబుదాంకు 84 వినతులు

7వ పేజీ తరువాయి

[illegible]

# మహిళలకు పెద్దపీట.. గిరిజనాభివృద్ధికి ప్రాధాన్యత

## టిడిపిఅధినేత చంద్రబాబు ధోరణి-మహాశక్తిలో మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి

కొయ్యూరు, ఆగస్టు7, ప్రభాతవార్త

[illegible]

# గంజాయి మాఫియా గుట్టురట్టు

గూడెంకొత్తవీధి, ఆగస్టు 7, ప్రభాతవార్త

మండలంలో పాతవీధి సమీపంలో వాహనాలు తనిఖీచేపడుతుండగా రెండు ఆటోలలో తరలిస్తున్న 25 లక్షలు విలువచేసే 255 కేజీల ఎండు గంజాయిని రెండు ఆటోలను, రెండు బైకులను, లక్ష నాలుగు వేల నగదుతో పాటు ఐదు సెల్ ఫోన్లు జీకేవీధి పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగిందని మీడియా సమావేశంలో సిఐ అశోక్ కుమార్ అన్నారు. వివరాల్లోకి వెళితే కర్ణాటక ప్రాంతమైన చిక్కలతుర అనే గ్రామానికి చెందిన మారప్ప అనే గంజాయి వ్యాపారితో చింతపల్లి మండలం కొమ్మంగి పంచాయితీ రౌరింతాడ గ్రామానికి చెందిన కొర్ర రమేష్ వ్యాపార లావాదేవీలు కొనసాగిస్తూ ఒరిస్సా చిత్రకొండ ప్రాంత పరిధిలో చీడిపాకలు గ్రామంలో గంజాయిని కొనుగోలు చేసి పలుమార్లు కూలీల సహాయంతో నడక మార్గంలో తాజంగి మీదుగా డౌనూరు పెద్దపేట శివారు ప్రాంతాములో గంజాయిని తరలించే వాడు. అనంతరం అక్కడ నుండి విశాఖపట్నంలో కార్లను రెంట్లకు తీసుకొని కర్ణాటక బెంగుళూరు ప్రాంతాలకు తరలించేవారు. ఈ నేపథ్యంలోనే మరో మారు గంజాయిని తరలించుటకు కర్ణాటక వ్యాపారి మారప్పతో కలసి ఒరిస్సా ప్రాంతం నుంచి గంజాయి కొనుగోలు చేసి తరలించేందుకు రెండు ఆటోలు రెండు బైకులను సిద్ధం చేసి ఒక్కొక్క ఆటోకి ఆరు మూటల చొప్పున రెండు ఆటోలతో 12 గోనె సంచులతో తరలించేందుకు రౌరింతాడ గ్రామానికి చెందిన కొర్ర సందీప్, కొర్ర బుజ్జిబాబు, పెండ్లిమామిడి గ్రామానికి చెందిన కొర్ర అప్పారావు, గెమ్మెలి యువరాజు, పాంగి సుఖ్‌దేవ్‌ల సహాయంతో జీకేవీధి మీదుగా తాజంగి వరకు తరలించేందుకు బేరసారాలు కుదుర్చుకొని పైలెట్ వాహనాలతో తరలిస్తుండగా వాహనాలు తనిఖీ చేపడుతున్న పోలీసులకు చిక్కారు. గంజాయితో పాటు నిందితులను పట్టుకొని విచారణ చేపట్టగా పూర్తి వివరాలను రాబట్టి కర్ణాటకకు చెందిన వ్యాపారితో పాటు మిగతా 9 మందిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేయడం జరిగిందని చింతపల్లి కోర్టుకు హాజరు పరుస్తామని మీడియా సమావేశంలో జీకేవీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.

**వాహనాదారులు గంజాయి రవాణాకు దూరంగా ఉండండి...**

అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, చింతపల్లి సబ్ డివిజనల్ ఆఫీసర్ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు తరచుగా జీపులు, ఆటో యూనియన్ల ద్వారా డ్రైవర్లకు మీటింగులు పెట్టి గంజాయి అక్రమ రవాణాకు దూరంగా ఉండమని పదేపదే చెప్పిన వాళ్లలో మార్పు రావడం లేదు కాబట్టి ఇకనుండి ఆటోలు జీపులు నడుపుతున్న వ్యక్తులు గాని, యువత గాని గంజాయి రవాణా చేస్తూ గంజాయి కేసులలో పట్టుబడితే వాహనాలుజాప్తు చేయడంతో పాటు వారి ఆస్తులు కూడా జప్తు చేయడం జరుగుతుందని సిఐ అశోక్ కుమార్ అన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు

నక్కపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాలో అక్రిడేషన్లు పొందిన జర్నలిస్టులు అందరికీ జర్నలిస్ట్ హెల్త్ స్కీముకు సంబంధించిన ప్రీమియం, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్స్ నుంచి చెల్లించమని కోరుతూ, జిల్లా కలెక్టర్ రవి పట్టంశెట్టినీ ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ప్రతినిధి బృందం సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందించారు. తప్పనిసరిగా సహకరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఇటీవల డాక్టరేట్ పొందిన జిల్లా కలెక్టర్‌ను ఏపీయూడబ్ల్యూజే బృందం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి సంఘం తరపున సత్కరించడం జరిగింది. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎం.రాంబాబు, జిల్లా అధ్యక్షుడు జిల్లా అధ్యక్షుడు స్వామి, ప్రధాన కార్యదర్శి జోగి నాయుడు, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు కోరాడ చంద్రరావు, కే.చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు మల్ల భాస్కర్, సీనియర్ జర్నలిస్టు దూరదర్శన్ శ్రీనివాస్, అనుకోని అతిథిగా నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ కూడా, జిల్లా కలెక్టర్ కలవడానికి వచ్చారు. అదే సమయంలో జిల్లా కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఏపియుడబ్ల్యుజె జిల్లా నాయకత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం కష్టపడుతున్నారు. అంటూ కలెక్టర్‌కు పరిచయం చేశారు. జిల్లాలో జర్నలిస్ట్సకు సంబంధించి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తారని కలెక్టర్ చెప్పడంతో పాత్రికేయులు సంతోషం వ్యక్తం చేశారు. మీలాంటి కలెక్టర్ మా జర్నలిస్టుల సమస్యలను అర్థం చేసుకొని పరిష్కారానికి కృషి చేస్తున్నందుకు, అదే కాకుండా ప్రైవేట్ విద్యాలయాల్లో చదివే విద్యార్థులకు 50శాతం ఫీజు రాయితీ అక్రిడేషన్ జర్నలిస్టులకు కల్పించడం సంతోషంగా ఉందని జిల్లా అధ్యక్షులు సిహెచ్‌ఎల్బి స్వామి, ప్రధాన కార్యదర్శి పి.జోగినాయుడు, రాష్ట్ర నాయకులు ఎం.రాంబాబు, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు కోరాడ చంద్రరావు, కే.చంద్రశేఖర్, భాస్కర్లతోపాటు పలువురు అన్నారు.

# విద్యార్థులకు కంప్యూటరుపై అవగాహనే లక్ష్యం

విశాఖపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త

విద్యార్థులకు కంప్యూటరుపై అవగాహన ఉండాలన్న లక్ష్యంతోనే కంప్యూటర్ లిటరసీ ప్రోగ్రాముల నిర్వహిస్తున్నామని ఎలక్ట్రోస్టీల్ కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి సురేష్ తెలిపారు. ఎలక్ట్రోస్టీల్ సీఎస్ఆర్ నిధులతో శ్రీకాళహస్తి రూరల్ తొండమనాడులోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 6 నుంచి 9వ తరగతి వరకు చదువుతున్న 257 మంది విద్యార్థులకు జూన్ 2022 నుంచి ఏప్రిల్ 2023 వరకు కంప్యూటర్ లిటరసీ ప్రొగ్రాములు నిర్వహించింది. ఈ కంప్యూటర్ లిటరసీ ప్రోగ్రామ్ ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు ప్రాక్టీసుకు ఉపయోగపడే విధంగా పాఠశాలలో కంప్యూటర్ మౌళిక సౌకర్యాలను కూడా ఏర్పాటు చేశామన్నారు. 257 మంది విద్యార్థుల్లో కంప్యూటర్ విద్యలో అసాధారణ ప్రతిభ కనబర్చిన 14 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశామన్నారు. ఈ విద్యార్థులందరికీ కోర్స్ మెటీరియల్ ను కూడా ఇచ్చామన్నారు. ఈ ఏడాది కంప్యూటర్ లిటరసీ ప్రోగ్రాం రాచగున్నేరి గ్రామం జెడ్పీ హైస్కూల్‌లో 6 నుంచి 9వ తరగతి వరకు చదువుతున్న 110 మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. రాజీవ్ ప్రకాష్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్–ఆపరేషన్స్ మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులకు సాధికారత కల్పించేందుకు ఈ సీఎస్ఆర్ నిధులు వెచ్చిస్తున్నామని తెలిపారు. దొరైరాజ్, సీనియర్ జనరల్ మేనేజర్ – ఐఆర్ మాట్లాడుతూ డిజిటల్ ప్రపంచంలోకి విజయవంతంగా ప్రయాణించే వీలు కలిగించడానికిగాను వారికి కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ప్రాథమిక కంప్యూర్ నిర్వహణ, ఎంఎస్ వర్డ్, ఎంఎస్ ఎక్సెల్, ఎంఎస్ ఆఫీస్ సాఫ్ట్ వేర్, ఇంటర్నెట్, మెయిల్, సోషల్ మీడియా ప్లాట్ ఫాం ఉపయోగించడం తదితర వాటితో సహా ఆచరణాత్మకమైన శిక్షణ గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు అందించడమే ఈ కార్యక్రమం లక్ష్యం అన్నారు.

# రోడ్డుపైకి వచ్చి కొట్టుకొన్న విద్యార్థులు

## కృష్ణా కాలేజి విద్యార్థుల మధ్య బాహాబాహీ -పోలీసుల రంగప్రవేశం.. కౌన్సిలింగ్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖలో విద్యార్థులు రోడ్డుపైకి వచ్చి కొట్టుకున్నారు. విద్యార్థులు బాహాబాహికి దిగడంతో డాక్టర్ వీఎస్ కృష్ణా జూనియర్ కళాశాల యుద్ధ వాతావరణాన్ని తలపించింది. వారిలో ఓ వర్గం బయట నుంచి మరో కొంత మంది విద్యార్థుల్ని రప్పించడంతో వీరంతా బాహాబాహీకి దిగారు. విషయం పెద్దది కావడంతో ఎంవీపీ పోలీసులు రంగ ప్రవేశం చేసి కొంతమందిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారందరికీ కౌన్సెలింగ్ చేశారు. ఇంటర్ తొలి సంవత్సరం చదువుకున్న ఓ విద్యార్థి యూనిఫారం లేకుండానే కళాశాలకు వచ్చాడు. దీంతో టీచర్ ఆయన్ను ప్రశ్నించారు. ఇద్దరి మధ్య కొద్దిసేపు వాగ్వివాదం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న ప్రిన్సిపాల్ ఆ విద్యార్థిని బయటకు పంపించేశాడు. అయితే తనను అకారణంగా కళాశాల నుంచి బయటకు వెళ్లగొట్టారనే బాధతో సదరు విద్యార్థి ఇతర ప్రాంతంలో ఉన్న తన స్నేహితుల్ని పిలిచి కళాశాలలో వీరంగం చేయించాడు. అనంతరం మరో వర్గం రంగంలోకి దిగి వారిని బయటకు వెళ్లగొట్టే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణతో పాటు సమీప వీధులన్నీ విద్యార్థుల వీరంగంతో నిండిపోయాయి. ఇతరుల రాకను కళాశాల విద్యార్థులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. కళాశాల సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎంవీపీ పోలీసులు భారీ సంఖ్యలో అక్కడకు చేరుకుని విద్యార్థులు చెదరగొట్టారు. గొడవకు కారణమైన కొంతమంది విద్యార్థుల్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విద్యార్థుల జీవితాలతో ముడిపడి ఉన్న అంశం కావడంతో హెచ్చరించి పంపించేస్తామని, ఇప్పటికే కౌన్సెలింగ్ చేశామని పోలీసులు తెలిపారు.

# విశాఖలో హనీట్రాప్ కలకలం

## పాక్ మహిళతో టచ్‌లో సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ -ముందే పసిగట్టిన భారత నిఘావర్గాలు

*హలో అంటూ హస్కీ వాయిస్‌తో పలకరింపు.. సుతిమెత్తగా సరస సల్లాపాల బాత్ చీత్.. బకరా ట్రాప్‌లో పడ్డాడని పసిగట్టగానే నిన్నే పెళ్లాడుతా అనే బంపర్ ఆఫర్. ఇది ఆన్‌లైన్ హనీ ట్రాపింగ్ వ్యవహారం. మరి ఆఫ్‌లైన్ వలపుల వల మరో రకం. రోడ్డు సైడ్ ములాఖాత్... నైస్‌గా మాట్లాడుతూ ఫోన్ నెంబర్ ఎక్స్‌ఛేంజ్.. అందాల బామ ఫోన్ నెంబర్ అడిగితే నరుడు ఆనందం అంతా ఇంతా.. బ్యూటీ క్వీన్ తన కోసం వచ్చినట్టుగా ఫిదా.. ఫోన్ చేస్తావు కదా.. మర్చిపోవద్దు అంటూ వేడుకోలు. ఇక ఆ తరువాత ఫోన్‌లో చిట్‌చాట్.. పార్క్‌లో షికార్లు.. చుప్ చుప్ కే ములాఖాత్‌లు.. ఇన్ని రకాలు హనీ ట్రాప్ సాగుతుంది. ఇందులో మొదటి రకం ట్రాప్‌లో విశాఖ స్టీల్ ప్లాంట్ సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్‌ను పడేసింది ఓ పాకిస్తాన్ హస్కీ వాయిస్.*

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖలో హనీట్రాప్ కలకలం రేపింది. స్టీల్ ప్లాంట్ సెక్యూరిటీ విధుల్లో ఉన్న సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ కపిల్ కుమార్ జగదీష్ భాయ్ మురారీ పాకిస్తాన్ మహిళ తమీషా హనీట్రాప్‌లో పడ్డారు. తమీషా అనే మహిళతో సోషల్ మీడియాలో పరిచయం ఏర్పడింది. అతడి కదలికలపై ఉన్నతాధికారులకు అనుమానం రావడంతో నిఘా పెట్టారు. కేంద్ర నిఘా సంస్థల సమాచారంతో కపిల్ కుమార్‌ను అదుపులోకి తీసుకుని అతడి మొబైల్స్‌ను స్వాధీనం చేసుకుని సీఐఎస్ఎఫ్ ఫోరెన్సిక్ విచారణకు పంపించింది. తదుపరి విచారణ కోరుతూ స్టీల్ ప్లాంట్ పోలీస్‌స్టేషన్‌లో సీఐఎస్ఎఫ్ యూనిట్ ఇన్‌ఛార్జ్ శర్వానన్ శ్రీనివాసన్ ఫిర్యాదు చేశారు. దీంతో క్రైమ్ నెంబర్ 61/2023, యూ/ఎస్ 4,9 ఆర్/డబ్ల్యూ అఫీషియల్ సీక్రెట్ యాక్ట్‌గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు. అంతరంగిక భద్రతకు సంబంధించిన వ్యవహారం కావడంతో వివిధ ఏజెన్సీలు దర్యాప్తు చేస్తున్నాయి. కపిల్ కుమార్ 2002 నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్ సెక్యూరిటీ విధుల్లో ఉన్నారు. అంతకు ముందు రక్షణ రంగంలో కీలకమైన భారత్ డైనమిక్స్ లిమిటెడ్‌లో విధులు నిర్వహించారు. కీలక సమాచారం పాకిస్తాన్ గూఢచార సంస్థకు చేరినట్టు అనుమానిస్తున్నారు. అత్యంత గోప్యంగా విచారణ జరుగుతున్నట్లు తెలుస్తోంది. గతంలో కూడా విశాఖపట్నం లో గూఢచర్యం కేసులో షేక్ అబ్దుల్ రెహమాన్ జబ్బార్‌ని అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. ఇదే కేసులో అబ్దుల్ రహమాన్ భార్య సంతా జిన్ను కూడా అరెస్ట్ అయ్యారు. సోషల్ మీడియా ద్వారా పాకిస్తాన్ అమ్మాయిల పేర్లతో విశాఖ నేవీ దళ సభ్యులకు ఎరవేసి దేశ రహస్య సమాచారాన్ని తెలుసుకు నేందుకు కుట్ర పన్నారనే విషయం తెలుసుకున్న ఎన్ఐఏ ఆపరేషన్ డాల్ఫిన్ నోస్ పేరుతో లోతుగా దర్యాప్తు చేపట్టారు.

# పారిశ్రామికవేత్తల అవగాహన సదస్సు

యలమంచిలి, ఆగస్టు 7, ప్రభాతవార్త

యలమంచిలి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఈ నెల 10న జిల్లా పరిశ్రమల కేంద్రం అనకాపల్లి ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తల అవగాహన సదస్సు నిర్వహించినట్లు జిల్లా ఇండస్ట్రీస్ అధికారి జి.ఎం శ్రీధర్ తెలియజేశారు. ఈ అవగాహన సదస్సును నిరుద్యోగ యువతీ యువకులు ఔత్సాహిక పారి శ్రామిక వేత్తలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# విశాఖ సిటీ పోలీస్ స్పందనకు 54 ఫిర్యాదులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ కమిషనరేట్ పోలీస్ సమావేశ మందిరంలో పోలీస్ కమిషనర్ డాక్టర్ సీఎం త్రివిక్రమ వర్మ ఆదేశాల మేరకు క్రైమ్స్ డీసీపీ నాగన్న, అడ్మిన్ ఏడిసిపి ఎమ్మార్క్ రాజు, ఎస్బి ఎడిసిపి నాగేంద్రుడు, లీగల్ అడ్వైజర్ పి.వి.రామకృష్ణలు కలిసి స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాది దారులతో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకొన్నారు. వెంటనే సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. చట్టపరంగా తగిన చర్యలు తీసుకొని పరిష్కరించవలసిందిగా ఆదేశాలిచ్చారు. స్పందనలో ఫిర్యాదుదారులు ఇచ్చిన 54 ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

# విశాఖలో ఘోర రోడ్డు ప్రమాదం

## ముగ్గురు మృతి.. వీరిలో ఇద్దరు భార్యాభర్తలు

## -బీచ్ రోడ్, ర్యాడిశన్ హెూటల్ వద్ద ఘటన -డ్రంక్ అండ్ డ్రైవే కారణం ..?

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)



విశాఖ నగరంలో మరో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ దుర్ఘటనలో ముగ్గురు స్పాట్‌లో మృతి చెందారు. వీరిలో ఇద్దరు భార్యాభర్తలు ఉన్నారు. వివరాల్లోకి వెళ్తే ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధి, బీచ్ రోడ్, ర్యాడిశన్ హెూటల్ మీదుగా సోమవారం రాత్రి 10.30 సమయంలో బైకు మీద భార్యాభర్తలు ప్రయాణిస్తున్నారు. అదే సమయంలో ఓ కారులో ఇద్దరు అతి వేగంగా వచ్చి భార్యాభర్తలను ఢీకొట్టారు. దీంతో ఆ రోడ్డు రక్తసిక్తంగా మారింది. ఈ దుర్ఘటనలో బైకు మీద ప్రయాణించిన భార్యాభర్తలతో పాటుగా కారులో ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. ఇదిలా ఉండగా కారులో ఉన్న మరొకరు పరారయ్యారు. పేరుగా మద్యం సేవించి అతివేగంగా కారులో ప్రయాణిస్తూ నైకును ఢీకొనడంతోనే ఈ ప్రమాదం సంభవించిందని తెలుస్తుంది. ఘటన స్థలానికి చేరుకొన్న పోలీసులు మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం కెజిహెచ్ మార్చురీకి తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. మృతుల వివరాలు తెలియాల్సి ఉంది.

# ఏయూలో పీజీ.... మహా క్రేజీ...

విశాఖపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పీజీ కోర్సులకు డిమాండ్ ప్రతీ సంవతసరం పెరుగుతూ వస్తోంది ఆర్ట్స్ సైన్స్ కోర్సుల్లో ప్రవేశాలు పూర్తిస్థాయిలో జరుగుతున్నాయి. డిమాండ్‌కు అనుగుణంగా సైన్స్ కోర్సుల్లో సీట్లను సైతం పెంపుదల చేసి ప్రవేశాలు కల్పిస్తున్నారు. గత మూడు సంవత్సరాలుగా వర్సిటీలో ప్లేస్మెంట్స్ నిర్వహణ, ఆర్ట్స్, సైన్స్ కోర్సుల విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యార్థులకు ధీటుగా భారీ వేతనాలతో ఉద్యోగ అవకాశాలు లభిస్తుండటంతో పీజీ కోర్సుల్లో ప్రవేశాలు సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో భారతీయ విద్యార్థులతో పాటు పెద్దసంఖ్యలో విదేశీ విద్యార్థులు సైతం ఉన్నత విద్యను అభ్యసించడానికి ఆసక్తి చూపుతున్నారు. అత్యున్నత ప్రమాణాలతో ఆధునాతన మౌలిక వసతులతో విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేస్తున్న విధానమే దీనికి ప్రధాన కారణంగా నిలుస్తుంది ఆచార్య పివిజిడి ప్రసాద్‌రెడ్డి దార్శనిక నిర్ణయాలు వర్సిటీకి మంచి పేరు ప్రతిష్టలను తీసుకువస్తున్నాయి.

**సైన్స్ కోర్స్‌లకు భారీ డిమాండ్...**

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సైన్స్ కోర్సులకు భారీ డిమాండ్ ఉంది. రాష్ట్ర వ్యాప ంగా అత్యంత ప్రతిభ కలిగిన విద్యార్థులు మాత్రమే ఇక్కడ ప్రవేశాలు పొందడం జరుగుతుంది. సైన్స్ కళాశాల పరిధిలో 30 కోర్సులను నిర్వహిస్తున్నారు. డిమాండ్ అధికంగా ఉన్న స్టాటస్టిక్స్ విభాగంలో 40, బోటనీలో 40, బయోటెక్నాలజీ, ఆర్గానిక్ కెమిస్ట్రీ కోర్సుల్లో 20, అనలిటికల్ కెమిస్ట్రీ మైక్రోబయోలజీ 15, జువాలజీ, ఫిజికల్ కెమిస్ట్రీ, మెరైన్ బయోటెక్నాలజీ ఇనార్గానిక్ కెమిస్ట్రి ఫుడ్–న్యూట్రిషన్ డైటిక్స్‌లో 10 సీట్లు పెంచారు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా గత సంవత్సరం నూతన విద్యా విధానానికి అనుగుణంగా మల్టీ ఎంట్రీ మల్టీ ఎగ్జిట్ విధానంలో ఐదు సంవత్సరాల కాలవ్యవధి కలిగిన ఫుడ్ సైన్స్ టెక్నాలజీ కోర్సును ప్రారంభించి విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఏయూలో ఆచార్యుల కొరతను అధిగమించే విధంగా అధికారుల సఫలీకృతులయ్యారు. దీనిలో భాగంగా యూజీసీ సూచించిన విధంగా కేంద్రీయ విశ్వవిద్యాలయాల తరహాలో హనరరీ ప్రొఫెసర్ అడ్జంక్ట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ ఆన్ ప్రాక్టీస్లను తీసుకోవడం జరిగింది. పోస్ట్ డాక్టరల్ ఫెలో (ఫిడీఎఫ్) కలిగిన వారిని బోధనలో వినియోగిస్తున్నారు. యూజీసీ అందించిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు సైతం ఏయూలో పనిచేస్తున్నారు. సైన్స్ కళాశాల పరిధిలో 82 శాతానికి పైగా విద్యార్థులు ఉపాధి అవకాశాలు సాధించారు. ప్రత్యేకంగా కెమిస్ట్రీ కోర్సులో శతశాతం ఉద్యోగాలు సాధిస్తున్నారు. సిలబస్‌లో కాలానుగుణంగా మార్పు చేయడం, రెండు మూక్ కోర్సులు రెండు యాడెడ్ కోర్సులు, ఇంటర్న్ షిప్‌లో భాగంగా చేసింది మేధోహక్కులు(ఐపిఆర్) వంటివి దీనిలో ఉన్నాయి. అధునతాన ప్రయోగశాలలు ఉపకరణాలు, విద్యార్థులకు ఉపయుక్తంగా నిలుస్తున్నాయి. ఆర్ట్స్ కోరు ్సలకు ఆదరణ అదరహో గడిచిన ఆర్ట్స్ కోర్సులకు ఆదరణ పెరుగుతూ వస్తోంది. చరిత్ర అర్థశాస్త్రం పొలిటికల్ సైన్ ్స పబ్లిక్ అడ్ మినిస్ట్రేషన్ వంటి కోర్సులకు పూర్తిస్థాయిలో ప్రవేశాలు జరుగుతున్నాయి. డిగ్రీ కళాశాలల నుంచి డిప్యుటేషన్‌పై వచ్చిన అధ్యాపకులతో ఆర్ట్స్ కళాశాలలో ఆచార్యుల కొరత కొంత వరకు తీరింది. భోదన పరిశోధనా పరిపాలనా సంబంద అంశాలలో వీరు చురుకైన భూమిక పోషిస్తున్నారు. గతంలో లేనివిధంగా ఆర్ట్ ్స కళాశాల విద్యార్థులకు సైతం మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. పీజీ కోర్సుల్లో పరిశీలిస్తే ఎంబిఏ విద్యార్థికి అత్యధికంగా రూ. 15 లక్షల వేతనంతో ఉద్యోగం లభించింది. లైబ్రరీ సైన్స్ హిస్టరీ ఎడ్యుకేషన్ వంటి విభాగాల విద్యార్థులకు సైతం రూ. 3 నుంచి 14 లక్షల వరకు వార్షిక వేతనాలతో మెరుగైన ఉపాధి అవకాశాలు లభించాయి. ఏయూలో పీజీ కోర్సులను అభ్యసించడానికి పెద్దసంఖ్యలో విదేశి విద్యార్థులు సైతం ఆసక్తి చూపుతున్నారు. డిమాండ్ గణనీయంగా పెరుగుతోంది. దీని దృష్టిలో ఉంచుకుని ఎక్కువమంది పేద మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యను పొందే విధంగా సీట్ల సంఖ్యను పెంచడం మౌలిక వసతులు హాస్టల్ వసతి ఏర్పాటు అధికారులు చేపడుతున్నారు.

**ఆచార్య కె శ్రీనివాసరావు ప్రిన్సిపాల్ సైన్స్ టెక్నాలజీ కళాశాల ఏయూ**

ఆర్ట్స్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు పెరిగాయి. ఆర్ట్స్ కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పనపై ఏయూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించారు. దీనిలో భాగంగా ప్రత్యేకంగా ప్లేస్మెంట్ అధికారిని నియమించి ఉపాధి అవకాశాలను పెంచారు. ఈ సంవత్సరం 15 లక్షలకు పైగా వార్షిక వేతనంతో పదుల సంఖ్యలో విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక కావడం డిమాండ్‌ను మరింత పెంచుతుంది.

# ఇండియా కూటమి ప్రజలను తప్పదోవ పట్టించే ప్రయత్నం చేస్తోంది

విశాఖపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త

ఇండియా కూటమి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని రాజ్యసభలో వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ తానా షాహీ పార్టీ ఢిల్లీ ఒక్క ఆమ్ ఆద్మీ పార్టీకి చెందింది కాదు. దేశ ప్రజలకు చెందింది. ఈ బిల్లుకు వైఎస్సార్‌సీపీ మద్దతు ఇస్తోందని అన్నారు.

వివాదాస్పదమైన ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లు పెద్దల సభకు చేరింది. రాజ్యసభలో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, వెంటనే కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ సంఘ్వీ బిల్లుపై చర్చను ప్రారంభించారు. ఢిల్లీ సర్కారు అధికారాలకు కత్తెర వేస్తూ కేంద్ర సర్కార్ మే 19న తెచ్చిన ఈ ఆర్డినెన్స్ బిల్లు. లోక్‌సభలో విపక్షాల నినాదాల నడుమ పాస్ అయిన సంగతి తెలిసిందే. దీంతో రాజ్యసభలో కీలకం కానుంది. రాజ్యసభలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేకు 110 మంది ఎంపీలే ఉన్నారు. కాంగ్రెస్ సహా అన్ని విపక్ష పార్టీలు కలుపుకొని 128 మంది ఎంపీలు ఉన్నారు. దీంతో పెద్దల సభలో బిల్లును ఎలాగైనా ఓడించాలనే ధీమాతో విపక్ష ఇండియా కూటమి ఉంది. ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లుకు రాజ్యసభ సభ్యులు, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి రంజన్ గగోయ్ పూర్తి మద్దతు ప్రకటించారు. దేశ రాజధాని ఢిల్లీలో అధికార యంత్రాంగంపై నియంత్రణ తన పరిధిలోకి తీసుకుంటూ కేంద్రం తెచ్చిన ఆర్డినెన్స్‌ను సవాల్ చేస్తూ ఢిల్లీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ చేపట్టనుంది. ఐదుగురు న్యాయమూర్తులున్న రాజ్యాంగ ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించాలంటూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహ, జస్టిస్ మనోజ్ మిశ్రాల డివిజన్ బెంచ్ సిఫారసు చేసింది. ఢిల్లీలో అధికారుల నియమకాలు, బదిలీలను తన ఆధీనంలోకి తీసుకుంటూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆర్డినెన్స్ కేంద్రం, ఢిల్లీలో కేజ్రీవాల్ ప్రభుత్వం మధ్య కొత్త వివాదాన్ని రేపిన విషయం తెలిసిందే. జమ్మూ కశ్మీర్‌కు సంబంధించిన ఆర్టికల్ 370 రద్దును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను విచారించిన తర్వాత దీనిపై విచారణ చేపడుతుందని సుప్రీం బెంచ్ స్పష్టం చేసింది.

# చోడవరం నియోజకవర్గం పరిశీలకులుగా బాధ్యతలు స్వీకరించిన చొక్కాకుల

విశాఖపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గం వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో పరిశీలకులుగా సోమవారం చొక్కాకుల వెంకటరావు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో చోడవరం మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఏరువాక సత్యరావు, వైఎస్ఆర్సిపీ చొడవరం టౌన్ అధ్యక్షుడు దేవరాపల్లి సత్య, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూ, బండి శ్రీను, గూడూరు రాజు, పుల్లేటి వెంకటరావు, పి సన్యాసిరావు, సిహెచ్ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# యువతిని ప్రేమించి పెళ్లి చేసుకుంటానని మోసగించిన యువకుడికి పోక్సో కోర్టు రెండేళ్లు జైలు శిక్ష

పాడేరు, ఆగస్టు 7, ప్రభాతవార్త:

ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి విజయవాడ తీసుకువెళ్లి అక్కడ ఆర్టీసి కాంప్లెక్సులో వదిలి వెళ్లిన ప్రియుడిపై కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో అక్కడ పోలీసులు జిరో ఎఫ్ఐఆర్ కేసు నమోదు చేసి పాడేరు పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేసారు. దీనిపై పాడేరు పోలీస్ సబ్‌ఇన్స్పెక్టర్ జి.లక్ష్మణరావు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేసారు. ఎస్ఐ అందించిన వివరాలు ఈవిధంగా ఉన్నాయి. హుకుంపేట మండలం తురకలమెట్ట గ్రామానికి చెందిన 12 సంవత్సరాలు వయస్సు కలిగిన ఒక అమ్మాయిని కాకినాడకు చెందిన బొమ్మిడిరాజు(24) ప్రేమించి పెళ్లిచేసుకుంటానని నమ్మించి విజయవాడ తీసుకువెళ్లాడు. అయితే ప్రేమించిన యువతిని విజయవాడ ఆర్టీసి కాంప్లెక్సులో బొమ్మిడి రాజు చెప్పాచేయకుండా అక్కడ విడిచిపెట్టి వెళ్లిపోయాడు, దీంతో దిక్కుతోచని స్థితిలో ప్రేమించిన బొమ్మిడిరాజు తనను మోసం చేసాడని గ్రహించి కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో అక్కడ పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ కేసు నమోదు చేసి పాడేరు పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేసారు. దీంతో పాడేరు ఎస్ఐ జి.లక్ష్మణరావు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి చార్జిషీటును విశాఖపోక్సో కోర్టులో అందజేసారు. దీంతో కోర్టులో సాక్షులు విచారణ అనంతరం బొమ్మిడి రాజు చేసిన నురం రుజువుకావడంతో రాజుకు 2 సంవత్సరాలు జైలు శిక్ష పదివేల రూపాయలు జరిమానా విదిస్తూ పోక్సో కోర్టు జడ్జి ఆనంది తీర్పు వెలువరించారని ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు. ఈ కేసుకు సంబందించిన వాదనలను పిపి కె.కృష్ణ కోర్టులో వినిపించినట్టు ఆయన తెలిపారు.

## అరకులోయలో ఘనంగా కామ్రేడ్ సూర్యనారాయణ వర్ధంతి



అరకులోయ, ఆగస్టు 7, ప్రభాతవార్త

అరకులోయ గిరిజన సంఘం కార్యాలయంలో సోమవారం గిరిజన సంఘం మండల కార్యదర్శి పాంగి రామన్న ఆధ్వర్యంలో కామ్రేడ్ సూర్యనారాయణ 9వ వర్ధంతి ఘనంగా జరిగింది. వర్ధంతి సందర్భంగా గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పొద్దు బాలదేవ్, కె.రామారావు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి గిరిజనులు సమస్యల పట్ల నిరంతరం పోరాడుతూ ఆదివాసి గిరిజనులు పెట్టిన సల్లి అన్నం, రాగి అంబలి, కుల మత భేదాలకు అతీతంగా గిరిజనులు పెట్టిన తిండి తిని అనేక పోరాటంలో సూర్యనారాయణ పాల్గొన్నట్లు తెలిపారు. బాక్సైట్, చైనా క్లే, కాఫీ, మిరియాలు రైతుల సమస్యలు పద్మాపురం, కొత్తవలస గార్డెన్ వర్కర్స్ సమస్యలపై, సంతలో గిట్టు బాటు ధర కోసం, తూనికల్లో మోసంపై, రైతుల పక్షాన నిలబడి అనేక పోరాటలు నిర్వహించారన్నారు. ప్రభుత్వాలు మారిన ఆదివాసి గిరిజనులు బ్రతుకులు మారడం లేదని, అనేక పోరాటంలో పాల్గొని పోరాటం ఎలా చేయాలో నేర్పించిన గొప్ప మహానుభావుడని, ఉన్నత చదువులు చదువుకొని కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, రైతులు సమస్యల పట్ల నిరంతరం పనిచేయాలని నిర్ణయించుకుని తన జీవితాన్ని త్యాగం చేశారని చెప్పారు. 2008లో వన్ బై సెవెంటీ పోరాటం అరకులోయలో నిర్వహించినప్పుడు, కీలక పాత్ర పోషించారన్నారు. ప్రస్తుతం పాలకుల పంజరంలో ఆదివాసులు చిక్కుకొని అనేక హక్కులు కోల్పోతున్న పరిస్థితుల్లో బోయలను ఎస్టి జాబితాలో కలపరాదని, జీవో నెం.3 చట్టబద్ధత కల్పించాలని, పివిటిజిలకు రావలసిన రాయితీలు సాధించడం కోసం, కాఫీ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, నూతన అటవీ పాలసీ విధానం రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్ పరం చేయరాదని, విద్యా, వైద్యం, ఆదివాసులకు అందని ద్రాక్షలా మారిన పరిస్థితుల్లో వీటన్నిటిపై సూర్యనారాయణ స్ఫూర్తితో పోరాటం ఉధృతం చేయాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ మండల కార్యదర్శి పాంగి రామన్న, సిఐటియు నాయకులు రాజు, రాంబాబు, గిరిజన సంఘం నాయకులు సిహెచ్ గురుమూర్తి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం



కోటవురట్ల, ఆగస్టు 7 ప్రభాతవార్త

కోటవురట్ల మండలం కే.వెంకటాపురం గ్రామంలో సోమవారం జాతీయ చేనేత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. చేనేత కార్మికులను ఆదుకోవాలని ఉద్దేశంతో సీఎం జగన్మోహన్ రెడ్డి వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం ప్రారంభించి ఏడాదికి 24 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తున్నారని అనకాపల్లి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పైల రమేష్ తెలిపారు. అనంతరం ఈ ఏడాది పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘ సభ్యులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీలకు బై ఎన్నికలు నిర్వహించేందుకు నోటిఫికేషన్



హుకుంపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త

మండలంలో గల నాలుగు గ్రామ పంచాయితీలకు బై ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసిందని మండల అభివృద్ధి అధికారి వెంకటరావు తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలో గల నాలుగు గ్రామ పంచాయితీలకు సంబంధించిన శోభకోట పంచాయితీలో సర్పంచ్ గాను మఠం పంచాయితీలో 1 వార్డ్, బారమోసి పంచాయితీలో 3 వార్డ్, ఓల్డా పంచాయితీలో 5 వార్డ్, మొత్తం 3 వార్డ్ మెంబర్ల గాను ఒకటి సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్నామన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ నోటిఫికేషన్ జారీ చేయడమైనదని తెలిపారు. పోటీ చేయు అభ్యర్థులు ఈరోజు నుండి 10వ తేదీ సాయంత్రం 5 గం.ల వరకు నామినేషన్లు దాఖలుకు గడువు ఉందని, 11న నామినేషన్ల పరిశీలన, 14న నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుందని అదే రోజు మధ్యాహ్నం 3గం.ల తర్వాత తుది జాబితా ప్రకటిస్తారని పేర్కొన్నారు. ఈ నెల 19 ఎన్నికలు నిర్వహించి, అదే రోజు ఫలితాలు ప్రకటిస్తారని తెలిపారు.

## పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించడంలో అశ్రద్ధ చేయవద్దు : సిహెచ్ఓ



హుకుంపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త

ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించడంలో తల్లిదండ్రులు అశ్రద్ధ చేయవద్దని సిహెచ్ఓ తెలిపారు. సోమవారం మండలంలో గల భీమవరం సచివాలయంలో గల బంగారు బుడ్డి గ్రామంలో ఇంద్రధనస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది గ్రామంలో వచ్చినప్పుడు టీకాలు వేయించుకోలేని పిల్లల కోసం ప్రత్యేకంగా ఈ ఇంద్రధనస్సు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఈ కార్యక్రమంలో టీకాలు వేయించుకోలేని పిల్లలందరికీ తప్పకుండా టీకా వేయాలని ఆమె చెప్పారు. అదేవిధంగా తల్లిపాలను క్రమం తప్పకుండా పిల్లలు అందించి వారి ఆరోగ్యాలను కాపాడాలని ఆమె కోరారు. తల్లిపాలు పిల్లలకు ఎంతో శ్రేష్టమైనదని వాటికి ఏమి సాటి రాదని, డబ్బా పాలు తదితర వంటి వాడి పిల్లలకు అనారోగ్యాలు కొని తెచ్చుకోవద్దని ఆమె తెలిపారు. పిల్లలకు ఆరు మాసాల వరకు తప్పనిసరిగా తల్లిపాలు అందించాలని అలాగే తల్లిపాలు అందించే విధానం తదితర ఉన్న అంశాలపై అవగాహన కార్యక్రమాలు కల్పించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓ జి.జానకి, ఏఎన్ఎం అచ్యుత హెల్త్ అసిస్టెంట్ భాస్కర్, శ్రీను పాల్గొన్నారు.

## హెూమ్ టేక్ రేషన్ పథకం నిర్దేశించిన సమయంలో అందించాలి

### రీజనల్ జాయింట్ డైరెక్టర్ చిన్మయిదేవి



హుకుంపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త

గర్భవతులకు, బాలింతలకు అందిస్తున్న హెూమ్ టేక్ రేషన్ పథకం నిర్దేశించిన సమయంలో అందే విధంగా కృషి చేయాలని రీజనల్ జాయింట్ డైరెక్టర్ చిన్మయిదేవి కోరారు. సోమవారం హుకుంపేట పంచాయితీ ధాలి గుమ్మడిలోగల అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి గర్భవతులకు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారం పదార్థాలు ఏ విధంగా అందుతుందో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెూమ్ టేక్ రేషన్ పదార్థాలు ఏజెన్సీ ప్రాంతంలో ఎందుకు నిర్దేశించిన గడువు సమయంలో అందించటం లేదని సతశాతం ఆహార పదార్థాలు పంపిణీ చేయడంలో ఎందుకు జాప్యం జరుగుతుందని దానికి గల కారణాలను తెలుపాలని స్థానిక సిడిపిఓ బాలచంద్రామనిదేవిని ప్రశ్నించగా హెూమ్ టేక్ రేషన్ సరుకులు పంపిణీ చేయడానికి అనేక అడ్డంకులు ఎదురవుతున్నాయని ఎందుకంటే అసలే గిరిజన ప్రాంతం కొండల్లో గుట్టలు ఎక్కి సిగ్నల్ పాయింట్లో గర్భవతులకు బాలింతలకు చిన్నపిల్లతో తీసుకువచ్చి ఫోన్ ద్వారా ఫోటోలు తీసే కార్యక్రమంలో కష్టతరమైన సమస్యలు ఎదురవుతున్నాయన్నారు అదే కాక అంగన్వాడి కార్యకర్తలు నిరక్షరాశులు ఎక్కువగా ఉన్నారని వారు ఫోను ద్వారా ఫోటోలు తీయలేరని వారికి సహాయంగా భర్తలు కానీ కుమారులు కానీ రావలసి ఉంటుందని అయితే ప్రస్తుత పొలం పనుల్లో నిమగ్నమై ఉండటం వలన హెూమ్ టేక్ రేషన్ కార్యక్రమానికి కొంతవరకు ఆటంకం ఏర్పడుతుందని వివరాలతో అందించారు. అనంతరం మండలంలోని కాంగిపుట్టు పెదపాడు, రీడబంద, గొందిరాపా గ్రామాల గర్భవతులు బాలింతలతో మాట్లాడి హెూమ్ టేక్ రేషన్ పదార్థాలు జాప్యంపై వారికి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ కేవిఎల్ఆర్ కుమారి సూపరింటెండెంట్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



పాడేరు, ఆగస్టు 7, ప్రభాతవార్త

ప్రభుత్వ ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చొరవతో గాయిత్రీ విద్యాపరిషత్ ఆసుపత్రి, జి-ట్రైబల్ వారి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. బిపి, షుగర్, కంటి పరీక్షలు, ఇసిజి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కలెక్టరేట్లో ఉన్న వివిద విభాగాలు సిబ్బంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. 111 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. స్థానిక గిరిజనులకు వైద్య శిబిరంలో వైద్య సేవలను అందించారు. వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్య నిపుణులు, గాయిత్రీ వైద్య విద్యా సంస్థలకు చెందిన పలువురు వైద్య నిపుణులు ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవలు అందించారు. మెడికల్ సూపరింటెండెంట్ జనరల్ సర్జరీ డా.ఎ.రంగా రావు, జనరల్ మెడిసిన్ డా.వి. ధర్మారావు, గుండె, క్షయ నివారణ వైద్య నిపుణులు డా.సి.రాఘవేంద్ర, వైద్యాధికారులు ప్రొఫెసర్ కె.ఎస్.బోస్, డా.ఎ.సాయిరూప్, డా.జి.సూర్య ప్రకాష్, డా.లక్ష్మి నారాయణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనతో ముంపు ప్రాంతవాసులకు వరిగిందేం లేదు: టిడిపి



వి.ఆర్.పురం, ఆగస్టు 7, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనతో ముంపు ప్రాంత వాసులకు వరిగిందేం లేదని, వి.ఆర్.పురం జడ్పిటిసి సభ్యులు, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు వాళ్ళ రంగారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రం రేఖపల్లిలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి బురకా కన్నారావు అధ్యక్షతన ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న జడ్పిటిసి రంగారెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్ రావు మాట్లాడారు. కూనవరంలో పర్యటించిన ముఖ్యమంత్రి, పోలవరం నిర్వాసితులకు కేంద్రం నిధులు ఇస్తే, తాను రాష్ట్ర వాటా క్రింద మరికొంత కలిపి ఇస్తానని చెప్పటం బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి మాట్లడిన తీరు, పోలవరం నిర్వాసితుల కోసం కేంద్రాన్ని నిధులు అడిగే ధైర్యమే లేనట్లు స్పష్టమైదన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్ పోలవరం నిర్వాసితుల త్యాగాలను గుర్తించి, త్వరతగిన నిర్వాసితులకు పునరావాసం, ప్యాకేజీలు చెల్లించి, ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలని వారు హితువు పలికారు. మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, ట్రెజరీ పెందుర్తి సుదర్శన్ రావు, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు, మాజీ మండల అధ్యక్షులు గోంది చంద్రయ్య, నాయకులు మల్లిఖార్జున రావు, సీనియర్ నాయకులు ముత్యాల రమేష్, పాయం రామారావు పాల్గొన్నారు.

## వీఆర్ఏల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలి : సిఐటియు డిమాండ్



పాడేరు, ఆగస్టు7, ప్రభాతవార్త

గ్రామ రెవెన్యూ సహాయకులు పట్ల జగన్ ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి వారి డిమాండ్లు పరిష్కారం చేయా లని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వ రరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు 7,8 తేదీల్లో రెండు రోజులు పాటు వీఆర్ఏల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అల్లూరి జిల్లా కేంద్రంలో నిరసన దీక్షకు మద్దతు తెలియజేస్తూ మాట్లాడారు. క్షేత్రస్థాయిలో అనేక ప్రజలకు సేవలు అందిస్తున్నారని అన్నారు. చాలీచాలని జీతాలతో పెరిగిన ధరలతో కుటుంబం గడవక ఆర్థిక భారంతో వీఆర్ఏలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అయన తెలిపారు. వైసిపి ప్రభుత్వం అధికారం రాకముందు వీఆర్ఏలకు అనేక హామీలు ఇచ్చారని నేటికీ అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తెల్లవారితే బడుగు బలహీన వర్గాల కోసమే పనిచేస్తున్నానని ఉపన్యాసాలు ఇచ్చే జగన్ వీఆర్ఏలు అందరూ ఎస్సీ ఎస్టీలే అని ఆయన అన్నారు. అభివృద్ధి అంటే వీఆర్ఏలకు మెరుగైన వేతనాలు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. తక్షణం రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వీఆర్ఏల పే స్కేల్ అమలు చేయాలని ప్రమోషన్ ఇవ్వాలని ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. వీఆర్ఏల దీక్షలకు ఆదివాసి గిరిజన సంఘం, అధ్యక్షుడు ధర్మానపడాల్, ఆదివాసి గిరిజన మహిళా సంఘం కార్యదర్శి హైమ, వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షులు కొండబాబు, ప్రధాన కార్యదర్శి శేఖర్, దేవిక, త్రినాథ్, కిరణ్ రంపచోడవరం, అప్పారావు అరుకు, నీలకంతం పెదబయలు, సుందర్ కే.ఆనంద, కే.యమన, మారేడుమిల్లి టీ.చింతాలమ్మ రంపచోడవరం, సిఐటియు జిల్లా జిల్లా కార్యదర్శి తమర్బ అప్పలకొండ పడాలి, పాల్గొన్నారు. అనంతగిరి జడ్పిటిసి గంగరాజు మద్దతు పలికారు.

## ప్రపంచ ఆదివాసీ ప్రజల దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



పాడేరు, ఆగస్టు 7, ప్రభాతవార్త

ఈ నెల 9న నిర్వహించనున్న ప్రపంచ ఆదివాసీ ప్రజల దినోత్సవ వేడుకలకు సంబంధించిన పోస్టర్ను సోమవారం అన్నవరం సంతలో ఆదివాసి వికాస్ పరిషత్ జిల్లా అధ్యక్షులు బి.చిట్టిబాబు, ఆదిమజాతుల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులు కే.విలియమ్స్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు అడపా బొంజు నాయుడు చేతులమీదుగా విడుదల విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు అడపా నాగంనాయుడు, అల్లూరి జిల్లా శాఖ కోసాధి కారి రంది చిన్నయ్య, అలాగే అన్నవరం పంచాయితీకి చెందిన ఆదిమ జాతుల సమాఖ్య సభ్యులు వంతల బాలరాజు, వంతల సిమోన్, వంటల భీమన్న, గెమ్మెల మత్స్య రాజు, కె.నీలకంట మయ్య, వంతల కోటేశ్వర రావు, కె.అప్పారావు, కె.చిన్నారావు, కె.కేశవరావు, పి.అప్పారావు, కె.సోమన్న తదితులు పాల్గొన్నారు.

## వెనుకబడిన వసతి గృహంలో పుట్టిన రోజు వేడుకలు



చింతపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త

వెనుకబడిన తరగతుల వసతి గృహంలో ఉంటున్న సుమారు 65 మంది పిల్లల సమక్షంలో తమ కుమారుడి పుట్టినరోజు వేడుకను జరుపుకోవడం ఎంతో ఆనంధంగా ఉందని మోద గిరి,గౌరీ దంపతులన్నారు. చేయూత వారియర్స్ ట్రస్ట్ సభ్యుడు, కంజ్యూమర్ రైట్స్ అల్లూరి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఇమ్మంది మోద గిరి రెండవ, కుమారుడు తిషాన్ ముకేశ్ కుమార్ మొదటి జన్మదినం సందర్భంగా ఐటిడిఎ క్వాటర్స్లో ఉన్న వసతి గృహంలోని విద్యార్థినిలకు సోమవారం అన్నదానం చేశారు. నిరాడంబరంగా కేక్ కటింగు చేసి పుట్టినరోజు వేడుకలును జరిపారు. వారు మాట్లాడుతూ మా ఇల్లు ఆనందంగా ఉంటే మేము మాత్రమే ఆనందంగా ఉంటాం, అదే వసతి గృహంలోని పిల్లలందరూ ఆనందంగా ఉంటే అది మా కుమారునికి ఆశీర్వధంగా భావిస్తామన్నారు. చేయూత వారి యర్స్ ట్రస్ట్ సభ్యులు దూనబోయిన రమణ, ఈరెల్లి రాజేష్, ఇందుగ శేఖర్, గుత్తుల లోవరాజు పాల్గొన్నారు.

## 9న చంద్రంపాలెం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, ఆగస్టు 7, ప్రభాతవార్త

ఈనెల 9 బుధవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు మధురవాడ సబ్స్టేషన్ నందు గల 11కెవి చంద్రంపాలెం ఫీడర్, 11కెవి వుడా కాలనీ ఫీడర్పై మరమ్మత్తుల నిమిత్తం చంద్రంపాలెం, మధురవాడ మెయిన్ రోడ్, దుర్గ నగర్-1, దుర్గ నగర్-2, కృష్ణ నగర్, పోర్ట్ కాలనీ, ఎన్జిఓ కాలనీ, సుద్ద గెడ్డ ఏరియా, వాంబే కాలనీ, పోర్ట్ కాలనీ, శ్రీనివాస్ నగర్ మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఆపరేషన్ జోన్-3 విశాఖపట్నం తెలిపారు.

### శ్రీనివాసనగర్ తదితర ప్రాంతాల్లో 9న విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆయన మాట్లాడుతూ 9న బుధవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు కొమ్మాది సబ్ స్టేషన్ నందు గల 11కేవి సేవానగర్ ఫీడర్పై మరమ్మత్తుల నిమిత్తం కొమ్మాది జంక్షన్, శ్రీనివాసనగర్, సాయిరాం కాలనీ, జిసిసి లేఔట్, టీచర్స్ లేఔట్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా వుండదని తెలిపారు.


## కుంబాయిగుండం చెరువు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



యలమంచిలి, ఆగస్టు 7, ప్రభాతవార్త

పట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో గల కుంబాయిగుండం చెరువు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు పరిశీలించారు. అమృత 2.0 వారి టెండర్ల పిలిచి టెండర్ల ప్రక్రియను పూర్తి చేశారని సుమారు రూ.84 లక్షల వ్యయంతో ఈ అభివృద్ధి పనులను చేస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహించే అభివృద్ధి పనులను స్థానిక మున్సిపల్ కమిషనర్ అధికారులు పర్యవేక్షణలో జరుగుతాయన్నారు. అభివృద్ధి పనుల్లో ఏ విధమైన లోటుపాటలు జరిగిన సహించేది లేదని అధికారులను ఎమ్మెల్యే హెచ్చరించారు ప్రధానంగా చెరువులో ఉన్న ప్రస్తుతం ఉన్న నీటిని తొలగించి అడుగుభాగం కొంతవరకు తీయించి శుభ్రం చేసిన తర్వాతే మల్ల నీటిని నింపాలని సూచించారు చెరువు సమీపంలో గల బావిని కూడా శుభ్రపర చాలని అధికారులను ఆదేశించారు. చెరువు చుట్టూ మార్నింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని ఆ విధంగా పనులను పూర్తి చేయాలని తెలిపారు. ఒక ప్రక్కన ఖాళీ ప్రదేశంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. సన్యాసమ్మ చెరువు దగ్గర ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ రద్దీగా ఉండటంతో ఇక్కడ ఈ ప్రాంతంలో 24 రకాల పరికరాలతో ఓపెన్ చేయమని ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. స్వాతంత్ర సమయాలు యోధుల చిత్రపటాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఒకే గేట్ని ఏర్పాటు చేయాలని చుట్టూ మూసివేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచిం చారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోదుపు గోవింద్ మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త కమిషనర్ వీరయ్య వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు ఎర్రయ్య దొర మండల పార్టీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్ వైఎస్ఆర్సిపి నాయకులు రంగాసాయి మున్సిపల్ టిపిఓ శ్రీలక్ష్మి శానిటేషన్ అధికారి శ్రీనివాసరావు, విశ్రాంతి ఉద్యోగులు సోమేశ్వరరావు సచివాలయ సిబ్బంది మున్సిపల్ అధికారు లు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యలమంచిలి రైల్వే స్టేషన్లో ట్రైన్లను పునరుద్ధించాలని వినతి



యలమంచిలి, ఆగస్టు 7, ప్రభాతవార్త

యలమంచిలి రైల్వే స్టేషన్లో రత్నాచల్, ప్రశాంతి సూపర్ ఫాస్ట్ ట్రైన్లకు హాల్టి ఇవ్వాలని, విజయవాడ నుండి విశాఖ వైపు వెళ్ళు పాసింజర్ ట్రైన్లను పునరుద్ధించాలని అనకాపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ నూకరాజు రైల్వే జోన్ సభ్యులు శర్మ వినతిపత్రం సమర్పించారు. సోమవారం యలమంచిలి పట్టణంలో గల రైల్వే స్టేషన్ రైల్వే జోన్ సభ్యులు శర్మ సందర్శించారు. అనంతరం రైల్వే స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా లీగల్ సెల్ కన్వీనర్ దూలి నూకరాజు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం రైల్వే ప్లాట్ఫారం మీద డిజిటల్ బోర్డులను ఏర్పాటు చేయాలని ఏ భోగి ఎక్కడికి వస్తుంది. తెలియక ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు నెలకొన్నాయని భోగి నెంబర్లను తెలిపే డిజిటల్ బోర్డులను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి సీనియర్ న్యాయవాది కొల్లూరు లక్ష్మీ నరసింహ, సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్ పట్నాయక్, సంతోష్, రామకృష్ణ న్యాయవాదులు పాల్గొన్నారు.

## 12న డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

నర్సీపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త

ఫిజర్ హెల్త్ కేర్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ వారి మొదటి ప్రయత్నంలోనే ఇంటర్మీడియేట్ ఎంపిసి లేదా బైపిసి గ్రూపులో 50 శాతం పైబడి మార్కులు, బిఎస్సీ డిగ్రీ మొదటి సంవత్సరంలో కెమిస్ట్రీ సబ్జెక్టుతో చదువుతున్న బాలికలు లేదా మహిళలు కొరకు ప్రభుత్వం నర్సీపట్నం డిగ్రీ కళాశాలలో ఈ నెల 12న జాబ్ మేళా నిర్వహిస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రాజు తెలిపారు. ఈ మేళాలో ఎంపికైన బాలికలు అనకాపల్లి జిల్లా పరవాడ మండలంలో పని చేయాల్సి ఉంటుందన్నారు. 18 నుండి 20సం.ల లోపు 2022/2023 ఇంటర్ ఎంపిసి లేదా బైపిసి బాలికలు మాత్రమే ఈ ఉద్యోగాలను అర్హులన్నారు. కావున అర్హత కలిగిన బాలికలు ఈ జాబేళాలో పాల్గనాలని కోరారు. మరెన్ని వివరాలకు 89191 82007, 9347055910 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

## త్వరలో నాతవరం మండలంలో వైసిపి ఖాళీ

### జనసేన పార్టీ నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ



నర్సీపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త

త్వరలో నాతవరం మండలంలో వైసిపి ఖాళీ అవుతుందని జనసేన పార్టీ మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ అన్నారు. నాతవరం వైసిపి నాయకులు శెట్టి నూకరాజు తమ పార్టీపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మీ పక్కన కూర్చునే వ్యక్తులు కూడా రాబోయే రోజుల్లో జనసేనలోకి రావడం ఖాయమన్నారు. నియోజకవర్గంలో వైసిపి బలహీనపడిందని, ఇప్పటికే నాతవరం మండలంలో వైసిపి పార్టీ కనుమరుగయ్యే పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. ప్రస్తుతం వైసిపిలో ఉన్న నాయకులు త్వరలో జనసేనలోకి చేరబోతున్నా రన్నారు. మండలానికి చెందిన చాలా మంది వైసిపి నాయకులు ఇప్పటికే తమకు టచ్లో ఉన్నారన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపికి డిపాజిట్లు కూడా గల్లంతు అవుతాయన్నారు.

## కొంబయగుండం అభివృద్ధి పనులు



యలమంచిలి, ఆగస్టు 7, ప్రభాతవార్త

పట్టణంలో గల కొంబయగుండం అభివృద్ధి పనులను గత పది రోజుల నుంచి మొదలుపెట్టారు. సోమవారం ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు అభివృద్ధి పనులను పరిశీలించడానికి వస్తున్నారన్న విషయం తెలుసుకున్న మున్సిపల్ అధికారులు చెరువు ప్రాంతంలో ఒకవైపు భవన నిర్మాణ సామాగ్రిని తొలగించే పనిలో నిమగ్నమైనారు. కొంతకాలంగా చెరువు సమీపంలోనే ఒకరు భవన నిర్మాణాన్ని చేపట్టారు ఆ భవన నిర్మాణం కావలసిన నిర్మాణ సామాగ్రిని చెరువు అనుకుని ఉన్న ప్రాంతంలో వేసుకుని నిర్మాణాన్ని చేపడుతున్నారు. ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు చెరువు అభివృద్ధి పనులను పరిశీలించడానికి వస్తున్నారన్న విషయం తెలియడంతో మున్సిపల్ అధికారులు హడావిడిగా ఆ భవన నిర్మాణ సామాగ్రిని తొలగించే పని చేపట్టారు. ముందుగానే అక్కడ ఆ ప్రాంతంలో భవన నిర్మాణ సామాగ్రి వేయకుండా అడ్డుకుని ఉంటే ఈరోజు ఇంత హడావిడి జరిగి ఉండేది కాదు కదా అని పలువురు మున్సిపల్ అధికారుల తీరును విమర్శిస్తున్నారు.

## శ్రీరామగిరి గ్రామంలో యుద్ధ ప్రాదిపదికన దోమల నివారణ చర్యలు



వి.ఆర్.పురం, ఆగస్టు 7, ప్రభాతవార్త

గోదావరి వరదలకు ముంపు గురైన శ్రీరామగిరి గ్రామంలో సోమవారం సర్పంచ్ పులి సంతోష్ కుమార్ పర్యవేక్షణలో గ్రామంలో పారిశుద్య పనులు నిర్వహించి, యుద్ధప్రాదిపది కన దోమల నివారణా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్తో పాటుగా వార్డ్ సభ్యులు గొంది దారయ్య, తోడం రాజు, పులి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## మహిళల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

### మాజీ జిల్లా టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కలి కళ్యాణి, జీకేవీధి మండల టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గుంటా బుజ్జిబాబు



గూడెంకొత్తవీధి, ఆగస్టు 7, ప్రభాతవార్త

మండలంలో చెరుకుంపాలెం గ్రామంలో పాడేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆదేశాలతో జీకేవీధి మండల టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గుంటా బుజ్జిబాబు ఆధ్వర్యంలో మహిళలతో మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కలి కళ్యాణి, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గుంటా బుజ్జిబాబు మాట్లాడుతూ గతంలో మహానేత ఎన్టీఆర్ హయాంలో మహిళలకు 33% రిజర్వేషన్లు మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని చంద్రబాబు నాయుడు హయాంలో మహిళలు ఆర్థికంగా స్థిరపడేందుకు డ్వాక్రా సంఘాల ఏర్పాటు చేసి మహిళల కొరకు ప్రత్యేకంగా ప్రతి మండల కేంద్రంలో వెలుగు కేంద్రాలు ఏర్పాటు చేశారని ఇప్పుడు మహిళలు మరింత బలపడి ఆర్థికంగా ఎదిగేందుకు మహాసక్తి కార్యక్రమం రూపొందించారని మహిళా సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని అభివృద్ధి సంక్షేమం అమలు చేయడం ఒక్క చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా టిడిపి కార్యదర్శి ముక్కలి మహేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టు ప్రభుత్వ జూనియర్ కాలేజీని తనిఖీ చేసిన డిఈఓ



ముంచంగిపుట్టు, ఆగస్టు 7, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు ప్రభుత్వ జూనియర్ కాలేజీని అల్లూరి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి(డి.ఈ.ఓ) అప్పలరాము సోమవారం తనిఖీ చేశారు. కళాశాలలో నాడు-నేడు పనుల్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా బాలికల మరుగుదొడ్లని త్వరితగతిన పూర్తిచేయాలని, బాలికల మరుగుదొడ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన ఆదేశించారు. ఆనంతరం కళాశాలకు వచ్చిన డ్యూయల్ డెస్కు, గ్రానైట్లను పరిశీలించారు. అనంతరం ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థుల పరిజ్ఞానాన్ని పరిశీలించారు. విద్యార్థులకు పలుప్రశ్నలని వేసి సమాధానాలని రాబట్టారు. ఆంగ్లంలో పిల్లలకు ప్రశ్నలని సంధించి, కాసేపు బోధించారు. ఏమైనా సందేహాలుంటే తనను సంప్రదించాలని అవసరమైతే తాను వచ్చి భోదిస్తానని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. సైన్స్ విద్యార్థులకు ఏం లక్ష్యం నిర్దేశించుకున్నారో అడిగి తెలుసుకుని అభినందించారు. విద్యార్థుల నోట్ పుస్తకాలని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రావణ్ కుమార్, అధ్యాపకులు వేణుగోపాల్ రావు, దామోదరం, లక్ష్మణకుమార్, కోటిబాబు, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలలో పౌష్టికాహార కిట్ల పంపిణీ

### పాల్గొన్న దారెలా సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామీ



ముంచంగిపుట్టు, ఆగస్టు 7, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం దారెల గ్రామపంచాయితీ పరిధిలో ఉన్న గర్భిణులకు పౌష్టిక ఆహార కిట్లను సర్పంచ్ పాండు రంగ స్వామీ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గర్భిణీ పౌష్టిహారం తిన్నపుడే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా పుడతారని తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండగలరని అలాగే అపెడమిక్ సీజన్ కావడం వల్ల ప్రజారోగ్యం కోసం అప్రమత్తంగా ఉండాలని పలు ఆరోగ్య సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ అంగన్వాడీ కార్యకర్తలు, సచివాల ఇంజనీరింగ్ అసిస్టెంట్ గిరీష్, మహిళా పోలీస్ సుమలత, గర్భిణీలు, బాలింతలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాలు వారోత్సవాలు



ముంచంగిపుట్టు, ఆగస్టు 7, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం ఐసిడిఎస్ ప్రాజెక్ట్, వనగుమ్మ సెక్టర్ వనగుమ్మ గ్రామం అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్, ఎస్.రాజేశ్వరి అంగన్వాడీ కార్యకర్త, ఎం. సూరమ్మ ఆధ్వర్యంలో తల్లిపాలు వారోత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి సూపర్వైజర్ రాజేశ్వరి మాట్లాడుతూ తల్లిపాల కోసం వివరించారు. ఈ కార్యక్రమానికి బాలింతలు, గర్భిణులు, సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్, శిరీష, మహిళా పోలీస్, సౌందర్య, పంచాయితీ సెక్రటరీ, ధనుంజయ్, ఇంజనీర్ అసిస్టెంట్ పురుషోత్తం, గ్రామ పెద్దలు, కే.శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## అనాథలకు, యాచకులకు, నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమం


### సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధి మల్లేష్



నర్సీపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త

హెల్పింగ్ హ్యాండ్స్, అల్లూరి యువ గిరిజన సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమం విజయవంతమైంది. ప్రతి నెల మొదటి ఆదివారం అనాథలకు, యాచకులకు, నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమం చేయడానికి నిర్ణయించారు. ఈ మేరకు ఆదివారం ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సీపట్నం అబీద్ సెంటర్ నుంచి పెదబొడ్డేపల్లి వరకు రోడ్డుపై కనిపించిన ప్రతి జనాథకు, యాచకులకు, నిరాశ్రయులకు అన్నదానం చేసి వారి ఒక్కపూట వారి ఆకలిని తీర్చారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు, అల్లూరి యువ గిరిజన సేవా సంఘం అధ్యక్షులు టి. మల్లేష్ మాట్లాడుతూ ప్రతి నెల మొదటి ఆదివారం ఈ అన్నదాన కార్యక్రమం చేయాలని నిర్ణయించామన్నారు. దీనికి తగ్గట్టుగానే దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ఆనందంగా ఉందన్నారు. సుమారు 70 మంది వరకు ఈ రోజు రుచికరమైన భోజనం అందించి నిరుపేదల కళ్లల్లో ఆనందం చూశామని, ఇందుకు ముఖ్య కారకులైన దాతలు ప్రతీ ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ప్రతీ నెలా మొదటి ఆదివారం ఈ కార్యక్రమం కొనసాగుతుందని దాతల సహకారం ఎప్పుడూ తమకు అందించాలని ఈ సందర్భంగా మల్లేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని ఇంత విజయవంతం చేసిన టీమ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు పి.సన్యాసిరావు, పి.చిట్టియ్య, బి.సింహాచలం, సురేష్ కుమార్, గోపి, సత్యనారాయణ, బుజ్జిబాబు, రాజ్ కిరణ్, సన్నీ, యువరాజ్, లక్ష్మణ్ మాస్టార్, దావీదు, అశోక్, రాజు, శ్రీను, కామేష్, శివ, ఈశ్వర్, ఇమ్మానుయేల్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి వార్డులకు నామినేషన్ స్వీకరణ



నక్కపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త

మండలంలోని రెండు గ్రామ పంచాయితీల వార్డులకు ఉప ఎన్నిక జరగనున్నాయని, వాటికి సంబంధించి నోటిఫికేషన్ను ఎన్నికల కమిషన్ విడుదల చేసిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, ఏవో దెందుకూరు సీతారామరాజులు సోమవారం సంయుక్తంగా స్థానిక విలేకరులకు తెలిపారు. మండలంలోని రేబాక పంచాయతీ పరిధిలో మూడో వార్డుకు, చిన్న దొడ్డి గళ్ళు పంచాయతీ పరిధిలో ఒకటో వార్డుకు ఈ ఉప ఎన్నికలు జరగనున్నాయని అందుకు సంబంధించి ఈ నెల 8వ తేదీ నుంచి పదో తేదీ వరకు పోటీ చేసే అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరించనున్నామని తెలిపారు. అభ్యర్థుల నామినేషన్లను 11వ తేదీ ఉదయం 8గం.ల నుంచి 12వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్లపై అభ్యంతరాలు ఏమైనా ఉంటే స్వీకరించిన జరుగుతుందని, 13వ తేదీన అభ్యంతరం తెలిపిన వాటికి పరిష్కారం ద్వారా వివరాలు తెలియజేయడం జరుగుతుందని చెప్పారు. 14న నామినేషన్లు ఉపసంహరణ ఉంటుందని అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థులు వివరాలను అదే రోజు సాయంత్రం మూడు గంటలకు తెలియజేయడం జరుగుతుందని వారు చెప్పారు. అవసరం ఉన్న చోట పోలింగ్ ను నిర్వహిస్తామని 19వ తేదీ ఉదయం 7గం.ల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎన్నికలు నిర్వహిస్తామని, అదే రోజు రెండు గంటలకు ఓట్ల లెక్కింపు ఫలితాలు ప్రకటిస్తామని ఎండిఓ శ్రీనివాసరావు చెప్పారు. మండల పరిషత్ ప్రత్యేక అధికారి త్రినాధరావు సారధ్యంలో నిర్వహించే ఈ వార్డుల ఉప ఎన్నిక సక్రమంగా నిర్వహించేందుకు రాజకీయాలు సహకరించాలని కోరారు. వీరితోపాటు పంచాయితీ కార్యదర్శి పివిపి రాజశేఖర్ ఉన్నారు.

# చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం



## జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విజయనగరం, ఆగస్టు 7 ప్రభాతవార్త

చేనేత కార్మికులకు అన్ని విధాలా అండగా నిలిచిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కొనియాడారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని సోమవారం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్వజన ఆసుపత్రి జంక్షన్ నుంచి కలెక్టరేట్ వరకు హేండలూమ్ వాక్ నిర్వహించారు. కలెక్టరేట్ ఆడిటోరియం వద్ద చేనే వస్త్ర ప్రదర్శన శాలను జడ్పీ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సర్వజన ఆసుపత్రి జంక్షన నుంచి కలెక్టరేట్ వరకు హేండలూమ్ వాక్ నిర్వహించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో వద్ద చేనేత వస్త్ర ప్రదర్శనశాలను జడ్పీ చైర్మన్ ప్రారంభించారు.జిల్లా అధికారులు, సిబ్బంది చేనేత వస్త్రాలను ధరించారు. చేనేత వస్త్రాల ప్రాశస్త్యాన్ని పాఠశాల్లో విద్యార్థులకు వివరించారు.పలువురు నేత కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తన సుదీర్ఘ పాదయాత్రలో చేనేత కార్మికుల కష్టాలను తెలుసకుని అధికారంలోకి వచ్చిన వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేశారని చెప్పారు. గత ప్రభుత్వాలు పట్టించుకోని, నేత కార్మికులను ఎన్నో పథకాలతో ఆదుకున్నారన్నారు. దీనిలో భాగంగా వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం కింద ప్రతీ యేటా రూ.24 వేలు చొప్పున జిల్లాలోని 3,595 మందికి చెల్లించడం జరిగిందన్నారు. అలాగే ముద్ర పథకం కింద రూ. యాభై వేలు నుంచి ఐదు లక్షలు వరకు రుణాలను, సొసైటీకలు డీసీసీబీ ద్వారా రునాలను ఇప్పించడం జరుగుతోందన్నారు. ముఖ్యంగా నేత వృత్తిదారులకు యాభై ఏళ్లు నిండిన చాలు పింఛన్ మంజూరు చేస్తున్నామని చెప్పారు. ఈ విధంగా జిల్లాలో 3,165 మంవది నేతన్నలు చేనేత పింఛన్ పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి కలెక్టర్ కె.మయూరి అశోక్, ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కలి నాయుడుబాబు, డిఆర్ఒ ఎం.గణపతిరావు, చేనేత జౌళిశాఖ డెవలప్‌మెంటు ఆఫీసర్ బి.వసంతసాయి, సిబ్బంది, వివిధ చేనేత సొసైటీలు, నేత కార్మికులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి

## మాజీ కేంద్రమంత్రి వైరిచర్ల కిశోర్‌దేవ్



కురుపాం, ఆగస్టు 7 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనను విజయవంతం చేయాలని మాజీ కేంద్రమంత్రి తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు వైరుచర్ల కిశోర్‌చంద్రసూర్యనారాయణదేవ్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోగల చినమేరంగిలో శత్రుచర్ల కోటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఈ నెల 9వతేదీన తోటపల్లి ప్రాజెక్టు పరిశీలనకు వస్తున్నారని రైతులతో ప్రత్యేక సమావేశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు రైతులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు. రానున్న పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు. చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. కురుపాంలో నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకుల్లో ఎటువంటి విబేదాలు లేవని అందరం కలిసికట్టుగా పనిచేస్తున్నామని రానున్న ఎన్నికల్లో కురుపాం నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని ఆయన కోరారు. మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు మాట్లాడుతూ చంద్రబాబు పర్యటనలో భాగంగా తోటపల్లి ప్రాజెక్టు ఆవరణలో రైతులతో ప్రత్యేక సమావేశం జరుగుతుందని ఆ సమావేశానికి పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ తోటపల్లి ప్రాజెక్టు పనులకు చంద్రబాబు శంకుస్థాపన చేశారని ప్రాజెక్టు పనులు యుద్ధ ప్రాతిపదికన జరిగేటట్లు చర్యలు తీసుకున్నారని ప్రాజెక్టు ప్రారంభించారని ఆమె అన్నారు. అదనపు ఆయకట్టు పంట భూములకు సాగునీరు అందించడానికి నిధులు మంజూరయ్యాయని నాలుగు సంవత్సరాల కాలంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క పని కూడా చేయలేదన్నారు. ప్రజావ్యతిరేక విధానాలు చేపడుతున్న వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుతా వ్వని రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కురుపాం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి టి.జగదీశ్వరి నియోజవర్గ పరిశీకులు ఆరరేటి మహేష్, కురుపాం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం తోటపల్లి రిజర్వాయర్, సభవేదికను పరిశీలించారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



గరుగుబిల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాదికారి డాక్టర్ బి.జగన్నాథరావు సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని, గరుగుబిల్లి, రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్షించారు. సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబందించి తగు సూచనలు సలహాలు అందజేశారు. అదేవిధంగా ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జ్వరలక్షణాలతో ఎవరు వచ్చిన వెంటనే పరీక్షలు జరిపి తగు చికిత్స ఇవ్వాలని, దోమల నివారణ చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ నెల 10న జరగబోయే డీవార్మింగ్‌డేకు ముందుస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఈ నెల 7 నుంచి 12 వరకు జరగబోయే మిషన్ ఇంద్ర దనుష్ కార్యక్రమానికి టీకా కోసం సర్వేలో గుర్తించిన పిల్లలు, గర్భిణీలను యవిన్‌లో అప్లోడ్ పూర్తి చేయాలన్నారు. రక్తహీనత గుర్తించిన విద్యార్థులకు ప్రతిరోజు ఐరన్ పోలిక్ ట్యాబ్లెట్లను వేయించాలన్నారు. పిల్లలకు వేసిన ఐరన్, విటమిన్ ఎ ద్రావణాలు నమోదు, నవజాత శిశువులుల గృహ సందర్శన ఆరోగ్య పరిశీలన వివరాలు మొదలగు వాటిని ఈ -ఆశా యాప్‌లో విధిగా నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో గరుగుబిల్లి, రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ పి.ఎ.ప్రియాంక, డాక్టర్ కర్రి అరుణకుమారి, డాక్టర్ కె.కె.సాగర్ వర్మ, హెల్త విజిటర్ చింతాడ ఉదయ్‌కుమారి, ఎంఇఒ నాగిరెడ్డి నాగభూషణరావు, ఇఒపిఆర్‌డి ఎల్.గోపాలరావు, అంగన్వాడీ వర్కర్లు పి.కృష్ణ వేణి, ఆర్.పద్మ, ఎం.స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం

## ఎంఎల్‌ఎ బడ్డుకొండ, ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు

## బుచ్చన్నపేటలో ఘనంగా 'గడప గడపకు....'

నెల్లిమర్ల, ఆగస్టు 7 ప్రభాతవార్త :



గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తమ వైసిపి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని ఎంఎల్‌ఎ బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని బొప్పడాం పంచాయితీ మదుర గ్రామం బుచ్చన్నపేట నుంచి పినతరిమి గ్రామానికి 83 లక్షల రూపాయిలతో నిర్మించిన తారు రోడ్డు కు ఎంఎల్‌ఎ బడ్డుకొండ అప్పలనాయుడు ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి మరో అతిధిగా హాజరైన ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) రిబ్బన్ కత్తిరించి రోడ్డుకు ప్రారంభోత్సవంచేశారు. అనంతరం బొప్పడాం సర్పంచ్ అంబళ్ల కిరణ్‌కుమార్, ఎంపీటీసీ బొంతు పురుషోత్తం నాయుడు ల ఆధ్వర్యంలో బుచ్చన్నపేట, పినతరిమి గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది .ఈ కార్యక్రమాల్లో భాగంగా ఎంఎల్‌ఎ బడ్డుకొండ, ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు తదితరులు ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడారు. వారి సమస్యలనుతెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వం నుంచి ఆయా కుటుంబాలకు మంజూరైన సంక్షేమ పథకాలు, ఆర్థిక చెల్లింపుల గురించి సమగ్రంగా వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్మోహనరెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి లక్షలాది రూపాయిల లబ్ధిచేకూరిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ సిఎంగా జగన్మోహనరెడ్డిని గెలిపిస్తే మరిన్ని సంక్షేమ పథకాలు అమలు అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ,సారికి వైకుంఠంనాయుడు,రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ అంబళ్ల కిరణ్‌కుమార్, ఎంపీటీసీ బొంతు పురుషోత్తంనాయుడు, వైసిపి నాయకులు పంచాది శ్రీరాములునాయుడు,పైడి అప్పన్న, కంది శ్రీనివాసరావు, రేవళ్ల శ్రీనివాసరావు, రెడ్డి సత్యనారాయణ ,ఎంపీడీఓ జి.గిరిబాల, తహసీల్దార్ దాడిశెట్టి శైలజ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిడ్డకు తల్లిపాలు అమృతం లాంటివి : సిడిపిఒ



సాలూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త

సాలూరు పట్టణ శివాలయం వీధిలో అర్బన్ సీడిపిఒ బి.సత్యవతి ఆధ్వర్యంలో తల్లిపాలు వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు భారీ ర్యాలీ చేపట్టి మహిళలకు అవగాహన కల్పించారు. సీడిపిఒ సత్యవతి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు తాగిస్తే అమృతంలా పని చేసే వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తుందన్నారు. అంతేకాకుండా బిడ్డ శరీర ఎదుగుదలకు, కాల్షియం, కోలస్ట్రాల్, విటమిన్ వంటివి లబిస్తాయని తెలిపారు. అంతేకాకుండా తల్లులకు బ్రెస్ట్‌క్యాన్సర్ వంటివి రావని బిడ్డ కూడా చురుకుగా ఉంటుందని పలు విషయాలపై అవగాన చేశారు. సీడిపిఒ మంగతయారు, అధ్యక్షురాలు బలగ రాధ, సూపర్‌వైజర్లు, అంగన్వాడీ టీచర్స్ బాలింతలు పాల్గొన్నారు.

# వీరిద్దరితోనే కోళ్ల భవిష్యత్ గ్యారంటీ

శృంగవరపుకోట, ఆగస్టు 7 ప్రభాతవార్త



టీడీపీ పార్ట జాతీయ ప్రదాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు, విశాఖ టీడీపీ పార్టీ పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీం భరత్‌ల ఆశీస్సులపైనే ఎస్.కోట నియోజవర్గ టీడీపీ పార్టీ ఇన్‌చార్జి కోళ్ళ లలతకుమారి భవిష్యత్‌కు గ్యారంటీ ఉననట్లు తెలుస్తోది. వీరిద్దరు మద్దతుతో రానున్న ఎన్నికల్లో ఎస్‌కోట నియోజకవర్గ నుంచి కోళ్ళకు మళ్ళీ ఎమ్మెల్యే టిక్కెట్టు దక్కేఅవకాశం స్పష్టంగా కనిపిస్తున్నాయి. అయితే ఒక విధంగా కోళ్ళకు లోకేష్‌బాబు ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయనడంలో ఎటువంటి సందేహం లేదు. ఎందుకంటే గత టీడీపీ ప్రభుత్వంలో లోకేష్‌బాబు ఐటీ మంత్రిగా ఉన్నప్పుడు ఎస్.కోట ఎమ్మెల్యేగా కోళ్ల ఉన్నారు. ఇక ఎస్.కోట నియోజకవర్గంలో లోకేష్‌బాబు ఎప్పుడు పర్యటించినా ఎస్.కోట నియోజకవర్గంలో కోళ్ళ చేసిన అభివృద్ధిని చూసి లోకేష్ బాబు పలుమార్లు అనేక కార్యక్రమంలో కోళ్ళను ప్రశంసిచేవారని తెలుస్తుంది. అంతేకాకుండా నియోజకవర్గ అభివృద్ధికి కావాల్సిన నిధులను కోళ్ళ వినతుల మేరకు లోకేష్‌బాబు కూడా వెంటనే స్పందించి నిధులు మంజూరు చేసిన సంఘటనలు కూడా లేకపోలేదు. కోళ్ళ పార్టీ బలోపేతానికి కృషి చేస్తుండటం పార్టీ నాయకులు, కార్యకర్తలలో కొత్త ఉత్సాహాన్ని నింపడంలో ముందుకు సాగుతున్నట్టు తెలుస్తుంది. ఏదిఏమైనా ఇటు లోకేష్‌బాబు అటు శ్రీభరత్‌ల ఆశీస్సులు పైనే కోళ్ళ భవిష్యత్‌కుగ్యారంటీ ఉంటుందనడంలో ఎటువంటి సందేహం లేదు. మరి వేచి చూడాల్సిందే.

# ఎం.లింగాలవలస గ్రామం పారిశుద్ధ్యం అధ్వాన్నం



దత్తరాజేరు, ఆగస్టు 7 ప్రభాతవార్త

మండలంలోని ఎం.లింగాలవలస గ్రామంలో గత నెల రోజుల నుంచి పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడంతో గ్రామం కంపుకొడుతుందని, అదే గ్రామానికి చెందిన మోహన్ అధికారికి సోమవారం స్పందనలో ఫిర్యాదు చేశారు. ఇప్పుడు వర్షకాలం సీజనల్ వ్యాధులు అక్కడక్కడ ప్రజలు మంచాన పడి ఉన్నారని మొన్ననే గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి మలరియా టైఫాయిడ్ వంటి జ్వరాలు, ఐదుగురికి నీలి విరోచనాలు ఉనాన్యని డాక్టర్లు నిర్ధారించారు. వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఇటువంటివనీన కూడా పారిశుద్ధ్య చేపట్టుకోవడంతో ప్రజలు మంచాన బారిన పడాల్సిన పరిస్థితి నెలకొంటుందన్నారు. కనీసం వీధిలైట్లు కూడా వేయడం లేదని ఏమైనా అడిగితే ఇంటి పన్ను కడితే గాని ఊర్లో ఏ పని చేయమని పంచాయతీ కార్యదర్శి అంటున్నారని ఎంపిడిఒకి ఫిర్యాదు చేశారు. ఎన్నిసార్లు అధికారులకు తెలియజేసిన పట్టించుకోవడంలేదని అందుకే మీ వద్దకు వచ్చానని కాబట్టి మా గ్రామానికి పారిశుద్ధ్య పనులు వీధిలైట్లు వేయించాలని కోరుతున్నారు.

# నాసాలో సత్తా చాటిన పార్వతీపురం జిల్లా శ్రీచైతన్య విద్యార్థులు

పార్వతీపురం, ఆగస్టు 7 ప్రభాతవార్త



ప్రగతికి మారుపేరు, సస్యశ్యామలమైన పార్వతీపురం మన్యం జిల్లాలో గల శ్రీ చైతన్య పాఠశాలలో నాసా సెటిలె మ్రంట్ అవార్డులు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. గత ఏడాది జాతీయ స్థాయిలో పాఠశాలలో నిర్వహించిన స్పేస్ హోటల్ స్పేస్ కాలనీ, స్పేస్ మైనింగ్ ప్రాజెక్టులలో 24 మంది విద్యార్థులపై మూడు ప్రాజెక్టులు చేయగా అందులో 8 మంది విద్యార్థులు చేసిన ప్రాజెక్టులు జాతీయ స్థాయిలో పార్వతీపురం మన్యం జిల్లా శ్రీ చైతన్య పాఠశాల ప్రథమ బహుమతి గెలుచుకుంది. ఈ నాసా కాంటెస్టులో గెలుపొందిన విద్యార్థులకు ఉత్తరాంధ్ర ఎగ్జిక్యూటివ్ ఎజిఎం ఎం.వి సురేష్‌బాబు, రీజనల్ ఇన్‌చార్జి శ్రీనివాసరావు, కో ఆర్డినేటర్ బాలరాజు, స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ బి.జగదీష్, పాఠశాల డిఎస్సీ సుదర్శన సి.బ్యాచ్ ఇన్‌చార్జి ఎం.రవికుమార్, నాసాఇన్‌చార్జి టి. రామకృష్ణ, ప్రమైరీ ఇన్‌చార్జి సంధ్యా, ప్రీప్రైమరీ లత బహుమతులను అందజేశారు. ఈ ఆద్భుత ఘనవిజయాన్ని పురస్కరించుకుని ప్రిన్సిపాల్ బి.జగదీష్ మాట్లాడుతూ వై.కిరణ్, మోసే మహరాజ్, దౌవిక్సాం, పి.వర్ధన్, టి.దణేష్, వై.హర్షిత, ఆర్.చిన్నకృష్ణ, పి.ఓంకారేశ్వర విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో చేసిన ప్రాజెక్టు జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి గెలుపొంది పార్వతీపురం మన్య జిల్లా శ్రీచైతన్యపాఠశాల కీర్తిని విశ్వవ్యాప్తంగా చేసినందుకు ఆనందంగా ఉందని, విద్యార్థులు శాస్త్రీ దృక్పతాన్ని అలవరుచుకుని, దేశానికి కీర్తి ప్రతిష్టలు సాధించగలిగే వ్యక్తులుగా ఎదగాని అభిలాషించారు.

# అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత



పాచిపెంట, ఆగస్టు 7 ప్రభాతవార్త

అక్రమంగా తరలిస్తున్న 13 కిలోలు గంజాయి పట్టుకున్నట్లు పాచిపెంట ఎస్.ఐ పక్రుద్దీన్ తెలిపారు. సోమవారం నాడు పాచిపెంట పరిధిలోని కోనవలస చెక్‌పోస్టు వద్ద ఇద్దరు వ్యక్తులు ఒడిసా నుంచి జైపూర్ రాష్ట్రంలో గంజాయి అక్రమంగా తరలిస్తూ పట్టుబడ్డారు. బత్తిన చందు అనబడే మొదటివ్యక్తి తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లావాసి కాగా రెండవ వ్యక్తి తుమ్మ నాగరాజు ఇతడు తెలంగాణ రాష్ట్రంలోని మంచిర్యాల జిల్లావాసి.జైపూర్ నుంచి విశాఖపట్నం వరకు రోడ్డు మార్గంలో సాధారణ ప్రయాణీకులల్లాగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించి విశాఖపట్నం నుంచి రైలు మార్గం ద్వారా హైదరాబాద్ చేరుకుని ఉస్మానియా యూనివర్సిటీ తార్నాక ప్రాంతంలో వీరు గంజాయి అమ్మడానికి అలవాటు పడ్డారని ఆయన తెలిపారు. ఇద్దరు యువకులను అరెస్టు చేసి తహశీల్దార్ ఎం.రాజశేఖర్ సమక్షంలో మూడు ప్యాకెట్లు గంజాయి 13 కిలోలు ఉన్నట్లు తెలిపారు. కేజీ ఒక్క ఇంటికి మూడు వేల రూపాయలు చొప్పున సుమారు 40000 రూపాయలు వచ్చిందని కేజి పది వేలకు అమ్మటం ద్వారా అక్రమ సంపాదనలో ఆసిక్త కనబరిచి బంగారు జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆయన అన్నారు. సాలూరు రూరల్ సి.ఐ ధనుంజయరావు కేసు దర్యాప్తు చేస్తన్నట్లు ఎస్.ఐ తెలిపారు.

# గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్టు

గజపతినగరం, ఆగస్టు 7 ప్రభాతవార్త



మండలలో కైలాం జంక్షన్‌లో గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ లెంక అప్పలనాయుడు సోమవారం తెలిపారు. సోమవారం సాయంత్రం స్థానిక పోలీస్‌స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఒడిసా రాష్ట్రం కోరాపుట్ జిల్లా పంగిపుట్ గ్రామానికి చెందిన జయరాం జోడా పది కిలోల గంజాయిని విజయనగరం తరలించేందుకు సిద్ధపడుతున్నాడు. ముందుస్తు సమాచారంతో అప్రమత్తమైన ఆంధ్ర ఎస్.ఐ సిద్ధార్ధ కుమార్ తన సిబ్బందితో చాకచక్యంగా దాడి చేసి కైలాం జంక్షన్లో జయరాం కోడను పట్టుకున్నారు. అతని వద్ద ఉన్న గంజాయిని విజయనగరం విక్రయించేందుకు కైలాం జంక్షన్ ఆటో కోసం నిరీక్షిస్తున్న సమయంలో పట్టుకుని అరెస్టు చేశామన్నారు. ఈ దాడిలో ఆంధ్ర ఎస్.ఐ సిద్ధార్థకుమార్ పాల్గొన్నారు.

# యువత శారీరక, మానసిక ఆరోగ్య స్థితి అదుపుతో భవిష్యత్



గుర్ల, ఆగస్టు 7 ప్రభాతవార్త

యువత, శారీరక, మానసిక ఆరోగ్య స్థితి అదుపులో పెట్టుకోవడం ద్వారా భవిష్యత్‌కు ఒగారు బాటగా వేసుకోగలుగుతారని ప్రజాపిత బ్రహ్మకుమారీస్ గౌరి, మాదురిలు తెలిపారు. సోమవారం స్థానిక జూనియర్ కళాశాలలో వై 20 సిరీస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ ఎస్.రామకృష్ణ మాట్లాడుతూ భారత దేశంలో యువతీ, యువకులు అత్యధికంగా ఉన్నారని సామాజిక స్పృహతో సత్ప్రవర్తనతో ఉండి దేశ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశానుసారం యూత్ మిషన్ మినిస్ట్రీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన బ్రహ్మకుమారి సిస్టర్స్ మాట్లాడుతూ మనసుకి మంచి ఆలోచనలే ఆహారం అని సూచించారు. మెడిటేషన్ ద్వారా మాత్రమే మనసును ఆరోగ్యంగా ఉంచుకుని తద్వారా మంచి ఆలోచనలతో పాజిటివ్ దృక్పథంతో ముందుకువ వెళ్లగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు కళాశాల ఎన్ఎస్ఎస్ పి.ఒ టి.ప్రసాద్ వలంటీర్లు పాల్గొన్నారు.

# నేటి నుంచి వార్డు సభ్యులు ఎన్నికకు నామినేషన్లు స్వీకరణ

తెర్లాం, ఆగస్టు 7 ప్రభాతవార్త

గతంలో మరణించిన పంచాయతీ వార్డు సభ్యులు స్థానంలో మళ్ళీ కొత్తగా వార్డు సభ్యులు ఎన్నుకునేందుకు నేటి నుంచి నామినేషన్ల స్వీకరిస్తున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగు పంచాయతీలలో వివిధ కారణాల రీత్యా మరణించిన వారి స్థానంలో మళ్ళీ కొత్తగా ఎంపిక కోసం ఎన్నికల సంఘం ఆదేశానుసారం నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 7 ప్రభాతవార్త

ఈ నెల 9వ తేదీన మండల కేంద్రమైన ఎల్విన్‌పేట క్రికెట్ మైదానంలో జరగనున్న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఏపీ గిరిజన సంఘం అధ్యక్షుడు మండంగి రమణ కోరారు. ఈ దినోత్సవ కార్యక్రమంలో రాజకీయ పార్టీలు కతీతంగా గిరిజన ప్రతినిధులు, ఉద్యోగులు, కార్మికులు, కర్షకులు, గిరిజన మహిళా సంఘాలు పాల్గొని ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని రమణ కోరారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

# కీర్తి రెడ్డికి డాక్టరేట్



గరివిడి, ఆగస్టు 7 ప్రభాతవార్త

గరివిడికి చెందిన కె.కీర్తిరెడ్డికి ఫార్మసిలో డాక్టరేట్ లబించింది. జంగారెడ్డి గూడెం నోవా కాలేజిలో ఆరేళ్ళు డాక్టర్ ఆఫ్ ఫార్మసీ కోర్సు పూర్తి చేసిన కీర్తిరెడ్డికి కళాశాలలో నిర్వహించిన పట్టాల పంపిణీ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అనిల్‌కుమార్ కీర్తి రెడ్డికి డాక్టరేట పట్టాను బహూకరించారు. కీర్తి రెడ్డి తండ్రి స్థానిక పశుపరిశోధనా కేంద్రంలో చిరు ఉద్యోగిగా పని చేస్తున్నారు. కీర్తిరెడ్డికి డాక్టరేట్ లభించడం పట్ల పశుపరిశోధనా కేంద్ర అధికారులు, పశువైద్యా కళాశాల బోదకులు స్థానిక పుర ప్రముఖులు ప్రసంశలు అందించారు. అభ్యసించిన విద్యతో నిరంతరం ప్రజాసేవకి అంకిత మవుతానని ఆమె పేర్కొన్నారు.

# విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో పూరి ఇల్లు ఆహుతి



మెంటాడ, ఆగస్టు 7 ప్రభాతవార్త

మెంటాడ గ్రామంలో ఎగువీధి పాలరి పరశురాం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో పూరి ఇల్లు అగ్నికి ఆహుతైంది. ఎవరూ లేని సమయంలో సుమారు తొమ్మిది గంటల ప్రాతంలో ఈ అగ్ని ప్రమాదం జరిగిందని ఎటువంటి ప్రాణాపాయం జరగలేదని తినడానికి దాచుకున్న దాన్యం బియ్యం యాభై వేల బంగారం కాలి పోయాయని కట్టుకున్న బట్టల తప్ప అన్ని అగ్నికి ఆహుతయ్యాయన్నారు. ప్రభుత్వం అన్ని రకాల ఆదుకోవాలని కుటుంబ సభ్యులు వేడుకున్నారు.

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ : పలువురికి గాయాలు

మక్కువ, ఆగస్టు 7 ప్రభాతవార్త



మక్కువ నుంచి బొబ్బిలి వెళ్లే రహదారిలో కన్నంపేట రైస్‌మిల్ సమీపంలో రెండు వాహనాలు ఢీ కొని ఇరువురు గాయాలయ్యాయి. సోమవారం మక్కువ గ్రామానికి చెందిన తంగుడు గోవిందు చిల్లర సామాన్లు కోసం బొబ్బిలి వెళ్ళి తిరిగి మక్కువ వస్తుండగా ఈ ఘటన జరిగింది. మక్కువ నుంచి బొబ్బిలి వెళుతున్న ఓ వ్యక్తి ఎదురుగా వచ్చి ఢీ కొనడటంతో ఇరువురికి గాయాలు అయ్యాయి. బొబ్బిలికి చెందిన వ్యక్తికి తలపై గాయం తలుగుగా మక్కువ గ్రామానికి చెందిన వ్యక్తి గోవిందుకు కాలుకు గాయాలయ్యాయి. ఇరువురిని ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు పోలీసులు దర్యాప్తులోతేలాల్సి ఉంది. ప్రమాదం జరిగిన ప్రాంతం బొబ్బిలి మండలానికి చెందినది మక్కువ మండలానికి చెందినదా అన్న వషయం తెలియాల్సి ఉంది.

# వ్యవసాయ ప్రయోగ పరీక్షలపై అవగాహన ఉండాలి



## విజయనగరం ఎడిఎ హరికృష్ణ

నెల్లిమర్ల, ఆగస్టు 7 ప్రభాతవార్త

విత్తనాలు, ఎరువుల నాణ్యత ప్రయోగ పరీక్షల గురించి ప్రతి ఒక్కరికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని విజయనగరం వ్యవసాయ సహాయ సంచాలకుడు వి.హరికృష్ణ సూచించారు. స్థానిక వైఎస్ఆర్ వ్యవసాయ ప్రయోగశాల లో విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని పలువురు వ్యవసాయాధికారులకు, వ్యవసాయ విస్తరణాధికారులకు ఆరు రోజుల పాటు జరుగనున్న శిక్షణా కార్యక్రమం సోమవారం ప్రారంభమయింది.ఈ సందర్భంగా ఎడి హరికృష్ణ మాట్లాడుతూ విత్తన మొలక శాతం,తేమశాతం, నాణ్యత తదితర పరీక్షలను సమగ్రంగా తెలుసుకోవాలని అన్నారు. ఖచ్చిత నమూనాలు తీసుకోవడం ద్వారా వాస్తవ ఫలితాలను తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు పి.శ్రీలక్ష్మి, పి.ప్రసాదరావు,ఎం.సూరినాయుడు,పి.లలిత,బి.పద్మావతి,ఎఇఒలు పాల్గొన్నారు

# నగర పంచాయితీ అభివృద్ధికి చర్యలు

## చైర్‌పర్సన్ బంగారు సరోజిని



నెల్లిమర్ల, ఆగస్టు 7 ప్రభాతవార్త

నగర పంచాయితీలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు నగర పంచాయితీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని అన్నారు. నగర పంచాయితీలోని 2,3,4.7,9 వార్డుల్లో సిసి రోడ్లు, సిసి కాల్వలు నిర్మాణాలకు సోమవారం చైర్‌పర్సన్ బంగారు సరోజినితో పాటు వైసిపి నగర పంచాయితీ కమిటి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, వైస్ చైర్మన్ కారుకొండ వెంకట కృష్ణారావు తదితరులు భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సరోజిని మాట్లాడుతూ నగర పంచాయితీలో చాలా ప్రాంతాలు వెనుక బడి ఉన్నాయని, త్వరలో వాటి మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు మైపాడ ప్రసాదరావు, మొయిద శ్రీనివాసరావు, పైల భారతి,బూర సుజాత, రాష్ట్ర ఆర్అండ్ బి కార్పొరేషన్ డైరెక్టర్ నౌపడ శ్రీనివాసరావు పార్టీ నాయకులు బూర సత్తిబాబు, మైపాడ మహేశ్వరి, జెసిఎస్ కన్వీనర్ మజ్జి గణేష్, పాండ్రంకి సత్యనారాయణ, బంగారు శంకరరావు, కొట్యాడ రాము,పైల మురళీ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ వెయిట్ లిఫ్టింగ్ విజేత పల్లవికి ఘన సత్కారం



నెల్లిమర్ల, ఆగస్టు 7 ప్రభాతవార్త

ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం నొయిడాలో ఇటీవల జరిగిన ఆసియన్ దేశాల యూత్ అండ్ జూనియర్ విభాగాల్లో ఒక బంగారు పతకం, రెండు వెండి పతకాలు సాధించిన మండలంలోని కొండవెలగాడ గ్రామానికి చెందిన శనపతి పల్లవిని, ఆయ నకుశిక్షణ ఇచ్చిన కోచ్ చల్లా రామును స్వగ్రామంలో సోమవారం ఘనంగా సత్కరించారు. పోటీల్లో గెలుపొంది పతకాలుతో తొలి సారిగా కొండవెలగాడలో అడుగు పెట్టిన పల్లవిని,రాముకు ఆ గ్రామానికి చెందిన కెవిడి ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రతినిధులు ఘన స్వాగతం పలికి అనంతరం ఘనంగా సత్కరించారు. పల్లవి మరింత కృషితో అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలుసాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# గుషిణి 3వ వార్డు సభ్యుడి ఎన్నిక 19న

నెల్లిమర్ల, ఆగస్టు 7 ప్రభాతవార్త

మండలంలోని గుషిణిలో ఖాళీగా ఉన్న 3వ వార్డు సభ్యుడి ఎన్నిక ఈ నెల 19వ తేదీన జరుగునున్నట్లు ఎంపీడీఓ జి.గిరిబాల ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించి రిటర్నింగ్ అధికారిగా ఎంఇఒ-2 ఈపు విజయ్‌కుమార్‌ను, సహాయ రిటర్నింగ్ అధికారిగా ఇరిగేషన్ జెఇ పి.శ్రీనివాసరావును నియమించినట్లు ఆమె తెలిపారు. ఈ ఎన్నికకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ ఈ నెల 8 నుంచి 10 వతేదీ వరకు ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని అన్నారు. నామినేషన్‌ల పరిశీలన 11న, తిరస్కరించిన నామినేషన్ల పై ఆర్‌డిఓకు అపీల్ 12న సాయంత్రం 5 గంటల వరుకు, అపీల్స్ పరిష్కారం 13న, నామినేషన్ల ఉపసంహరణ 14న మద్యాహ్నం 3 గంటల వరకు, అభ్యర్థుల తుదిజాబితా 14 జరుగుతుందని తెలిపారు. పోలింగ్ 19న ఉదయం 7 నుంచి మద్యాహ్నం 1 గంటల వరకు , లెక్కింపు 2 గంటల నుంచి ప్రారంభమవుతుందని, లెక్కింపు పూర్తయిన వెంటనే ఫలితాన్ని వెల్లడిస్తామని తెలిపారు.

# వరినాట్లు వేయడంలో మెళకువలు

బాడంగి, ఆగస్టు 7 ప్రభాతవార్త




రేజేరు గ్రామంలో వ్యవసాయ సహాయకులు వాడాడ సాయికుమార్ రైతులకు వరినాట్లు వేయడంలో మెళకువలు తెలియజేస్తూ వరినాట్లు వేసే సమయంలో నారు కొనలు త్రుంచి నాటడం వల్ల వరిలో వచ్చే కాండం తొలుచు పురుగు (పీకపురుగు) నివారణ ముందుస్తుగా చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి రెండు మీటర్లకి 20 సెంటీమీటర్లు చొప్పున కాలిబాటలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. దీనివల్ల గాలి, వెలుతురు బాగా తగిలి దుబ్బు చేస్తాయని, ఎరువులు వేసుకోవడానికి పురుగుమందులు పంటకి పిచికారి చేసుకోవడానికి వీలుగా ఉంటుందని సూచించారు.

# నూరేళ్ల బంధమా? వాణిజ్య ఒప్పందమా!

కర్ణాటక రాష్ట్రం కొడిగి జిల్లాలో ఒక వ్యక్తి ఇటీవల పంచాయతీ అధికారిని ఒక చిత్రమైన వినతి పత్రం ఇచ్చాడు. తాను కాంట్రాక్ట్స్ చేస్తూ నెలకు ఏభైవేల రూపాయలవరకు సంపాదిస్తానని, తనకి 27 ఏళ్ళ వయస్సు వచ్చిందని ఎవరూ పిల్లనివ్వడం లేదని, అందువల్ల ప్రభుత్వం తనలాంటి పెళ్లికాని యువకులకు 'కన్య యోగం' అనే పధకం ప్రవేశపెట్టి పెళ్లిళ్లు చేయాలనీ ఆ వినితిపత్రంలో కోరాడు. దక్షిణ భారత దేశంలో పెళ్లీడుకు వచ్చిన లేదా పెళ్లి వయస్సు దాటిన యువకులు పెళ్లిళ్ల ఆవక పడుతున్న అవస్థలకు ఈ ఉదంతం అద్దం పడుతుంది.

పెళ్లంటే నూరేళ్ల పంట అంటారు. ప్రతి వ్యక్తి జీవితంలో



పెళ్లి ఒక సుమధుర ఘటం. రెండు మనసులు ఒకటై జీవితాంతం ఒకరికొకరు తోడు నీడగా జీవించడానికి పడే తొలి అడుగు. ఇటీవల ఆడపిల్లల తల్లితండ్రులలో అనారోగ్యకరమైన మార్పు వచ్చింది. అబ్బాయి స్థిరాస్తి, ప్యాకేజీ, అతడు తనకు కన్నవారి బరువుబాధ్యతలు యోయాల్సిన అవసరం ఉందా లేదా వంటి లెక్కలకు ఇచ్చే ప్రాధాన్యం కుర్రాడు తమ బిడ్డకు యోగ్యుడా, ప్రేమించే హృదయం కలిగినవాడా, ఇద్దరూ జంట అయితే సుఖసంతోషాలతో జీవించగలరా అన్న అంశాలకు ఇవ్వడం లేదు. ఈ పైత్యం వల్ల చాలా మంది అబ్బాయిలు మంచి ఉద్యోగం, జీతం ఉన్నా, వయస్సు ముప్పై దాటినా పెళ్లికాని ప్రసాదులుగా మిగిలిపోతున్నారు.

**మధ్య తరగతికి తిప్పలు....** అమ్మాయిలలోను, అమ్మాయిల తల్లితండ్రులలోను పెరిగిన పేరాశవల్ల ఈ పరిస్థితులు ఏర్పడ్డాయి. అందుకుకాక పోయిన ఎక్కువ శాతం మంది అమ్మాయిల తల్లితండ్రులు ఈ విధంగా ఉన్నారు. దక్షిణాది రాష్ట్రాలన్నిటిలోను ఈ పరిస్థితి ఉన్నా తెలుగు రాష్ట్రాల్లో దారుణంగా ఉంది. పోని పురుష, స్త్రీ నిష్పత్తిలో ఏవైనా గణనీయమైన హెచ్చుతగ్గులు వచ్చాయా అంటే అదీ లేదు. ధనికులకు, పేదలకు పెళ్ళి విషయంలో ఎలాంటి ఇబ్బందీ లేదు. ధనికులకు డబ్బులకు లోటు ఉండదు కనుక మిగతా విషయాలు సరిపోతే పెళ్లిళ్ల కుదురుతాయి. పేదలకు డబ్బుల విషయం గురించి ఆలోచించే అవసరమే లేదు కనుక తక్కిన విషయాలు కుదిరితే పెళ్లి అయిపోతుంది. ఇక ఇబ్బందులన్నీ మధ్యతరగతి వారికే. వీళ్ళలో కొంతమందికి వ్యాపారాల వల్లో, లంచాల వల్లో, రియల్ ఎస్టేట్ వల్లో ఎంతో కొంత ధనికుల జాబితాలో చేరారు. దాంతో ఈ పరిస్థితి ఏర్పడింది.

**వరకట్నంగా రూపాంతరం చెందిన వైరస్.....** అనేక మ్యారేజ్ బ్యూరోలు ఉన్న ఇటీవలి కాలంలో ప్రతి కులానికి సంబంధించి జిల్లాల వారీగా వాట్స్ అప్ గ్రూపులు నడుపుతున్నారు అబ్బాయిల, అమ్మాయిల తల్లిదండ్రులు తమ పిల్లల వివరాలు, ఫోటోలు ఆ గ్రూపులలో పెడుతున్నారు. వాటిలో అమ్మాయిల తల్లితండ్రుల కోరికలు చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతోంది. వివాహం అనే బంధానికి సోకిన వరకట్నం అనే వైరస్ ఇప్పుడు వధుకట్నంగా మ్యూటేషన్ చెందిందా అనిపిస్తోంది. తమ కుమార్తె వివరాలు చెబుతూ తాము తమ అమ్మాయికి ఎంత కట్నం ఇస్తారో చెబుతూ ఎంత ఆస్తి ఉన్న అబ్బాయి కావాలో చెబుతున్నారు. ఉదాహరణకి తమ అమ్మాయి సాఫ్ట్‌వేర్ ఉద్యోం చేస్తోందని, తాము ఒక ఎకరం పొలం కట్నంగా ఇస్తామని, పది ఎకరాలు ఉన్న అబ్బాయిలు మాత్రమే సంప్రదించాలన్న షరతు పెడుతున్నారు. ఇటీవలి కాలంలో అమ్మాయిలలు కూడా ఉన్నత చదువులు ముఖ్యంగా ఇంజనీరింగ్ కోర్సులు చదవడం, దానికి తగ్గట్టుగానే సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు పొంది లక్షల్లో జీతాలు రావడంతో అమ్మాయిల తల్లితండ్రుల కోరికలు పెరిగాయి. పాతిక ముప్పై ఏళ్ల క్రితం అబ్బాయిల తల్లితండ్రుల డిమాండ్లు ఉండేవి. అవి ఇప్పుడు రివర్స్ అయి అమ్మాయిల తల్లితండ్రుల కోరికలు పెరిగాయి. వీటి వల్లే పెళ్లిళ్ల ఆలస్యం అవుతున్నాయి. అమ్మాయిలకు ముప్పై ఏళ్లు దాటినా కూడా తల్లితండ్రులు కంగారు పడడం లేదు. గతంలోను ఆస్తుల గురించిఆలోచించినా మంచి కుటుంబం, మంచి మనుషుల వంటివి కూడా పరిగణించేవారు. ఇప్పుడు అదే లేదు. డబ్బులు బాగుంటే మంచి మనుషుల కింద లెక్కే. ఎక్కువ డబ్బులు ఉంటే ఎక్కువ యోగ్యులు, ఎక్కువ అనుకూల సంబంధం, డబ్బులే లేకపోతే చేతగాని వాళ్లు అని లెక్కకడుతున్నారు. కేవలం డబ్బులు మాత్రమే సంసారం ప్రేమానురాగలతో చక్కగా సాగేలా చేయగలవా?గతంలో ప్రతి గ్రామంలోను, ప్రతి కులంలోనూ మంచి చెడ్డలు చెప్పే పెద్ద వాళ్లు ఉండేవారు. ఇప్పుడు డబ్బున్న వాళ్లే పెద్ద మనుషుల కింద లెక్క. ఈ దోరణి మారకపోతే భవిష్యత్తులో సమాజంలో అశాంతి ఏర్పడు ప్రమాదం ఉంది. సమాజ హితం కోరేవారు. కులపెద్దలు, ప్రవచన కర్తలు వీటి గురించి ప్రజలలో చైతన్యం తీసుకురాకపోతే భావి తరాల వైవాహిక బంధం పూర్తిగా వాణిజ్య ఒప్పందం స్థాయికి దిగజారే ప్రమాదం ఉంది.

**- మేడపాటి శ్రీనివాసరెడ్డి**

# కలలకి స్వయంగా రెక్కలు తొడగాలని..



**నింగిలో రెక్కలు కట్టుకుని ఎగరాలన్నది ఆమె కల.. కానీ ఆ కల అంత సులభంగా నెరవేరలేదు. తన తర్వాత వాళ్లైనా ఆ కష్టం పడకూడదని వాళ్ల కలలకి తనే స్వయంగా రెక్కలు తొడగాలని అనుకుంది వివ్య. విమానంలో క్యాబిన్‌క్రూగా వెళ్లాలనుకొనేవారికి తగిన నైపుణ్యాలు అందించి 1500 మందిని ఆ రంగంలో ప్రోత్సహించారామె.. ఇంతవరకూ రావడం ఎలా సాధ్యమైందో తన మాటల్లోనే..**

మాది బెంగళూరు. మా కుటుంబంలో అమ్మాయిలెవరకూ ఇంజినీరింగ్ చదవలేదంటూ నన్ను అందులో ప్రోత్సహించారు. అలా మెడికల్ ఎలక్ట్రానిక్స్‌లో చేరినా మా మనసు మాత్రం విమానయానరంగంపైనే ఉండేది. ఇప్పటిలా సమాచారం తెలుసుకోవడానికి మైబెల్, గూగుల్ లేవు. మూడో ఏడాదిలో ఉండగా టివిలో ఓ కార్యక్రమం నన్ను ఆకట్టుకుంది.ఎయిర్ హోస్టెస్‌ల శిక్షణపై వస్తున్న ప్రత్యేక కార్యక్రమం అది. ఇంజినీరింగ్ మానేసి, అందులో చేరతా అంటే.. నాన్న చదువుపూర్తికానివ్వు అన్నారు. మద్యలో ఇండియన్ ఎయిర్‌లైన్స ప్రకటన చూసి పరీక్షలు రాశా. అన్నీ రౌండ్లు అయ్యాయి. ఆఖరి మెడికల్ రౌండ్‌లో చేదు అనుభవం. బరువు అరకేజీ ఎక్కువగా ఉన్నానని తీసుకోలేదు. ఇంటికొచ్చి చాలా బాధపడ్డాను. వారం రోజుల పాటు ఏం తినలేదు. ఎయిర్‌హోస్టెస్ కావాలన్న నా కల నెరవేరలేదు. ఇండియన్ ఎయిర్‌లైన్స్ రెండేళ్లకి ఒకసారి మాత్రమే ఉద్యోగ ప్రకటనలు ఇచ్చేది. మరోసారి రాయడానికి నా వయసు అయిపోయింది. ఆ తర్వాత మెడికల్ ఎలక్ట్రానిక్ ఎక్విప్‌మెంట్‌కు సంబంధించిన ఓ సంస్థలో ఉద్యోగానికి చేరా. కొన్నిరోజులే. అక్కడ చేయలేక ఉద్యోగానికి రాజీనామా చేసి ఎయిర్ ఇండియాకి దరఖాస్తు చేసుకున్నా. గత అనుభవంతో డైటింగ్, వ్యాయామాలతో ఫిటినెస్ కోసం చాలా కష్టపడ్డా. పదివేలమంది హాజరయ్యారు. వాళ్లని చూస్తే నాలో దిగులు పుట్టింది. ఈసారైనా సాధిస్తానా నాన్న ధైర్యం చెప్పారు. ఫలితాలు చూస్తే.. బెంగళూరు నుంచి ఇద్దరు ఎంపికైతే అందులో నేనొక్కదాన్ని. ముంబయిలో శిక్షణ. ఆరునెలలపాటు అమ్మానాన్నలకు దూరంగా ఉన్నా. క్యాబిన్ క్రూగా కీలక బాధ్యతలు, సేవలు ఉంటాయి. భద్రతా నియమాల విషయంలో చాలా కఠినంగా ఉండాలి. అనుకోని ప్రమాదం ఏర్పడితే ప్రయాణికుల రక్షణ వంటివి మా బాధ్యతలే. అలా 2004లో ఉద్యోగంలో చేరి 5 ఏళ్లలో న్యూయార్క్, లాస్‌ఏంజిల్స్, షికాగో, లండన్, పారిస్, టోక్యో.. ఇలా ప్రపంచాన్ని చుట్టూశా. వారంలో రెండు రోజులు మాత్రమే ఇండియాలో..మిగిలిన రోజులు విదేశాల్లోనే. పెళ్లై ఇద్దరు పిల్లలు అబ్బాయిలు పుట్టేసరికి వాళ్ల ఆలనాపాలనా కష్ట మైంది. దాంతో ఉద్యోగాన్ని వదిలి బెంగలూరుకొచ్చేశా. ఎటువంటి బ్యాక్‌గ్రౌండ్‌లేని నేనే అవకాశం దక్కించుకున్నప్పుడు మధ్యతరగతి పిల్లలు ఎందుకు దక్కించుకోలేదు? అనుకున్నా. వాళ్ల కలలు కూడా నిజం చేయాలని పిల్లల్ని చూసు కొంటూనే ఫ్రాంక్‌ఫిన్ ఇన్‌స్టిట్యూట్‌లో క్యాబిన్‌క్రూ శిక్షకురాలిగా చేరా. ఆ తర్వాత మరికొన్ని సంస్థల్లో పనిచేయడంతో ఈ శిక్షణపై లోతైన అవగాహన వచ్చింది.

**దూరం కాలేక...** వేర్వేరు సంస్థల్లో చాలామంది పిల్లలకు శిక్షణ ఇచ్చిన అనుభవంతో 2017లో వెర్వే ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఏవియేషన్ అకాడమీని సొంతంగా స్థాపించా. ఏడాదికే విద్యార్థుల సంఖ్య పెరగడంతో ఈ రంగంలో నిపుణులను ట్రైనీస్, మెంటర్స్ గా నియమించా. ఆ తర్వాత 'మ్యాన్‌క్యూ గ్లోబల్ ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ సంస్థతో కలిసి పనిచేస్తూ.. వెర్వే మ్యాన్‌క్యూ ఏవియేషన్ అకాడమీ'ని ప్రారంభించాం. ఎయిర్‌పోర్ట్ మేనేజ్‌మెంట్, క్యాబిన్ క్రూ, ఎయిర్‌పోర్ట్ గ్రౌండ్ ఆపరేషన్స్ వంటివాటిలో డిప్లొమా సహా ఎయిర్‌లైన్ కస్టమర్ సర్వీస్‌లో సర్టిఫికేషన్ కోర్సులు అందిస్తున్నాం. ఇప్పటివరకు దాదాపు 1500 మందికిపైగా విద్యార్థులకి శిక్షణ అందించా. వెయ్యిమంది ఎయిర్‌పోర్ట్ గ్రౌండ్ ఆపరేషన్స్‌లో ఉద్యోగాలు అందుకున్నారు. వాళ్ల సంతోషాన్ని నాతో పంచుకుంటూ ఉంటే వాళ్లంతా నా కుటుంబమే అనిపిస్తుంది. ఈ సేవలకుగాను వెయ్యిమంది ఆసియా ప్రముఖుల్లో ఒక్కరిగా గ్లోబల్ ఇంక్యుబేటర్ ఫర్ ఉమెన్ సంస్థ ఉమెన్నోవేటర్‌గా గుర్తించింది.

**సమన్వయమే నా రహస్యం..** నీ సామర్థ్యం కన్నా తక్కువకలలు కనొద్దని చెప్పేవారు నాన్న. అలా కుటుంబం నుంచి అందిన ప్రోత్సాహమే నన్నీ కెరియర్‌వైపు నడిపించింది. కానీ పిల్లల్ని చూసుకుంటూ కెరియర్‌ని సమన్వయం చేసుకోవడం కష్టమైంది. అందుకే బ్రేక్ తీసుకున్నా. యోగా, ప్రాణాయామం వంటివి తర్వాత కెరియర్‌ని ప్రారంభించడానికి కావాల్సిన శక్తిని అందించాయి.

**చెలి చిట్కా**

దుస్తులపై కుంకుమ మరకలు పడితే.. ఆ ప్రాంతాన్ని ముందుగా చల్లని నీటితో తడపండి. తర్వాత మొక్కజొన్న పిండితో రుద్ది కాసేపయ్యాక ఉతికేయండి.

# కంటిని కాపాడే క్యారెట్



**ఇంట్లో మమ్మీ క్యారెట్ జ్యూస్ చేస్తే ఇష్టంగా తాగుతారు కదా! మరి క్యారెట్ తీసుకోవడం వల్ల ఎలాంటి పోషకాలు లభిస్తాయో తెలుసా?**

- క్యారెట్‌లో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, ఫైబర్ పుష్కలంగా లభిస్తాయి.
- విటమిన్-ఎ అధికంగా లభిస్తుంది. అంతేకాకుండా ఇందులో ఉండే ఫ్లావనాయిడ్ కాంపౌండ్స్ చర్మాన్ని, ఊపిరి తిత్తులను రక్షిస్తాయి. చక్కంటి చూపు బాగుండా లంటే క్యారెట్ ఎక్కువగా తీసుకోవాలి.
- కాలేయ కణాల్లో కెరోటిన్స్ విటమిన్-ఎగా మారతాయి. క్యారెట్‌లో లభించే ముఖ్యమైన యాంటీ ఆక్సిడెంట్ బీటా కెరోటిన్.
- క్యారెట్‌లో ఉండే ఫాల్కరినల్ అనే కాంటీ ఆక్సిడెంట్ కేన్సర్‌పై పోరాటానికి ఉపయోగపడుతుందని పరిశోధనల్లో వెల్లడయింది.
- ఇందులో మిటమిన్-సి కూడా లభిస్తుంది. కణాల ఆరోగ్యానికి, దంతాలు, చిగుళ్ల సంరక్షణకు ఉపయోగపడుతుంది.
- ఫోలిక్ యాసిడ్, పిరిడాక్సిన్, థయామిన్ వంటి విటమిన్లు క్యారెట్‌లో లభిస్తాయి. జీవక్రియలు సక్రమంగా జరగడానికి ఇవి ఉపకరిస్తాయి.
- .కాపర్, క్యాల్షియం, పొటాషియం, మాంగనీస్, ఫాస్ఫరస్ వంటి మినరల్స్ సైతం క్యారెట్ తీసుకోవడం వల్ల శరీరానికి అందుతాయి.

# బాడీ లోషన్ రాసుకునే ముందు..

ఎప్పటికప్పుడు మారే వాతావరణం చర్మంపైనా ప్రతికూల ప్రభావం చూపుతుంది. తద్వారా చర్మం పొడిబారి నిర్జీవంగా మారుతుంది. అయితే చర్మంలో తేమని నిలిపి ఉంచడానికి ఏదో ఒక క్రీమ్/బాడీ లోషన్ రాసుకుంటే సరిపోతుందనుకుంటారు చాలామంది. కానీ వీటిలో కూడా చర్మతత్వానికి నప్పే లోషన్లను ఎంచుకోవడం ముఖ్యమంటున్నారు నిపుణులు. అప్పుడే ఫలితం ఉంటుందంటున్నారు.

**కాస్త తడిగా ఉన్నప్పుడే..** ముఖానికి లేదా చర్మానికి క్రీము, లోషన్లు.. మొదలైనవి రాసుకునే ముందు చర్మాన్ని శుభ్రం చేసుకోవడం తప్పనిసరి. అలాగే చర్మం కాస్త తడిగా ఉన్నప్పుడే వాటిని రాసుకోవాలి. అప్పుడే అది చర్మ గ్రంథుల్లోకి చేరే అవకాశం ఉంటుంది. తద్వారా చర్మం తేమను కోల్పోకుండా జాగ్రత్తపడచ్చు.



**స్నానం చేసినర వెంటనే..** క్రీమ్ లేదా బాడీలోషన్స్ ఎప్పుడు పడితే అప్పుడు కాకుండా.. స్నానం చేసిన వెంటనే రాసుకోవాలి. ఎందుకంటే ఆ సమయంలో చర్మ కణాలు తెరుచుకొని ఉంటాయి. కాబట్టి ఆ సమయంలో క్రీమ్ లేదా లోషన్స్ రాసుకుంటే అది చర్మం గ్రంథుల్లోకి చేరి సులభంగా ఇంకుతుంది. అలాగే స్విమ్మింగ్ పూల్‌లో ఈత కొట్టిన తర్వాత కూడా తప్పకుండా క్రీమ్ లేదా బాడీలోషన్ రాసుకోవాలి. లేదంటే నీటిలో ఉండే క్లోరిన్ వల్ల చర్మం మరింత పొడిగా మారే ప్రమాదం ఉంటుంది.

**చర్మం ఉష్ణోగ్రతను బట్టి...** చర్మం కాస్త వేడిగా



ఉన్నప్పుడే క్రీమ్ లేదా లోషన్స్ రాసుకుంటే అవి చర్మంలోకి సులభంగా ఇంకుతాయంటున్నారు నిపుణులు. అందుకే క్రీమ్ లేదా లోషన్ రాసుకునే ముందు చర్మం చల్లగా అనిపిస్తే.. గోరువెచ్చని నీళ్లలో ముంచిన టవల్‌తో తుడుచుకొని ఆపై లోషన్‌ను చర్మానికి అప్లై చేసుకోవాలంటున్నారు.

**ఎన్నో ప్రయోజనాలు...**

- పొడిబారి నిర్జీవంగా మారిపోయిన చర్మానికి క్రీమ్ లేదా లోషన్ రాసుకోవడం వల్ల అది తేమను సంతరించుకోవడంతోపాటు పునరుత్తేజితం అవుతుంది.
- . బాడీ లోషన్ చర్మంపై ఉన్న మచ్చల్ని క్రమంగా తగ్గించడానికి ఉపయోగపడుతుంది.
- . అలాగే బాడీ లోషన్ వెదజల్లే పరిమళాలు మానసిక ప్రశాంతతనూ అందిస్తాయి.
- గరుకుగా ఉండే చర్మ భాగాలపై తరచుగా క్రీమ్ లేదా లోషన్స్ అప్లై చేయడం వల్ల కొన్నాళ్లకు అవి మృదువుగా మారతాయి.



# పిల్లలు ఎత్తు పెరగడం ..

**పిల్లలు తగినంత ఎత్తు పెరగకపోతే తల్లి దండ్రులు పడే ఆందోళన అంతా ఇంతా కాదు.**



పిల్లలు సాధారణంగా యుక్తవయస్సు వచ్చే వరకు ఎత్తు పెరుగుతారు. కాబట్టి బాల్యం నుంచే తగినంత ఎత్తు పెరిగేందుకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లలకు పాలు, పాల ఉత్పత్తులతో పాటు తాజా పండ్లు ఇవ్వాలి. పాలలో కాల్షియం ఉంటుంది. ఎసెన్షియల్ మినరల్స్ ఉంటాయి. ఇవి ఎముకల ఎదుగుదలకు బాగా ఉపకరిస్తాయి. పెరుగు, పనీర్, ఛీజ్ వంటివి కూడా రోజూ మెనూలో ఉండేలా చూడాలి. పిల్లలు కార్బోనేటెడ్ డ్రింక్స్, కేఫేన్ ఉన్న డ్రింక్స్ ఎక్కువగా తాగకుండా చూడాలి. వాటికి బుదులుగ ఆరోజూ నీళ్లు ఎక్కువగా తాగేలా చూడాలి. నీళ్లు ఎక్కువగా తాగడం వల్ల బాడీ మెటబాలిజం పెరుగుతుంది. టాక్సిన్స్ పోయి జీర్ణశక్తి పెరుగుతుంది. ఎముకల పెరుగుదల బాగుంటుంది. పిల్లలు రోజూ తగినంత సమయం నిద్రపోయేలా చూడాలి. శరీరానికి సరిపడా నిద్ర లభించినప్పుడు పెరుగుదల ఉంటుంది. కణజాలానికి తగినంత రెస్ట్ లభించినపుడు శరీరంలో పెరుగుదల చోటు చేసుకుంటుంది. పిల్లలు ఎక్కువ ఆటలు ఆడేలా చూడాలి. వ్యాయామం చేసేలా ప్రోత్సహించాలి. క్రికెట్, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, వాలీబాల్, టెన్నిస్, స్విమ్మింగ్ వంటి ఆటలు ఆడటం వల్ల మంచి ఫలితం ఉంటుంది.

ఆట ఏదైనా ఫిజికల్ యాక్టివిటీ ఉండేలా చూసుకుంటే గ్రోత్ బాగుంటుంది. యోగాసనాలు కూడా పిల్లలు ఎత్తు పెరగడానికి ఉపయోగ పడతాయి.

# పొటాటో స్నాక్స్

**ఆలు చిప్స్ తినీతిని బోర్ కొట్టిందా! అయితే, బంగాళా దుంపతో ఈ వైరైటీ వంటకాన్ని ట్రై చేయండి. రొటీన్‌కు భిన్నంగా పొటాటో టోర్నడో రుచిని ఆస్వాదించండి.**

**కావాల్సిన పదార్థాలు...**

బంగాళ దుంపలు - 3 లేదా 5 , మైదాపిండి-అర కప్పు, మొక్కజొన్న పిండి-1 టేబుల్ స్పూన్, బేకింగ్‌సొడా-అరటీ స్పూన్, ఉప్పు-కొద్దిగా, నీళ్లు- కావాల్సినన్ని, నూనె-డీప్ ఫ్రైకి సరిపడా, గార్లిక్ పౌడర్- 1 టేబుల్ స్పూన్, చీజ్ తురుము- 3 టేబుల్‌స్పూన్లు, చీజ్‌సాస్- 4 టేబుల్ స్పూన్లు పైనే,డ్రై పార్స్లీ-అర టేబుల్ స్పూన్, ఎండు మిర్చి పొడి- 1 టేబుల్ స్పూన్.



**తయారీ :**

- ముందుగా ఒక బౌల్‌లో గార్లిక్ పౌడర్,చీజ్ తురుము, డ్రై పార్స్లీ.. వేసుకుని బాగా మిక్స్ చేసుకుని పక్కన పెట్టుకోవాలి.
- తర్వాత ఒక్కో బంగాళదుంపను ఒక్కో పొడవాటి పుల్లకు గుచ్చి.. చాకుతో స్ప్రిల్స్‌లా కట్ చేసుకుని పెట్టుకోవాలి.
- అనంతరం వెడల్పుగా ఉండే బౌల్‌లో మైదాపిండి, మొక్క జొన్న పిండి, బేకింగ్ సోడా, ఉప్పు వేసుకుని కొద్దికొద్దిగా నీళ్ల పోసుకుంటూ పలుచటి మిశ్రమంలా చేసుకోవాలి.
- అనంతరం వెడల్పుగా ఉండే బౌల్‌లో మైదాపిండి, మొక్కజొన్నపిండి, బేకింగ్ సోడా, ఉప్పు, వేసుకుని కొద్దికొద్దిగా నీళ్ల పోసుకుంటూ పలుచటి మిశ్రమంలా చేసుకోవాలి.
- ఆ మిశ్రమంలో ఒక్కో పొటాటో స్ప్రింగ్‌ని ముంచి.. నూనెలో దోరగా వేయించాలి. అనంతరం వాటిని వరుసగా పెట్టుకుని అటు ఇటు తిప్పుతూ గార్లిక్ చీజ్ మిశ్రమాన్ని చల్లుకోవాలి.
- ఆ పైన చీజ్ సాస్ స్ప్రిల్స్ పొడవునా స్ప్రెడ్ చేసుకుని.. చివరగా ఎండుమిర్చి పొడిని చల్లి..సర్వ్ చేసు కోవాలి .

# అరటితో పరిపూర్ణఫలం



ఓ సాయంసంధ్య వేళ దుర్వాసుడు ఆదమరచి నిద్రపోతున్నాడు. సంధ్యావందన సమయం మించిపోతోందని భార్య కదళి నిద్రలేపింది. ఉలిక్కిపడి లేవడంతో దుర్వాసుడి కళ్లలోంచి కోపాగ్ని వెలువడి ఆమె భస్మమైంది.కొన్నాళ్లకు మామగారు ఇంటికొచ్చారు. ఆయనకు కోపం రాకుండా తన భార్య కదళిని శుభ కార్యాల్లో వినియోగించేలా వరమిచ్చాడు. అప్పటి నుంచి కదళీఫలం శుభసూచకమైంది. మరో కథ ప్రకారం సావిత్రి అనే శక్తిదేవత తన అందానికి గర్వించడం చూసి విరాట్ స్వరూపుడు ఆమెను భూలోకంలో బీజం లేని చెట్టుగా జన్మించమని శపించాడు. తన తప్పు తెలుసుకున్న సావిత్రి శాపవిముక్తి కోసం తపస్సు చేయగా కదళీ ఫలంగా మాధవసేవలో తరించమని వరమిచ్చాడు. అలా ఆశీర్వదించిన పర్వదినమే మాఘకృష్ణ చతుర్దశి లేదా అరటి చతుర్దశి. అరటిపండు పూర్ణఫలం. అరటి ఎంగిలి విత్తనాలతో కాకుండా పిలకలతో విస్తృత మవుతుంది. అలా దేవుడికి నివేదించే శ్రేష్ఠత పొందింది. అరటాకులో తినడం ఆరోగ్య దాయకం. భోజనంలో విషం ఉంటే ఆకు నల్లబడుతుంది. రామాయణంలో అరటి ప్రాముఖ్యతను, పూజా విధానాన్ని భరద్వాజుడు సీతారాములకు వివరించాడు. ఆ మహర్షి ఇంట భోజనానికి ఉపక్రమించి నప్పుడు మారుతికి అరటాకు తక్కువైంది. రాముడు ఆంజనేయుణ్ణి తనకు కుడివైపున కూర్చోమన్నాడు. భరద్వాజుడు కాదనలేక ఒకే ఆకులో ఇద్దరికీ వడ్డించాడు. ఆనాడు రాముడు అరటాకులో అరటిపడ్లను నివేదించిన వారికి మా ఆశీస్సులు పరిపూర్ణంగా లభిస్తాయి. అన్నాడు. అరటిచెట్టును దేవగురువు బృహస్పతిగా భావిస్తారు. అరటి విష్ణువుకు అత్యంత ప్రీతికరం. గురువారం అరటిచెట్టును పూజించేవారికి విష్ణుమూర్తి అనుగ్రహం లభిస్తుంది. మాంగళ్యదోష నివారణకు శ్రేష్ఠం. ఆధ్యాత్మికంగానే కాదు ఆహారానికి, ఔషధానికీ పనికొచ్చే పెరటి సరి అరటి.



ఆధ్యాత్మికం

# పండ్లు ఎప్పుడు తినాలి?

**పండ్లు ఆరోగ్యానికి మంచిదన్నది మనకు తెలిసిందే. సమస్యల్లా ఎప్పుడు తినాలనే! ఒకరు ఉదయం తినమంటే.. ఇంకొకరు సాయంత్రం మేలంటారు. భోజనానికి ముందు, తర్వాత.. ఇలా బోలెడు సలహాలు. ఇంతకీ నిపుణులేమంటున్నారు?**



**పరగడుపునే తినొద్దు....** ఇది అపోహే! పండ్లలో ఫ్రక్టోజ్ అధిక మోతాదులో ఉంటుంది. రాత్రంతా విశ్రాంతి పొందిన శరీరానికి తోణ శక్తి అవసరం. బోలెడు పోషకాలుంటమే కాదు. ఇవి త్వరగా జీర్ణమవుతాయి కూడా. ఎప్పుడు నీరసంగా అనిపించినా పండ్లను ఆశ్రయించొచ్చు. ఇంకా ఉదయాన్నే అల్పాహారంగా తీసుకుంటే శరీరంలో మలినాలు తొలగడమే కాదు. బరువూ అదుపులో ఉంటుంది. అయితే మధుమేహులు మాత్రం ఖాళీ కడుపుతో పండ్లను తీసుకోవద్దు.

**ఆహారం జీర్ణమవదు..** ఆహారం తిన్నాక పండ్లు తీసుకోకూడదు. త్వరగా జీర్ణమవదు. గ్యాస్ ఏర్పడటమే కాదు. కడుపులోనూ ఇబ్బందిని విన్నారా? అది వాస్తవం కాదంటున్నాయి. అధ్యయనాలు. ఆహారం తీసుకున్నాక పండ్లను తింటే జీర్ణప్రక్రియ కాస్త ఆలస్యమవుతుంది. అన్నమాట వాస్తవమే. కానీ అదేమీ అనారోగ్యాలకి దారితీయదు. కాస్త ఎక్కువ సేపు కడుపు నిండిన భావన కలుగుతుంది. బరువు తగ్గాలనుకునే అమ్మాయిలకు ఇదింకా మంచిది.

**సాయంకాల వేళ..** శుభ్రంగా తీసుకోవచ్చు. భోజనాలకు మధ్య స్నాక్స్ తీసుకోవడం మనలో చాలామందికి అలవాటే. అవి అనారోగ్యకరమైనవి అయితే ఆహార వేళల్లో మార్పులొస్తాయి. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలూ పెరుగుతాయి. వాటి బదులుగా నట్స్, విత్తనాలతో కలిపి పండ్లు తీసుకోండి. త్వరగా ఆకలి వేయదు. పోషకాలూ అందుతాయి.

**ఇక రాత్రి వేళ :** నిద్రకు రెండు గంటల ముందు మాత్రం పక్కన పెట్టేయండి. పండ్లు రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి. దీంతో మెదడు ఉత్తేజితమై నిద్ర రానీయవు. కాబట్టి.. అప్పుడు మాత్రం తీసుకోకుండా ఉంటే చాలు.

# ఘనంగా పానుగంటి చైతన్య జన్మదిన వేడుకలు



రణస్థలం, ఆగస్టు 7 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని శాంతాకళ్యాణ్ అనురాగ్ నిలయం అనాధ శరణాలయం, సివి నాగజ్యోతి ఆనంద నిలయాల్లోని బాలబాలికలు, వృద్దుల సమక్షంలో సోమవారం వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి చైతన్య జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం జోనల్ ఇన్‌చార్జ్ వడ్డాది పాణీకుమార్ అనాధ బాలబాలికలకు, వృద్దులకు సమక్షంలో కేక్‌ను కట్ చేసి వారందరికీ స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వారికి అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ విద్యార్థి విభాగానికి రాష్ట్ర అధ్యక్షులుగా సేవలందిస్తున్న పానుగంటి చైతన్య చురుకుగా ఉంటూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. ఆయన మార్గాన్ని అనుసరిస్తూ విద్యార్థుల సమస్యలపై పరిష్కారానికి విద్యార్థి విభాగం జోనల్ ఇన్‌చార్జ్‌లు, జిల్లా అధ్యక్షులు, విద్యార్థి సంఘ నాయకులు కృషి చేయాలని పాణీకుమార్ కోరారు.

# జెసిఐ ఆధ్వర్యంలో ప్రతిభా పరీక్ష

ఇచ్ఛాపురం, ఆగస్టు 7 ప్రభాతవార్త



స్థానిక జెసిఐ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి ప్రతిభ పరీక్ష ఆదిత్య జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఇంటర్మీడియెట్ వరకు చదువుతున్న 180 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. మెరిట్ పొందిన విద్యార్థులకు జాతీయ స్థాయిలో 40వేలు, 20వేలు, పది వేలు, జోన్‌స్థాయిలో రూ.7500లు, రూ.5000, రూ.3000 వరుసగా మొదటి, రెండవ, మూడవ బహుమతులు అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జెసిఐ అధ్యక్షులు స్వరూప్‌కుమార్, మాజీ అధ్యక్షులు జి.ఢిల్లేస్,ఆదిత్య కళాశాల యాజమాన్యం పాల్గొన్నారు.

# తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించండి



ఇచ్ఛాపురం, ఆగస్టు 7 ప్రభాతవార్త

తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అవగాహన సమావేశం నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగరాణి, ఎంఇఓ అప్పారావు, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు పాల్గొన్నారు.

# వార్డు సభ్యుల ఎన్నికకు నోటిఫికేషన్

ఇచ్ఛాపురం, ఆగస్టు 7 ప్రభాతవార్త

మండలం పరిధిలో ఖాళీగా ఉన్న వార్డు సభ్యుల ఎన్నికకు ఈ నెల 8న నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపిడిఓ కె.రామారావు చెప్పారు. పాయితారి, కీర్తిపురం 1వ వార్డునకు కేశుపురం 11వ వార్డునకు ఎన్నిక నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 10 నుంచి నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 19న ఎన్నికలు నిర్వహించి అదే రోజు అభ్యర్థుల జాబితాను వెల్లడిస్తామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బిసి అభ్యర్థులు రూ.500, ఇతరులు వెయ్యి రూపాయలు డిపాజిట్ చేయాలని తెలిపారు.

# అంబుగాం ఉన్నత పాఠశాలకు తాపీమేస్త్రీలు మైక్‌సెట్ వితరణ

మందస, ఆగస్టు 7 ప్రభాతవార్త



మండలంలో అంబుగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సుమారు 20వేల రూపాయలు విలువ చేసే మైక్‌సెట్‌ను తాపీమేస్త్రీలు మజ్జి శివ, దానయ్యలు అందజేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీతమ్మ తెలియజేశారు. సీతమ్మ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో భాగమైనందుకు ఇరువురు తాపీ మేస్త్రీలకు అభినందనలు తెలిపారు. పాఠశాలలో పని చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు జేజేశ్వరరావు ఏ పాఠశాలలో పని చేసినా దాతలను సేకరించి పాఠశాలను ప్రగతి పథంలో నడిపిస్తారని పలువురు తేజేశ్వరరావును కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాపీ మేస్త్రీలతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు భాస్కరరావు, రమేష్, మోహిని, మాలతీలత, కోదండరాం, విద్యార్థులు పాల్గొన్నారు.



# జనసేన జెండా ఆవిష్కరణ

ఆమదాలవలస, ఆగస్టు 7 ప్రభాతవార్త

ఆమదాలవలస నియోజకవర్గం పొందూరు మండలం కింతలి పంచాయతీ ఖాజీపేట గ్రామంలో జనసేన నాయకులు ఆధ్వర్యంలో ఆ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహనరావు పాల్గొన్నారు. ఖాజీపేట గ్రామ జనసేన నాయకుడు వల్ల పవన్‌కుమార్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు మరియు భారీగా వచ్చిన జన సైనికుల మధ్య ఆయన జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం గ్రామ జనసైనికులు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఈ జగన్‌రెడ్డి ప్రభుత్వంలో ఒక్క జగన్‌రెడ్డి వ్యవస్థ తప్ప అన్ని వ్యవస్థలు భారీగా దెబ్బతిన్నాయని, కేంద్రం అవినీతికి మొత్తం రాష్ట్రం దివాలా తీసే పరిస్థితిలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఒక్క మంత్రికి తన శాఖ గురించి పరిజ్ఞానం లేకపోవడం మన ఖర్మ అని అన్నారు. మన రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థ అసలు ఉందా అని ప్రశ్నించారు. పంచాయతీ నిధులను సర్పంచ్‌లకు కాకుండా తన సొంత నిర్ణయాలు కోసం ఈ సిఎం లాక్కుంటున్నారని సర్పంచ్‌లు రోడ్డు ధర్నా చేయడం మహాత్మాగాంధీ కన్న గ్రామస్వరాజ్ తూట్లు పొడవడమేనని ఆయన మండిపడ్డారు. జనసేన అధికారంలోకి వస్తే పూర్తి అధికారం సర్పంచ్‌లకే ఇస్తామని ఆయన ఈ సభాముఖంగా స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆయనతో పాటు మండల అధ్యక్షులు యలకల రమణ,పైడి మురళీమోహన్, నియోజకవర్గ నాయకులు సిరిపురు గణేష్, కొంచాడ సూర్య, యతిరాజుల గోపాలకృష్ణ, శ్రీనుమాస్టర్, మండల నాయకులు పొన్నాడ బాలకృష్ణ, కోరాడ రాజు, రామ్‌లక్ష్మణ్, వంజరాపు బాలకృష్ణ, సురేష్, జారజాపు గణేష్, గోవింద్, రాజు, సంతోష్, రమేష్, రాము మరియు జన సైనికులు పాల్గొన్నారు.

# ఓటరు సర్వే పక్కాగా ఉండాలి

గార, ఆగస్టు 7 ప్రభాతవార్త



మండలంలో ప్రతి గ్రామంలో ఓటరు సర్వే పక్కాగా నిర్వహించాలని శ్రీకాకుళం ఆర్డిఓ బి.శాంతి అన్నారు. సోమవారం గార తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్ఓ సమావేశంలో ఆమె మాట్లాడుతూ బిఎల్ఓలు ప్రతి ఇంటికి వెళ్లి సమాచారం సేకరించాలని అర్హులైన ప్రతి ఒక్క ఓటరును నమోదు చేయాలని, బోగస్ ఓట్లు తొలగించాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో డిటి ప్రసాద్, సర్వేయర్ పి.వి.రమణ, రెవెన్యూ సిబ్బంది, బిఎల్ఓలు పాల్గొన్నారు.

# ప్రత్యేక విద్యార్థుల భవిత కేంద్రాన్ని సందర్శించిన ఎంఈఓ



మందస, ఆగస్టు 7 ప్రభాతవార్త

మండలంలో హరిపురం భవిత కేంద్రంలో ఉన్న పిల్లలకు ఉపకరణాలు అందించి పిల్లలందరూ కూడా పాఠశాలలో చేర్పించే విధంగా ప్రతి ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి మద్దిపాటి లక్ష్మణరావు తెలిపారు. ఈ సందర్భంగా భవిత కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఎం.లక్ష్మణరావుతో పాటు ఈ కార్యక్రమంలో జెడ్పీ హైస్కూల్ చైర్మన్ గోవిందరావు మరియు పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముగ్గురు పిల్లలకు చెవిటి మిషన్లు, ముగ్గురు పిల్లలకు సిపి చైర్స్, వీల్ చైర్స్ ఎంఈఓ చేతుల మీదుగా సమగ్ర శిక్ష అభియాన్ అందించిన ఉపకరణాలను స్థానిక దళిత కేంద్రం వద్ద అందజేయడం జరిగింది.

# ఈ పంట నమోదు చేసుకోవాలి : ఏఓ దానకర్ణుడు

మెళియాపుట్టి, ఆగస్టు 7 ప్రభాతవార్త



ఈ పంట నమోదు కార్యక్రమం రైతు భరోసా కేంద్రాల్లో ప్రారంభం అయ్యిందని మండల వ్యవసాయ అధికారి దానకర్ణుడు తెలిపారు. రైతులు విధిగా ఈ పంట నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ పంట నమోదు ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుందని తెలిపారు. ఈ పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం నుండి వచ్చే వివిధ పథకాలు వర్తిస్తాయని తెలిపారు. ఈ పంట నమోదు జాయింట్ అజమాయిషీ ద్వారా వ్యవసాయ, రెవెన్యూ శాఖల సమన్వయంతో చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పంట నమోదు ఈ సంవత్సరం నుంచి మరింత పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రైతులు మీ రైతు భరోసా కేంద్రం అధికారిని సంప్రదించి ఈ పంట నమోదు చేసుకోవాలని సూచించారు.

# అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి : తిలక్

నందిగాం, ఆగస్టు 7 ప్రభాతవార్త



గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు పెద్దఎత్తున చేపట్టడం జరుగుతున్నదని, గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు రాష్ట్ర కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ తెలిపారు. సోమవారం హరిదాసుపురం గ్రామంలో మండల పరిషత్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, సర్పంచ్ కణితి నారాయణమూర్తి, ఎంపీటీసీ సభ్యులు కణితి రామచంద్రుడుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గ్రామాల్లో పూర్తిస్థాయి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని లక్ష్యంతో సచివాలయ వ్యవస్థ ద్వారా అన్ని భవనాలు నిర్మించడం జరుగుతుందని సిసి రహదారులు నిర్మాణం, మంచినీటి సౌకర్యం కల్పనతో పాటు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిస్థాయిలో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎంపీపీ శ్రీరామమూర్తి మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావు యాదవ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు కణితి కేశవరావు, భాస్కరరావు, వెంకటరావు, క్రాంతి, కేశవరావు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చేయకపోతే ప్రజల మద్దతుతో పోరాటం చేస్తాం



కొత్తూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త

వంశధార నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చేయకపోతే ప్రజల మద్దతుతో పోరాటంను ఉధృతం చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.సింహాచలంలు సంయుక్తంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం మండల ప్రధాన వాణిజ్య కేంద్రమైన కొత్తూరులో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాదరావు ఆధ్వర్యంలో జరిగిన పార్టీ సమావేశంలో వీరిరువురూ మాట్లాడుతూ జిల్లా సస్యశ్యామలం చేయడం కోసం సర్వం త్యాగం చేసిన వంశధార నిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వం 2013 భూసేకరణ చట్టం ఇంత వరకు ఎందుకు అమలు చేయడం లేదని సూటిగా ప్రశ్నించారు. అలాగే వంశధార నిర్మాణం కోసం 19 గ్రామాలు 10వేల ఎకరాలు 7574 కుటుంబాలు తమ సర్వస్వం త్యాగం చేసి జిల్లా అభివృద్ధికి తోడ్పడితే రాష్ట్ర ప్రభుత్వం వారికి ఎందుకు 2013 భూసేకరణ చట్టం అమలు చేయడం లేదని వారు ప్రశ్నించారు. ఎకరా భూమి లక్షా యాభై చొప్పున ప్రభుత్వం చెల్లించిందని దీని వల్ల నిర్వాసితులు తీవ్ర అన్యాయానికి గురయ్యారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో టీడీపీ ఇప్పుడు వైసీపీ రెండు కూడా 2013 భూసేకరణచట్టం అమలు చేయకుండా నిర్వాసితులకు మోసం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. నిర్వాసితుల కుటుంబాలకు ఇల్లు కట్టుకోవడానికి 5 సెంట్లు స్థలం ఇవ్వాల్సి ఉన్నా వంద కుటుంబాలకు రెండు సెంట్లు స్థలం మాత్రమే ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకుందని వారు తీవ్రస్థాయిలో ఆరోపించారు. అంతే కాకుండా అనేక మందికి నేటికి డీపట్టా భూమికి డబ్బులు చెల్లించలేదని ఇది దుర్మార్గమైన చర్య అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత పాదయాత్రలో నాటి ప్రతిపక్ష నేత జగన్మోహన్‌రెడ్డి నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం అమలు చేస్తామని హామీ ఇచ్చి అదనపు పరిహారంతో సరిపెట్టారని విమర్శించారు. నేటికి అనేక మందికి అదనపు పరిహారం చెల్లించలేదని ఆరోపించారు. నిర్వాసితులకు ఇప్పటికీ అనేక మందికి ఇల్లు లేక గుడారాల్లో నివసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న కాలనీలకు కూడా బడి ఇతర మౌలిక వసతులు ఏ ఒక్కటి లేవని వారన్నారు. నిర్వాసితుల సమస్యలు పరిష్కరం చేయకపోతే పోరాటం తప్పదని హెచ్చరించారు. సమావేశంలో నిమ్మక అప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

# మూలపేట పోర్టు ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి భూమిపూజ

## స్థానిక సర్పంచ్, నాయకులు సమాచారం ఇవ్వని పోర్టు అధికారులు

## -భూమిపూజకు వచ్చిన మండల నాయకులంతా బాయ్‌కట్

## -భూమిపూజకు కానరాని ఎమ్మెల్సీ శ్రీనివాస్, టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ వాణి -రాని నిర్వాసితులు, జరగని సమావేశం

సంతబొమ్మాళి, ఆగస్టు 7 ప్రభాతవార్త



మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు నిర్మాణంలో విశ్వ సముద్రం గ్రూప్ యాజమాన్యం అంతా మా ఇష్టం అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. పోర్టు నిర్వాసితుల కొరకు నౌపడ గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి భూమిపూజ సోమవారం జరిగింది. అయితే ఈ భూమి పూజ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిదులు కానీ, మూలపేట సర్పంచ్‌కు, నిర్వాసితులకు కూడా సమాచారం ఇవ్వకుండా భూమి పూజ చేయడంపై సర వ్రత్రా చర్చనీయాంశంగా మారింది. పోర్టు నిర్వాకం సంస్థ యాజమాన్యం, టెక్కలి సబ్‌కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి, రెవెన్యూ అధికారులు తప్ప స్థానికులు ఎవరు లేకపోవడం విశేషం. పోర్టు కోసం భూములు ఇచ్చి త్యాగం చేసిన మూలపేట సర్పంచ్ జీరు బాబూరావు, అలాగే ఆర్‌అండ్‌ఆర్ కాలనీ కోసం త్యాగం చేసిన నౌపడ రైతులు, సర్పంచ్ పిలక బృందాదేవి, రవికుమార్‌రెడ్డి కూడా ఈ భూమిపూజకు పిలవకపోవడం పోర్టు అధికారుల మొండి వైఖరి రెవెన్యూ అధికారులు పనితీరుకు అద్దం పడుతుంది. పోర్టు అధికారులు, రెవెన్యూ అధికారులు తీరు చూస్తే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేసిన రోజు చెప్పిన మాటలకు తూట్లు పొడిచినట్లుగా కనిపిస్తుందని మూలపేట పోర్టు సంబంధిత నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా స్థానిక ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మూలపేట నిర్వాసితులమధ్య చిచ్చు పెట్టే విధంగా విధులు నిర్వహిస్తున్నారని స్థానికంగా ప్రజాప్రతినిధులకు తెలియకుండా ఎలా కార్యక్రమాలు జరుపుతారని నిలదీస్తూ సంతబొమ్మాళి మండల నాయకులు అంతా కలిసి భూమిపూజని బాయ్‌కట్ చేశారు.



భూమిపూజకు వచ్చిన జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు (గోవింద్), ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, వైస్ ఎంపీపీ ప్రతినిధి నక్క భీమారావు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు బాయ్‌కట్ చేస్తూ వెనుదిరిగారు. ఆర్‌అండ్‌ఆర్‌కాలనీలో ఎటువంటి సదుపాయాలు కల్పిస్తున్నారో చెప్పకుండా ఎలా భూమిపూజలు చేస్తారని నిర్వాసితులు మండిపడ్డారు. నిర్వాసితులు నాయకులు బాయ్‌కట్ చేయడంతో భూమిపూజ ప్రదేశంలో ఏర్పాటు చేసిన సభా వేదిక అంతా ఖాళీ కుర్చీలతో కనిపించింది. అంతేకాకుండా భూమిపూజకు హాజరవుతామని ముందుగా తెలిపిన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, టెక్కలి నియోజకవర్గం సమన్వయకర్త దువ్వాడ వాణి భూమి పూజకి హాజరు కాకపోవడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఈ పరిణామాలన్నీ చూస్తుంటే మూలపేట పోర్టుకు సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు హిరమండలం వంశధార నిర్వాసితులు పడుతున్న బాధలు తప్పవని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి, పలువురు అధికారులతో ఆర్‌అండ్‌ఆర్ కాలనీ భూమిపూజ కార్యక్రమాన్ని మమా అనించారు.

# మందరాడ జెడ్పీహెచ్‌ఎస్‌లో జాతీయ చేనేత దినోత్సవం

సంతకవిటి, ఆగస్టు 7 ప్రభాతవార్త



మందరాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు గడే అప్పలనాయుడు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులను మందరాడలో చేనేత కార్మికుల ఇళ్లకు వెళ ఇల చేనేత వస్త్రాలను తయారీని వారి సమస్యలను తెలుసుకున్నారు. చేనేతకు ఉపయోగించే ముడి పదార్థమైన నూలును ఉపయోగించే డిజైన్లను తయారీ ప్రక్రియను విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గడే అప్పలనాయుడు మాస్టారు మాట్లాడుతూ పోగును వస్త్రంగా మలచి మనిషి మానాన్ని కాపాడే నేతన్నలకు వాళ్ల కులవృత్తిని సోమవారం కూడా వదలకుండా చేస్తున్న నేతన్నలకు మనమందరం రుణపడి ఉంటామని చెప్పారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉరిటి రవిశంకర్ మాట్లాడుతూ ఈ క్షేత్ర పర్యటనల వలన విద్యార్థులు జ్ఞానాన్ని ప్రత్యక్షంగా తెలుసుకోవచ్చని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం.శ్రీనివాసరావు, పి.గౌరీనాయుడు, బి.కృష్ణారావు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మూలపేట నిర్వాసితుల కాలనీకి శంకుస్థాపన

సంతబొమ్మాళి, ఆగస్టు 7 ప్రభాతవార్త



మూలపేట పోర్టు నిర్వాసితుల కొరకు నౌపడ గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి భూమి పూజ పనులు సోమవారం జరిగాయి. ఈ మేరకు సోమవారం టెక్కలి నియోజకవర్గ పరిశీలకులు, మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి మూలపేట పోర్టులో జరుగుతున్న పనులు పరిశీలించి సిబ్బందితో మాట్లాడుతూ పనులు ఎంత వరకు జరిగాయని అడిగి తెలుసుకున్నారు. ఈయనతో పాటు టెక్కలి సబ్‌కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, ఎండి చవల బాబూరావు, మూలపేట పోర్టు మేనేజర్ విశ్వసముద్ర శంకరరావులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years

# సెల్‌ఫోన్ సిగ్నల్ టవర్ లేక ఇబ్బందులు

పాతపట్నం, ఆగస్టు 7 ప్రభాతవార్త



రంకిని పంచాయతీ రంకిని గ్రామంలో ఎన్నో ఏళ్లుగా గిరిజన హరిజన తెగలు నివశిస్తున్నారు. ఇక్కడ సమస్యలు అనేవి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకునే నాథుడు లేకుండా పోతున్నారు. సిగ్నల్ టవర్ అనేది అందుబాటులో లేకపోవడంతో ఎన్నో ఏళ్లుగా ఊరు చివరన గాని ఇంటిపై కప్పు పైకెక్కి లేదా పాతపట్నంకు వచ్చి ఫోన్లు చేసుకోవల్సిన పరిస్థితి వస్తుంది. అలాగే వలంటీర్లు కూడా పెన్షన్‌దారులకు పెన్షన్ ఇవ్వాలన్నా చాలా ఇబ్బందులు పడుతూ పక్క ఊరికి వెళ్లే పరిస్థితి వస్తుంది. ప్రభుత్వం దయతలచి రంకిని పంచాయతీ పరిసర ప్రాంతాల్లో సెల్ సిగ్నల్ టవర్ మంజూరు చేయాలని రంకిని గిరిజన పెద్దలు, హరిజన పెద్దలు, గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# లెంకవీధిలో చకచకా సిసి రహదారి పనులు



వీరఘట్టం, ఆగస్టు 7 ప్రభాతవార్త

మండల కేంద్రం వీరఘట్టంలోని లెంకవీధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న సిసి రోడ్ల నిర్మాణాలు చకచకా జరుగుతున్నాయి. గత మూడు రోజులుగా ఈ రోడ్డు పనులు మరింత వేగవంతం అయ్యాయి. రహదారి ఇరువైపులా ఉన్న ఆక్రమణలను జెసిబితో ఈఓ వి.రామచంద్రరావు దగ్గరుండి తొలగించారు. అలాగే రోడ్డుకు మధ్యలో ఉన్న తాగునీటి కొళాయిల పైపులైన్లను కూడా వేరే చోటుకి మార్చి అడ్డును తొలగించారు. మరో రెండు రోజుల్లో లెంకవీధిలో ఎంతో సుందరంగా సీసీ రహదారి నిర్మాణ పనులు పూర్తి కానున్నాయి. సిసి రహదారి పనులు నిర్మాణంలో పంచాయతీ అధికారులు పూర్తి సహాయ సహకారాలు అందివ్వడంతోనూ కాంట్రాక్టర్ చంద్రశేఖర్ ప్రత్యేక దృష్టిని కనబర్చడంతోనూ వీటి నిర్మాణాలు మరింత వేగవంతం అయ్యేందుకు దోహదపడ్డాయి. సోమవారం రహదారి నిర్మాణానికి ఎటువంటి అడ్డంకులు లేకుండా పంచాయతీ ఇఓ వి.రామచంద్రరావు దగ్గరుండి తమ సిబ్బందితో వాటిని తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. దీంతో రహదారి పనులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందుకు సాగాయి. అలాగే పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించి వర్క్ ఇన్‌స్పెక్టర్ పంచకట్ల భాస్కరరావు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రసాద్ కూడా దగ్గరుండి పర్యవేక్షణ జరిపారు.

# జనసేన పార్టీ కార్యకర్తల ప్రమాదబీమా కార్యక్రమం

సారవకోట, ఆగస్టు 7 ప్రభాతవార్త



జనసేన పార్టీ కార్యకర్తల ప్రమాదబీమా కార్యక్రమం సారవకోట మండలం పెద్దగుజ్జువాడలో జరిగిందని జనసేన నరసన్నపేట నాయకులు జయరాం ఒక ప్రకటనలో తెలిపారు. నరసన్నపేట నియోజకవర్గ జనసైనికులకు ప్రమాదబీమా, పార్టీ సిద్ధాంతలకు విశిష్ట స్పందన లభించిందన్నారు. సుమారు 1500లకు పైగా నియోజకవర్గంలో జనసైనికులు క్రియాశీల సభ్యత్వం తీసుకోవడం ఒక మైలురాయి అని కార్యకర్తలకు క్రియాశీల కిట్‌లను పవన్‌కళ్యాణ్ మనోగతం పుస్తకం, స్థానిక సమస్యలు పొందుపర్చడం కోసం నోట్‌బుక్, పార్టీ గుర్తు గాజు గ్లాస్, క్రియాశీల కార్యకర్త ఐడి కార్డుతో కూడిన కిట్‌లను కార్యకర్తలకు, నాయకులకు, క్రియా వాలంటీర్‌లకు అందజేయడం జరిగిందన్నారు. పార్టీ బలోపేతం కోసం అందరం కలిసికట్టుగా పని చేయాలని పార్టీ సిద్ధాంతాలతో తప్ప సొంత అజెండాలతో పని చేయవద్దని ఇతరుల ప్రలోభాలకు లోను కాకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సారవకోట మండల నాయకులు, గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

# స్పందనలో కలెక్టర్‌కు రిప్రజెంటేషన్ అందజేసిన ఋషి

మెళియాపుట్టి, ఆగస్టు 7 ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లాలో స్పందన కార్యక్రమంలో పెద్దపద్మాపురం గ్రామ పరిధిలో అక్రమంగా ఎనిమిది సెంట్లు విస్తీర్ణంలో ఇల్లు నిర్మాణం గూర్చి స్థానిక ఎంపీటీసీ ప్రతినిధి ఉర్లానా ఋషి గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. అందుకు కలెక్టర్ స్పందించి డిపిఓకి మరియు రెవెన్యూ అధికారులకు ఈ సమస్యపై చర్యలు తీసుకోవల్సిందిగా ఆదేశించడం జరిగింది.

# మగ్గం ఉన్న మహిళలకు ఇంకా మంచిరోజులు : ఏపిఎం పైడి కూర్మారావు

ఆమదాలవలస, ఆగస్టు 7 ప్రభాతవార్త

మగ్గం ఉన్న మహిళలకు ఇంకా మంచిరోజులు వస్తున్నాయని గ్రామ సంఘం సభ్యులంతా ఐక్యంగా వాటిని సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్ క్రాంతిపదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోగల శ్రీనివాసాచార్యులపేట గ్రామ సంఘం ప్రెసిడెంట్ పి.సంధ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మగ్గానికి మళ్లీ మహర్దశ వచ్చిందని, మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. మునుపెన్నడూ లేని విధంగా చేనేత రంగానికి సంక్షేమాన్ని జోడించి ముఖ్యమంత్రి సొంత మగ్గం ఉన్న ప్రతి కుటుంబానికి ప్రతి ఏటా 24వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు వివరించారు. కేవలం మన ఊరిలోనే గత నాలుగు సంవత్సరాలుగా 135 కుటుంబాలకు గాను వైఎస్సార్ నేతన్న నేస్తం పతకం ద్వారా ఒక కోటి 28లక్షల 60వేలు రూపాయలు ఆర్థిక సహాయాన్ని నేరుగా మీ ఖాతాలకే అందించినట్లు గుర్తు చేశారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చేనేత రంగానికి ప్రముఖ పాత్ర ఉండేదని, 1905లో ప్రారంభించిన స్వదేశీ ఉద్యమానికి గుర్తుగా ప్రతి ఏటా ఆగస్టు 7వ తేదీన జాతీయ చేనేత దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. మన నియోజకవర్గంలో శాసనసభాపతి తమ్మినేని సీతారాం కృషి ఫలితంగా చేనేత రంగంలో ఉన్న వారందరికీ క్లస్టర్స్ ఏర్పాటు చేయించి, అధునాతన శిక్షణలతో పాటు సబ్సిడీపై పరికరాలను ఇప్పించినట్లు గుర్తు చేశారు. పంచసూత్రాలు పాటిస్తున్న మహిళా సంఘాలలో సభ్యులుగా ఉన్న మగ్గం మహిళలకు కావల్సిన పెట్టుబడి నిమిత్తం కేవలం 9శాతం వడ్డీకే స్త్రీనిధి ద్వారా రుణాలను మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్లు సుభద్ర, రామప్పుడు, చంద్రరావు, రమణలతో పాటు సచివాలయ పరిధిలో గల విఓఎలు సుశీల, లక్ష్మి, గ్రామసంఘం ప్రతినిధులు వెంకటరత్నం, రోహిణి, హైమావతి తదితరులు పాల్గొన్నారు.


# మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన సర్పంచ్ పెదకోట సాధుబాబు

కొత్తూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త

మండలంలోని గూనభద్ర ఆర్‌అండ్‌ఆర్ కాలనీ సర్పంచ్ పెదకోట సాధుబాబు సోమవారం గూనభద్ర ఆర్‌అండ్‌ఆర్ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ మేరకు పాఠశాలలో అమలు జరుగుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం రుచిగా ఉందని సర్పంచ్ సాధుబాబు కితాబిచ్చారు. అలాగే మెనూ ప్రకారం మోటాదుకు తగినట్టు నిర్వాహకులు విద్యార్థులకు అందించడం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తపరిచారు. మధ్యాహ్న భోజనం పరిశీలనలో సర్పంచ్ సాధుబాబు వెంట సెక్రటరీ జ్యోత్స్న, వెల్ఫేర్ అసిస్టెంట్ హేమలత, హెచ్‌ఎం పి.వెంకటరమణలు ఉన్నారు.

# టీడీపీదే విజయం

కోటబొమ్మాళి, ఆగస్టు 7 ప్రభాతవార్త



రానున్న శాసనసభ ఎన్నికల్లో టీడీపీదే విజయమని, అందుకు నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలని టెక్కలి శాసనసభ్యుడు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం సాయంకాలం స్థానిక ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయంలో పలు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. వైసీపీ పాలనలో రోజురోజుకు ఆరాచకాలు, దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని, రానున్న ఎన్నికల్లో వారికి సరైన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. అలాగే నేతన్న సంక్షేమం పట్టించుకోవడం లేదని టీడీపీ హయాంలో మంత్రిగా ఉన్నప్పుడు చేనేతలకుఅందించిన పథకాలు గురించి ఆయన గుర్తు చేశారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా సంతబొమ్మాళికి చెందిన పలువురు నేతన్నలు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే నేతన్నలు ఆదుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా వారందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఇటీవల విడుదలైన సర్పంచ్‌లు, వార్డు మెంబర్ల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా నందిగాం మండలం అన్నాపురం సర్పంచ్ అభ్యర్థిగా బార్నాన తిరుపతిరావును అచ్చెన్నాయుడు సమక్షంలో ఎన్నుకున్నారు. అలాగే పలు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఆయనను కలుసుకున్నారు.

08-08Pg10exHMNWJQE:Layout 1 1/1/02 6:04 AM Page 1



# మార్పులుచేర్పులతో మూడో టీ20కి రెడీ

## నేడు గయానాలో వెస్టిండీస్ వర్సెస్ భారత్ మ్యాచ్



**న్యూఢిల్లీ:** వెస్టిండీస్ గడ్డపై టీమిండియా పరాజయాలు కొనసాగుతున్నాయి. ఐదు టి20ల సిరీస్‌లో వరుసగా రెండు మ్యాచ్‌లు ఓడిన టీమిండియా మూడో టి20కి సిద్ధం అవుతోంది. మంగళవారం గయానా వేదికగా జరిగే ఈ మ్యాచ్‌లో రెండుజట్లు పోటాపోటీగా ఆడేందుకు సిద్ధం అవుతున్నాయి. వరుస పరాజయాలతో చతికిలపడిన టీమిండియా పంజా విసిరేందుకు సిద్ధం అవుతుంటే అదేజోరుతో మూడో మ్యాచ్ గెలిచి హ్యాట్రిక్ విజయం సాధించేందుకు విండీస్ పట్టుదలతో ఉంది.

ఈమ్యాచ్‌కూడా అభిమానులకు కావాల్సిన మజాను అందివ్వనుంది. మూడో టి20కోసం టీమిండియా కాంబినేషన్‌లో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. పేలవ బ్యాటింగ్‌తోనే టీమిండియా రెండు మ్యాచ్‌ల్లో ఓడింది. తిలక్‌వర్మ మినహా మరెవ్వరూ రాణించలేదు. శుభ్‌మన్‌గిల్, సూర్యకుమార్ యాదవ్,

సంజూశాంసన్‌లు కూడాఘోరంగా విఫలం అయ్యారు. ఈక్రమంలోనే ఒకరిపై వేటువేసి యువప్లేయర్ యశస్విజైస్వాల్‌కు చోటిచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే విండీస్ గడ్డపై టెస్ట్‌ల్లోకి అడుగుపెట్టిన జైస్వాల్ అరంగేట్ర మ్యాచ్‌లోనే సెంచరీతో చెలరేగాడు. మూడు మ్యాచ్‌ల్లో అదే జోరు కొనసాగించాడు. ఈ క్రమంలోనే ఆతడిని తుదిజట్టులోకి తీసుకుంటారని అంచనా. అయితే గిల్ లేదంటే సంజూశాంసన్‌లపై వేటుపడే అవకాశం ఉంది. సూర్యతోపాటు యశస్విని ఓపెనర్లుగా పంపించే ఛాన్స్ ఉంది. ఇషాన్‌కిషన్‌ను మిడిలార్డర్‌లోకి పంపించి గిల్‌తోకలిసి యశస్వి ఓపెనింగ్‌చేయాల్సి ఉంటుంది.

ఏమైనామూడో టి20లో యశస్విజైస్వాల్‌కు చోటుదక్కే అవకాశాలున్నాయి. తుదిజట్టులో మార్పులులేకుండా రావాలనిభావిస్తే హార్దిక్ పాండ్యాకు మరో నిరాశే ఎదురుకానుంది. కుల్దీప్ గాయంనుంచి కోలుకుంటే జట్టులోకి వస్తాడు. అప్పుడు రవిబిష్ణోయ్ ఉద్వాసనకు గురవుతాడు. ముకేష్‌కుమార్‌ను పక్కనపెట్టాలనుకుంటే ఉమ్రాన్ మాలిక్, ఉనద్కత్‌ల్లో ఒకరు తుదిజట్టులోకి వస్తారు.

మూడో టి20కి అంచనా జట్టును చూస్తే యశస్వి జైస్వాల్, శుభ్‌మన్‌గిల్, సూర్యకుమార్‌యాదవ్, తిలక్‌వర్మ, ఇషాన్‌కిషన్/సంజూశాంసన్, హార్దిక్ పాండ్య, అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్/ రవిబిష్ణోయ్, అర్ష్‌దీప్‌సింగ్, ముకేష్‌కుమార్, ఉనద్కత్ యుజ్వేంద్రచాహల్‌లు ఉంటారని అంచనా.



## వన్డే వరల్డ్‌కప్‌కు జట్టును ప్రకటించిన ఆసీస్‌బోర్డు

**సిడ్నీ:** భారత్‌లో అక్టోబరు ఐదునుంచి నవంబరు 19వరకూ జరిగే వన్డేఫార్మాట్‌లో జరిగే వరల్డ్‌కప్ పోటీలకు ఆస్ట్రేలియా క్రికెట్‌బోర్డు జట్టును కూడాప్రకటించింది. 18మందితో ప్రకటించిన ఈజట్టుకు పాట్‌కమిన్స్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారు. టెస్టుల్లో ఆసీస్ జట్టుకు మూలస్తంభంలా నిలిచే మార్నస్ లబుషేన్‌ను ఈ వరల్డ్‌కప్‌జట్టుకు ఎంపికచేయకపోవడం అందరికీ ఆశ్చర్యం కలిగిస్తోంది. ఈ జట్టునుప్రాథమికప్రాతిపదికన మాత్రమే ఎంపికచేసామని, తదుపరి మార్పులుచేర్పులు ఉంటాయని కూడా క్రికెట్ నిపుణులు చెపుతున్నారు. ఇప్పటివరకూ జాతీయ జట్టుతరపున ఒక్క మ్యాచ్‌కూడా ఆడని లెగ్‌స్పిన్నర్ తన్వీర్ సంఘా ఆసీస్ వరల్డ్‌కప్ జట్టులో బెర్తు కొట్టేశాడు. భారత్‌లో స్పిన్‌పిచ్‌లను దృష్టిలో ఉంచుకుని సంఘాను ఎంపికచేసినట్లు తెలుస్తోంది. ఇక ఏమాత్రం అంతర్జాతీయ అనుభవంలేని ఆల్‌రౌండర్ ఆరోన్ హారడ్డీ ఎంపిక కూడా ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

ఐసిసి నియమావళి ప్రకారం సెప్టెంబరు 28 నాటికి ప్రపంచకప్‌లో ఆడే అన్ని దేవాలు తమ తుదిజట్లను ప్రకటించాల్సి ఉన్న నేపథ్యంలో అప్పటికీ ఆసీస్ జట్టునుంచి కొందరికి ఉద్వాసన పలకడం మరికొందరికి స్థానం కల్పించడం జరగవచ్చని భావిస్తున్నారు. ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియా అక్టోబరు 8న ఆతిథ్య జట్టుభారత్‌తో చెన్నై స్టేడియంలో మ్యాచ్ ఆడుతుంది. కెప్టెన్ పాట్‌కమిన్స్ ఇటీవల యాషెస్ సిరీస్‌లో గాయపడిననేపథ్యంలో ఆతడికి రాబోయే మ్యాచ్‌ల్లో విశ్రాంతి ఇవ్వనున్నారు. వరల్డ్‌కప్‌కు సన్నాహకంగా కంగరూజట్టు వచ్చేనెలలో దక్షిణాఫ్రికాతో ఐదు వన్డేల సిరీస్ ఆడనున్నారు. సంఘా, ఆరోన్ హార్డీ వంటి కొత్తముఖాలను ఈసిరీస్‌లో ఆడించి అంతర్జాతీయ స్థాయిలో వారి ఆటను అంచనావేయనున్నారు.

## సన్‌రైజర్స్ హెడ్‌కోచ్‌గా డేనియల్ వెటోరీ




**చెన్నై:** ఐపిఎల్ 2023లో పేలవమైన ప్రదర్శనచేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ మొత్తం జట్టునే ప్రక్షాళనచేస్తోంది. వచ్చే సీజన్‌కోసం ఇప్పటివరకూ హెడ్‌కోచ్‌గా ఉన్న బ్రియాన్ లారాకు గుడ్‌బై చెప్పిన ఆరెంజ్ ఆర్మీ నూతన హెడ్‌కోచ్‌ను ప్రకటించింది. లారా స్థానంలోన్యూజిలాండ్ మాజీ కెప్టెన్ డేనియల్ వెటోరిని హెడ్‌కోచ్‌గా నియమించింది. సన్‌రైజర్స్ తన అధికారిక ట్విట్టర్‌లో ఈ సమాచారం ప్రకటించింది.. ఆరుసీజన్లలో సన్‌రైజర్స్‌కు ఐదుగురు హెడ్‌కోచ్‌లు మారారు. లారాకంటే ముందు టామ్ మూడీ, ట్రెవర్ బెయిలీస్, టామ్ మూడీ సన్‌రైజర్స్ హెడ్‌కోచ్‌లుగా వ్యవహరించారు. బ్రియాన్ లారాతో రెండేళ్ల అనుబంధంముగిసిందని ఆరెంజ్ ఆర్మీ యజమాన్యం ప్రకటించింది. ఆతడిస్థానిలో కివీస్ దిగ్గజం డేనియల్ వెటోరీహెడ్‌కోచ్‌గాచేరాడని ట్వీట్‌చేసింది. వెటోరికి ఐపిఎల్‌లో అపారమైన అనుభవం ఉంది. 2008లో ఢిల్లీ డేర్‌డెవిల్స్ తరపున ఐపిఎల్ జర్నీ ప్రారంభించిన వెటోరీ 2011లో ఆర్సీబీకి వచ్చాడు. ఆ తర్వాత ఆర్సీబీ కెప్టెన్‌గానుచేసాడు. 2013వరకూ ఆఫ్రాంచైజీతరపునే ఆడాడు. 2014 ఐపిఎల్‌సీజన్‌కుముందు ఆర్సీబీ వెటోరిని హెడ్‌కోచ్గఆప్రకటించింది. 2018వరకూ వెటోరీ కొనసాగాడు. 2019లో యూరో టి20 స్లామ్ క్రికెట్ టోర్నీలో డబ్లిన్ చీఫ్స్ బాధ్యతలు వెటోరీకి వచ్చాయి. కానీ ఆ టోర్నీ రద్దయింది. తర్వాత బంగ్లాదేశ్ బౌలింగ్‌కోచ్‌గా ఉన్నాడు. 2021లో కరేబియన్‌ప్రీమియర్‌లీగ్‌లో బార్బడోస్ రాయల్స్ హెడ్‌కోచ్‌గా వచ్చాడు.



## నా తొలి అర్ధశతకం సమైరాకే అంకితం!

### టీమిండియా యువబ్యాటర్ తిలక్‌వర్మ

**ట్రినిడాడ్:** ఐపిఎల్‌తో వెలుగులోకి వచ్చిన తెలుగు కుర్రాడు టీమిండియా యువ ఆటగాడు తిలక్‌వర్మ భారత్‌తరపున చెలరేగిపోతున్నాడు. వెస్టిండీస్‌తో తొలిటి20 ద్వారా అంతర్జాతీయ అరంగేట్రం చేసిన ఈ యువ బ్యాటర్ రెండోంతినే సిక్సర్‌గా మిలిచి తన ఆగమనం ఘనంగాచాటాడు. రెండో మ్యాచ్‌లో ఏకంగా అర్ధశతకం సాధించాడు. 41 బంతుల్లో 51 పరుగులుచేశాడు. అంతర్జాతీయ కెరీర్‌లో తిలక్ వర్మకు ఇదే తొలిఅర్ధసెంచరీ. తన తొలి సెంచరీని టీమిం డియా కెప్టెన్ రోహిత్‌శర్మ కూతురు సమైరాకు అంకిత మిస్తున్నట్లు తెలిపాడు. రోహిత్ రితికా దంపతులకుమార్తె సమైరాకు నాఅర్ధసెంచరీని అంకిత మిస్తున్నా. ముంబయి తరపున ఐపిఎల్‌లో ఆడుతున్నపుడే సమైరాతో ప్రత్యేకఅను బంధం ఉంది. అంతర్జాతీయ కెరీర్‌లో నేనుచేసే తొలి సెంచరీ అయినా తొలి అర్ధసెంచరీ అయినా తనకే ఇస్తానని అప్పుడే నేను తనకుమాటిచ్చా ఇచ్చిన మాటను నిలబెట్టుకునే ఛాన్స్ వచ్చింది. ఇక సమైరాతో సంబరాలుచేసుకునే సమయం వచ్చిందని తిలక్‌వర్మ మనసులోనిమాటను వెల్లడించాడు.

## మ్యాన్‌ఆఫ్‌ది సిరీస్‌కు అర ఎకరం భూమి

### గ్లోబల్ కెనడా టి20 లీగ్ నిర్వాహకుల కొత్త ప్రైజ్

**న్యూఢిల్లీ:** క్రికెట్‌లో నిర్వాహకులు మాన్‌ఆఫ్‌ది మ్యాచ్, మాన్ ఆఫ్‌ది సిరీస్, ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ ఇలా రకరకాల ఫేమ్‌లకు క్యాష్ అవార్డులు ప్రకటిస్తారు. ఎక్కువ ఇవికెట్లు తీసినా, ఎక్కువ పరుగులుచేసినా ఇలాంటివి సహజం. ఇప్పటివరకూ కార్లు, మరింత ఖరీదైన ఉత్పత్తులను క్రికెటర్లకు నజరానాలుగా పంచారు. అయితే గ్లోబల్ టి20 కెనడా లీగ్ నిర్వాహకులు మ్యాన్‌ఆఫ్‌ది సిరీస్ పొందిన వ్యక్తికి ఏకంగా అమెరికాలో అర ఎకరం భూమిని ఇచ్చారు. క్యాష్ రికార్డుకన్నా ఇది ఎంతో నయమని నెటిజన్లు పేర్కొంటున్నారు. కెనడా టి20 లీగ్ మూడోసీజన్ విజేతగా మాంట్రియాల్ టైగర్స్ నిలిచింది. సర్రే జాగ్వార్స్‌తో ఆదివారంజరిగిన ఫైనల్‌లో మాంట్రియల్ ఐదు వికెట్ల తేడాతో గెలిచింది. ఈ ఫైనల్‌లో షెర్ఫాన్ రూథర్ 29 బంతుల్లో మూడు ఫోర్లు రెండు సిక్సర్లతో 38 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచి విధ్వంసక ఇన్నింగ్స్ ప్రదర్శించాడు. వెస్టిండీస్ ప్లేయర్ షెర్ఫానే ప్రదర్శించిన దూకుడువల్లనే సిరీస్ గెలిచినట్లు గ్లోబల్ టి20 కెనడా లీగ్‌నిర్వాహకులు చెపుతున్నారు.

# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 7:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ ఫలితాల నేపథ్యంలో దేశీయ సూచీలు లాభాల్లో ట్రేడయ్యాయి. ఐటి, హెల్త్‌కేర్ రంగాల స్టాక్స్‌లో కొనుగోళ్లు సూచీలకు మద్దతిచ్చాయి. చివరికి సెన్సెక్స్ 232.23 పాయింట్లు లాభపడి 65,953.48 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీకూడా 80.30 పాయింట్లు పెరిగి 19,597.30 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.74గా ఉంది. మహీంద్రా అండ్ మహీంద్రా, సన్‌ఫార్మా, బజాజ్ ఫిన్‌సర్వ్, టిసిఎస్, ఇన్ఫోసిస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎస్‌బిఐ, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. పేటిఎం షేర్లలో చాలా రోజుల తర్వాత మంచి యాక్టివిటీ కనిపించింది. పేటిఎం మాతృ సంస్థ వన్97




కమ్యూనికేషన్స్ షేర్లు ఓ దశలో 11శాతం మేర పుంజుకున్నాయి. పేటిఎం వ్యవస్థాపకుడు విజయ్ శేఖర్ శర్మ పేటిఎంలో యాంటిఫిన్ హోల్డింగ్ బివి నుంచి 10.30 శాతం వాటాలను కొనుగోలు చేస్తున్నారన్న వార్తలు ఇందుకు కారణం. మార్కెట్ ముగిసే సమయానికి పేటిఎం షేర్లు 6.83శాతం పెరిగి రూ.851 వద్ద నిలిచింది. టివిఎస్ మొబిలిటీకి చెందిన టివిఎస్ సప్లయ్ చైన్ సొల్యూషన్స్ ఐపిఓ తేదీ ఖరారైంది. ఆగస్టు 10 నుంచి 14 వరకు సబ్‌స్క్రిప్షన్‌కు రానుంది. రూ.880 కోట్లు సమీకరించే లక్ష్యంతో వస్తున్న ఈ ఐపిఓలో ఒక్కో షేరుకు ధరల శ్రేణిని రూ.187-197గా నిర్ణయించారు.

## కృత్రిమ మేథపై టెక్ మహీంద్రా శిక్షణ

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** ప్రముఖ దేశీయ టెక్ దిగ్గజం టెక్ మహీంద్రా ఉద్యోగులకు గుడ్‌న్యూస్ చెప్పింది. జాబ్ మార్కెట్‌లో ఆందోళనలు కొనసాగుతున్న వేళ సంస్థ తీసుకున్న నిర్ణయంపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత యేడాది విడుదలై జాబ్ మార్కెట్‌లో అలజడి సృష్టిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్‌పై 8వేల మంది ఉద్యోగులకు శిక్షణ ఇచ్చేందుకు సిద్ధమైంది. వ్యూహాత్మక అడుగుతో జనరేటివ్ ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ సొల్యూషన్స్ డిమాండ్‌ను తీర్చేందుకు కంపెనీ సన్నద్ధమవుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా టెక్ మహీంద్రా గ్లోబల్ చీఫ్ పీపుల్ ఆఫీసర్, మార్కెటింగ్ హెడ్‌హర్షేంద్ర సోయిన్ సంస్థ వృద్ధి సాధించడంలో ఏఐ ప్రాముఖ్యతను వివరించారు. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్, హెల్త్‌కేర్, మాన్యుఫాక్చరింగ్, రిటైల్‌పై సంస్థ దృష్టి సారించినట్లు చెప్పారు. అందుకు అనుగుణంగా సంస్థ నిర్ణయాలు తీసుకుంటుందని వెల్లడించారు. ఏఐ,ఎమర్జింగ్ టెక్నాలజీలపై టెక్ మహీంద్రా దృష్టి ఆశాజనకంగా ఉన్నప్పటికీ, జూన్ త్రైమాసికంలో కంపెనీ సవాళ్లను ఎదుర్కొంది. గత సంవత్సరంతో పోలిస్తే నికర లాభంలో 38శాతం క్షీణతను చవిచూసింది. కమ్యూనికేషన్స్, మీడియాఅండ్ ఎంటర్‌టైన్‌మెంట్ విభాగంలో ఈ సవాళ్లకు దోహదం చేసింది. అయితే భవిష్యత్తుపై ఆశాభావం వ్యక్తంచేసిన ప్రస్తుత సిఇఒ, ఎండి సిపి గుర్నానీ జనరేటివ్ ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీలను వృద్ధికి కీలక టెక్నాలజీ రంగాలుగా గుర్తించారు. ఇందులో భాగంగా ఉద్యోగుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు ఏఐపై శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు.




## ఆటోమొబైల్ రిటైల్ సేల్స్ టాప్‌గేర్

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** దేశీయంగా జులై నెలలో వాహనాల రిటైల్ అమ్మకాలు యేడాది ప్రాతిపదికన 10 శాతం వృద్ధి సాధించాయని వాహన డీలర్ల సమాఖ్య ఫాడా సోమవారం ప్రకటనలో వెల్లడించింది. అయితే నెలవారీ ప్రాతిపదికన 5శాతం క్షీణించాయని ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్ (ఫాడబా) గణాంకాలు తెలిపాయి. మొత్తం అమ్మకాల్లో త్రీ-వీలర్ విభాగం రికార్డుస్థాయిలో 94,148 యూనిట్లను నమోదుచేసింది. ఇది గతేడాది 74 శాతం, జూన్ కంటే 9శాతం ఎక్కువ. ద్విచక్ర వాహన విభాగంలో ఎంట్రీ-లెవల్ కేటగిరీలో ప్రతికూలత కొనసాగుతోందని, వాణిజ్య వాహనాల విభాగంలోనూ రుణ పంపిణీ వంటి సవాళ్లు ఉన్నాయని ఫాడా అభిప్రాయపడింది. ఫాడా గణాంకాల ప్రకారం, గత నెలలో మొత్తం 17,70,181 యూనిట్ల రిటైల్ అమ్మకాలు నమోదయ్యాయి. ప్యాసింజర్ వాహనాల విభాగం 4శాతం పెరిగి 2,84,064 యూనిట్లకు చేరుకున్నాయి. ద్విచక్ర వాహన రిటైల్ అమ్మకాలు 8శాతంపెరిగి 12,28,139 యూనిట్లు, వాణిజ్య వాహన విభాగం 2 శాతం వృద్ధితో 73,065 యూనిట్లకు చేరాయి. జులైలో ఆర్డర్లు, ఒరిజినల్ పరికరాల సరఫరా పెరిగాయి. కొత్త వాహనాలు కూడా మార్కెట్లోకి వచ్చాయి. కానీ రుతుపవనాలు, ఉత్తర భారతంలో వరదలు వంటి పరిస్థితులు అమ్మకాలను ప్రభావితం చేశాయి. ఫాడా అధ్యక్షుడు మనీష్ రాజ్ సింఘానియా అన్నారు. ప్యాసింజర్ వాహనాల విభాగలో అత్యధికంగా ఎస్‌యువిలు అమ్ముడయ్యాయని ఆయన పేర్కొన్నారు.



## కార్ల ఉత్పత్తి 40 లక్షలకు పెంచడమే లక్ష్యం: మారుతి!

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** వచ్చే తొమ్మిదేళ్లలో ఉత్పత్తి సామర్థ్యాన్ని రెట్టింపు చేయాలనే లక్ష్యంతో ఉన్నట్లు దేశీయ అతి పెద్ద ప్యాసింజర్ కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి ఛైర్మన్ ఆర్‌సి భార్గవ అన్నారు. తద్వారా కంపెనీ 40 లక్షల యూనిట్ల ఉత్పత్తిని సాధిస్తుందని ఆయన వెల్లడించారు. 2022-23 కంపెనీ వార్షిక నివేదికలో 'మారుతి 3.0' సందర్భంగా మాట్లాడిన భార్గవ, కంపెనీ వృద్ధి కోసం అనుసరించే ప్రణాళికను వీలైనంత త్వరలో ప్రకటిస్తామన్నారు. ప్రస్తుతం ఉన్న ఉత్పత్తి సామర్థ్యాన్ని 20 లక్షల యూనిట్లు పెంచేందుకు కావాల్సిన పునర్‌వ్యవస్థీకరణను ప్రారంభిస్తాం. అందుకోసం అవసరమైన పెట్టుబడులను అంతర్గతంగా సమకూర్చే ప్రయత్నాలు కలిగి ఉన్నాం. మొత్తం ఆటో పరిశ్రమ 2030-31 వరకు యేటా 6 శాతం వృద్ధి చెందుతుందని అంచనావేస్తున్నాం. దేశీయంగా పెరుగుతున్న డిమాండ్, ఎగుమతి అవకాశాలు మెరుగుపడతాయి. ఈ పరిణామాలకు తగినట్లు సరైన వ్యూహంతో రెట్టింపు సామర్థ్యాన్ని సాధిస్తామని భార్గవ పేర్కొన్నారు. 2030-31 నాటికి కంపెనీ దాదాపు 28 రకాల మోడళ్లను కలిగి ఉంటుంది. ప్రస్తుతం ఈవీల కోసం ప్లాంట్ పనులు కొనసాగుతున్నాయి. 2024-25లో కంపెనీ మొదటి ఈవీ తీసుకొస్తుంది. 2030-31 నాటికి 6 ఈవీ కార్లను మార్కెట్లో విడుదల చేస్తామని ఆయన వెల్లడించారు.

## విదేశీ ఇన్వెస్టర్ల నిధులు విత్‌డ్రా

**ముంబై, ఆగస్టు 7:** వరుసగా ఐదు నెలల పాటు భారత ఈక్విటీల్లో పెట్టుబడులు పెట్టిన విదేశీ ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపుతున్నారు. ఈ నెల మొదటివారంలో దేశీయ మార్కెట్లలో విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడిదారులు (ఎఫ్‌పిఐ) రూ.2 వేల కోట్లకుపైగా నిధులను వెనక్కి తీసుకున్నారు. ప్రధానంగా ప్రముఖ రేటింగ్ సంస్థ ఫిచ్ రేటింగ్స్ అమెరికా క్రెడిట్ రేటింగ్‌ను తగ్గించడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. దీనికి తోడు భారత మార్కెట్ల వాల్యూయేషన్ ప్రీమియం కావడం, స్వల్పంగా లాభాల స్వీకరణ వంటి అంశాలు కూడా విదేశీ ఇన్వెస్టర్ల నిధుల ఉపసంహరణకు కారణం కావొచ్చని కూడా ఒక నిపుణుడు చెప్పారు. అమెరికా 10 యేళ్ల బాండ్ల ఈల్డ్ 4శాతం కంటే ఎక్కువ పెరగడం వల్ల అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో పెట్టుబడులకు ప్రతికూలంగా మారిందని మరో నిపుణుడు వెల్లడించారు. గ్లోబల్ పరిణామాలతో ఈ యేడాది మార్చి నుంచి జులై వరకు ఐదు నెలల తర్వాత ఎఫ్‌పిఐలు అమ్మకాలకు మొగ్గుచూపారు.

## యథార్త్ ఐపిఒ ఓకే


**ముంబై, ఆగస్టు 7:** సోమవారం మార్కెట్లో యథార్త్ హాస్పిటల్ అండ్ ట్రామాకేర్ సర్వీసెస్ లిమిటెడ్ కంపెనీ ఐపిఒ లిస్టింగ్ పూర్తయింది. తొలిరోజు ఇది నెమ్మదైన లాభాలతో జాబితా చేయబడింది. అయితే లిస్టింగ్ జరిగిన కొద్ది సేపటికే కంపెనీ షేర్లు ఊపందుకున్నాయి. బిఎస్ఇలో ఇష్యూ ధరకు 13శాతం ప్రీమియంతో ట్రేడయ్యాయి. ప్రారంభ ట్రేడింగ్ సమయంలో షేరు ధర 342.70 రూపాయలకి చేరుకుంది. యథార్త్ హాస్పిటల్ ఐపిఒ ఇష్యూ ధర ఒక్కో షేరుకు 285-300 రూపాయలుగా కంపెనీ నిర్ణయించిన విషయం విదితమే. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ 490 కోట్ల రూపాయలు విలువైన కొత్త షేర్లు మార్కెట్లోకి జారీ అయ్యాయి. దీనికి తోడు 65,51,690 షేర్లను




ఆఫర్ ఫర్ సేల్ కిందకు విక్రయించారు. ఈ విధంగా మొత్తం ఐపిఒ నుంచి 686.55 కోట్ల రూపాయలను కంపెనీ సమీకరించింది. ఇంటెన్సివ్ ఫిస్కల్ సర్వీసెస్, ఆంబిట్, ఐఐఎఫ్‌ఎల్ సెక్యూరిటీస్ ఈ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌లుగా వ్యవహరిస్తున్నాయి. అయితే లింక్ ఇన్‌టైమ్ ఇండియా ఇష్యూకి రిజిస్ట్రార్‌గా నియమించబడింది.

## మాల్యా వదులుకున్న కంపెనీలన్నీ లాభాలే

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** పరిశ్రమ దిగ్గజంగా చెప్పుకునే విజయ్ మాల్యా గురించి తెలిసే ఉంటుంది. యుబి గ్రూప్ సామ్రాజాన్ని ఎంతో విస్తరించి, దేశంలోని గొప్ప వ్యాపారవేత్తలలో ఒకరిగా పేరు తెచ్చుకున్న మాల్యా ఎయిర్‌లైన్స్ పరిశ్రమలోకి అడుగుపెట్టి ఉన్నదంతా పోగొట్టుకున్నారు. ఎయిర్‌లైన్స్ స్థాపించడమే మాల్యా చేసిన అతిపెద్ద తప్పు అని మరో ప్రముఖ పారిశ్రామికవేత్త, బయోకాన్ చైర్ పర్సన్ కిరణ్ మజుందార్ షా ఇటీవలే వ్యాఖ్యానించడం విశేషం. కింగ్ ఫిషర్ ఎయిర్‌లైన్స్ భారీగా అప్పుల్లోకి కూరుకుపోవడంతో యునైటెడ్ స్పిరిట్స్, యునైటెడ్ బ్రూవరీస్ కంపెనీలను డియాజియో గ్రూప్‌నకు మాల్యా విక్రయించుకోవాల్సి వచ్చింది. ఎయిర్ లైన్స్ కంపెనీల నుంచి తీసుకున్న రూ.9వేల



కోట్లకుపైగా రుణాలను తిరిగి చెల్లించకుండా ఆయన విదేశానికి చెక్కేశారు. మాల్యా విక్రయించిన యుబి గ్రూప్ కంపెనీల మార్కెట్ విలువ నేడు రూ.1.15 లక్షల కోట్లు. వీటిని అమ్ముకోకుండా ఉంటే రూ.లక్ష కోట్లకు అధిపతిగా కొనసాగేవారు. కానీ విధి ఆయన్ని వెంటాడింది. అంతేకాకుండా 1990లో విజయ్‌మాల్యా యుబిగ్రూప్ నుంచి అమ్మేసుకున్న చిన్న పెయింట్స్ కంపెనీ నేడు ఆ రంగంలో రెండో అతిపెద్ద కంపెనీగా అవతరించింది. అదే బెర్జర్ పెయింట్స్. పంజాబ్‌లోని అమృత్ సర్‌కు చెందిన కులదీప్ సింగ్ దింగ్రా, గుర్బచన్ సింగ్ దింగ్రా సోదరులు మాల్యాకు చెందిన యుబి గ్రూప్ నుంచి బెర్జర్ పెయింట్స్ కొనుగోలు చేశారు. కొనుగోలు చేసే నాటికి అది చాలా చిన్న కంపెనీగా ఉంది. కానీ నేడు అదే కంపెనీ మార్కెట్ విలువ రూ.698వేల కోట్లు. బండ్లు ఓడలు, ఓడలు బండ్లు అవ్వడం అంటే అందుకు ఒక నిదర్శనం విజయ్ మాల్యా అని చెప్పుకోవాలి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.